


నైసర్గిక పుష్పాలతో ఏది కాదో సాధ్యం
నైసర్గికమైన స్వస్తిక్ శీకేకాయ్ సబ్బుతో అది సాధ్యం
అధికమవుతుంది మీ కేశ సౌందర్యం
SWASTIK
SHIKAKAI
BEAUTY SOAP FOR THE HAIR
స్వస్తిక్ శీకేకాయ్ సబ్బు ఇప్పుడు మళ్లీ లభిస్తోంది.

ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు :

దేశోద్ధారక కాశీనాథుని

నాగేశ్వరరావు పంతులుగారు

స్థాపితం : 1908

శివలెంక శంభుప్రసాద్

సంపాదకుడు : (1938-1972)

25 సెప్టెంబర్-1 అక్టోబర్ '87

శ్రీ ప్రభవ నామ సం. ఆశ్వయుజ శు. విదియ

సంపుటము 80 : సంచిక 5

ముఖ్య సంపాదకుడు :

శివలెంక రాధాకృష్ణ

కార్యవాహక (యాక్టింగ్) సంపాదకుడు :

మతుకుమల్లి మాధవరావు

విడి ప్రతి వెల	రు. 2.75.
పోస్టులో 6నెలల చందా	రు. 80.60
పోస్టులో 12నెలల చందా	రు. 161.20

ఆంధ్రపత్రిక కార్యాలయము,

గాంధీనగరం, విజయవాడ-520 003

విషయానుక్రమణిక

ఉత్తరాలు

వినాయకచవితి ప్రత్యేక సంచిక

ఆంధ్రసచిత్ర వారపత్రిక వినాయక చవితి ప్రత్యేక సంచిక చాలా ఆకర్షణీయంగా వుంది.

–ఎగినాటి రవీందర్, అమ్మాపాలెం

★ ★ ★

వినాయక చవితి ప్రత్యేక సంచిక మీద ఉన్న విఘ్నేశ్వరుడి చిత్రం చాలా ఆకర్షణీయంగా, చాలా బాగుంది. దానిని మేము ఫ్రేమ్ కట్టించాం.

ఆ సంచికలో వేసిన "ప్రేమసింధువు" పూర్తి నవల చాలా బాగుంది. –కరి మారుతి, విజయవాడ

★ ★ ★

వినాయక చవితి ప్రత్యేక సంచిక అద్భుతంగా వుంది. కథలు, బహుమతి పొందిన వ్యాసాలు చాల బాగున్నాయి.

ప్రేమసింధువు నవల సూపర్బ్‌గా వుంది.

– కె. ఎల్లారెడ్డి, కర్నూలు

★ ★ ★

విఘ్నేశ్వరుని ముఖచిత్రంతో వెలువడిన "ఆంధ్ర సచిత్ర వారపత్రిక" మా గుండెల్లో గూడు కట్టింది. కార్టూన్లు అన్నీ ఎంతో నవ్వు పుట్టించాయి. పెద్దకథ "ప్రేమసింధువు" చాలా బావుంది.

–ఎస్. శ్రీనివాసరావు, సి. హెచ్. శంకరరావు, ఖర్గపూర్

★ ★ ★

వినాయక చవితి ప్రత్యేక సంచిక అత్యంత ఆనందదాయకంగా ఉంది.

సి. ఆనందరామంగారి రేపటి మహిళ చాలా వినూత్నంగా రూపుదిద్దుకొంటోంది. ముఖచిత్రం చాలా అందంగా ఉంది. –ఎన్. చిరంజీవి, హీరవరం

★ ★ ★

ఈ వారం ఆంధ్రసచిత్ర వారపత్రిక ముఖచిత్రం ఎంతో ఆకర్షణీయంగా ఉంది. డి. యస్. పి. విజయ్ సీరియల్ ఎంతో బావుంది.

– ఆర్. సురేష్ బాబు, లింగాయపాలెం, గుంటూరు

★ ★ ★

'వినాయక చవితి' ప్రత్యేక సంచిక సర్వాంగ సుందరంగా వుంది. ముఖ్యంగా 'వినాయకుడి' మీద వేసిన కార్టూన్లు, రాసిన జోక్సు కడుపుబ్బ నవ్విస్తాయి. 'ప్రేమసింధువు' పూర్తి నవల కొన్ని జీవితాలకి అనుగుణంగా వుంది. 'బంధుప్రీతి', 'ఈ తప్పు మీరూ చేస్తున్నారా?' అన్న రెండు కథలు గొప్పగా వున్నాయి. వెరైటీగా, ఎక్కువ పేజీలతో అందించినందుకు అభినందనలు.

– చోడవరపు నాగేశ్వరరావు, రమాదేవి, లక్ష్మీ శశాంక, హైదరాబాదు

★ ★ ★

విఘ్నేశ్వరుని ముఖ చిత్రంతో వెలువడిన వినాయక చవితి ప్రత్యేక సంచిక అత్యద్భుతంగా వుంది. ఈ వినాయక చవితికి ఆంధ్రసచిత్ర వారపత్రిక 79 ఏళ్ళు పూర్తి చేసుకుని 80వ సంవత్సరంలోకి అడుగు పెట్టినందుకు ఒక అభిమాన పాఠకుడిగా నాకు చాలా సంతోషం కలిగింది. "నాకు నచ్చిన వ్యక్తి" శీర్షికన బహుమతి పొందిన వ్యాసాలు అద్భుతంగా వున్నాయి. కె. తాయారమ్మగారి పూర్తి నవల "ప్రేమ సింధువు" చాలా చక్కగా వుంది. "గణపతి గాత్ర కచేరి" కథ మంచి హాస్యంగా వుండి మమ్మల్ని కడుపుబ్బ నవ్వించింది. రచయిత మంత్రవాది మహేశ్వర్‌కు అభినందనలు.

– మోదేకుర్తి సత్యనారాయణ, అన్నవరం

★ ★ ★

వినాయక చవితి ప్రత్యేక సంచిక ఎక్సలెంట్‌గా ఉంది. "నాకు నచ్చిన వ్యక్తి" వ్యాస రచన పోటీ ఫలితాలలోని అభిప్రాయాలు ఉన్నతంగా ఉన్నవి. పూర్తి నవల "ప్రేమ సింధువు" ఆద్యంతము అత్యుత్సాహముగా ఉంది. మా (మీ) పత్రికలోని 'ధర్మపథం', 'న్యూఢిల్లీ లేఖ', 'వ్యక్తిగతం', 'ఫాలాక్షుని డైరీ', 'దూరదర్శనం' – వజ్రపు తునకలు.

– కొల్లి శివరామిరెడ్డి, నందివెలుగు

★ ★ ★

విఘ్నేశ్వరుని ముఖచిత్రం చాలా శోభాయ మానంగా ఉన్నది. "ఈ కాలం పెళ్లిళ్ళు" శీర్షిక ప్రారంభించినందుకు అభినందనలు. ఎక్కువ పేజీలతో వెలువడిన మీ (మా) పత్రిక మా ఇంటిల్లి పాదినీ ఆకట్టుకుంది.

– కె. ఎన్. వి. రవికుమార్, మైలవరం □

వ్యక్తిగతం

శ్రీ నాగిరెడ్డికి ఫాల్కే అవార్డు



భారతీయ చలన చిత్ర రంగానికి అత్యుత్తమ సేవలందించిన ప్రముఖులకు ఏటా ఇచ్చే దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు 1986సం.కి గాను శ్రీ బి. నాగిరెడ్డికి ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం నిశ్చయించింది. ఈ అవార్డు గ్రహీతకు ఒక స్వర్ణ కమలం, లక్ష రూపాయల నగదు, శాలువా బహూకరిస్తారు. 75 సంవత్సరాల వయసు గల శ్రీ నాగిరెడ్డి గత 35 సంవత్సరాలలో తెలుగు, తమిళం, మలయాళం, కన్నడం, హిందీ భాషలలో అనేక చిత్రాలను నిర్మించారు. 1945 లో 'షావుకారు' సినిమా నిర్మాణంతో చలన చిత్ర జీవితం ప్రారంభించిన శ్రీ నాగిరెడ్డి ఆసియాలో కెల్లా పెద్ద స్టూడియోలలో ఒకటయిన వాహినీ స్టూడియోస్‌ను నిర్మించారు. ఈయన గతంలో ఈ అవార్డును అందుకున్న శ్రీ బి. ఎన్. రెడ్డికి సోదరులు. ఆయన దక్షిణ భారత ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్‌కు, ఫిల్మ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియాకు గతంలో అధ్యక్షులుగా ఉన్నారు...

నల్లజాతి వ్యాపారులలో ప్రథముడు



అమెరికా సంయుక్త రాష్ట్రాలలో పోటీని మించినది లేదనే సిద్ధాంతానికి ఉన్న గుర్తింపు ఇంక దేనికీ లేదంటారు. అయితే, అక్కడ నల్లవారి సంగతి ఏమిటి? సంగీతంలో, సినిమాలలో, బాక్సింగ్‌లో, క్రీడా రంగంలో నల్లవారు బాగానే పయికి వచ్చారు. ఈ మధ్య కాలంలో రాజకీయాలలోనూ వారి ప్రగతి బాగానే ఉంటోంది. జెస్సె జాన్సన్ అధ్యక్ష పదవికే పోటీ చేశారు. మళ్లీ చేస్తారుట.

ఇక విద్యారంగం, వాణిజ్య రంగం ఉన్నాయి. మొదటి దానిలో నల్లవారికి రిజర్వేషనులు ఉన్నాయిట గాని వారు కొంచెం వెనకబడి ఉన్నట్లే ఒప్పుకోవాలి.

వ్యాపారంలో నల్లవారు మరికొంత అధికాభివృద్ధి సాధిస్తున్నారు. (1864 ముందు అమెరికాలో నల్లవారు బానిసలుకల నల్ల భూస్వాములు సయితం ఉండేవారుట.)

అ. సం. రా.లో కెల్లా పెద్ద "నల్ల కంపెనీ" ఏది? జాన్సన్ పబ్లిషింగ్ అనే ప్రచురణ సంస్థ – అనుకున్నారు ఇంత కాలం. దీని సాలు ఆదాయం 1981 లో 17350 లక్షల డాలరులు ఉండేదిట (సుమారుగా రు. 225 కోట్ల రూపాయలు అనుకోవచ్చు) ఇది "ఎబోనీ" అనే మేగజన్‌ని నడుపుతుంది.

1987 నుంచి పరిస్థితి మారిపోతోంది. రెజినాల్డ్ లూయిస్ అనే లాయరు తన వకీలు సంపాదనతో తృప్తి పడక "టి. ఎల్. సి" అనే పెట్టుబడి సంస్థని నెలకొల్పాడు – ఈ మధ్యనే ఇది బీయట్రిస్ ఇంటర్నేషనల్ ఫుడ్స్ అనే కంపెనీని కొనేసింది. దీనితో టి. ఎల్. సి. ఆదాయం సాలుకి 20000 లక్షల డాలరులు కాగలదు! (సుమారుగా 2600 కోట్ల రూపాయలు.)

రెజినాల్డ్ లూయిస్ వయసు 40 మాత్రమే...

మామ వెంట సంజయ్ సింగ్




ఉత్తర ప్రదేశ్ కాంగ్రెస్ (ఐ)లో ప్రముఖ అసమ్మతి వర్గ నాయకుడు, రాష్ట్ర రవాణా మంత్రి అయినటువంటి శ్రీ సంజయ్‌సింగ్ తన పదవికి రాజీనామా ఇవ్వడమూ, ఆయనను కాంగ్రెస్ (ఐ) పార్టీ నుంచి ఆరు సంవత్సరాల పాటు బహిష్కరించడమూ వెంట వెంటనే జరిగిపోయాయి. ఆయన శ్రీ వి. పి. సింగ్ సోదరుని అల్లుడు. ఆయన పార్టీ వ్యతిరేక కార్యకలాపాలు నడుపు తున్నారని, శ్రీ రాజీవ్ గాంధీ నాయకత్వం మీద కుట్ర జరిపారని ఉ. ప్ర. పి. సి. సి. (ఐ) అధ్యక్షుడు ప్రకటించారు. తన వెంట రాష్ట్రంలోని ప్రముఖ స్థానాల్లో ఉన్నటువంటి మరికొంత మంది కాంగ్రెస్ నాయకులు కూడా రాజీనామాలు సమర్పించ నున్నారని శ్రీ సంజయ్ సింగ్ ప్రకటించారు. తమ పోరాటం కేవలం ముఖ్యమంత్రి మీద కాదని, శ్రీ రాజీవ్ గాంధీ అవినీతి విధానాల పైననే నని ఆయన స్పష్టం చేశారు....

హంతకుని మానసిక స్థితి



మోటర్ సైకిల్ ప్రమాదంలో గాయపడి మరణించిన ఒక వ్యక్తి, మరణ కారణం ఆ గాయాలు కాదని, ఆయనకు ఎవరో సయనైడ్ ఇచ్చి చంపేశారని కనుక్కోవడంతో ఒక మహా హంతకుని చరిత్ర బయట పడింది. ఆయన పేరు డొనాల్డ్ హార్వే. వయసు 35 సంవత్సరాలు. వృత్తి ఆస్పత్రుల్లో పరిచారకుడు. అమెరికాలోని సిన్సినాటి నగరంలో వెటరన్స్ అడ్మినిస్ట్రేషన్ ఆస్పత్రిలో ఐదుగురిని, డ్రేక్ మెమోరియల్ ఆస్పత్రిలో 23 మందిని, ఆరుగురు ఇతరులను ఆయన చంపేశాడు. సైనైడ్ ఇవ్వడం, విషం, ఎలుకల మందు, పారిశుధ్య ద్రావకం వంటికి ప్రయోగించడం, ప్లాస్టిక్ సంచులతో గాని, దిండుతో గాని ఊపిరాడకుండా చేయడం ఆయన ఈ హత్యలకు ఎంచుకున్న మార్గాలు. తన మానసిక స్థితి సక్రమంగా లేనందు వల్ల ఇట్లా ప్రవర్తించానని ఆయన ఇప్పుడు అంటున్నాడు....

మళ్లీ రాజకీయాలలోకి



మాజీ రాష్ట్రపతి శ్రీ జైల్‌సింగ్ మళ్లీ క్రియాశీల రాజకీయాలలోకి ప్రవేశించడానికి ప్రయత్నిస్తున్నట్టున్నారు. ఇప్పుడు దేశ వ్యాప్తంగా తీవ్రమైన సమస్యగా మారిన కరువు సమస్యను ఆధారం చేసుకుని ఒక ఉన్నత స్థాయి కరవు సహాయక కమిటీని ప్రతిపక్షాలతో ఏర్పరచాలని, శ్రీ జైల్‌సింగ్‌ను దానికి అధ్యక్షునిగా నియమించాలని ఒక ప్రతిపాదన వినిపిస్తున్నది. ఈ ప్రతిపాదనను జనతాపార్టీ అధ్యక్షుడు శ్రీ చంద్రశేఖర్ ఇప్పటికే అంగీకరించారు. ఇతర ప్రతిపక్షాలు కూడా అంగీకరించవచ్చునని ఊహిస్తున్నారు. ఈ ప్రతిపాదనను ఇద్దరు ప్రముఖ పాత్రికేయులు సమర్థిస్తున్నారు...

రౌత్రాయ్‌కి "జ్ఞానపీఠం" అవార్డు



భారతదేశంలో కెల్లా ఉత్కృష్ట సాహిత్య బహుమానం అయినటువంటి భారతీయ జ్ఞానపీఠ్ ఈ సంవత్సరానికి ఒరియా కవి, రచయిత శ్రీ సచ్చిదానంద రౌత్రాయ్‌కి లభించింది. ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారాన్ని అందుకొన్న ఒరియా సాహిత్య కారులలో శ్రీ రౌత్రాయ్ రెండవ వారు. పన్నెండు సంవత్సరాల వయసులో తొలి కవిత అచ్చయిన శ్రీ రౌత్రాయ్ ఇప్పటికి మొత్తం పదహారు కవితా సంపుటాలను వెలువరించారు. కవిత్వంతో పాటు, ఆయన కాల్పనిక సాహిత్యం లోను, నాటకం, విమర్శ, పరిశోధన మొదలయిన రంగాలలో కూడ విశేష కృషి చేశారు. జ్ఞానపీఠ్ బహుమతి ప్రకటన సందర్భంగా ఆనందం ప్రకటిస్తూ, యుద్ధాల భయంలేని స్వేచ్ఛా సమాజం కోసం పాటుపడాలని, దోపిడీ వర్గాలకు, తిరోగమన శక్తులకు వ్యతిరేకంగా తమ కంఠాలకు పదును పెట్టుకోవాలని ఆయన యువతరానికి సందేశం ఇచ్చారు.... □



తన పాపాయికి ప్రేమతో తినిపించి పెంచే ప్రతి తల్లికీ తెలుసు: పాపాయి పెరుగుదలకై ఘన ఆహారాలను ప్రారంభించేటపుడు మొట్టమొదటి ఎంపిక ఇదే–ఫారెక్స్®.

ఎందుకంటే, మేలుపర్చబడిన ఫారెక్స్‌లో ముద్దుల పాపాయి పెరుగుదలకై అవసరమైన పోషణ పదార్థాలు సరియైన పాళ్లలో కలవు.

- ఫారెక్స్‌లో పాపాయి పెరుగుదలకు అవసరమైనట్లు సరియైన పరిమాణంలో ప్రొటీన్లు; సున్నిత జీర్ణశక్తికి అనువుగా క్రొవ్వు పదార్థాలు కలవు.
- పుట్టిన నాలుగు నెలలకు, పాపాయికి తల్లి నుండి లభించిన ఐరన్ నిల్వ తగ్గిపోతుంది. పాపాయి రక్త-పుష్టికై ఫారెక్స్‌లో తగినంత ఐరన్ కలదు.
- దృఢమైన ఎముకలు, గట్టి పళ్లకోసం ఫారెక్స్‌లో పాపాయి పెరుగుదలకు ఉత్తమ 2:1 నిష్పత్తిలో కాల్షియం, ఫాస్ఫరస్ కలవు.
- ఫారెక్స్‌లో పాపాయి బాగా ఇష్టపడి తినే రుచి కలదు.
- దీనిని కలపడం, తినిపించడం సులభం.



పాలు చేర్చే
అవసరం లేదు.
కేవలం నీళ్ళలో
కలిపితే చాలు

ఫారెక్స్–శ్రేష్ఠమైన ఘన ఆహారం
తల్లి ప్రేమకు ప్రతిబింబం

సీరియల్

రైపటి మహిళ

సి. ఆనందారామం

(గత సంచిక తరువాయి)

ప్రముఖ వ్యాపారస్తులు కొందరు కావాలని భాగవతార్‌తో స్నేహం చేసుకుంటారు. భాగవతార్‌కి వున్న పేరు ప్రఖ్యాతుల్ని, అతని కంఠ మాధుర్యాన్ని తమ వ్యాపార ప్రకటన కుపయోగించు కుంటారు. వాళ్ళు యేర్పాటు చేసుకునే పెద్ద పెద్ద పార్టీలకి తరుచుగా అతన్ని ఆహ్వానిస్తూంటారు. ఆ రోజు ఫార్మస్యూటికల్స్ ప్రొప్రైటర్ హోటల్ నాగార్జునలో భారీ యెత్తున పార్టీ యేర్పాటు చేసాడు. ఆహ్వానితులైన అనేక మంది ప్రముఖుల్లో భాగవతార్ కూడా వున్నాడు. తన వెంట మృదులని తీసుకెళ్ళడం భాగవతార్‌కి చాలా గర్వ కారణం. అయితే మృదుల తను భాగవతార్‌కి మాత్రమే చెందిన వ్యక్తి అన్నట్టు భాగవతార్‌ని అంటిపెట్టుకుని వుండిపోదు. అందరితోనూ స్నేహంతో కలివిడిగా మాట్లాడుతూ నవ్వుతూ నవ్విస్తూ తిరుగుతుంది. అప్పుడు మాత్రం భాగవతార్‌కి కొంత కష్టం తోచినా తన భార్యగా మృదులని సగర్వంగా అందరిముందు పరిచయం చేసుకోవడంలో గొప్ప ఆనందం వుంది భాగవతార్‌కి. హోటల్ నాగార్జునలో పార్టీకి మృదుల కూడా వచ్చింది భాగవతార్‌తో. రిసెప్షన్ హాల్ ఇంద్రలోకంలా డెకరేట్ చేసారు, లేత నీలిరంగులు విరజిమ్మే షాండిల్యార్స్ రూఫ్ నుంచి తోరణాల్లా వేళ్ళాడు తున్నాయి. ఫాన్స్ గాలులకి నెమ్మదిగా అటూ యిటూ వూగుతూ ఒక వింత అందాన్ని విరజిమ్ము తున్నాయి. డాన్స్ ఫ్లోర్ కొంత డిమ్ షేడ్‌లో వుంది అక్కడ ఆర్కెస్ట్రా గ్రూప్ మంద్ర స్వరంలో రకరకాల వాయిద్యాలను వినిపిస్తున్నారు. పూర్తి పాశ్చాత్య పద్ధతిలో యేర్పాటైన ఆ పార్టీలో సర్వర్స్ యెవరి క్కావలసిన హాట్ డ్రింక్స్ వాళ్ళకి సప్లై చేస్తున్నారు. ఆడవాళ్ళలో చాలా మంది ఫ్రూట్ జ్యూస్ తాగుతున్నారు అతి కొద్ది మంది మాత్రమే మగవాళ్ళతో పాటు హాట్ డ్రింక్స్ సిప్ చేస్తున్నారు. అక్కడ సమావేశమైన స్త్రీలంతా అత్యంత ఆధునికంగా అలంకరించుకున్న వాళ్ళే. స్లీవ్‌లెస్ బ్లౌజ్‌ల మీద అతి పల్చని ఫారిన్ షిఫాన్‌పైటలు సగానికి పైగా కిందకి జారిపోతూ విశృంఖలంగా ఎగురు తున్నాయి. నాగరిక దేవత విచ్చలవిడిగా తాండవం చేస్తున్నట్టు పంజాబీ డ్రెస్సుల మీది చున్నీలు వాటి స్థానంలో వుండకుండా రెపరెప లాడు తున్నాయి. చాలా మంది స్త్రీల నాభీప్రదేశాలు పల్చని చీరల్లోంచి మెరుస్తూ కనిపిస్తున్నాయి. జీన్స్ పేంట్ మీద బ్లౌజ్‌తో వచ్చింది మృదుల. అంచేత ఆమె దుస్తుల్లో యెగిరేవి- జారేవి యేమీలేవు ఆమె శరీరంలోని ఆకర్షణీయమైన భాగాలేమీ ఎదుట వాళ్ళని వూరిస్తూ కవ్విస్తూ బయటపడటం లేదు అయినా అక్కడ చేరిన స్త్రీల గుంపులో మృదుల రూపమే ఆకర్షణీయంగా- ఆధునికంగా అగుపిస్తోంది. ఆ ఆధునికత కేవలం వేషధారణంలోనే కాక చూపులో- మాటలో- ఆకర్షణలో- నడకలో మృదుల వ్యక్తిత్వానంతా ఆవరించుకునే వుంది.

ఆహ్వానితు లందరూ వారి వారి పరిచయాలను- స్నేహాలను పురస్కరించుకుని ఒక్కొక్క టేబిల్‌చుట్టూ కూర్చుంటున్నారు. అప్పుడప్పుడు ఒక టేబిల్ ముందు కూర్చున్నవాళ్ళు మరొక టేబిల్ ముందుకు వెళ్ళి ఫ్రెండ్స్‌ని పలకరించి- మాట్లాడి మళ్ళీ తమ టేబిల్ దగ్గర కొచ్చేస్తున్నారు. టేబిల్స్ ముందు కూర్చున్న వాళ్ళతో- గ్లాసులు పట్టుకు తిరుగుతున్న వాళ్ళతో- నిలబడి కబుర్లు చెప్పుకుంటున్న వాళ్ళతో సందడిగా వుంది రిసెప్షన్ హాల్. హోస్ట్ రాజభూషణం ఒక్కొక్కర్ని పేరు పేరున పలకరించి ఏం కావాలో అడిగి వెయిటర్స్‌కి సూచన లిస్తున్నాడు. పార్టీ సాగుతుండగా వచ్చాడు మింగియార్. పూర్తిగా లామా వేషంలోనే వున్నాడు. అతడి వెంట నోట్లో పైప్ పెట్టుకుని పొగ వొదులుతూ మరొక యూరోపియన్ కూడా వున్నాడు. వాళ్ళిద్దరూ లోపలి కదుగు పెట్టగానే అరక్షణం ఆర్కెస్ట్రా ఆగి పోయింది. మాట్లాడుతూన్న ఆహ్వానితుల నోళ్ళు మూతపడ్డాయి. అంధరూ వాళ్ళవంకే చూసారు వింతగా. రాజభూషణం కూడా మిగిలిన వాళ్ళని రిసీవ్ చేసుకున్నట్టు వెంటనే వచ్చి వాళ్ళని రిసీవ్ చేసుకోలేదు. కొన్ని క్షణాలు ఆశ్చర్యంగా చూసి మర్యాద కోసం అన్నట్టు, "కమిన్", అని ఆహ్వానించాడు సరిగ్గా అప్పుడు పైనించి కిందిదాకా ధగధగ మెరిసే వెస్ట్రన్‌డాన్స్ డ్రస్సులో వున్న మెరుపుతీగ లాంటి అమ్మాయి ప్రత్యక్షమైంది వాళ్ళ మధ్య ప్రత్యేకించి డాన్స్‌కోసం చేసుకున్న ఆమె అలంకరణ అక్కడున్న మగవాళ్ళ నందరినీ కవ్విస్తూ, ఆహ్వానిస్తున్నట్టుగా వుంది అందరి కళ్ళు అటు తిరిగాయి తన ఆకర్షణ శక్తి యెంత శక్తి వంతమైనదో- అందులోనూ డాన్స్ డ్రెస్‌లో వున్నప్పుడు- ఆమెకి బాగా తెలుసు ఎవరి వైపు ప్రత్యేకించి చూడకుండా వయ్యారంగా నడుస్తూ రాజభూషణంని సమీపించి-

"రాజభూషణం! మీట్ మై ఫ్రెండ్స్ మిస్టర్ మింగియార్ ఎండ్ ఫ్లెమింగ్" అంది. అప్పుడర్థమైంది రాజభూషణంకి వాళ్ళెందు కొచ్చారో. వాళ్ళకి షేక్‌హేండ్ యిచ్చి టేబిల్స్ చూపించాడు కూర్చోమన్నట్టు. ఆమె తిన్నగా డాన్స్ డయస్ మీదకి వెళ్ళి పోయింది. ఆర్కెస్ట్రా స్వరం మారింది పాశ్చాత్య సంగీతం ప్రారంభమైంది స్టేజి మీద లైట్స్ ఒక్కసారిగా ఆరిపోయి డాన్స్ డ్రెస్‌లో వున్న ఆమె సెంటర్‌లోకి వచ్చి ముందుకు వొంగి ఆడియన్స్‌ని విష్ చేస్తూండగా పైనున్న షాండిలియార్స్ ఒక్కొటొక్కటిగా వెలగ సాగాయి. అవి వెలుగుతూండగా ఆయిదారుగురు అసిస్టెంట్స్ వచ్చి కలిసారు సెంటర్‌లో వున్న డాన్సర్‌ని. డాన్స్ ప్రారంభ మైంది. అప్పటివరకు యెవరో ఫ్రెండ్‌తో మాట్లాడుతూన్న భాగవతార్ అప్పుడు చూసాడు డాన్సర్‌ని. అతడి చేతిలోంచి గ్లాస్ కిందికి జారిపోయి భళ్ళున పగిలి మెత్తని ఖరీదైన కార్పెట్ మీద ప్రవహించింది. చుట్టు పక్కల వాళ్ళకి "సారీ" చెప్పడం కూడా మర్చి పోయి

జరిగిన కథ –7 : భాగవతార్ రాక గురించి తెలియజేయక పోయినా విమానాశ్రయానికి మృదుల వస్తుంది. డిటెక్టివ్ సోమనాథ్ మృదుల ముందే భాగవతార్‌కి ఫైలు అందజేస్తాడు. దేవకి కోసం విమానాశ్రయానికి వచ్చానని మృదుల చెపుతుంది. దేవకి రాలేదని విని యశోధరాదేవి కంగారు పడుతుంది. మింగియార్ ఇంట్లోంచి వచ్చిన వాళ్ళ ఫోటోలలో దేవకి ఫోటో కూడా ఉంటుంది. సోమనాథ్ ఇచ్చిన ఫైలు తప్పని సరి పరిస్థితులలో చెత్తబుట్టలోకి చేరుతుంది.

డాన్సర్‌నే చూస్తున్నాడు భాగవతార్. ఆమె దేవకి. దేవకి కూడా అప్పుడే భాగవతార్‌ని చూసింది. ఆరక్షణం ఆమె అడుగు కదలటం ఆగిపోయింది. అదృష్టవశాత్తు ఆర్కెస్ట్రా సహకరించడం చేత అది కూడా డాన్స్‌లో ఒక భాగంగా తో సింప జేసి స్టెప్స్ అందుకుంది. మళ్ళీ భాగవతార్ వైపు చూడలేదు. భాగవతార్‌కి మాత్రం మనుష్యుల్లోకి రావడానికి పది నిముషాలు పైగా పట్టింది; అదీ, ఒక ఫ్రెండ్ భుజం మీద తట్టి, "మైడియర్! భార్య ప్రక్కనుండగా హోటల్ డాన్సర్‌ని అలా కళ్ళప్పగించి చూడ కూడదు", అంటూ మృదుల వైపు చూసి నవ్వుతూ జోక్ చేసినప్పుడు–

"ఏం లేదు– ఏం లేదు", అని ఖంగారు పడిపోతూ మృదులని చూసాడు. భాగవతార్‌లా తబ్బిబ్బు పడకపోయినా ఆమె కూడా దేవకినే చూస్తోంది. అంతకు ముందు మృదుల ఆమెని డాన్సర్‌గా చూడలేదు. దేవకి యే పరిస్థితుల్లో– ఎలా కనిపించినా ఆమెని స్నేహంతో, సహృదయంతో ఆదరించి తన దగ్గరకి తీసుకు రమ్మని చెప్పింది లాయర్ యశోధరా దేవి. అది తనవల్ల అవుతుందా? అని ఆలోచిస్తోంది మృదుల. మృదులని చూసీ చూడగానే ఆమె దేవకిని గుర్తు పట్టిందని అర్థమైంది భాగవతార్‌కి. మతిపోయి నట్లైంది. తరువాత అతడికి తనెక్కడున్నాడో, యేం చేస్తున్నాడో– తెలియకుండా పోయింది. అతడి అదృష్టం బాగుండి వచ్చిన వాళ్ళలో మూడొంతుల మంది డాన్సులో లీనమై పోయారు కాబట్టి సంభాషణలో అవకతవకలు దొర్లే ప్రమాదం తప్పింది.

"ఇంక వెళ్దాం," అన్నాడు మృదులతో నెమ్మదిగా. వినిపించుకోనట్టు కూర్చుంది మృదుల. ఎలాగైనా దేవకితో ఒక్కసారి మాట్లాడకుండా అక్కణ్ణుంచి కదల దల్చుకో లేదు. భాగవతార్‌లో మృదులని బలవంత పెట్టే శక్తి లేదు. ఆమెచేత బలవంతంగా యెవరూ యే పనీ చేయించ లేరు. విధిలేక తన నెర్వస్‌నెస్ మర్చిపోవడానికి గ్లాసు మీద గ్లాస్ తాగుతూ కూర్చున్నాడు. అప్పుడొక విచిత్రమైన సంఘటన జరిగింది. మింగియార్ పక్కన కూర్చున్న ఫ్లెమింగ్ లేచి వచ్చి మృదుల చెయ్యి పట్టుకు లాగుతూ ఇంగ్లీషులో –

"నువ్వు మళ్ళీ వచ్చి వీడి పక్కన కూర్చున్నావా? నన్ను వొదిలి వెళ్ళనని ప్రామిస్ చెయ్యలేదూ– కమాన్," అని గొడవ ప్రారంభించాడు. జర్మన్ వచ్చిన వాళ్ళకి అతడి ఇంగ్లీషు ఉచ్చారణలో జర్మన్ యాస వుందని అర్థమౌతుంది.

తల గిఱ్ఱున తిరిగింది భాగవతార్‌కి. అలవాటు లేకుండా ఎక్కువగా తాగిన అతడి కళ్ళకి ఆ హాలులో వున్న షాండిలియర్స్, మనుష్యులు , టేబిల్స్, గ్లాసులు అన్నీ యెన్నెన్నో రూపాలుగా కనిపిస్తున్నాయి. మృదుల మొదట తన చెయ్యి మృదువుగా విడిపించుకోడానికి ప్రయత్నించింది. ఫ్లెమింగ్ వదల్లేదు. "యూ ఛీట్," అంటూ మరింత గట్టిగా లాగుతూ మరో భాషలో తిట్టు ప్రారంభించాడు. చిత్తరపోయి చూడటం తప్ప యేమీ చెయ్యలేక పోతున్నాడు భాగవతార్. మృదుల చాచి అతడి లెంప మీద కొట్టింది. ఫ్లెమింగ్ దిమ్మెర బోయినట్టు ఆరక్షణం కళ్ళు మూసుకుని తను కూడా చెయ్యెత్తాడు. ఆ యెత్తిన చెయ్యి గాలిలో వుండగానే తన అరచేయి అడ్డంగా తిప్పి ఆచేతిమీద కొట్టింది. అతడి




రేపటి మహిళ

చెయ్యి పట్టుకుని డాన్స్ ఫ్లోర్ మీదకి యీడ్చు కెళ్ళింది. ఫ్లెమింగ్ శరీరాన్ని గాలిలో పైకి లేపి, గాలిలోనే రెండు మూడు మెలికలు తిరిగి తన కాళ్ళతో మృదులని తన్న బోయాడు. ఆహ్వానితుల్లో యెవ్వరూ ఊహించని విధంగా మృదుల కూడ గాల్లో గిరికీలు కొడుతూ ఫ్లెమింగ్‌ని యెదుర్కొంది. అంతకు ముందు దేవకి చేసిన సెక్సీ డాన్స్ కంటే మృదులకీ, ఫ్లెమింగ్‌కీ మధ్య జూడో విన్యాసాలతో జరుగుతూన్న ద్వంద యుద్ధమే అందరికీ అద్భుతంగా వుంది. ఫ్లెమింగ్ చూపు అటూ యిటూ చెదరనీయకుండా తన చూపులతో ఆకట్టుకొని అతడిమీద దెబ్బ తీస్తోంది మృదుల. పది నిముషాల్లో పూర్తిగా మృదుల ప్రభావంలోకి వచ్చేసాడు తాగివున్న ఫ్లెమింగ్. కుడి అరచేతిని కత్తిలా మలిచి, "వెనక్కి తిరుగు," అంది ఫ్లెమింగ్‌తో. అతడి మెడ వెనక నరం మీద కీలక స్థానంలో వొడుపుగా నొక్కింది తెలివి తప్పిపోయి కుప్ప కూలిపోయాడు ఫ్లెమింగ్. జనం లోంచి ఈలలు– చప్పట్లు– హుర్రే హుర్రేలు!

చేతులు దులుపుకుని యేమీ యెరగని దాన్లా భాగవతార్ పక్కన వచ్చి కూర్చుంది. అప్పటి వరకు జనంతో కలిసి "హుర్రే హుర్రే" అని అరుస్తూన్న భాగవతార్ తన పక్కన కూర్చున్నది మృదులేనా అన్నట్లు తెల్లబోయి చూసాడు. అప్పటివరకు స్టేజి పక్కకి తప్పుకున్న దేవకి ఫ్లెమింగ్ పడిపోగానే అతడి పక్కన మోకాళ్ళ మీద కూర్చుని అటూ యిటూ కదుపుతూ, "ఫ్లెమింగ్, ఫ్లెమింగ్," అంది చెవి దగ్గర. ఎటు దొర్లిస్తే అటు పడి పోతున్నాడు ఫ్లెమింగ్. జనంలో సందడి తగ్గలేదు. మృదుల లేచి నిలబడి, "ఆగండి," అన్నట్లు చెయ్యి చాపాక నిశ్శబ్దంగా అయిపోయారు. మృదుల రాజభూషణం దగ్గిరకి వెళ్ళి, "ఆయన్ని హాస్పిటల్లో చేర్పించండి. ప్రమాదం యేమీ లేదు. త్వరలో నే కోలు కుంటారు," అంది.

కలలోంచి తెప్పరిల్లిన వాడిలా, "ఆ! ఆ! అవునవును. డ్రైవర్ ఈయన్ని ముందు హైదరాబాద్ నర్సింగ్ హోమ్‌కి తీసుకెళ్ళి నా పేరు చెప్పి స్పెషల్ రూమ్‌లో ఎడ్మిట్ చేయించండి," అన్నాడు. ఇద్దరు ముగ్గురు సాయం పట్టి ఫ్లెమింగ్‌ని కారు వెనక సీటులో పడుకో బెట్టారు. దేవకి కూడా వెనక సీటులోనే కూర్చో బోతూండగా మృదుల ఆవిడ చెయ్యి పట్టుకుని, "దేవకీ! ఒకసారి నువ్వు మా యింటికి రావాలి. లేకపోతే నీ ఎడ్రస్ చెప్పు, నేనే నీ దగ్గర కొస్తాను. మనం మాట్లాడు కోవాలి," అంది. కొయ్య బొమ్మలా నిలబడి పోయింది దేవకి. ఇదివరలో ఆవిడకి మెడ్రాసులోనూ, హైదరాబాద్‌లోనూ కూడా చాలా మంది స్నేహితు లుండేవాళ్ళు. దేవకిని డాన్సర్‌గా చూసాక వాళ్ళల్లో యెవరూ ఆవిణ్ని స్నేహంగా పలకరించ లేదు సరికదా చూసీ చూడనట్లు ముఖం తిప్పుకుని వెళ్ళిపోయారు.

"నా ఎడ్రస్ యిస్తాను. ఫోన్ నంబరు కూడా యిస్తాను. ఫోన్ చేసిరా!



"ఎందుకూ," "ఏమిటీ"– అని అడక్కుండా నాకు కొంత సాయం చెయ్యగలవా?" అడిగింది దేవకి.

"ప్రామిస్ చెయ్యలేను. ప్రయత్నిస్తాను. ఐ యామ్ యువర్ ఫ్రెండ్." దేవకి భుజం మీద చెయ్యి వేసింది మృదుల. ఆ చేతిమీద చెయ్యి వేసి ఆప్యాయంగా నొక్కి తన ఎడ్రసు, ఫోన్ నెంబర్ స్లిప్ మీద రాసిచ్చింది. కారు వెనకసీట్లో ఫ్లెమింగ్ తల తన వొళ్ళో పెట్టుకుని కూర్చుంది. గాఢమైన ప్రేమ– దుర్భరమైన విషాదము రెండూ కలగలసి కనిపిస్తున్నాయి. ఆమె మొహంలో. కారు కదిలాక రిసెప్షన్ హాల్లోకి వచ్చింది మృదుల. ఏ కోణానా జీవమనేది లేనట్లు తెల్లగా పాలిపోయి వుంది భాగవతార్ మొహం.

* * * * * * * * *

సోమనాథ్ డిటెక్టివ్ ఏజన్సీస్‌లో ప్రయివేట్ రూమ్‌లో ఛీఫ్ డిటెక్టివ్ సోమనాథ్ పక్కన కూర్చుని టి. వి. స్క్రీన్‌మీద సోమనాథ్ ప్రొజెక్ట్ చేస్తూన్న వీడియో ఫిలిం చూస్తున్నాడు భాగవతార్. అమ్మాయి మోకాళ్ళ కింద నించి మాత్రమే కనిపిస్తోంది. టి. వి. స్క్రీన్‌మీద శరీర ఛాయ తెలియదు. అయినా తనింట్లో మృదుల తప్ప మరెవ్వ రుంటారు? అమ్మాయి పక్కనే ఓ అబ్బాయి కూడా నడుస్తున్నాడు. ఫుల్ పాంట్‌లో వున్నాడు. పాంట్ మడతలు తప్ప యేమీ కనపడ్డం లేదు. కొంత సేపటికి అబ్బాయి వీపు మాత్రం కనిపించింది. కొంతసేపు నల్లని నీడలు తప్ప యేం కనపడ లేదు. సోమనాథ్ క్షమాపణ కోరుకుంటున్నట్లు నవ్వి, "వీడియో రికార్డింగ్ విదేశాల్లో డెవలప్ అయినట్లుగా మన దేశంలో కాలేదు. వీడియో కేసెట్ రికార్డ్ చెయ్యాలంటే లైటింగ్ ఎరేంజిమెంటు పకడ్బందీగా వుండాలి ఎదుటి వాళ్ళకి తెలియకుండా కొద్దిపాటి లైట్‌లో- టి. వి. స్క్రీన్‌మీద ప్రొజెక్ట్ చేసే సోఫిస్‌కేటెడ్ వీడియో కెమేరాలు మనకి లేవు. అయినా మీ యింటికి ఎవరెవ రొస్తారో మీకు తెలుసు గదా! వెనకి నుంచి చూసినా వాళ్ళని గుర్తుపట్ట గలరు." అన్నాడు గుటక మింగాడు భాగవతార్. వెనకి నుంచి కనిపిస్తోన్న ఆ ఆకారం నిలబడినప్పుడు ఏండెటో లాగ– ముందుకు వొంగినప్పుడు అనంగ్ లాగ కనిపిస్తున్నాడు. ఒక దృశ్యంలో పురుష వ్యక్తి సాక్స్ బూట్స్ లేకుండా నడిచాడు. అప్పుడు ఎడమకాలి మడమ కింద పెద్ద సొట్ట కనిపించింది. ఆ సొట్ట యెవరి కుంది? మింగియార్ కాస్త కుంటుతున్నట్లు నడుస్తాడు. అతని పాదాలా యివి? టి. వి. స్క్రీన్ మీద నల్లని నీడలు కదుల్తూంటే పిచ్చివాడిలా చూస్తూ కూర్చునుండి పోయాడు. ఇంత ఖర్చు పెట్టి, ఇంత జాగ్రత్తగా ప్లాన్ వేసినందుకు అతడికి దొరికిన ఒకే ఒకాధారం తన యింటికొచ్చే మగవాడి యెడమ కాలి మడమ కింద సొట్ట వుందని మాత్రం. ఎప్పుడూ సాక్స్‌లు బూట్స్‌తో వుండే మగవాళ్ళ పాదాల్లో యీ సొట్ట యెవరికుందో యెలా తెలుసుకోవడం?

వీడియో కేసెట్ పూర్తయింది. భాగవతార్‌కి షేక్‌హేండ్ యిచ్చి, "విష్ యూ ఆల్ ద బెస్ట్," చెప్పాడు సోమనాథ్.

* * * * * * * * *

మృదులని హత్యచేసి ఆ నేరాన్ని మృదుల ప్రియుడి మీదకి తొయ్యాలి. ఈ ఆలోచన రాకుండా మానటం లేదు భాగవతార్‌కి. వచ్చినప్పుడంతా మనసు ముళ్ళడొంకలా అయిపోతోంది. చెవి దగ్గిర గాడిద ఓండ్ర వినబడడంతో ఉలిక్కిపడి వెనక్కి తిరిగాడు. ప్లాస్టిక్ గాడిద మొహం తొడుక్కున్న మృదుల వెనక నుంచి ముందుకొచ్చి కిలకిల నవ్వుతూ ప్లాస్టిక్ ముఖం తీసేసింది. వేయి చంద్రకాంతలలు చల్లగా విరిసినట్లు– పారిజాతాలు జలజలా కురిసినట్లు– కొండ రాళ్ళని వొరుసుకుంటూ సెలయేరు గలగలా ముందుకు వుబికినట్లు– ఉల్లాసంగా– హాయిగా– ఉత్సాహంగా ఉందా నవ్వు. భాగవతార్ ముక్కు పట్టి ఊగిస్తూ, "డిల్లా! బెదిరి పోయాడు అబ్బాయిగారు," అంది వుడికిస్తూన్నట్లు నవ్వుతోన్న ఆమె ముఖం ఆనందాలు విరజిమ్ముతూ అప్పుడే విచ్చుకున్న పద్మంలా స్వచ్ఛంగా వుంది. ఆమె చేతులు తన చేతుల్లోకి తీసుకున్నాడు భాగవతార్. జాలిగా, అనునయంగా, "నన్నెందు కిలా యేడిపిస్తావు చెప్పు," అన్నాడు.

"అదేమిటి? నిన్నేం యేడిపించాను. నేను నవ్వాను. అంతేకదా! నేను నవ్వితే నీ కేడుపొస్తుందా? పోనీ నేనేడుస్తే నీకు నవ్వొస్తుందా?"

చేతులతో కళ్ళు నులుముకుంటూ "ఊఁ... ఊఁ," అని దొంగేడుపు యేడ్చింది. "బాగా యేడ్చానా?" అడిగింది అతడి గడ్డం పట్టుకుని ముఖం

పైకెత్తి. తనకి తెలియకుండానే నవ్వేసాడు భాగవతార్.

"అదీ! అలా నవ్వాలి. అంతేకాని...." చెక్కిళ్ల మీద కొట్టింది మృదువుగా బుద్ధి చెప్తున్నట్టు.

"నేను చెప్పినట్టు ఎందుకు వినవు?" అడిగాడు భాగవతార్.

"ఎంత అర్థంలేని ప్రశ్న యిది. మనం మనుష్యులం. పరిపూర్ణమైన వ్యక్తిత్వం ఉన్న వాళ్లం. ఒకరి నొకరు ఇష్టపడి కలిసి జీవించాలని పెళ్లి చేసుకున్నాము. జీవితం సుఖంగా- సరదాగా, ఆనందంగా గడిచి పోవాలి. ఆ జీవితానికి ఒక ధ్యేయం ఉండాలి. భార్యాభర్త లిద్దరూ ఒకరి ధ్యేయ సాధనకి మరొకరు సహకరించుకుంటే మంచిదే. లేదా ఎవరి మార్గంలో వాళ్ళు సుఖంగా బ్రతికినా ఫరవాలేదు. మనం రోబర్ట్సమా? రిమోట్ కంట్రోల్‌తో మనం యిష్టం వచ్చినట్టు ఆపరేట్ చెయ్యడానికి."

"భార్యా భర్తల మధ్య అండర్‌స్టాండింగ్ లేకపోతే యెలాగ?"

" అది వేరు. ఏవేనా సమస్య లున్నప్పుడు ఓపెన్‌గా చర్చించుకుని ఒక నిర్ణయానికి రావచ్చు. అంతేకాని అవతల వాళ్లకి యిష్టమైనా- అయిష్టమైనా నీ మాట మరొకరు విని తీరాలని శాసించడం- బానిసత్వం అవుతుంది కాని సాహచర్యం అనిపించు కోదు. అయినా యేం చెప్తావో చెప్పు. నువ్వు చెప్పినట్టు వినడానికి ప్రయత్నిస్తాను- వినలేకపోతే యెందుకు వినలేనో వివరిస్తాను."

"మొదటిది- నువ్వు పాంట్స్‌లోను, జీన్స్‌లోను తిరగడం నా కిష్టం లేదు. లక్షణంగా అందరిలా మర్యాదగా చీర కట్టుకోరాదూ!"

"మర్యాదగానా! అంటే నిన్న పార్టీలో స్లీవ్‌లెస్ బ్లౌజ్‌ల మీద జారి జారి పోయే షిఫాన్ చీరలు కట్టుకున్నారే నీ స్నేహితుల భార్యలు- అంత మర్యాదగానా! -డ్రెస్ అనేది అందం కోసం- కంఫర్ట్ కోసం. పాంట్స్‌లోను- జీన్స్‌లోను నేను యేమి అమర్యాదగా కనిపిస్తున్నాను. నా శరీరంలోని యే భాగమూ ఎబ్బెట్టుగా బయటికి కనిపించడం లేదే. చీరల్లో వున్న వాళ్ల కంటె డబుల్‌గా- ట్రిబుల్‌గా కవర్ చేసుకుంటున్నాను. ఇంటీరియర్ విలేజస్‌కి వెళ్ళేటప్పుడు ఒక్కొక్కసారి గుర్రాల మీద వెళ్లవలసి వస్తుంది. అందుకు ఇలాంటి డ్రెస్ యెంతో అనుకూలంగా వుంటుంది. అదీగాక జారిపోయే పయిటని సవరించుకుంటూ వయ్యారాలు కురిపిస్తూ నడవడం నా కిష్టం లేదు- అలవాటు లేదు. నా క్విక్ మూవ్‌మెంట్స్‌కి ఈ డ్రస్సే బాగుంటుంది. సరే.... నెక్స్ట్?"

"ఇంటీరియర్ విలేజస్‌కి నువ్వెందుకు వెళ్లడం?"

"ఈ ఎందుకు? అన్న ప్రశ్నకి అర్థం లేదు. ఉదాహరణకి నువ్వెందుకు పాడటం? ప్రోగ్రామ్స్‌కి అక్కడికి- ఇక్కడికి యెందుకు వెళ్లడం? పట్టమ్మాళ్ రికార్డులే యెందుకు ఇష్టపడటం? కర్నాటక సంగీతంతో పాటు బీటిల్స్ నేర్చుకోవాలని సరదా దేనికి?- ఈ "ఎందుకులలో" ఒక్క దానికైనా నువ్వు కారణం చూపించ గలవా?"

"నేను ప్రోగ్రామ్స్‌కి వెళ్లడం నువ్వు తిరగడం ఒకటేనా?"


"కాదు. నువ్వు కేవలం నీ పేరు కోసం- నీ కీర్తి కోసం- డబ్బు సంపాదించుకోవడం కోసం- నువ్వు వెళ్తున్నావు. నేనున్న సమాజానికి యెంతో కొంత మేలు చేద్దామని నేను ప్రయత్నిస్తున్నాను."


"అయితే ఇలా తిరగటం మానవన్నమాట."


"మానను. నేను చేస్తున్నది తప్పు అని అనుకోనంత వరకు- తప్పు అని హేతుబద్ధంగా- నువ్వు నన్ను నమ్మించలేనంత వరకు- నా జీవిత విధానం నేను మార్చుకోను."

"అంతేనా! పోనీ ఏండెటోతో - అనంగ్‌తో - వాళ్లతో వీళ్లతో ఫ్రీగా వుండటం మానలేవా?"

"ఫ్రీగానా! అంటే, అవతార్! ఏ యుగంలో వున్నావు నువ్వు. ఒకప్పుడు ఆడది వీధి గడప దాటి గుమ్మంలో నిలబడితే మహాపరాధం అనే వారు. ఒక రాజారామ్మోహనరాయి- మరొక వీరేశలింగం- ఇంకో చలం- మా రంగనాయకమ్మ- ఎందరు ఎన్ని విధాలుగా సమాజాన్ని ప్రభోదించినా, ఈ నాటికీ ఆడది మగవాడితో మాట్లాడితేనే మహాపరాధం అనుకునే దశ నుంచి బయట పడలేదన్న మాట. స్పష్టంగా చెప్తున్నాను, ఒక విషయం అర్థం చేసుకో. నేను







రేపటి మహిళ

వంటింటికే జీవితాన్ని పరిమితం చేసుకున్న గృహిణిని కాను. సోషల్ వర్కర్ని. నా జీవిత విధానాలలో యిలాంటి సంకుచిత నిర్బంధాలు పనికి రావు. ఈ విషయం నీకు పెళ్ళికి ముందే చెప్పాను."

పెళ్ళికి ముందు మృదుల యేం చెప్పిందో భాగవతార్కి గుర్తు లేదు. అంత చిన్న పిల్ల– అందమైనది– పెద్దింటి నుంచి వచ్చింది తనంతట తను పెళ్ళి చేసుకుంటానంటూ వస్తే ఆనందాశ్చర్యాలతో ఉక్కిరి బిక్కిరి అయిపోతూ ఆ అమ్మాయి మాటలన్నీ యేదో సంగీతం వింటున్నట్లు విన్నాడు. ఆ మాటల అర్థం గురించి యేమాత్రం పట్టించుకోకుండా పెళ్ళైపోగానే ఆడదానిమీద మగవాడికి సర్వాధికారాలు వచ్చేస్తాయనుకునే చాలా మంది మగవాళ్ళలో అతడూ ఒకడు

"డాక్టర్ ఫ్లెమింగ్తో నీ కెలాంటి పరిచయం?"

"ఎలాంటి పరిచయము లేదు. మొదటి సారిగా పార్టీలో నే చూశానతనిని."

"అతడు పూర్వపరిచయం ఉన్న వాడిలా మాట్లాడా డేమిటి?"

"ఆ విషయం నీ కెంత తెలుసో, నాకూ అంతే తెలుసు."

"అతడూ– దేవకిని పెళ్ళి చేసుకున్నాడా?"

"అది కూడా నాకు తెలియదు."

"నువ్వు దేవకి ఎడ్రస్ ఎందు కడిగి తీసుకున్నావు? క్లబ్బుల్లోనూ, హోటళ్ళల్లోనూ డాన్స్లు చేసే ఆ మనిషితో నీ కేమిటి స్నేహం?"

"క్లబ్బుల్లోనూ– హోటళ్ళలోనూ డాన్స్ చెయ్యడం నీచం అనుకుంటే మీరంతా అలాంటి వాటిని ఎందుకు ఎంకరేజ్ చేస్తున్నారు. సభ్య సమాజమంతా యిలాటి వాటిని బహిష్కరిస్తే ఇలాంటి డాన్సర్లే వుండరుగా! మీ పురుష పుంగవులంతా ఆ డాన్స్లు చూసి ఆనందిస్తూ విజిల్స్ వేసి రెచ్చగొట్టచ్చు– రెచ్చిపోవచ్చు. మీ భార్యలు మాత్రం ఆ డాన్సర్లతో మాట్లాడ కూడదు. అంతేనా!"

ఎంతో అమాయకంగా నోట్లో వేలుపెడితే కరవ గలదా అనిపించేటట్లుండే మృదుల ఇంత లోతుగా– భావగర్భితంగా మాట్లాడటం ఎప్పటికప్పుడే ఆశ్చర్యంగా వుంటుంది భాగవతార్కి.

"ప్లీజ్! నా మాట విను. దేవకితో స్నేహం పెంచుకోకు. దానికి దూరంగా వుండు."

"సారీ! లాయర్ యశోధరాదేవి గారికి దేవకిని ఆమె దగ్గిరకి తీసుకొస్తానని మాటిచ్చాను. ఆవిడ తీసుకునే నిర్ణయాలలో నాకు సంపూర్ణ విశ్వాస ముంది."

నిట్టూర్చాడు భాగవతార్. మృదుల నవ్వేస్తూ, "ట్రాజడీ లవ్ స్టోరీలో హీరోలా ఓవర్ యాక్షన్ చెయ్యకు. సినిమాకు పోదామా?" అంది.

ఇలాంటి భార్యకి యెలా నచ్చ జెప్ప గలడు– ఏం చెయ్య గలడు– తప్పదు అనుకున్నది– అనుకున్నట్లు జరగవలసిందే.

* * * * * * * * * *


కనుకునూరు కరీంనగర్ జిల్లాలో అడవుల మధ్య వున్న గిరిజన ప్రాంతం. కనుకునూర్ లోను ఆ పరిసర గిరిజన పల్లెల్లోనూ తిరిగి వాళ్ళ అవసరా లేమిటో తెలుసుకొని వాళ్ళల్లో విజ్ఞానం వ్యాపింప జేయటం మృదుల చేపట్టిన ప్రాజెక్ట్లో ఒక భాగం. ఒక్కొక్క గ్రామంలోనూ కనీసం వారం రోజులేనా వుంటుంది. వాళ్ళతో కలిసి మెలిసి తిరుగుతుంది. వాళ్ళకి చదువు చెప్తుంది. అలా చెప్తున్నప్పుడు వాళ్ళల్లో చురుకైన వాళ్ళని, ఉత్సాహవంతుల్ని ఎంపిక చేసుకుని వాళ్ళని సిటీకి పంపించి ప్రత్యేకమైన కోచింగ్ యిప్పించి వాళ్ళకి. మిగిలిన వాళ్ళని ఎడ్యుకేట్ చేసే బాధ్యత అప్పగిస్తుంది. అడవులలో బాగా లోపల వుండే పల్లెలకి రవాణా సౌకర్యా లుండవు. జీపులు వెళ్తాయి. కాని జీపుల్లో వెళ్ళే పర్మిషను పోలీసు డిపార్ట్మెంట్కి; ఫారెస్ట్ ఆఫీషియల్స్కి, గవర్నమెంటు ఉద్యోగులకు మాత్రమే దొరుకుతుంది.అందులో ఆ ప్రాంతాలలో తీవ్రవాదు లున్నారనే రూమర్ వుంది అందుచేత పోలీసు నిఘా కూడా [illegible]క్కువగానే వుంది మృదుల సాధారణంగా నీలంపల్లి విలేజి వరకూ బస్సులో వెళ్ళి అక్కణ్నుంచి గుఱ్ఱం మీద ఇంటీరియర్ విలేజస్లో తిరుగు తుంది. సాధారణంగా ముగ్గురు నలుగురు కలిసి వెళ్తారు. అప్పుడప్పుడు మృదుల ఒక్కర్తే కూడా వెళ్తుంది. గిరిజనులతో కలిసి మెలిసి తిరుగుతూ వాళ్ళ విశ్వాసం సంపాదించడం వల్ల మృదులకి ఆ అడవి దారులన్నీ కొట్టిన పిండి. అడవి దారులతో ఎంతో పరిచయం వున్న వాళ్ళు తప్ప ఆ అడవుల్లో ప్రయాణం చేయడం సాహసం. మృదులని గిరిజన గ్రామాల్లో అందరూ "చిట్టిమ్మ తల్లి" అంటారు. స్వంత మనిషిలా అభిమానిస్తారు. ఆ గ్రామాలలో సైతం వాళ్ళల్లో యిప్పటికీ పాతకాలపు సంస్కృతి ఆ ఆచారాలు అలవాట్లు నిలిచి వున్నాయి. యువతరంలోకి మాత్రం ఆధునికత నెమ్మది నెమ్మదిగా వచ్చేస్తోంది. పైతరం వాళ్ళల్లో యిప్పటికీ యెంత దూరాన యే సవ్వడియైనా ఆ ధ్వని బట్టి అది యే జంతువో లేక యెవరైనా కొత్త మనుషులో సునాయాసంగా చెప్పగలరు. పగటివేళ సూర్యకిరణ ప్రసారాన్ని బట్టి రాత్రివేళ ఆకాశంలో నక్షత్రాల స్థితిని బట్టి కాలాన్ని సరిగ్గా నిర్ణయించి చెప్పగలరు. మూలికలతో అద్భుతమైన వైద్యం చెయ్యగలరు. కాని యువతరంలో ఆధునిక నాగరికత మీద మోజు పెరిగి పాత విద్యలు వెనకబడి పోయాయి. యువతరంలో చాలా మంది వేష భాషల్లో నాగరికత అలవర్చు కున్నారు. కాని చదువుల్లో మాత్రం ఇప్పటికీ బాగా వెనకబడే వున్నారు. గిరిజనుల్లో యువతరం ఉభయభ్రష్టత్వం పొందుతున్నారా అని భయం వేస్తూ వుంటుంది అప్పుడప్పుడు మృదులకి. ఎందుకంటే వయసులో వున్నఆడపిల్లల్లో చాలా మంది సినిమాలు చూడ్డం– నైలాన్ చీరలు కట్టుకోవడం– కాటుక రేఖలు దిద్దుకోవడం– ఇదే నాగరకత అనే భ్రమలో వున్నారు. వాళ్ళ మనస్సులని చదువుల వేపు మళ్ళించడం కూడా కష్టంగానే వుంది.

(ఇంకావుంది)

పెళ్ళి చూపులనాడు గోపాలం రాధను చూసి, "ఫర్వాలేదు. బాగానే వుంది" అనుకున్నాడు- ఆ మాటే వాళ్ళ అమ్మా నాన్నలతో చెప్పేడు- 'ఐతే సంబంధం ఖాయం చెయ్యమంటావా' అనడిగేరు వాళ్ళు.

ఎన్నిక

ఆదూరి వెంకట సీతారామమూర్తి




"ఇంకా వద్దు" అన్నాడు గోపాలం.

"ఏం? ఎందుకనీ" అనడిగింది వాళ్ళమ్మ-

"అమ్మాయి అందంగానే వుంది గానీ ఒకట్రెండు మార్లు కలిసి మాట్లాడితేనేగాని తత్వం బోధపడదు-

అది బోధపడకపోతే తర్వాత తన్నుకు చావాలి. సంసారం నరకప్రాయమౌతుంది" అన్నాడు గోపాలం-

ఈ 'వేమన' పద్యాలు



ఇల్లు సుమీ సంసారము
ఇల్లు సుమీ యాయుధంబు నికవిను చాలా
తల్లి సుమీ పంచాక్షరి
కల్ల సుమీ సతులవలపు గదరా వేమా.

'రోజులు మారిపోయాయి. సరే కానీ' అన్నాడు గోపాలం నాన్న.

గోపాలం అమ్మానాన్న యీ విషయాన్ని రాధ అమ్మా నాన్నలతో చెప్పారు-

"మాట్లాడుకోమనండి. మాకేం అభ్యంతరం లేదు" అని గ్రీన్ సిగ్నల్ యిచ్చేరు వాళ్ళు- వాళ్ళకి వాళ్ళమ్మాయి మీద గొప్ప నమ్మకముంది- ఈ సంబంధం తప్పక కుదురుతుందన్న ఆశ కూడ వాళ్ళకి బాగానే కలిగింది.

అందుకే సరేనన్నారు-

అంతే!

ఆ శనివారమే రాధని వెంకటేశ్వరస్వామి కోవెలకి వెళ్దాం రమ్మని కబురు చేసేడు గోపాలం-

రాధకి కూడ అది పరీక్షా సమయమని తెల్సు- గోపాలం ఆమెకు నచ్చేడు- తను కూడ అతనికి

ఎన్నిక

నచ్చేలా ప్రవర్తించాలి. అనుకుంది-

శనివారం సాయంకాలం తనకు నచ్చిన ఆకాశ నీలం పాలిస్టర్ చీర కట్టుకుని, మేచింగ్ బ్లౌజు వేసుకుని జడలో ఫల సంపంగి పెట్టుకుని అందంగా తయారై గోపాలం చెప్పిన చోటుకి వచ్చింది.

రాధ అందానికి గోపాలం ఆశ్చర్యపోయినా ఆ రోజు అట్టే మాట్లాడలేదతను. రాధ కూడ నాలుగైదు మాటలు పొడి పొడిగానే మాట్లాడింది-

ఆ మరుచటి రోజు ఆదివారం బీచికి వెళ్దాం రమ్మన్నాడు గోపాలం- ఈ మారు రాధ అత్యంత ఆకర్షణీయంగా కళ్ళు చెదిరేలా వచ్చింది- లేటెస్ట్ డిజైన్‌గల కంచి పట్టు చీర కట్టుకుని తలలో మల్లె చెండు పెట్టుకుంది- కళ్ళకు కాటుక దిద్దింది.

ఆమె అందానికి అదిరి పడ్డాడు గోపాలం- అయినా ఆ రోజూ ఆమెతో అట్టే మాట్లాడలేకపోయాడు. పాపం సిగ్గేమోనని రాధే కాస్త చొరవ తీసుకుని ముందుకు వెళ్ళి అతనికేవేం స్వీట్స్ యిష్టమో కనుక్కుంది-

ఆ తర్వాతి బుధవారమే ఏదో సెలవు కలిసొచ్చింది గోపాలానికి- ముచ్చటగా మూడో మారు రాధని ఎ.సి. హాల్లో ఆడుతున్న కొత్త సినిమాకు రమ్మన్నాడు-

'సరే- ఇంత వరకూ వచ్చేక తప్పుతుందా. చేసుకోక ఏం చేస్తాడు' అని రాధ తల్లి తండ్రులు ఆమెను పంపించేరు-

హాలు ముందు రిక్షా దిగుతున్న రాధను చూసి నీరుగారిపోయేడు గోపాలం- చిన్న పువ్వులున్న తెల్ల వాయిల్ చీర కట్టుకుంది రాధ- తెల్ల బ్లవుజు వేసుకుంది- తలలో సన్నజాజులు తురుముకుంది.

"టిక్కెట్లు తీసుకున్నారా" అనడిగింది రాధ దిగుతూనే-

జేబులో టిక్కెట్లున్నా "లేదు- దొరకలేదు- ఇంటికి పోవడమే" అన్నాడు గోపాలం.

"పోనీ బీచ్‌కి వెళ్దామా" అంది రాధ.

"ఒద్దు- తల నొప్పిగా వుంది" అంటూ స్కూటర్ స్టార్ట్ చేశాడు-

నిశ్చేష్టురాలై వుండిపోయింది రాధ.

* * *

"ఇంత అయ్యాక యిప్పుడొద్దంటే బావుంటుందట్రా? అసలేమైందీ... అందంగానే వుందన్నావుగా- మాట్లాడే నెపంతో పిల్చుకుని కూడ వెళ్లావుగా... ఏమైందసలూ" అడిగింది గోపాలం వాళ్ళమ్మ-

గోపాలం వెంటనే ఏం చెప్పలేదు- నాలుగైదు రోజులు వరసగా అడిగేక ఓరోజు సాయంకాలం నింపాదిగా చెప్పేడు-

"ఆ అమ్మాయికి చీర కట్టుకోడం కూడ తెలీదమ్మా. ఇంకెలా?"

కొడుకు మాటలకు విస్తుపోయిందావిడ-

"హవ్వ! అదట్రా... పోనీ నేర్చుకుంటుందిలే-పరికిణీ వోణీలే యిన్నాళ్ళూ వేసుకునుంటుంది-కుచ్చిళ్ళు సరిగా పెట్టుకోడం రాదో ఏమిటో? అంత మాత్రానికేనా?" అంది

"అది కాదమ్మా. నా ఆలోచనా పద్ధతికే ఆ పిల్ల తగదనిపించింది- నాకీ సంబంధం ఒద్దు" అన్నాడు గోపాలం.

"పోన్లే- ఇంతకీ జరిగిందేదో సరిగా చెప్పు" అడిగిందావిడ

"ఏముందీ- అందంగా వుంటే సరా! ఆ అమ్మాయికి ఏ పని ఎప్పుడు చెయ్యాలో తెలిసినట్టు లేదు- గుడికి రమ్మన్నప్పుడు పాలిస్టర్ చీర కట్టింది- బీచికేమో పట్టు చీరతో తయారైంది- శీతాకాలం... అందులోనూ ఎ.సి. హాల్లో సినిమాకి రమ్మంటే వాయిల్ చీర కట్టుకొచ్చింది- ఇప్పుడు చెప్పు- ఏ చీర ఎప్పుడు కట్టుకోవాలో కూడ తెలియని దాన్ని నేనెలా కట్టుకునేది" అంటూ మరో మాటకి ఆస్కారమివ్వకుండా బయటకెళ్ళిపోయాడు గోపాలం. □

"


ప్రెషర్ కుక్కర్స్ డీలర్‌నైన నేను, ఏది భద్రతగల కుక్కరో, ఏది మరింత భద్రతాయుక్తమైనదో చెప్పగలను. అయితే వాటి అన్నింటిలోను అత్యంత భద్రమైనది న్యూ ప్రెస్టీజ్. కనుక మీరు మీ శ్రీమతికి న్యూ ప్రెస్టీజ్‌ని కొనిపెట్టారంటే, మీకు ఆమెపట్ల మిక్కిలి మక్కువ కలదని నిరూపిస్తున్నారన్న-మాట. మరియు ఆమె శ్రేయస్సుకే అత్యధిక ప్రాధాన్యాన్ని యిస్తున్నారన్న మాట-సర్వదా.

న్యూ ప్రెస్టీజ్
ఎంత భద్రమైనదో చూడండి


100% SAFE

నూటికి నూరు పాళ్ళుభద్రతను చేకూర్చే అద్వితీయమైన గాస్కెట్ రిలీజ్ సిస్టం (జి ఆర్.ఎస్.) ఒక్క న్యూ ప్రెస్టీజ్‌కి మాత్రమే కలదు. 'వెయిట్‌వెంట్'



పూడుకొనిపో యినట్లయితే, కుక్కర్ లోపల మితిమించిన ఒత్తిడి ఏర్పడుతుంది. ఇది కుక్కర్‌కు అత్యంత సమీపములో వున్న వ్యక్తికి ప్రమాదకరంగా పరిణమించవచ్చును.

న్యూ ప్రెస్టీజ్ అయితే, మితిమీరి ఏర్పడిన నీటి ఆవిరి జి.ఆర్.ఎస్‌ను బయటకు నెట్టుతుంది. తత్ఫలితంగా జి.ఆర్.ఎస్. ఆవిరిని భద్రంగా, రూఢిగా క్రిందికి విడిచిపెడుతుంది. గాస్కెట్‌ను ఒక స్పూన్‌తో లోపలికి నెట్టండి.



అంతే, ప్రెషర్ కుక్కర్ తిరిగి వినియోగానికి సిద్ధంగా వుంటుంది.
న్యూ ప్రెస్టీజ్ అయితే ఎన్నడూ అణుమాత్రంకూడా ప్రమాదం వుండదు.
అందుచేతనే ఎట్టి పరిస్థితులలోనైనప్పటికి అది అత్యంత భద్రమైనది- సర్వదా."

భార్యపై నిజమైన ప్రేమగలవారు ప్రెస్టీజ్ వద్దని ఎట్లా అంటారు



ప్రెస్టీజ్

Prestige 25 SILVER JUBILEE 1984-85

TTK తయారి.

న్యూ ప్రెస్టీజ్ ఒక్కటి మాత్రమే 100% భద్రమైనది. న్యూ ప్రెస్టీజ్ ఒక్కదానికి మాత్రమే జి.ఆర్.ఎస్. కలదు.

MAA (S) TTP 3B TEL 85



సచిత్ర మంజీరనాదం

కొనకాలల సువర్ణకన్నన

(గత సంచిక తరువాయి)

ఆ రోజే రసన్ రాజావారి దివాణానికి వెళ్ళే రోజు.

ఇల్లంతా హడావిడిగా వుంది.

తల్లి, అన్నలు రసన్‌ని వదలకుండా ఏవేవో నీతులు బోధిస్తున్నారు.

"రసూ!... నువ్వెళ్ళేది తాతగారింటిక్కాదు. రాజావారి ఆశ్రయంలోకి. అక్కడ చాలా జాగ్రత్తగా వుండాలి. రాజాగారి నీడంటే పడగనీడే.... ఎన్ని సుఖాలుంటాయో అన్ని కష్టాలూ వుంటాయి. ఎలాగో సర్దుకు పోవాలి." అంటూ అప్పగింతలు పెట్టాడు తండ్రి.

అవున్నాన్నా! రాజావారి దగ్గర తల్లోనాలుకలా వుండి మాకూ, నీకూ కూడా మంచిపేరు తేవాలి. వారు చెప్పించే విద్యని శ్రద్ధగా చదుకుని దేశమే గర్వించేలా చెయ్యాలి. కళ్ళ నీరు నిండుతుండగా, కొడుకుని అక్కున చేర్చుకుని అనునయించింది మాయ.

ఇంక అన్నలు, వదినలు, ఇరుగు పొరుగు అందరూ అతనికెన్నో మంచి మాటలు చెప్పి ఆశీర్వదించారు.

సాయంత్రం అవుతుండగా నలుగురు సైనికులు, చక్కని రథం సూర్యదేవ్ ఇంటి గుమ్మం ముందు నిల్చాయి.

"చూశావా!... రాజావారు ఏం చేసినా ఘనంగానే వుంటుంది!" గర్వంగా అన్నాడు సూర్యదేవ్.

ఓ సైనికుడు రథంలోంచి వెల్వెట్ గుడ్డలు కప్పిన రెండు బంగారు పళ్ళాల్లో ఏదో తెచ్చి గుమ్మంలో పెట్టి రాజావారిమ్మన్నట్టు చెప్పాడు.

మరోసారి అందరూ రసన్‌కి వీడ్కోలు చెప్పారు కన్నీటితో.

ఆ కన్నీరెందుకమ్మా!... నేను వెళ్ళేది చిత్రలేఖనం నేర్చుకోనడానికేగా" నవ్వుతూ అన్నాడు రసన్.

వాళ్ళ మొహాల్లో వున్న దిగులు అతని మొహంలో మచ్చుకైనా లేదు.

అతనితో పాటు తిరిగే కుర్రకారంతా దిగులుగా రథం దగ్గర నిల్చున్నారు.

అందరి దగ్గరా శలవు తీసుకుని రథం ఎక్కాడు రసన్.

"రసన్‌గాడి చరిత్రే మారిపోయింది! తెల్లారి లేచింది మొదలు ఏ దొడ్లో దొంగతనం చేద్దామా అని ఆలోచించే రసన్ ఇప్పుడు రాచ మర్యాదలతో రాజావారి దివాణాని కెళ్తున్నాడు! ఇంతకన్నా ఆశ్చర్యకరమైన విషయం మరొటుంటుందా?" అనుకున్నారు అతగాడి గురించి పూర్తిగా తెలిసిన ఆ ప్రాంతాల వాళ్ళు.

రాజావారి దివాణం ముందు ఆగింది రథం. రథం దిగుతున్న రసన్ యువరాజులా కనిపించాడు చూపరులకి.

అతన్ని రాజావారి ముందుకు తీసికెళ్ళారు.

ప్రభువులికి ప్రణామం చేశాడతను.

"ఈ నాటి నించీ నువ్వు మా దివాణంలోని మనిషివి. నీ మకాం... మా వుద్యానవనంలోని కుటీరంలో. భక్తి శ్రద్ధలతో విద్య నేర్చుకో" అన్నాడు రాజా పాంధూ.

రసన్ వినయంగా తల వూపాడు.

మరి నాలుగు మాటలు చెప్పి, అతన్ని కుటీరానికి తీసికెళ్ళి పొమ్మని చెప్పాడు పాంధూ సైనుకులతో.

రసన్ మరోసారి తను రాజావారికి వంగి నమస్కరించి భటులతో వుద్యానవనం కేసి వెళ్ళాడు. అక్కడ ఓ వృద్ధుడు కూర్చుని ఏదో ధ్యానం చేసుకుంటున్నాడు. అతను రసన్ గురువుగా పరిచయం చేశారు సైనికులు.

అయిదు నిమిషాల తర్వాత కళ్ళు తెరిచిన ఆ వృద్ధుడికి రసన్ని పరిచయం చేసి, అతని దగ్గర శలవు తీసుకుని వెళ్ళిపోయారు.

రసన్ గురువుగారికి ప్రణామం చేశాడు.

"రా! ... నీ పేరు రసన్ కదూ!" అన్నాడు గురువు.

అతను వినయంగా తల వూపాడు.

తర్వాత అతని విద్యని పరీక్షించాడు గురువు. అతను సామాన్య చిత్రకారుడు కాడనీ, పుట్టుకతోనే సరస్వతీ కటాక్షం వుందనీ, అచిరకాలంలో తనని మించిన చిత్రకారుడౌతాడనీ గ్రహించాడు.

గురుపూజ చేసి చిత్రలేఖనంలోని మెళకువలు నేర్చుకోసాగాడు రసన్.

అతనికి వెర్రి ఆనందంగా వుంది.

జరిగిన కథ –8 : భానుగుహ దగ్గర తవ్వకాలలో అరవింద్‌కు 'ప్రేమకు మరణం లేదు' పుస్తకం దొరుకుతుంది. రాజా పాంధూ, ఆయన కూతురు చందనల గురించి, వ్యాపారి సూర్యదేవ్, ఆయన చిన్నకొడుకు, గడుగ్గాయి అయిన రసన్ గురించి ఆ పుస్తకంలో రాసి ఉంటుంది. రసన్‌ను రాజుగారు ఆస్థానానికి పిలిపించి చిత్రకళాభిరుచిని ప్రశంసించి, రసన్ చిత్రకళాభ్యాసానికి ఏర్పాట్లు చేస్తారు. ముందు ఇష్టం చూపని రసన్, తోటలో చందనతో కలిసిన స్నేహం వల్ల రాజాశ్రయంతో చిత్రకళ నేర్చుకోవడానికి సిద్ధపడతాడు.

రాజావారి ఆదరణ లభించినందుక్కాదు. చిన్నారి చందనతో రోజూ కబుర్లు చెప్పుకోచ్చుని.

చందన ప్రతి సాయంత్రం తోట కొచ్చేది. రసన్‌తో ఎన్నో కబుర్లు చెప్పేది. అతను చిత్రించే చిత్రాన్ని తన్మయత్వంతో చూసేది.

అంతకు ముందు రసన్ గురించి మంచి అభిప్రాయం లేకపోయినా రాజావారి దయకి పాత్రుడవడాన దివాణంలో అందరూ అతన్ని అభిమానించ సాగారు.

ఉదయం పూట గురువు గారి దగ్గర విద్య అభ్యసించడం, మధ్యాన్నం దీక్షగా సాధన చెయ్యడం, సాయంత్రం రాకుమారితో కబుర్లు, కథలూ చెప్పుకుంటూ గడపడం రసన్ దినచర్యగా మారిపోయింది.

ఎప్పుడో నెలకోసారి గురువుగారి అనుమతితో ఇంటికెళ్ళొచ్చే వాడు. ఒకోసారి అతని అన్నలు, తండ్రి వచ్చి చూసి పోతూండే వారు.

అతనికి ఒక్క రోజు రాకుమారిని చూడకపోతే తోచేదికాదు. రాకుమారికీ అంతే! అతనికి ఆమె పాదాల శిరిమువ్వలంటే ప్రాణం. గంటలు గంటలు గడపగలడా మంజీరాలని చూస్తూ. అంతేకాదు, ఏ చిన్న చిత్రం గీసినా చందనకు చూపించే వాడతను. ఆమె తన అభిప్రాయాన్ని చెప్పేది. అప్పుడే అతనికి తృప్తిగా వుండేది.

అలా రోజులు, వారాలు, నెలలు, సంవత్సరాలూ సాఫీగా దొర్లి పోతున్నాయి.

రసన్, చందనల మధ్య స్నేహం మరింత పటిష్ఠమయింది. రసన్ చిత్రకళలో పూర్తి పాండిత్యం సంపాదించాడు. రాజావారి ఆజ్ఞానుసారం ఎన్నో చిత్రాలు చిత్రించి ఇచ్చాడు.

ఆ రోజు చందన వస్తూనే –

"రసన్! ... ఇవాళ నా చిత్రాన్ని గియ్యాలి" అంది.

"లాభంలేదు!" పెదవి విరిచాడతను.

"ఏమ్మా?" బుంగమూతి పెట్టింది చందన.

"మీ దగ్గర కుదురు లేదు. కాస్సేపు కదలకుండా కూర్చోమంటే కూర్చోర ఎలా గియ్యడం?"

ఈ సారి కూర్చుంటాను" బుద్ధిగా అందామె.

"ఇలా చాలా సార్లయింది. చిత్రం గియ్యడం మొదలు పెట్టగానే. "న వల్లకాదు బాబూ" అని ఎన్నిసార్లు లేచి పోలేదూ" అన్నాడు రసన్.

"నిజంగా ఈ సారి కదలకుండా కూర్చుంటాను!" నమ్మకంగా అంది చందన.

"సరే! రండి!" అంటూ కుంచెలు, స్టాండు, రంగులు సిద్ధం చేసుకున్నాడ రసన్.

ఆమె ఓ చెట్టు కింద తిన్నె మీద కూర్చుంది.

అతను చిత్రం గియ్యడం మొదలుపెట్టాడు.

పది నిమిషాలు అలా కదలకుండా కూర్చుంది చందన. ఆ విసుగొచ్చేసింది. అయినా అతి బలవంతంగా కూర్చుని అతను గీసే చిత్రాన్ని ఓరకంట గమనిస్తోంది.

"చందా!"

పరిచితమైన ఆ స్వరానికి చివ్వున తల తిప్పి చూసింది చందన.

అంతే! ఆమె కళ్ళు తళుక్కుమన్నాయి.


గభాల్న లేచింది.

"అమ్మాయిగారూ!" కంగారుగా అన్నాడు రసన్.

ఆమె వినిపించుకోలేదు. తనని పిల్చిన కుర్రాడి దగ్గరికి పరిగెత్తి అతని చెయ్యి పట్టి వూపుతూ..

"ఎప్పుడొచ్చావ్ బావా?" అంది ఆనందంగా.

"ఇంతకు ముందే. ఇక్కడేం చేస్తున్నావ్?" దాదాపు రసన్ ఈడే వున్న ఆ



మంజీరనాదం

రాదు రాకుమారుడిలా వున్నాడు.

"ఇదిగో! రసన్ చేత చిత్రం గీయించుకుంటున్నాను. రసన్! ఇతను మా బావ ...మ్! అంటే మా అత్త కొడుకు..." నిర్ఘాంతపోయి నిల్చున్న రసన్‌కి అతన్ని ...చయం చేసింది చందన.

రసన్ వినయంగా నమస్కరించాడు. చక్రవర్తి ఏకైక కుమారుడైన అతను ...న్ కేసి అదోలా చూశాడు.

"బావా! రసన్ బొమ్మలు ఎంత బాగా వేస్తాడో తెలుసా! నాన్నగారికి ...కనంటే చాలా ఇష్టం. నాక్కూడా" గడగడా చెప్పుకుపోతోంది చందన.

"ఉఁహు" హుందాగా తల పంకించాడతను.

"రసన్ ఈ సారి తప్పకుండా కుదురుగా కూర్చుంటాను... నిజం! ఒట్టు! ...ప్పుడు మా బావ బొమ్మ గీస్తావా?" అంది చందన. రసన్ విక్రమ్ కేసి చూశాడు.

"ఛ! నాకేం అక్కర్లేదు... అంతగా నీక్కావాలంటే మా ఇంట్లో పెద్ద పెద్ద ...త్రకారులు చిత్రించిన వెన్నో చిత్రాలు వున్నాయి. అవి పంపుతాను" దర్పంగా ...న్నాడు విక్రమ్.

రసన్ మొహం చిన్నబోయింది.

"పోన్లే!...రసన్! ఒస్తాను!" అంటూ విక్రమ్ చెయ్యి పట్టుకుని రాజమహల్ ...ు నడిచింది చందన.

నిర్ఘాంత పోయినట్టు అలాగే నిల్చుండి పోయాడు రసన్. అతని మనసంతా ...దుగా అయిపోయింది.

* * * *

రసన్ గురువుగారు చెప్పినట్టు రంగులు దిద్దుతున్నాడో చిత్రపటానికి.

"రసన్!" పరిగెత్తుకొచ్చింది చందన.

గభాల్న తల తిప్పాడతను....

ఒంటరిగా వచ్చిన ఆమెని చూడగానే అతని మొహం వెలిగిపోయింది. ...రణం, నాలుగు రోజులుగా విక్రమ్‌తో తప్ప ఆమె ఒంటరిగా రావడమే లేదు.

"రండమ్మాయిగారూ!... ఇవాళ... మీ చిత్రం గియ్యనా?" అన్నాడు ...త్సాహంగా.


ఆ పిల్ల నవ్వింది.

సన్నజాజులు పకపకలాడినట్టు, పూరేనియలు కురిసినట్టుందా నవ్వు రసన్ ...ళ్ళకి.

తన్మయత్వంగా చూస్తుండి పోయాడు.

"రసన్!" గట్టిగా పిల్చింది చందన.

అతను తేరుకుని.



"ఏవిటమ్మాయిగారూ? .. ఈ వేళప్పుడొచ్చారు?" అన్నాడు చిన్నగా నవ్వుతూ.

"నేను మా తాతగారి వూరెళ్తున్నాను" అంది చందన.

"ఏవిటి?" అతని చేతిలోని కుంచె జారిపోయింది.

"మా బావతో పాటు నేను కూడా మా తాతగారి వూరెళ్తున్నాను... ఆ వూరు చాలా బావుంటుంది. ఎప్పుడైనా నిన్నోసారి తీసికెళ్తాలే!"

"మళ్ళీ... ఎప్పుడొస్తారు?" నీరసంగా అన్నాడు రసన్.

"పది రోజుల్లో వచ్చేస్తాను!"

"పది రోజులా?"

"ఆఁ! పది రోజులే!... వస్తానూ... అక్కడ రథం సిద్ధంగా వుంది. నీకు చెప్పెళ్దామని వచ్చాను!" అంటూ, అతని జవాబు కోసం చూడకుండానే పరిగెత్తింది చందన.

రసన్ నీరసంగా కూలబడి పోయాడు.

అతిభారంగా మూడు రోజులు గడిచిపోయాయి.

రసన్ రోజులు లెక్కబెట్టుకుంటున్నాడు.

ఆమె కనిపించకపోతే అతనికి పిచ్చెక్కేలావుంది.

"నాకేమౌతోంది?.... రాకుమారి కనిపించక పోతే నాకెందుకు ఇంత నిస్పృహ కలుగుతోంది? అయినా రాకుమారి కలకాలం ఇక్కడుంటుందా?... ఏదేశానికో కోడలిగా వెళ్ళదూ?.... ఈ మాత్రానికే నేనిలా అయిపోతే ఆమె పెళ్ళయి వెళ్ళిపోతే ఎలా భరించగలడు? అందుకే ఆమె ధ్యాస మళ్ళించుకోవాలి" అనుకున్నాడు.

ఆమెగురించి మర్చి పోవడానికి తోటంతా కలియతిరుగుతూ చక్కని దృశ్యం కనిపించిన చోటల్లా చిత్రంగా రూపొందిస్తూ మరో రెండు రోజులు గడిపాడు.

ఆరాత్రి అతని కంటి మీదికి కునుకేరాలేదు. తెలతెలవారుతూండగా రెప్పలు బరువుగా మూతలు పడ్డాయి. తూరుపున వెలుగు రేఖలు విచ్చుకోకుండానే తృళ్ళిపడి లేచాడు.

కారణం అతను అభిమానించే రాకుమారి పాద మంజీరాల మువ్వల సవ్వడి అతని చెవిన పడడమే!

"రసన్!" మృదు మధురంగా వుందామె పిలుపు.

"అమ్మాయిగారూ!" గభాల్న లేచి ఆమె ఎదురుగా వచ్చాడతను.

"నేనొచ్చేశాను!" తళతళలాడుతున్న కళ్ళతో అతనికేసి ఆప్యాయంగా చూస్తూ అంది చందన.

అతని మొహంలో వేయి పున్నముల వెలుగు తొంగి చూసింది.

"నాకక్కడ ఏం బాగాలేదు. ఏడ్చి రాగాలు పెట్టి మరీ వచ్చేశాను!" నవ్వుతూ అంది చందన.

అతనూ హాయిగా నవ్వేశాడు.

"మాబావకి కోపం కూడా వచ్చింది!" అమాయకంగా అంది చందన.

"ఎందుకు?"

"కనీసం పది రోజులైనా వాళ్ళింట్లో వుండనందుకు!"

"వుండకపోయారా?" ఒణుకుతున్న స్వరంతో అన్నాడు రసన్. ఆమె నవ్వింది తియ్యగా.

"నాకక్కడ బాగాలేదు... రాత్రులు ఒకటే కలలు. ఆ కలల్లో నువ్వే కనిపించావ్!... అన్నట్టు బావ, తన చిత్రాలు ఎవరో పెద్ద చిత్రకారుడు గీశాడని గొప్పలు చెప్పాడా? ప్చ్! ... అస్సలు బాగాలేవు. నువ్వేసిన బొమ్మలే ఎంతో బావున్నాయి. ఆమాటే చెప్తే బావ కుళ్ళుకున్నాడు!" నవ్వింది చందన మళ్ళీ.

పొంగిపోయాడు రసన్.

"అయితే ... మీచిత్రాన్ని.... తప్పకుండా గియ్యాలి" అన్నాడు వుత్సాహంగా.

"అలాగే!.... రేపు సాయంత్రం వస్తాను" అంటూ వెళ్ళి పోయింది చందన.

"ఈ సారి అమ్మాయిగారి చిత్రాన్ని చాలా జాగ్రత్తగా గియ్యాలి.... విక్రమ్ చూసి అదిరి పోవాలి!" అనుకున్నాడు రసన్.

ఇంక ఆరాత్రి నిద్ర పట్టలేదతనికి.

తను ఆమె చిత్రాన్ని చిత్రిస్తున్నట్టు, ఎన్నడూ లేంది ఆమె కదలకుండా ప్రతిమలా కూర్చున్నట్టు, ఏ చిత్రమూ గియ్యనంత అందంగా ఆమె చిత్రపటాన్ని చిత్రించినట్టూ వూహించుకున్నాడు.

ఆ చిత్రాన్ని గురువుగారే గాక, రాజావారూ, ప్రజలూ అందరూ మెచ్చుకుని

తనని అందలాని కెక్కించేసి నట్టూ కూడా అనుభూతి చెందాడు.

అతి భారంగా తెల్లవారింది.

సూర్యోదయం కాకుండానే చిత్రీకరణక్కావలసిన వన్నీ అమర్చుకున్నాడు.

పూలకోసం వచ్చిన దాసీ అది చూసి-

"ఏం రసన్!.... ఇంత పొద్దున్నే ఏం గీస్తున్నావ్?" అంది.

"అమ్మాయిగారి చిత్రం" ఠకీమని అన్నాడు రసన్.

తృళ్ళిపడిందామె.

"అమ్మాయిగారి చిత్రపటమా?"

"అవును..." ఆమెముహంలో మారే భావాలు గమనించ కుండానే అన్నాడు రసన్.

"రాజావారు గియ్యమన్నారా?" అంది దాసీ.

"ఉహుఁ! అమ్మాయిగారే గియ్య మన్నారు!"

"బావుంది. పాత చిత్ర పటాల్ని చూసి, రాజావారి పూర్వీకుల చిత్రాలు గీశావ్.... కానీ అమ్మాయిగారి చిత్రాలు ఇటీవల వేయించినవే.... అదీ మీగురువుగారు వేసినవి. మరి నువ్వెందుకు మళ్ళీ వెయ్యడం?" అంది దాసీ ఆశ్చర్యంగా.

అతనికేం జవాబు చెప్పాలో తోచలేదు.

"అమ్మాయిగారి ఏ చిత్రపటాన్ని చూసి గీస్తున్నావ్? "మళ్ళీ ఆమే అడిగింది కుతూహలంగా.

"అమ్మాయిగార్ని చూసే..." అనబోయిన రసన్ ఎందుకో అలా అన్లేదు.

"ఇంకాఏం అనుకోలేదు" అనిమాత్రం అన్నాడు.

దాసీ మరిరెట్టించలేదు. పూలుకోసుకుని వెళ్ళిపోయింది.

అప్పట్నించి రాకుమారిని ఏ భంగిమలో చిత్రించాలా అన్న ఆలోచనలో పడిపోయాడు రసన్.

నిమిషమొక యుగంలా సాయంత్రందాకా గడిపాడు.

సాయంత్రం అవుతుండగానే ఇద్దరు దాసీలతో వచ్చింది చందన.

అతను వుత్సాహంగా లేచాడు.

"మీరెళ్ళి రెండు మూడు గంటలాగి రండి" ఆజ్ఞాపించింది చందన దాసీలని. వాళ్ళు వెళ్ళి పోయారు ఆట విడుపులా, కబుర్లాడుకోవడానికి.

"ఇంక నా చిత్రం గియ్యి" అంది చందన.

అతను ఆమెనో భంగిమలో కూర్చోపెట్టి కుంచె చేతిలోకి తీసుకున్నాడు.

నిమిషాలు గడిచి పోతున్నాయి.

చిత్రం తయారవుతోంది.

జీవకళ వుట్టి పడుతున్నట్టుందా చిత్రం పూర్తి కాకుండానే.

ఎన్నడూ లేనంత కుదురుగా కూర్చుంది చందన.

దాదాపు చిత్రం తయారయింది.

రసన్ తుది మెరుగులు దిద్దుతున్నాడు.

చందన కదలకుండా కూర్చునే చెట్లనీ, చెట్ల మీది పక్షుల్ని చూస్తోంది.

అప్పుడే ఓ సంఘటన జరిగి పోయింది.

రెండు కోతి పిల్లలు అక్కడ వందగజాల దూరంలో వున్న చెట్టుకొమ్మని పట్టుకుని వుయ్యాలలా వూగుతున్నాయి.

ఆదృశ్యం చూసిన చందన గభాల్న లేచి వుత్సాహంగా వాటి కేసి పరిగెత్తింది.

ఆమెకాలికి స్టాండ్ కోడు తగలి అది పడిపోవడం పక్కగా వున్నరంగులన్నీ చిత్రం మీద ఒలికి చిత్రం అంతా పాడయి పోవడం క్షణాల్లో జరిగి పోయింది.

జరిగిందానికి చందన కొయ్యబారి పోయింది.

రసన్ కళ్ళు ఎర్రబడ్డాయి.

కష్టపడి చిత్రించిన చిత్రం పాడయిపోయిందన్న బాధ ఉచితానుచితాల్ని మర్చి పోయింది. పడిపోయిన స్టాండ్‌ని పిచ్చి వాడిలా విరిచేశాడు. చిత్రాన్ని తుంపులుతుంపులుగా చించేశాడు. అంతటితో ఆగక స్టాండ్‌కోడుని చందన మీదికి విసిరాడు.

అది వెళ్ళి ఆమె తలకి తగిలి రక్తం చిమ్మింది.

కెవ్వుమంది చందన.

అప్పటికి స్పృహలో కొచ్చాడు రసన్.

కొత్త శీర్షిక

రచయిత్రి



జవాబులు

సుప్రసిద్ధ రచయిత్రి శ్రీమతి రావినూతల సువర్ణాకన్నన్ తమ సీరియల్ నవల "మంజీర నాదం"పై పాఠకుల ప్రశ్నల సమాధానాలు ఇస్తారు. ఈ అవకాశాన్ని వినియోగించుకోదలచిన పాఠకులు తమ ప్రశ్నలని 'రచయిత్రి జవాబులు' శీర్షిక పేర సంపాదకుడు, ఆంధ్రసచిత్ర వారపత్రిక గాంధీనగరం, విజయవాడ –520003 అనే చిరునామాకి పంపవచ్చును. రచయిత్రి ఎంపిక చేసిన ప్రశ్నలని, వాటికి ఆమె ఇచ్చిన సమాధానాలని వారం వారం ఈ సీరియల్ పేజీలలో ప్రచురించగలము. ప్రతి వారం రచయిత్రి ఉత్తమంగా ఎంపిక చేసిన ప్రశ్నని పంపిన వారికి ఆమె రాసిన నవల ఒకటి బహుమతిగా లభిస్తుంది. పాఠకులు ఈ అవకాశాన్ని వినియోగించుకోగలరని ఆశిస్తున్నాము. –సం

భయంతో ఒణికి పోయాడు.

ఆదెబ్బ తనకే తగిలినట్టు మెలికలు తిరిగి పోయాడు.

గభాల్న ఆమెదగ్గరికి పరిగెత్తాడు.

అయితే చందన నిల్చోలేదు.

పెద్దగా ఏడుస్తూ వెళ్ళిపోయింది.


నిశ్చేష్టుడయి పోయాడు రసన్.

తన ఆవేశానికి సిగ్గుపడ్డాడు. పశ్చాత్తాపపడ్డాడు. తనని తానే తిట్టుకున్నాడు. అదే కోడుని తీసుకుని తలమీద బాదుకుని గాయం చేసుకున్నాడు. రాజావారు వేసే శిక్షకోసం ఎదురు చూస్తూ కూలబడి పోయాడు.

గంటలు గడిచాయి.

అతనికోసం ఎవరూ రాలేదు.

ఎవరైనా వస్తారనిగానీ, తనకి కఠిన శిక్ష పడుతుందని గానీ అతనికి భయంగా లేదు. కానీ తను కొట్టిన ఆదెబ్బకి రాకుమారి ఎంత బాధ పడుతోందో అనుకుంటేనే అతనికి దుఃఖం పొంగుకొస్తోంది.



మంజీరనాదం

"అసలు నాకేవైందివాళ?... ఏదెయ్యం పట్టింది? రాజావారి వుప్పు తింటూ, రాజావారి దయాదాక్షిణ్యాలతో విద్యనభ్యసిస్తూ.... ఆ రాజావారి ప్రాణప్రదమైన ముద్దు బిడ్డ, ఏకైక సంతానం అయిన రాకుమారి మీద దెబ్బతీశానంటే... నాకేదో దెయ్యం పట్టింది! ఈ నేరానికి శిక్ష అనుభవించాల్సిందే!" అనుకున్నాడు పదేపదే.

గంటలు గడిచి రాత్రయిపోయింది. కానీ అతని దగ్గరికెవరూ రాలేదు.

తెల్లవార్లూ..... అక్కడే కూర్చుండి పోయాడు.

మర్నాడు ఇద్దరు భటులు వచ్చారతని దగ్గరికి.

అతని గుండె దడదడలాడింది.

గభాల్న లేచాడు.

వాళ్ళిద్దరూ సరాసరి విరిగి పడివున్న స్టాండ్ దగ్గరి కొచ్చారు.

"పదండి!" అన్నాడు రసన్ వాళ్ళు రమ్మనకముందే.

"ఎక్కడికి?" అన్నాడొకతను.

"రాజావారి దగ్గరికి!"

"ఎందుకు?"

"మీరొచ్చింది నాకోసమేగా?" గొణిగినట్టు అన్నాడు రసన్.

"నీకోసమే గానీ నిన్ను తీసికెళ్ళడానిక్కాదు!"

అర్థంకానట్టు చూశాడు రసన్.

"ఇదిక్కడ పెట్టించడానికి!" అంటూ విరిగి పడిన స్టాండు ముక్కల్నీ, కేన్వాస్‌నీ, పగిలి పోయిన రంగు గాజుగిన్నెల్నీ తీసేసి, వాటి స్థానంలో నే అన్నీ కొత్తవి అమరుస్తున్నారు.

"ఇవి.... ఎవెవరిచ్చారు?" తడారి పోతున్న గొంతుతో అన్నాడు రసన్.

"ఎవరేవిఁటి?... ఇక్కడ నీకన్నీ ఎవరిస్తున్నారు?" చిరాగ్గా అన్నాడొకతను కాస్త దూరంలో వున్న స్టాండ్‌ని తెస్తూ.

"కానీ.... ఇది.... పాడయి పోయిందని...." అతని మాట పూర్తి కాకుండానే–

"ఇవన్నీ కోతిమూక వచ్చి నాశనం చేసిందటగా? అమ్మాయిగారు చెప్పారు. పాపం! రాకుమారి గారిక్కూడా దెబ్బతగిలిందిట! అయినా తన దెబ్బ సంగతి పట్టించుకోకుండా, మళ్ళీ నీకిబ్బందవుతుందని ముందు ఇవన్నీ ఇక్కడ పెట్టించమని రాజా వారితో చెప్పారు. రాజావారు చెప్పగానే మేం తెచ్చాం!" గడగడా చెప్పాడొకతను.

రసన్‌కి ఆనందం, దుఃఖం పొంగి వచ్చాయి,

అతన్ని గమనించకుండానే ఎక్కడి వక్కడ పెట్టేసి విరిగి పోయిన ముక్కల్ని తీసుకుని వెళ్ళి పోయారు భటులు.

రసన్ నిల్చున్న చోటే కూర్చుండి పోయాడు.

"అమ్మాయిగారు ఎంత మంచివారు!" పదేపదే అనుకున్నాడు. అంతకుముందుకన్నా వెయ్యిరెట్లు అభిమానం పెరిగింది తనకి చందన మీద.

ఆమెని చూసి కాళ్ళంటి మరీ క్షమార్పణ చెప్పాలనుకున్నాడు. ఆమెకాలి పాదరక్షతో తనతల మీద కొట్టించుకుని, తను చేసిన పనికి శిక్ష అనుభవించాలనుకున్నాడు.

ఇంకా చాలా చాలా అనుకున్నాడు.

అలా ఆలోచిస్తూనే నిమిషాలు, గంటలు గడిపాడు.

గురువుగారు మరీ వృద్ధులవడం వల్లా, ఇంకా అతను నేర్చుకోవాల్సిందేమీ లేక పోవడం వల్లా గురువు గారు రావడం లేదక్కడికి.

ఆరోజు వచ్చి ఓ సారి రసన్ గీసిన చిత్రాల్ని చూసి, కాస్సేపు చిత్రకళ గురించే మాట్లాడి వెళ్ళిపోయారు చిత్రకళంటే ప్రాణం పెట్టే శిష్యుడు అన్యమనస్కంగా వుండడం గురువుగారు గమనించక పోలేదు. అయినా దాన్ని గురించి తర్కించకుండా వెళ్ళి పోయారు.

సాయంత్రం అవుతున్న కొద్దీ రసన్ గుండె వేగంగా కొట్టుకుంటోంది. ఏ చిన్న శబ్దమైనా రాకుమారే అని భ్రమపడి తుళ్ళి పడుతున్నాడు. తిరిగి తిరిగి చూస్తున్నాడు.

రాత్రి అవుతోంది.

పక్షులు గూళ్ళు చేరి తమ పిల్లలతో కువకువలాడుకుంటున్నాయి. వీధుల్లోనూ ఇళ్ళల్లోనూ దీపాలు వెలిగాయి;

కానీ చందన మాత్రం రాలేదు తోటలోకి.

ఆమెకోసం క్షణాలు లెక్కబెడుతున్న రసన్, రాత్రయి పోయినా ఆమె రాకపోవడంతో నీరసించి పోయాడు.

ఆ రాత్రి తిండికూడా తినకుండా పక్కమీద వాలి పోయాడు.

(ఇంకా ఉంది)

సిద్ధక్షేత్రం తిరుమల

'పంచంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలలో తిరుమల . నల్లమల దక్షిణపు చెంగున వెలసిన ఈ క్షేత్రానికి పౌరాణికంగా ఐతిహాసికంగా, కంగా. యోగమార్గంగా ఎంతో ముఖ్యముంది. తిరు అనగా శ్రీ అని, మల అనగా ; అని అర్థం.

పురాణ ప్రసిద్ధి

శ్యపాది మునిశ్రేష్ఠులు గంగా తీరంలో యజ్ఞం ుండగా, నారద మహర్షి విచ్చేసి యజ్ఞఫలాన్ని మూర్తులలో సాత్వికులై శాంత స్వభావం వారికి సమర్పింప వలసినదిగా కోరాడు. తపశ్శాలి, వంతుడైన భృగుమహర్షిని త్రిమూర్తులను ంచే నిమిత్తం మహర్షులు కోరారు.

భృగు మహర్షి సత్యలోకంలోకి వెళ్ళగా చతుర్ముఖ ్మ, సరస్వతీదేవితో సల్లాపములాడుతూ మహర్షి న నమస్కారాన్ని స్వీకరించలేదు. భృగువు ోద్రిక్తుడై బ్రహ్మకు భూలోకంలో పూజలుండవని ంచాడు. కైలాసంలో ఆనందంగా తాండవం ్తున్న పార్వతీ పరమేశ్వరులు భృగు మహర్షి

శ్రీనివాసుని సేవించారు. బలరాముడు ఈ తీర్థాన్ని సేవించినట్టు శ్రీ మహాభారతంలోను, శ్రీమద్భాగవతంలోను వివరింపబడింది. కతా వేంకట నాయకః" అని నానుడి. "శ్రీకృష్ణ భగవానుడు తన శక్తిని ఇక్కడ నిక్షిప్తం చేశాడా!" అనిపిస్తుంది.

ఐతిహాసిక వివరాలు

తిరుమల క్షేత్రం ద్వాపరయుగం నాటిదనటానికి చాలా ఆధారాలున్నాయి. మొదట ఇది వరాహ క్షేత్రం. తర్వాత మూలవరులు శ్రీనివాసు ఇక్కడ వెలిశారు. యాత్రీకులు మొదట శ్రీ వరాహ దర్శనం చేసుకొని తర్వాత మూలవరులను సేవించటం ఆచారం.


శిలా శాసనాల ఆధారంగా శాతవాహనులు, పల్లవులు, సముద్రగుప్తుడు, బాదామి చాళుక్యులు, బాణులు, రేనాటి చోళులు, రాష్ట్రకూటులు, వైదుంబులు, గాంగులు, పాండ్యులు, చోళులు, యాదవులు, విజయనగర చక్రవర్తులు ఈ క్షేత్రాన్ని తమ తమ శాసన కాలంలో పరిపోషించినట్లు తెలుస్తుంది. ముఖ్యంగా పల్లవులు, చోళులు, విజయనగర చక్రవర్తులు చేసిన సాంస్కృతిక, ధార్మిక కళాత్మక సేవ మహత్తరమైనది.

సన్నిధి


తిరుమల .వాసునికి మొక్కుబడులు చెల్లించటం, ముడుపులు కట్టడం అనాదిగా వస్తున్న ఆచారం. వివిధ కారణాల వలన ఒక తరం వారు కట్టిన ముడుపు ఆ తర్వాతి తరంవారు చెల్లించటం కూడ కలదు. భక్తులు కొండను సమీపించగనే-

అదిగో అల్లదిగో శ్రీహరి వాసము
పదివేల శేషుల పడగల మయము

అన్నమాచార్య కీర్తన స్ఫురిస్తుంది. అలిపిరి వద్ద మెట్లు ఎక్కిన భక్తుడు మెల్లగా భాగవత



అలిపిరి




స్వాగత తోరణం

శను గమనించలేదు. కోప మనస్కుడైన ఆ మహర్షి శివుని స్వరూపాన్ని గాకుండా, లింగాకారాన్ని మాత్రమే పూజిస్తారని శపించి వైకుంఠం వెళ్లాడు.

లక్ష్మీ సహితుడై శేషపాన్పుపై సరసల్లాపము లాడుతున్న శ్రీమన్నారాయణుడు కూడ భృగు మహర్షిని నిర్లక్ష్యము చేయగా, ఆగ్రహించిన మహర్షి శ్రీహరి వక్షమున కాలితో తన్నాడు. శ్రీమన్నారాయణ వక్ష స్థలము లక్ష్మీదేవికి నివాస స్థలము. కనుక లక్ష్మీదేవి కోపోద్రిక్తురాలై ఆవమానంతో భూలోకంలో ఆకాశ రాజు కుమార్తెగా జన్మించింది. లక్ష్మీదేవిని వెదకుచూ వచ్చిన శ్రీహరి వేంకటాచలంపై తపస్సు ప్రారంభించాడు. దేవతల ప్రబోధనం, మహర్షుల ఆశీస్సులు, శుకమహర్షి బ్రహ్మర్షిత్వం కలిసి లక్ష్మీనారాయణుల పునర్వివాహం అయింది. లక్ష్మీదేవి ఆకాశరాజు కుమార్తె పద్మావతి అయితే, విష్ణువు శ్రీ వేంకటేశ్వరుడుగా అవతరించాడు. ప్రస్తుతం తిరుచానూరుగా వ్యవహారంలో నున్న గ్రామమే ఆకాశరాజు రాజధాని.

శ్రీ వేంకటేశ్వర అవతార వైశిష్ట్యం అష్టాదశ పురాణాలలో ఉంది. ద్వాదశాళ్వారులలో పదిమంది

బ్రహ్మోత్సవ దృశ్యం




భాగవత్కథలు చెప్పుకుంటూ ఏడుకొండల రాయుని దర్శించుకుంటాడు.


శ్రీవారి మెట్ల వద్ద హస్త ముకుళిత గరుడుడు, మార్గంలో అభయముద్ర నందిస్తున్న హనుమత్సహిత సీతారామలక్ష్మణులు, శ్రీమద్రామానుజులు యాత్రీకులకు స్ఫూర్తినిస్తారు. ఆపై స్వాగత తోరణం దాటి వెళితే మహా ద్వార గోపుర దర్శనం అవుతుంది.

మహా ద్వారంలో గుండా లోన అడుగిడగానే భక్తులు "ఏడుకొండలవాడా! ఆపద మొక్కుల వాడా వేంకటరమణా! గోవిందా!!" అని రెండు చేతులు పైకెత్తుతారు. గోవింద శబ్దం నారాయణునికి పరమ ప్రీతికరమైనది.

ఆదిత్యుని హిరణ్య కిరణాలు సవర్ణమైన సువర్ణ గోపురములపై బడి ధగ ధ్ధగాయమానంగ కోటి ప్రభలతో వెలుగుతూ ఉంటే "కలియుగ వైకుంఠం ఇదే!" అనే అనుభూతులతో ముందుకు నడిచే యాత్రీకులకు తిరుమల రాయ మండపంలోని నాదస్వర లహరులు మరికొంత స్పందన చేస్తాయి. ధ్వజస్తంభ మండపం, కల్యాణ మండపం, అద్దాల



తిరుమల వాసుని సన్నిధి– మహాద్వార గోపురం



అభయ ప్రదానం చేస్తున్న సీతారామ లక్ష్మణ ఆంజనేయుల

మహల్, గరుడాళ్వార్ సన్నిధి, వరదరాజస్వామి వారి సన్నిధి దర్శించుకుంటూ యాత్రికులు మూలవరుల సన్నిధికి చేరగానే "ఇన్ని రోజులుగా నేను భావించుకుంటున్న సప్తగిరి వాసుడితడేనా?" అనే అనుభూతి కలుగుతుంది.

గరుడాళ్వార్ సన్నిధిపై శ్రీనివాస కల్యాణ ఘట్టానికి చెందిన బంగారు పూత పూసిన ప్రతిమలున్నాయి. మకర తోరణంపై మూడు కలశాలు కన్పిస్తాయి. శ్రీవారి సన్నిధికి ప్రదక్షిణ చేసే సమయంలో దక్షిణం యాగమండపం, అధ్యయనోత్సవ మండపం; పశ్చిమాన వేదాధ్యయన మండపం; ఉత్తర దిశలో పురాణ పారాయణం, విమాన వేంకటేశ్వర్లు, అన్నమాచార్ల భాండాగారం, శ్రీ భాష్యకార్ల సన్నిధి; ఈశాన్యంలో యోగనరసింహ స్వామిని యాత్రికులు దర్శిస్తారు. ఆ తర్వాత స్వామి వారి ప్రసాద సేవనం జరుగుతుంది.

తిరుమలవాసుని సేవించిన భక్తులు పాప వినాశనం, ఆకాశగంగ తీర్థాలు తప్పక దర్శిస్తారు. ఆకాశగంగలో అంజనాదేవి, హనుమంతుడు, గంగాదేవి, నాగదేవతలు, వరాహస్వామిని అర్చించి; మార్గంలో అతిరాంబాబా జీవసమాధి, గోగర్భం ఆరాధిస్తారు. అహం కారానికి ప్రతీకయైన శిరోజాలను స్వామికి అర్పించిగాని, భక్తులు కొండ దిగరు.

వసతులు

గత పాతిక సంవత్సరాలలో తిరుమలలోని వసతులు చాలా బాగా అభివృద్ధి చెందాయి. సత్రముల సంఖ్య బాగా పెరిగింది. నిత్యాన్నదాన కార్యక్రమం నిజంగా ఒక యజ్ఞమే. ఒక్క రూపాయికి అందచేస్తున్న స్వామివారి ప్రసాదం మనిషికి నిండుగా భోజనమునకు సరిపోతుంది. ఉచిత వైద్య సదుపాయం ఉన్నది. ఒకప్పుడు ఆలయానికి ముందు భాగంలో చాలా ఇరుకుగా ఉండి ఒక్కోసారి అపరిశుభ్రంగా కూడా ఉండేది. కాని ఇప్పుడు చాలా దుకాణాలు, నివాసాలు తొలగింపబడి ప్రాంగణం చాల విశాలంగా, పరిశుభ్రంగా ఉంది. ఒకప్పుడు స్వామి వారి దర్శనార్థం వరుసలో నిల్చున్న యాత్రికులు, ముఖ్యంగా వృద్ధులు, పిల్లలు, స్త్రీలు కొన్ని ఇబ్బందులకు లోనయ్యేవారు. ఇప్పుడు తెరువబడిన వైకుంఠ ద్వారం వల్లన, క్యూ ఒక కిలో మీటరు పొడవున్నప్పటికీ యాత్రికులు ఎట్టి ప్రయాస ఇబ్బందికి లోను కాకుండా స్వామివారిని సేవించవచ్చును. స్వామివారి పుష్కరిణి ఒకప్పుడు యాత్రికుల విచక్షణా రహిత ప్రవర్తన వలన చాలా మురికిగా ఉండేది. కాని ప్రస్తుతం దేవస్థానం యాజమాన్యంవారు తీసుకున్న చర్యల కారణంగా చాల స్వచ్ఛందంగా ఉంది. యాత్రికులకు ఎలాంటి ఇబ్బంది కలిగినా విచారణ కార్యాలయంలో గాని, పోలీసు స్టేషనులో గాని తెలిపి సదుపాయం పొందవచ్చును.

తాత్త్వికప్రతిపత్తి

శ్రీ వేంకటేశుని ప్రతిమలో నవరత్నములు నిహితమై ఉన్నాయని శిలా తత్త్వం, రత్న తత్త్వం ఎరిగిన తత్త్వజ్ఞులు కొందరు భావిస్తున్నార శంకర, రామానుజాచార్యుల వారు చేసిన య ప్రతిష్ఠ ద్వారా ఇక్కడ రోజుకు లక్షన్నర జనాక అతులిత ధనాకర్షణ ఉందని మరికొందరు జ్ఞా అభిప్రాయం. మూలవరుల పాదముల వద్ద (జలగర్భమైన శిల) ఉన్నది.

సప్తగిరినాథుని యోగులు వివిధ రీ భావిస్తారు. మూలాధార చక్రంలోని కుండ శక్తిని మేల్కొలిపి షట్చక్రాలను దాటి సహస్రార ఐక్యం కావటమే శ్రీనివాసుని దర్శన భాగ్యం. శి లోహ, వృక్ష క్రిమి కీటక మత్స్య, పక్షి, జం మనుష్య జాతులను అధిగమించటమే సప్త ఆరోహణ. సప్త భూమికలను అధిగమించి వెలి గాని యోగ మర్యాదలో పరమాత్మ సాక్షాత్కా కాదు.


సిద్ధులు శ్రీశైలక్షేత్రాన్ని కుండలినికి, తిరుమల సహస్రారానికి ప్రతీకలుగా భావిస్తున్నారు. కొండలు కూడా పడగలు విప్పిన ఆదిశేష ఆకారంలో ఉంటాయి కనుకనే "పదివేల శేష పడగల మయము!" అని కీర్తించాడు అన్నమయ

తిరుమల దర్శించే యాత్రికులు క్రింద తిరుపతి శ్రీ గోవిందరాజస్వామి, కోదండరామస్వామి, కల్యా వేంకటేశ్వరస్వామి, కపిలతీర్థ అగస్త్యేశ్వరాలయం, పద్మావతీదేవి ఆలయం తప్ప దర్శిస్తారు.

వ్యాసం, ఫొటో

–కెప్టెన్ షేక్ మౌలా

తిరుమలేశుని పుష్కరిణి



స్వామి వారి దర్శనార్థం వరుసలో యాత్రికులు



లోతు తెలియని ఆదర్శం

సి.వి. సర్వేశ్వరశర్మ, చావలి.వి.సి. సుబ్బలక్ష్మి

'ర్, రవిశంకర్ ఫిజిక్స్ అబ్జర్వేషన్ ఏంచేందుకు ఫిజిక్సు డిపార్టుమెంటు స్టాఫ్ సె దగ్గరకు వెళ్లారు. లెక్చరర్స్ ఎవరి కబుర్ల ొవుడిలో వారున్నారు. గజపతిరావు కొంచెం ౦గా చెప్పడం మొదలుపెట్టాడు.

మొన్న ఆదివారం ఏం జరిగిందో తెలుసా?'

స్టాఫ్ రూంలో లెక్చరర్స్ ఆసక్తిగా వినడానికి హరయ్యారు.

తణుకు వెడదామని బయలుదేరాను. కావలసిన ంగా ప్రయాణం మప్పుకోవచ్చునని స్కూటర్ ద బయలుదేరాను. పది గంటల భోజనం చెం కునుకు పట్టిస్తుందేమోనన్న భయం పోలేదు. అయితే అర్జంటుగా వెళ్లాలి. ఎండ ్రుమనిపిస్తోంది."

గజపతిరావు పద్ధతి అంతా తమాషా. అసలు యం ఒక పట్టాన చెప్పడు. ఇతరులలో బాగా తూహలం కల్గిస్తాడు. గజపతిరావు ఇంకా ఏమి ట్లాడతాడో విందామనిపించేటట్లు సాగిస్తాడు టలు. కిశోర్, రవిశంకర్ గుమ్మం దగ్గర పోయారు. గజపతిరావు మాటలు వింటున్నారు. ఏ పని ప్రస్తుతం లెక్చరర్ చూసే మూడ్‌లో ండరని అనుకున్నారు.

'పలివెల, ఈతకోట మీదుగా సిద్ధాంతం గోదావరి డ్జికి దగ్గర త్రోవ ఉందని స్కూటర్ అటుగా ళ్లించాను' గజపతిరావు అన్నాడు.

'రోడ్డు బాగుండదేమో?' ఒక లెక్చరర్ మధ్యలో డిగాడు.

'బాగుండదు కాని కొత్తపేట, రావులపాలెం ాదుగా వెళ్తే దూరం చాలా ఎక్కువ. పైగా కొంత ారం ఈ మార్గంలో చెట్ల నీడ ఉంటుంది' జపతిరావు చెబుతున్నాడు.

'బెల్లు అయ్యిందంటే క్లాసులకు వెళ్లాలి. ప్పేదేదో త్వరగా చెప్పండి' కొత్తగా జేరిన కుర్ర ాష్టారు కంగారు పెట్టాడు.

"పలివెల దాటాను. ఎండ ఎక్కువగా ఉంది. ్కూటర్ వేగంగా లాగిస్తున్నాను. దుమ్ము బాగా ేస్తోంది. రోడ్డు మీద పొడవునా దాదాపు ఎవరూ ేరు. అంటే మానవ సంచారం లేదు."

"పాము ఏదైనా రోడ్డు మీద అడ్డం వచ్చిందా?" ప్రమాష్టారు అడిగాడు. అదొక జోక్ నుకున్నాడు.

"కాదు. ఆశ్చర్యపోతారు. ఒంటరిగా వెడుతున్న ఒకామె కన్పించింది" కుర్రమాష్టారు షాక్ తిన్నాడు. కిశోర్, రవిశంకర్‌లు జాగ్రత్తగా చెవి అప్పగించి వింటున్నారు.

"అప్పుడేం చేశారు?" కొద్ది నెలల్లో రిటైర్ కాబోతున్న వెంకట్రావు మాష్టారు అడిగారు.

"ఏం చేస్తాను. మీరేం చేస్తారో నేనూ అదే చేశాను" గజపతిరావు అన్నాడు.

"నేను ఏం చేస్తాను! ....." వెంకట్రావు మాష్టారికి ఏం మాట్లాడాలో తోచలేదు.

"టయిమ్ అయిపోతోంది. ఏం చేశారో త్వరగా చెప్పండి" మరొక నడివయసు సుందరం మాష్టారు అడిగారు.

"స్కూటర్ ఆపాను. ఆమె కేసి చూశాను. ఆమె నాకేసి బెదురుగా చూసింది. నేనొక నిశ్చయానికి వచ్చాను. స్కూటర్ స్టాండ్ వేశాను. వచ్చిన అవకాశం వదులుకోదల్చుకోలేదు."

"అయ్యో బాబోయ్! ఏం చేశారేంటి?" తారకం మాష్టారు అడిగారు.

"ఆమెకేసి ప్రేమగా చూశాను. ఆమెలో భయం స్పష్టంగా కన్పిస్తోంది. ఆమె చెయ్యి పట్టుకున్నాను" గజపతిరావు చెబుతున్నాడు.

"ఏమిటి మీరు చెయ్యి పట్టుకున్నారా?" కుర్ర మాష్టారు ఆశ్చర్యంగా అడిగాడు.

ఆమె చెయ్యి వెనుక్కి లాక్కుంది. రోడ్డుకు ముందూ వెనకా కనుచూపు మేరలో ఎక్కడా ఎవరూ లేరు. ఆలోచించాను. ఎవరూ లేరు. నా స్కూటర్ ఎక్కు. ఫరవాలేదు. అనునయంగా చెప్పాను.

ఆమె వినలేదు. బలవంతం చేశాను. చివరకు ఆమె ఒప్పుకుంది" గజపతిరావు అన్నాడు.

"మీ స్కూటర్ మీద ఆమె ఎక్కేసిందా?" కుర్ర మాష్టారు అడిగాడు. "ఎక్కింది. స్కూటర్ మీద మేము ఇద్దరం బయలుదేరాం."

గంట కొట్టాడు. క్లాసులకు వెళ్లే లెక్చరర్స్ వెళ్ళిపోయారు. కిశోర్‌కి ఫిజిక్సు మెయిన్ క్లాసుంది. క్లాసుకు వెళ్లిపోయాడు. రవిశంకర్‌కు కెమిస్ట్రీ క్లాసు. మాష్టారు సెలవు పెట్టారు. క్లాసు కాన్సిల్ అయ్యింది.

* * * *

కిశోర్ బి. యిడి.గా ఉద్యోగంలో చేరాడు. కిశోర్‌కి పెళ్లీడు వచ్చేసింది. అయితే లైన్ క్లియర్ కాలేదు. కిశోర్ అన్న బి. కాం. పాసయ్యాడు. ఉద్యోగం వస్తే గాని పెళ్లి చెయ్యరు. సొంత ఊరి నుండి ఉద్యోగపు టూరు వెళ్లేందుకు ఇంట్లో అందర్నీ ఒప్పించి స్కూటర్ కొనిపించాడు.

కిశోర్‌కి స్కూటర్ అంటే ప్రాణం. స్కూటర్ కొత్తది. కొత్త పెళ్లికూతురు వస్తే ఆమెతో దాని మీద తన స్నేహితులను గమనించనట్లు ఫోజు పెట్టి వాళ్ల మధ్య నుండి వెళ్లాలి. ఇది కిశోర్ కోరిక.

కిశోర్ పని చేస్తున్న పాఠశాలలో జయచంద్రిక అనే టీచరు కొత్తగా జాయిన్ అయ్యింది. ఆమె ఎంతో అందంగా ఉంది.

జయచంద్రిక చాలా తెలివైనది. అందరితోనూ చాలా జాగ్రత్తగా మసలుతుంది. ఎవ్వరిని నొప్పించదు. సాగరిక మరొక టీచరు. సాగరిక కూడా చాలా బాగుంటుంది. కాకపోతే ఆమెకు కాళ్లు అవకరంగా ఉంటాయి. చెప్పులు తొడుక్కునేందుకు వీలుగా ఉండవు పాదాలు.

కిశోర్ అవకాశం దొరికినపుడు జయచంద్రికతో మాట్లాడడానికి ఆరాట పడతాడు. జయచంద్రిక చిరునవ్వు అతనికి ఎంతో ఇష్టం.

మధ్యాహ్నం స్కూలు విడచిన తరువాత టీచర్సు అందరూ కలసి టీ పెట్టుకునే వారు. ఆ పల్లెటూళ్లో మంచిగా టీ తయారు చేయగల హోటల్ లేకపోవడం వల్ల టీచర్సుకు ఈ కార్యక్రమం అనివార్యం అయ్యింది.

ఆ పాఠశాలలో పని చేసే టీచర్సు చాలా కలిసికట్టుగా ఉంటారు. టీచర్సులో కిశోర్‌కి స్కూటర్ ఉంది. ఒక శనివారం పాఠశాల అయిపోయిన తరువాత పాఠశాల గ్రౌండులో విద్యార్థులతో కిశోర్ కాసేపు బంతి ఆట ఆడాడు.

నూతి దగ్గరకు వెళ్లి సబ్బుతో శుభ్రంగా ముఖం రుద్దుకుని స్కూటర్‌లో ఉన్న టాయిలెట్ సామాను తీసుకుని బ్రష్ అప్ అయ్యాడు. ఇంటికి వెడదామని బయలుదేరాడు. సాయంత్రం అయిదున్నర గంటలయింది.

రోడ్డు తిరుగుతూండే బస్సు స్టాప్‌లో జయచంద్రిక కూర్చుని ఉంది. ఆగాడు. 'బస్సు కోసమా?' అడిగాడు. అవునన్నట్లు తలూపింది. 'మీ ఊరు వెడుతున్నారా?" అవునన్నట్లు తలూపింది. 'బస్సు వచ్చే టయిమ్ అయ్యిందా?' తెలీదన్నట్లు పెదవి విరచింది. ఇదే మంచి అదను. తొలి మాట అన్నాడు.

"మీకు అభ్యంతరం లేకపోతే స్కూటర్ మీద తీసుకు వెడతాను" గొంతు తడబడింది.

"అబ్బే! ఎందుకండి. మీకు శ్రమ" జయచంద్రిక అంది.

"ఎంత మాట. నాకు శ్రమ లేదు. మీవంటి ఫ్రెండ్స్‌కు సహాయం చేయడం కన్నా గొప్ప పనులు మేము ఏం చేయగలం" ఏదో గబగబా అనేశాడు.

ఆమె లేచి నుంచుంది. సంచీని పట్టుకుంది.

కిశోర్‌కు గాలిలో తేలిపోతున్నట్లనిపించింది. ఇదొక వింత అనుభవం. కలల్లో అనుభవం నిజజీవితంలో జరగబోతోంది.

"రండి. వెనకాల కూర్చోండి. మీ సంచీ ఇలా ఇవ్వండి" కిశోర్ ఆద్వాన్సు అయిపోయి అనేశాడు.

ఆమె చక్కగా నవ్వింది. ఆమె కేం తెలుసు ఆ నవ్వు కిశోర్‌కి ఎలా మత్తు తెప్పిస్తోందో.

"సారీ! థాంక్యూ! నాకు బస్సు వచ్చింది" జయచంద్రిక అంది. బస్సు చూశాడు. ఒళ్ళు మండిపోయింది. చేజిక్కిన అవకాశం జారిపోయింది. అనాలోచితంగా చూస్తున్నాడు. జయచంద్రిక బస్సు ఎక్కింది. దుమ్ము లేపుకుంటూ బస్సు వెళ్ళిపోయింది. ముఖం మీద లేచిన దుమ్ము పడింది.

అవకాశం కోసం కిశోర్ ఎదురు చూస్తున్నాడు. తనకి ఎప్పుడూ అవకాశం దొరకటం లేదు. కాని ఫిజిక్సు లెక్చరర్ గజపతిరావు ఇట్టే కొట్టేశాడు మంచి ఛాన్సు. 'ఇదొక ఫీల్డు. అనుభవం ఉండాలి. అవకాశం రావాలి' కిశోర్ సరిపెట్టుకున్నాడు.

సాగరిక చాలా సార్లు పలకరించింది. కాని ఎందుకో సాగరిక పేరు విన్నా, ఆమె ఎదురు పడినా కిశోర్‌కు ఇష్టం ఉండదు.

మార్చి నెల. ఎండలు ముదురుతున్నాయి పదవ తరగతి పరీక్షలు మొదలవుతున్నాయి. సాగరిక, జయచంద్రిక, కిశోర్‌లతో బాటు మరొక నల్గురు టీచర్సును గోదావరి తీరానికి సమీపంలో ఉన్న ఒక గ్రామంలోని పాఠశాలకు ఇన్విజిలేటర్సుగా వేశారు.

ఈ గ్రామం ఉద్యోగపుటూరుకు చాలా దూరం. సాధారణంగా ఇంత దూరం ప్రాంతాలకు వెయ్యరు. ఎక్కడ పొరబాటు జరిగిందో తెలీదు గాని వీరందర్ని ఆ దూర ప్రాంతంలో ఉన్న గ్రామ పాఠశాలకు పదవ తరగతి పరీక్షలకు వాచర్సుగా వేశారు.

పాఠశాల బస్సు స్టాండుకు కిలో మీటరు దూరంలో ఉంది. మధ్యాహ్నం పదకొండున్నర గంటలకు పరీక్ష మొదలవుతుంది. రెండు గంటలకు పూర్తి అవుతుంది.

ఎవరికి తోచినట్లు వారు తమ మకాం స్థిరపరచుకున్నారు. అందరూ బస్సు స్టాండ్‌కు వెళ్ళి అక్కడ బస్సు ఎక్కుతున్నారు. ఎండ గట్టిగా ఉంది.

పరీక్ష పని పూర్తి అయ్యింది. టీచర్సు మెల్లిగా బస్సు స్టాండుకు బయలుదేరే సన్నాహంలో ఉన్నారు. ఇదే మంచి అవకాశం అనుకుని కిశోర్ జయచంద్రిక దగ్గరకు వెళ్ళాడు.

"ఈ వేళ ఎండ చాలా తీవ్రంగా ఉంది. మిమ్మల్ని బస్సు స్టాండ్ దగ్గర నేను డ్రాప్ చేస్తాను" కిశోర్ అన్నాడు.

జయచంద్రిక తలెత్తి చూసింది. ఏమి చేయాలో, ఏమి జవాబు చెప్పాలో ఆమె ఆలోచిస్తు అన్పించింది కిశోర్‌కి.

"ఎండ కదా! తప్పేమీ ఉండదు. జస్ట్ ఎ అంతే" మాట్లాడేస్తున్నాడు కిశోర్.

"చూడండి కిశోర్. మీ విశాల హృదయం తెల్సు. మీ వంటి వారి సహకారం ఉంది కాబ లాంటి వారికి చాలా సౌక సమకూరుతున్నాయి" జయచంద్రిక అంది.

జయచంద్రిక ఇచ్చిన సర్టిఫికెట్ తను పోగలడా. తన రొట్టె విరిగి నేతిలో పడింది కోరిక, చిరకాల కోరిక తీరబోతోంది. జయచ మళ్ళీ చెప్పడం మొదలు పెట్టింది.

"మన స్కూలు నుండి వచ్చిన టీచర్సుతో నడచి వస్తాను.


పాపం సాగరిక ఈ ఎండలో నడవాలంటే అవస్థ పడుతోంది. ఆమెకు చాలా ఇబ్బ ఉంది. దయ ఉంచి ఆమెను మీ స్కూటర్ తీసుకు వెళ్ళండి. ప్లీజ్" జయచంద్రిక అంది.

"నా ఉద్దేశ్యం ...." కిశోర్ ఏదో చెప్పబోయాడు

"జయచంద్రిక గారు చెప్పినది బాగుంది. ఆలా కానిచ్చెయ్యండి" మిగతా టీచర్సు పలికారు.

కిశోర్ ఇరకాటంలో పడ్డాడు. సాగరిక అంటే ఇ లేదు. అయినా పది మందిలోనూ తేలి నట్లవుతుంది. "రండి" సాగరిక కేసి చూసి వె అన్నాడు.

జయచంద్రిక మీద చాలా కోపం వచ్చింది. చేస్తాడు. సాగరిక స్కూటర్ వెనుక సీటు :



డాక్టర్ సలహాలు



ఎస్. కె. ఎమ్., మాధవనగరం

వయస్సు 22 సంవత్సరములు. నాకు క్షయ ుది. కొన్ని రోజులు మందులు వాడాను. కొంత దగ్గు రాలేదు. మళ్ళీ ఎక్కువగా వస్తోంది. ున్, మైబ్యుటాల్ మొదలైన మందులు వాడు ్ను. వీటిని ఎన్ని రోజులు వాడాలి?

ము రోగానికి గాను ఉన్న ఫస్ట్‌లైన్ దులు స్ట్రెప్టోమైసిన్, ఐ. ఎన్. హెచ్.,). ఎస్., తయసిటజోన్ క్రమబద్ధంగా త కాలం (కనీసం 18 నెలలు) నప్పుడు రోగం పూర్తిగా నయ ుతుంది. మధ్యలో వదిలేస్తే ఆ దులు మళ్ళీ పని చేయని పరిస్థితి ుడవచ్చును. ఆ సందర్భంలో మీరు ున సెకండ్ లైన్ మందులు వాడవలసి ుంది. మీ రోగ పరిస్థితిని బట్టి పై త్రలు వాడ వలసిన గడువును ్యలు నిర్ణయించ వలసి ఉంటుంది.

ముల్., గిద్దలూరు

వయస్సు 20 సంవత్సరములు. నాకు ుదప్పుడూ అజీర్తి, విరోచనాలు అవుతాయి. ఇప్పుడు విరోచనంలో జిగురు పడుతోంది. తిన్నా అరగటం లేదు.

ుంలంలో జిగురు పడటానికి చాలా ణాలు వున్నాయి. వాటిలో ముఖ్యమైనది అమీబియాసిస్. ఈ రోగం ఉన్నదీ, లేనిదీ మల పరీక్ష, సిగ్మాయిడోస్కోపీ అనే పరీక్షల వల్ల నిర్ధారణ అవుతుంది. మల పరీక్ష రెండు, మూడు సార్లు చేయవలసి రావచ్చును.

అల్సరేటిస్ కొలైటిస్ మొదలైన వాటి వల్ల కూడా కఫం పడే అవకాశం ఉంటుంది. దీనిని బేరియం- ఎక్సరేలు వైద్యుల సలహా ప్రకారం తీయించ వలసి వుంటుంది.

రోగ నిర్ధారణకు తగినట్లు మందులు వాడితే మీ అజీర్తి తగ్గుతుంది.

సి. హెచ్. ఎల్. కె., దగ్గులపాలెం

నేను ఒక వస్తువు ముట్టుకుంటే చేయి సబ్బుతో కడుగుతాను. క్రింద ఏదైనా వస్తువు పడితే అది కడిగి వాడతాను. ఇవి అన్నీ ఎందుకు చేస్తానంటే బజారులో కుష్టు రోగులు నడుస్తారు కదా! అంటే భూమిమీద కుష్టురోగ క్రిములు వుంటాయని నా అనుమానం. ఇలా ఒక రోజులో ఎన్నో మార్లు చేతులు కడుగుతాను. అదీకాక కుష్టు రోగుల దగ్గరి డబ్బులు ఎప్పుడో ఒకప్పుడు మన దగ్గరకు వస్తాయి. ఆ డబ్బుల ద్వారా రోగం సంక్రమిస్తుందని నా అనుమానం. నా అనుమానాలు నిజమేనా?

కుష్టురోగ క్రిములు ఒకరి నుండి మరొకరికి ఎలా సంక్రమిస్తాయనేది వైద్య శాస్త్రానికి ఇంత వరకూ అంతు పట్టని విషయం. ఆహారం తీసుకునే ముందు చేతులు శుభ్రంగా కడుక్కోవటం చాలా అవుసరం. అలాగని ప్రతి వస్తువును ముట్టుకొని తర్వాత చేతులు కడుక్కోవలసిన అవసరం లేదు.

వి. ఎన్. అర్యూర్

నా వయస్సు 18 సంవత్సరములు. నా ఎత్తు 5 అడుగులు. నాకు ఇంకా పొడుగు ఎదగాలని వున్నది. అందుకు ఏమైనా మాత్రలు, ఇంజక్షన్‌లు వున్నాయా? బుల్ వర్కర్స్ వంటి సాధనాలు వాడుట వలన ప్రయోజనం వుంటుందా?

ఈ సాధనాల వల్ల ఏ ప్రయోజనమూ వుండదు. పొడుగు అనేది ఎముకల ఎదుగుదల మీద ఆధారపడి వుంటుంది. ఈ పెరుగుదల తల్లిదండ్రుల, దగ్గర బంధువుల పొడుగు దృష్ట్యా, సహజంగా శరీరంలో ఉత్పత్తి అయ్యే హార్మోనుల పనితనం మీద ఆధారపడి వుంటుంది. బుల్‌వర్కర్ వాడటం వల్ల ఛాతీ కండరాలు పెరిగే అవకాశం వుంటుంది. □

లోతు తెలియని ఆదర్శం

ుుంది. ఆమె నడక చూస్తేనే కిశోర్‌కి కిట్టదు. ా అయిష్టంగా బస్సు స్టాండుకు తీసుకు ్డు.

హలో కిశోర్! ఈవిడ ....." చాలా కాలం తర్వాత ుకోకుండా రవిశంకర్ బస్సుస్టాండులో కలిశాడు.

హలో! రవిశంకర్" చాలా ఆప్యాయంగా ుకరించాడు కిశోర్. "పాపం! ఈవిడకు కాళ్లు ుకరం. ఎండగా ఉంది. బస్సుస్టాండుకు ాలంటే నడిచి రావాలి. మరో ఏర్పాటు లేదు. మంతా ఈ గ్రామ పాఠశాలకు పదవతరగతి ుక్షలకు వాచర్లుగా వచ్చాం" కిశోర్ స్పృదుగా ్పాడు.

'కిశోర్! నిన్ను నేను మనసారా అభినందిస్తు ్ను. నువ్వు నిజంగా గురువుకు తగ్గ శిష్యుడివి. ుపతిరావు గారి ఆదర్శాలు పుణికి పుచ్చుకున్నావు" ుశంకర్ అన్నాడు.

రవిశంకర్ ఎద్దేవా చేస్తున్నాడనుకున్నాడు కిశోర్. ుటల సందర్భంలో ఇద్దరి ప్రయాణం ఒక వైపుకే ు తేలింది. ఇద్దరూ స్కూటర్ మీద బయలు ారు.

"గజపతిరావుగారి ఆదర్శాలు అంటావేమిటిరా?" ల్లిగా అడిగాడు కిశోర్.

"ఈ రోజున స్కూటర్ మీద నిన్ను చూసినపుడు ు ఏమి జ్ఞాపకం వచ్చిందో తెలుసా?" రవిశంకర్ అన్నాడు.

"తెలీదు" కిశోర్ చెప్పాడు.

"మనం బి. యస్సీ చదివే రోజుల్లో ఒక రోజున ఫిజిక్సు అబ్జర్వేషన్ చూపించడానికి ఫిజిక్సు డిపార్టుమెంటుకు వెళ్లాం గుర్తుందా?"

"గుర్తు చాలదు. చెప్పు" కావాలనే అబద్ధం చెప్పాడు కిశోర్.

"ఆ రోజున గజపతిరావు స్కూటర్ మీద వెడుతూ తన అనుభవం చెప్పారు. దానీ అదేనా గుర్తుందా?" మళ్లీ అడిగాడు.

"అవును ఒకామె కన్పించదం. ఆమెను బలవంతంగా..." కిశోర్ అన్నాడు.

"ఛ! అవేం మాటలు. గజపతిరావుగారు చాలా గొప్పవాడు" రవిశంకర్ అన్నాడు.

కిశోర్‌కి అర్థం కాలేదు.

"నాకు పూర్తిగా గుర్తు లేదు. నేను ఆ రోజున పూర్తిగా వినలేదనుకుంటాను" కిశోర్ అన్నాడు.

"ఓ! మైగాడ్! వినకుండానే ఆయన ప్రభావం వల్ల నువ్వు ఇంత మంచి పని చేశావంటే ఏంటే ఇంకా ఎన్ని గొప్ప పనులు చేస్తావో" రవిశంకర్ మాటలు కిశోర్‌కి చురకల్లా తగులుతున్నాయి.

"విషయం పూర్తిగా చెప్పు" కిశోర్ అన్నాడు.

"ఇది గజపతిరావుగారి టెక్నిక్. ఏం చెప్పినా మనసుకు హత్తుకునేటట్లు చెబుతారు. ఇతరులలో ఆసక్తి కలిగిస్తారు" రవిశంకర్ అన్నాడు.

"అసలు విషయం పూర్తిగా చెప్పు" అడిగాడు.

"గజపతిరావుగారు బలవంతంగా స్కూటర్ మీద ఎక్కించుకుని తీసుకు వెళ్లిన ఆమె ఎవరో తెలుసా?" రవిశంకర్ అడిగాడు.

"తెలీదు. ఎవరు?" ఆసక్తిగా అడిగాడు.

"ఎనభై ఏళ్ల ఒక ముదుసలి. కాళ్లకి చెప్పులు లేవు. ప్రయాణం చేసేందుకు డబ్బు లేవు. ఎవరి గుర్తింపుకు నోచుకోని ఆమెకు సహాయం చేశారు. సమాజంలో వికలాంగులకు, ముసలి వారికి, సహాయం చెయ్యాలని గజపతిరావుగారు చెప్పారు"

రవిశంకర్ ఏమి టేమిటో చెబుతున్నాడు. కిశోర్‌కి వినబడటం లేదు. గజపతిరావుగారి లాంటి ఆదర్శపురుషుడిని తను పూర్తిగా అర్థం చేసుకోలేకపోయినందుకు సిగ్గుపడ్డాడు. సగం సగం విని నిర్ణయాలు తీసుకోవడం ఎంత ప్రమాదమో అన్పించింది.

కిశోర్ మనసులో మరెన్నడూ మరొక స్త్రీతో స్కూటర్ మీద వెళ్లాలనే కోరిక తలెత్తలేదు. □



కన్న కలలు ఫలించాయి.


పైలట్! పైలట్ కావలనే మావాడు ఎప్పుడూ కలకనేవాడు. చిన్నతనంలో ఎప్పుడు మాట్లాడినా సరే దాని గురించే చెబుతూ ఉండేవాడు. మంచి బలంగా, ఆరోగ్యంగా, దారుఢ్యంగా పెరిగి పెద్దయ్యేందుకు రోజుకి రెండుసార్లు హార్లిక్స్ తాగమని వాడికి చెప్పేదాన్ని, నాకు జ్ఞాపకం ఉంది.

ఇప్పుడు అవన్నీ నిజం అయ్యాయి. రోజుకి రెండుసార్లు హార్లిక్స్ తాగడం వాడికి అలవాటు చేశాం. ఇన్నేళ్ళు కూడా అదే వాడిని ఆదుకుంది! నాకు ఎంతో సంతోషంగా ఉంది.



పెరిగే పిల్లలకు చాలా మంచిది.


మాల్టెడ్ బార్లీ, వెన్నతో కూడిన పాలు, బంగారు వన్నె గోధుమలలోని పోషక శక్తుల మంచితనమంతా చక్కగా రంగరించబడిన హార్లిక్స్ ఎంతో రుచికరమైన పానీయం. పోషక శక్తిని సమకూర్చేందుకు ఉత్తమ మార్గంగా అందరు నమ్ముతారు. 100 సంవత్సరాలకు పైగా ప్రపంచమంతటా లక్షలాది కుటుంబాలు హార్లిక్స్‌ని నమ్ముకున్నాయంటే ఆశ్చర్యం ఏముంది?



మంచి పుష్టికరమైనది

HMM-9240 TEL

నిత్యనూతన సీరియల్



(గతసంచిక తరువాయి)

ము వ్వురును కలసి తాడేపల్లిగూడెము దగ్గర ం దిగి మోటారు మీద "ఉండి" పోయిరి. "ఉండి" ›నంతనే ధర్మారావు "ఈ ఉండిలోనా ఉండి, నా ్ళ్ళ నుండి కనిపించితివికా" వనెను, ఇద్దరును కులు పుచ్చుకొని నడచుచుండిరి. పశుపతి ర్మారావు చేయి స్నేహ సూచకముగా నలిపెను. ుపతి ధనవంతుడు. స్కూలు ఫైనలు ప్యాసై రకే ఉండెను. అతనికి సాలునకు నాలుగు ువచ్చును. వారి యిల్లు రాజభవంతి. వారి ర్వులు కొద్దిలో జమిందారులు. ఆది క్షత్రియుల శము అచ్చుటనున్న పశుపతి పూర్వులు కూడ గ్రహారీకులగుటచే రాజులవలెనే ఉండిరి. వారి ంటిలో రాచమర్యాదలన్నియు సాగుచుండెను. ూర్యపతి ధర్మారావు లిద్దరును పశుపతి యింటిలో ంత యింటిలో కన్న ఎక్కువగా ఉండిరి. వారచట ూడు రోజు లుండిరి. ధర్మారావు తన ద్యములన్నియు వినిపించెను. పశుపతి ప్రతిదానికి ంతోషించెను. ఒకనాడు రాత్రి ధర్మారావు ాగవతములోని ప్రహ్లాద చరిత్ర చదివెను. పశుపతి "ఆహా! ఎంత చక్కగా చదివెదవు! తెలుగు పద్యము నీవలె చదువువాడు దేశములో లేడు." అని మెచ్చుకొనెను. పశుపతి ఆడిన ప్రతి మాటయు ధర్మారావు హృదయమునకు సంతోషమే కల్పించుచుండెను. ధర్మారావు చేసిన ప్రతి పనియు పశుపతికి మెచ్చుదలనే కల్గించెను.

ఆ మూడు రోజులలో ఒకనాడు ధర్మారావు నూతిదగ్గఱ స్నానము చేయుచుండెను. స్నానముల గదిలో పెద్ద రాతి తొట్టి నిండ చన్నీళ్ళు తోడి ఉన్నవి. పక్కనే పెద్ద కాగుతో వేడినీళ్ళు కాగుచున్నవి. సబ్బులు, సీకాయ, సున్నిపిండి ప్రక్క బల్లమీద కలవు. దండెముమీద తువాలలు, ధోవతులు ఉదికినవి వ్రేలాడుచుండెను. ధర్మారావెందయా ఊహించుచు వేన్నీళ్ళను చన్నీళ్ళను అన్నియు పోసికొనెను. మడి కట్టుకొని పశుపతి అతడు వచ్చునని ఎదురు చూచు చుండెను. ఇతడేమో రాలేదు. వాకిట ఒక గదిలో సూర్యపతికి అన్నము వడ్డించిరి. అతడు భోజనము చేయుచుండెను. వంట యింటికిని, స్నానాల గదికిని కొంచెము దూరము. ధర్మారావును పిలిచిరమ్మని పశుపతి చెప్పెను. అందరును మడికట్టుకొనిరి. అందుచే పశుపతి భార్య పోవలసి వచ్చెను. ఆమె పేరు అనసూయ. ఆమె స్నానాలగది వద్దకు పోయి చూచెను. ధర్మారావు నీళ్ళయిపోయి చేతిలో చెంబు పుచ్చుకొని గోడవంక చూచుచు ఊరకే కూర్చుండెను. అనసూయ క్రొత్తవాడగుటచేత మాట్లాడుటకు గొంకి, అతనికి కనబడునట్లు ముందుగా పోయెను. ఆమె తారాడుట తానాలస్యము చేయుటచే పిలుచుకు వచ్చుటగా గ్రహించి ధర్మారావు "అమ్మా! వచ్చుచున్నాను" అనెను. అతని సౌమ్యమైన వాక్కునకు, పలికిన రీతికిని ఆమెకు ధైర్యము కలిగి "మీ కోస మెదురు చూచుచున్నారు" అనెను. ధర్మారావు నవ్వుచు "మీ ఆయన కాకలి ఎక్కువమ్మా! అనెను. అనసూయ నవ్వెను.

ఆనాడు సాయంకాలము ముువ్వురును షికారు పోయిరి. పశుపతి సూర్యపతులు కాలువవెంట పైదాక పోయిరి. ధర్మారావు కొంచెము సుస్తీగా నుండి కూర్చుండలేక, వారి వెంట పోక పండు కొందునని యింటికి వచ్చెను. ఇంటివద్ద ఎవ్వరును పరిచారకులు లేరు. పశువులను కట్టివేయుటకు కొందరు, పాలను తీయుటకు కొందరు పోయిరి. ప్రక్కలు వేయు చాకలి లాంతరులలో చమురు పోయుచుండెను. చావడిలో ఉయ్యాలబల్ల మీద ధర్మారావు పరుండెను. తల క్రింద దిండులేక అతనికి పండుకొనుట సుఖమనిపించలేదు– అనసూయ అప్పుడచ్చటికి వచ్చెను. ఆమె అతనిని చూచి లోనికి పోయెను. ధర్మారావు "అమ్మా! దిండొకటి తెప్పించి యిత్తువా" అనెను. అనసూయ తానే తెచ్చి యిచ్చెను. దిండు పుచ్చుకొనుచు శిరో బాధచేత ధర్మారావు "అబ్బా" అనెను. అనసూయ "అన్నా! తల నొప్పియా?" అనెను. మూడవరోజున ధర్మారావు వెడలిపోవుచు ఇంటిలోనికి పోయి అనసూయతో "తల్లీ! వచ్చెదను అని చెప్పెను. ఆమె "వదినగారిని అడిగినానని చెప్పవలయును. మీ రిద్దరును మా యింటి కెప్పుడైన రావలయును" అన్నది. పశుపతి పక్కనే నిలుచుండెను; అతడు "అవును మీ రిద్దరును రావలయును. ఎప్పుడు వచ్చెదవు, చెప్పుము" అని బలవంతము పెట్టెను. ధర్మారావు "వచ్చెదములే" అని ఎలయించ చూచెను. కాని పశుపతి బలవంత పెట్టెను. అనసూయ గర్భిణి. ఆమె కారవనెల. ఆమె కది తొలుచూలు. ధర్మారావు "నీకు కొడుకు పుట్టిన తరువాత వచ్చెదము అనెను. పశుపతి "కాదోయి! నాకు కూతురే పుట్టును ఎవరో జ్యోతిష్కుడు చెప్పినాడు" అనెను. అనసూయ నిలువెల్ల సిగ్గయి పోయెను. పశుపతి "యిది యింక నాలుగు నెలల మాట. ఈ లోపుగనే రావలయును" అనెను. సిగ్గుపడిన అనసూయ నుండి బలవంతము రాలేదు. స్నేహితు లిద్దరును నవ్వుచు బయటికి వచ్చిరి. ముువ్వురును మోటారు వద్దకు నడిచి పోయిరి. కొంచెము సేపటికి మోటారురాగా సూర్యపతి, ధర్మారావు లిద్దరును మోటారెక్కిరి. పశుపతి దిగబడెను. మూన్నాళ్ల నుండి

జరిగిన కథ –24 : రంగారావుగారు భార్య మరణించిన తరువాత కొడుకు హరప్పనాయని సుబ్బన్న పేటలోనే వదిలి మదరాసు వెళ్ళిపోతారు. తల్లి చెప్పిన మాటల వలన ఒకనాడు ధర్మారావును చూచి హరప్ప నాయడు తనకు చదువు చెప్పమని అడుగుతాడు. రంగారావుగారు ఇంగ్లాండు పోయి ఒక దొరసానిని తెచ్చి వివాహం చేసుకుంటారు. ఆమె సుహాసీ అనే తన పేరును శశి అని మార్చుకుంటుంది. పురపాలక సంఘమువారు ప్రజలపై ఎక్కువగా పన్నులు వేస్తారు. గుండేరుకు వరద వచ్చి సుబ్బన్న పేటను ముంచెత్తుతుంది. శశి సాధారణ స్త్రీ లాగా ఊరిలో తిరుగుతుంది. హరప్ప ధర్మారావు కిచ్చే జీతం విషయంలో చాలా బాధ పడతాడు. పసిరికకు జబ్బు చేస్తుంది. ధర్మారావు పుష్కరాలకి బెజవాడ వెడతాడు.

అనుభవించిన ఒక అవ్యవహితమైన, అనిర్వచనీయమైన ఆనందరేఖ ఎడమిచ్చినట్లయ్యెను.

పశుపతి రాత్రి యింటికి పోయి, స్నానము చేసి పరుండెను. అనసూయవద్దకు వచ్చెను. పశుపతి "ధర్మారావు నీతో చెప్పుటకు వచ్చెనే. మీరిద్దరిప్పుడు మాట్లాడితిరి అనెను. అనసూయ "నిన్న భోజనము వేళకు ఎంత సేపటికిని రాలేదని నేనతనిని పిలుచుటకు పోయితిని. అప్పుడొకసారి. నిన్న తలనొప్పితో ఉండి మీ కన్న ముందు వచ్చెను. అప్పుడొకసారి" అనెను.

పశు: అతడెంత మంచివాడు ఇన్నాళ్ళుగానేను అతనిని ఎరుగక పోవుటయే చాల విచిత్రముగా ఉన్నది. అతడు నా కేల కనబడలేదో యింత వరకు. అతడు కవిత్వ మెంత సొగసుగా వ్రాయు ననుకొన్నావు అతడు పద్యము చదువుట మొన్న వింటినికదా!


అన: వీటి అన్నిటికన్న అతని మంచితనమే నా కాశ్చర్యముగానున్నది.

సూర్యపతి, ధర్మారావులు బెజవాద స్టేషనులో దిగిరి. రాతిరి రెండు జాములయ్యెను. స్నేహితులిద్దరును పుష్కరములు పెట్టుటచేత మీసములు గొరిగించుకొనిరి. ధర్మారావుకు క్రాపింగే లేదు. సూర్యపతి క్రాపింగు తీయించెను. ఇద్దరును చెరి ఒక జతబట్టలతో ఉండికి పోయిరి. రోజవారీ చాకలి ఒందుకాలువలో ఉతికిన వారిబట్టలు నీరుకావి ఎక్కెను. చొక్కాలు ముడుతలు పడి ఉండెను. కాలువలో ఉదుకుటలో ఇస్త్రీ బిగువు పోయెను. ఉండి నుండి తాడేపల్లిగూడెము వరకును మోటారులో వచ్చుటచేత, మూడు రోజులు సరిగా నిద్ర లేకపోవుటచేత ఇరువురి మొగములును వాడి ఉండెను. టిక్కట్లిచ్చు చోటికి వచ్చువరకు పుష్కరములు పెట్టివచ్చిన కొందరు ఓఢ్రుల మధ్య వీరిద్దరును చేరిరి. వీరిని పల్లెటూరి వారనుకొని టిక్కెట్టు లటునిటు త్రిప్పి "యీ టిక్కెట్టుల మీద నేటి తారీకు లేదు. మీ రిచట నిలుచుండవలెను. ధర్మారావుకు కోపము వచ్చెను. కాని ఏమిచేయును?

నిలుచుండనే వలయును. అందరును వెళ్ళిపోయిన తరువాత టిక్కెట్టు కలెక్టరు వీరిద్దరుని తన గదిలోనికి తీసికొనిపోయి రాజమహేంద్రవరము నుండి రెట్టింపు చార్జీ చేసెను. ఇద్దరును పోయి స్టేషనుమాస్టరుతో ఫిర్యాదు చేసిరి. "తమ టిక్కెట్టు మంచివే. టిక్కెట్టు కలెక్టరే దుర్మార్గము చేసెనని చెప్పిరి. స్టేషన్‌మాస్టరు వీరి మాటలు నమ్మలేదు ధర్మారావు సూర్యపతితో ఇది అంతయు ఒక దొంగలముఠా! వీరిలో వీరికి భాగములు కలవు కాబోలు! మన మాట ఏలనమ్ము" అనెను. మాస్టరునకు కోపము వచ్చెను. తరువాత పోట్లాడుకొనిరి. "మావద్ద డబ్బులేదు. మీరేమి చేసినను సరే అని ధర్మారావు మొండికెత్తెను. చాలసేపటికి ధర్మారావు బి. ఏ. పరీక్షయినాడనియు, సూర్యపతి ధనవంతుడనియు మాటల సందర్భమున తెలిసికొని వారిని వదిలిరి. ధర్మారావు బాటసారులనిట్లు బాధ పెట్టుట న్యాయముకాదనియు, ప్రజల సొమ్ముతో బ్రతుకుచు ప్రజలనట్లు బాధపెట్టుట యీ దేశమునందు ఈ కాలమునందే సరిపోయినదనియు, పెద్ద పెద్ద స్టేషనులలో ఈ టిక్కెట్టుకలెక్టర్లు చేయు ఆగడములకు

మితిలేదనియు నోటికి వచ్చినట్లెల్ల విదలిం ఇదియంతయు వారిమీద దున్నపోతుమీద కురిసినట్లయ్యెను. మనిసి నోరుకలవాడు, చ కొన్నవాడు, పైకి ఫిర్యాదు చేయగలవ తెలిసినంతనే దురధికారుల పెంకితనము సడల తక్కిన వారిని వారు పెట్టుబాధలకు మితి బాటసారులు సరిగా పోవుటకు వీలులేకుండా అంతయు వంకర టింకరులుగా ఇనుప కమ పాతి జానపదులకు గందరగోళముగా చేసిరి చోటను రక్షకభటులు జులుము చేయు తక్కువతిన్న వాడెవడును లేడు.

తరువాత ఇర్వురును కలసి వంతెన దా గుమ్మపుబండ్లు నిలుచుచోటికి పోవుటకు ము మఱల ఇనుప కటకటాలు దాటవలసివచ్చె అచట ప్రత్యేకముగా వేసిన ఒక పాకలో ముష్ట మనుష్యులు నిలుచుండిరి. అందులో ఒ "ఏయ్, యిటురా" అని ధర్మారావును పిలిచె అతడు వీనితో ఏమని పోవుచుండెను. కటకటా తోవదగ్గర ఉన్న రక్షకభటుడు "వెళ్ళవేమి" అదిలించెను. ఇద్దరకును నిదురవచ్చుచున ప్రకృతి సహజముగా సాత్వికము, అందుచేత దౌర్భాగ్యులతోనే" మని ఆ మొదటివాడు పిలి చోటికి వెళ్ళెను. సూర్యపతి అనుసరించెను. అక్క ఒక బల్లమీద ఒక పుస్తకముండెను. కలరా టీక



పొడుచు సాధనము లమర్చబడి ఉండెను. పిలిచి వాడు వారిని ఇర్వురను చూచి "టీకాలు వేయించ కొనిపొండు" అనెను. ధర్మారావు "పుష్కరము లన్నియు అయిపోయిన తరువాత ఇప్పుడేమి టీకాలు. వేయించుకొనినందువలన జ్వరమువచ్చి నేను బాధపడవలయునా? అసలు నాకు వ్యాధి వచ్చినను రాకపోయినను నీ టీకాలు వేసుకొనుట మూలమున వచ్చినచో దప్పక రావచ్చును. నేను వేసికొనెను. పక్కనున్న యింకొకడేదో పత్రిక

ృచు "వేసికొని తీరవలయును అనెను.
ావు తీక్షణముగా వానివంక చూచెను. వాడు
ు ఎత్తలేదు మొదటివాడు ధర్మారావు
ృదృష్టి.వాఙ్నిశ్చలత్వము చూచి మెత్తబడి
హ్యా కాదు. వేసికొను"దని బతిమాలినట్లనెను.
ావు దారిపోవు బాటసారుల నిట్లిబ్బంది
్టుట యోగ్యముగాలేదు. ఆహా దైవమెంత
ిచెనో కాని, యీ దేశమున ప్రతిపదమ్మున
యాత్రయే దుర్ఘటముగా ఉన్నది" అనెను.
ు "చిత్తము పొందు పొండ"ని పంపించెను.
టాలు దాటిపోవు వేళకు రక్షక భటుడు "ఏ ఊరు
ఎవరు నీ" వనెను. ధర్మారావు "ఒడలు దగ్గర
్టకొని మాటలాడుము" అనెను. వాడు
బయ్యా చిత్తము, చిత్త" మనెను. ఇంటికి
ు పండుకొను వరకు మూడు గంటలయ్యెను.

ారునాడు ధర్మారావు సుబ్బన్నపేట చేరెను.
ఎలో మరల పూర్వపురీతియే కనబడెను. ఇల్లు
గుట యిబ్బందిగా తోచెను. ఇంతవరకు
్యపతి యిచ్చిన ధనముతోనే సంసారము
ంచెను. హరప్పనాయనికి చదువు చెప్పినందు
న ఏమైన వచ్చునేమోయని ఆశపడెను. కాని
ుయమున కౌదార్య మడ్డువచ్చి అటనుండి
ునేను రూకలైన వచ్చువీలు చెడిపోయెను.
్బన్నపేట పూర్వమువలెగాదు. బస్తీకళ
నంతనే ప్రతి వస్తువు ప్రియమై పోయెను.
నువు పదునేను రూకలతో సాగవలసిన
సారమున కిప్పుడు పాతిక రూపాయలు కావలసి
ుచుండెను. బియ్యము బస్తా యిరువది
పాయ లమ్ముచుండెను. రోజు గడచుట
్లభమగుచుండెను. ప్రాతబండారములో
ిలిన పదిరూపాయలు పుష్కరమున కప్పుజెప్పి
్టను. ఇల్లు ఏ పూటకాపూట చేటపుల మీద
ుచుచుండెను. మార్గమేదియు తోచినదికాదు. ఆ
ా ప్రొద్దుక్రుంకెను.

మరునాడు జాము ప్రొద్దెక్కి హరప్పనాయని
్దకు పోయెను. నాయడు తన గదిలో
ర్చుండెను. ఉప్పు, పప్పు, బెల్లము, బియ్యము

వేయిపడగలు

తక్కిన సామగ్రియు బెద్దపళ్ళెకలలో పెట్టబడి నాయని సమీపమున ఉండెను. ధర్మారావు పోయినంతనే హరప్ప లేచినిలుచుండి "ఎప్పుడు దయచేసితిరి అనెను. ధర్మారావు "నిన్న" అని చెప్పి, ఆ సామగ్రి అంతయు దేనికని అడిగెను. హరప్ప సమాధానము చెప్పలేదు. ఇరువురు ఏదో మాటలాడుచుండిరి. ఇంతలో ఇద్దరు బ్రాహ్మణులు వచ్చిరి. హరప్ప "అయ్యా! నేడేకాదశి, మాయమ్మగా రేకాదశినాడేకదా పోయినది. నేడు మాసిక మగుటవలన బ్రాహ్మణులకి సంభారము లిప్పించెదను. తమ వద్ద సెలవు తీసికొందును అనెను ధర్మారావు నివ్వెరబోయి నిష్క్రమించెను. హరప్ప గదిలో బ్రాహ్మణులు మంత్రములు చదివి మాసికము పెట్టించిరి. స్వయంపాకములు సంభావనయు కొనిపోయిరి. కోటలోనికి బ్రాహ్మణులు వచ్చుట, హరప్పనాయని గదిలోనికి పోవుట రాధాకృష్ణయ్యగారు చూచిరి. రంగన్నని అడిగి వ్యవహారము తెలుసుకుని, తన పినతల్లి మనుమడైన ఈ మాత్రము బుద్ధిమంతుడైనాడని సంతోషించెను. రంగారావుగారి నైష్కర్మ్య సిద్ధితత్వము తక్కినవారికి నచ్చలేదు. కాని జమీందారున కెదురాడలేక అందరు అతనినే అనుసరించిరి. హరప్ప మాసికములు పెట్టుచున్నాడన్న కబురు కోటలో ఆ నోటా ఈ నోటా పాక్కి రంగారావుగారి చెవినిపడెను. ఆయనయు ఇది ధర్మారావు చదువు చెప్పుటచే వచ్చిన ఫలితమని గ్రహించెను. కాని ఏమియు అనలేదు.

ఆనాడు సాయంకాలము హరప్ప ధర్మారావులు కలసి వాహ్యాళి పోయిరి. క్రొత్తగా కట్టిన వంతెనపై కూర్చుండిరి. హరప్ప అనెను– "నేను మా తల్లి కర్మచేయలేదు సరికదా, యీ ఎనిమిది నెలల నుండి మాసికమైన పెట్టలేదు. మీ దయవలన ఈనాడు మాసికము పెట్టితిని. కర్మచేయకుండ మాసికము పెట్టరాదామె? అయినను నే నసమర్థుడను కనుక చేతనైన పని చేసితిని. పెద్దయిన తరువాత కర్మ చేసెదను!"

ధర్మా : పెద్దయిన తరువాత ఎన్ని చేసెదరు? ఆటు దేవుని కళ్యాణము చేయవలయును. ఇటు తల్లిగారికి, నాయనమ్మగారికి కర్మలు చేయవలయును. పేదవారిని పోషించవలయును, రాజ్యమేలుకొనవలయును. చెడిపోయినది ప్రతిదియును బాగు చేసుకొనవలయును. ఎంత కష్టము!

హర: మీ రుద్యోగము కుదుర్చుకొందునంటిరి కదా. ఎప్పుడు?

ధర్మా: ఎచ్చటనో కుదుర్చుకొనవలయును ఇంటిలో చాలబాధగా ఉన్నది. ఏ పూట కాపూట యిక్కట్టుగానే ఉన్నది. ఇద్దరును. రాత్రి ప్రొద్దుపోవు వరకు పౌనులపై కూర్చుండి యింటికి బయలుదేరిరి. రంగన్న అద్దాలబండిలో ఎదుర్కొ వచ్చెను. ఇర్వురును దానిలో ఎక్కిపోయిరి. ధర్మారావు కోటవద్ద దిగి తన యింటి దారిపట్టెను.

హరప్ప మరునాడు ఉదయమున తండ్రిని చూడబోయెను. తండ్రి చెన్నపురి నుండి వచ్చి మూన్నాళ్ళయినది. శశిని రాలేదు. ఆయన ఒక్కడే వచ్చెను. వచ్చిన కుమారుని తండ్రి పరామర్శించి వార్తలేమిటని అడిగెను. హరప్ప ""దివానములో నుండి ధర్మారావుగారి యింటికి కావలసిన సంభారములు ఏ నెల కానెల పంపించుచుండవలె"నని మనవి చేసెను. తండ్రి ఊరకుండెను. హరప్ప తన గదికి వచ్చెను. ఆ నాడు ధర్మారావు కోటకు రాలేదు. మరునాడుదయమున వచ్చెను.

ధర్మా : తమరికి చదువు చెప్పినందుకు నేనేమియు పుచ్చుకొననని చెప్పితిని కదా! మరలమీ రిదియేమిటి?


హర : ఏమున్నది? ఇందు విశేష మేమియును లేదు. ఇది మీకొక యిచ్చుటకాదు. నేను బ్రతికి ఉన్నంతవరకు మీకు నాకు ఇది త్రెంచరాని బంధము. మీరు కాదనరాదు.

ధర్మారావు హరప్ప మాటలు విననప్పుడల్లా ఆశ్చర్యపోవును. కుఱ్ఱవానికి పదునొకండువయేడు వచ్చినది. లోకజ్ఞానివలె, హృదయ కష్టములెరిగిన జీవివలె, సమార్ద్రచిత్తునివలె మాటాడును. ఆహా! సంస్కారబలము?

ధర్మా : మన ఊరిలో కాలేజి పెట్టెదరట. నాకు అందులో ఏదైనా ఉద్యోగము దొరికినచో బాగుండును.

హర : అది యీ సంవత్సరము జరుగదు ముందు నాటికిగదా! దివానుగారికిని మీకును పరిచయము కలదా!

ధర్మారావు మాట్లాడలేదు. రంగారావుగారు చెన్నపురిలో ఉండగానే కళాశాల ఊహతోచినది. దానికి నాగేశ్వరరావుగారి ప్రోద్బలము నాగేశ్వరరావు గారు మొదట ఎల్. టి. చదివి, తప్పి, తరువాత బి. యల్. ప్యాసైరి. ఆయన విద్యార్థి దశలో బహుమేధావి మెట్రిక్యులేషన్, ఎఫ్. ఏ., బి. ఏ.లు, మూడును తరగతులలో పరీక్ష ఇచ్చెను. మెకాలే,



3



వేయి పడగలే కాదు, ఏ నవలా మా నాయనగారు తాను చేతితో వ్రాసింది లేదు. (-ఒక్క "ఏకవీర" తప్ప). ప్రతి నవలా తాను చెపుతూ ఉండటం, మిత్రులో- బంధువులో- శిష్యులో ఎవరో ఒకరు వ్రాయడం.

ఆయన డిక్టేట్ చేసే వేగానికి ఆగిన వాళ్ళు యిద్దరే! ఒకరు మా పెద్ద బాబాయి వేంకటేశ్వర్లు గారు. రెండు- జువ్వాడి గౌతమరావుగారు. మిగిలిన వారందరూ ద్వితీయ పక్షమే!

ఈ జువ్వాడి గౌతమరావు గారిది కరీంనగరము. ఈయన మా నాయనగారి కన్న వయస్సులో దాదాపు ముప్పది ఏళ్ళు చిన్నవాడు. ఈయనని "భ్రష్ట యోగి" అనే ఖండకావ్య సంకలనంలో, మా నాయన గారు "తొలుతటి జనుస్సులందలి చెలిమికాడు" అని అభివర్ణించారు.

వీళ్ళిద్దరికీ కాక, ఇంకెవరికి నవల డిక్టేట్ చేసినా- కామాలు, ఫుల్‌స్టాప్‌లు, పేరాలతో సహా డిక్టేట్ చేసేవారు మా నాయనగారు. ఒక్కొక్కసారి ఆ వేగాన్ని అందుకోలేక "కొందరు ఉండండి, మాస్టారు, ఉండండి" అని అంటూండేవారు.. కొందరైతే తప్పులే వ్రాసేవారు. నా బోటిగాళ్ళు చేతులు నొప్పులు పుట్టి, రెండు రోజులు వ్రాస్తే రెండు రోజులు మానేసేవాళ్ళు.

1959-61ల మధ్య కరీంనగరంలోని ఎస్. ఆర్. ఆర్. కాలేజీ (శ్రీ రాజరాజేశ్వరీ కళాశాల)లో ప్రిన్సిపాల్‌గా పని చేశారు మా నాయనగారు. ఆ రోజుల్లోనే పురాణ వైర గ్రంథమాలలోని

నడక

"నందో రాజా భవిష్యతి," "చంద్రగుప్తుని స్వప్నము" అనే రెండు నవలలు వ్రాశారు. ఒకటి రాక్షస మంత్రి నీతి, ఇంకోటి చాణక్య మంత్రి నీతి. ఒక్కొక్కటి 200-250 పేజీల నవలలు. సోమవారం నాడు మొదలు పెట్టారు. శనివారం మధ్యాహ్నం కల్లా అయిపోయినాయి. ఐదున్నర రోజులు దాదాపు రోజుకి వంద పేజీలు. ఆ గౌతమరావుగారు ఎక్కడా జంకలేదు. కాని ఆరవ రోజున, ఆయన కుడి చేతి బొటనవేలు మాత్రం సాఫీగా రాలేదట. అది కొన్నాళ్ళ వరకు అలా వంకరగానే ఉండిపోయిందట ఆ గౌతమరావుగారికి ఓ మెట్టు పైవాడు మా పెద్ద బాబాయి.

అన్నదమ్ములిద్దరూ ఆలస్యంగానే నిద్ర లేచే వారు. ఆలస్యంగా అంటే ఉదయం ఏడు ఏడున్నర గంటల కన్నమాట. లేవడం- కాలకృత్యాలు తీర్చుకోవడం- కాఫీ త్రాగడం- ఇహ కూర్చోవడం; పదిహేను ఇరవై పేజీలు వ్రాయడం- భోజనం చేయ మధ్యాహ్నం నిద్రపోవడం- సాయంకాలం మిత్రులతో కలిసి ఊరు తిరిగి రావడం- తిరిగి ర లాంతరు పెట్టుకుని కూర్చోవడం- అర్ధరాత్రి వ తొలికోడి కూసేంత వరకో వ్రాయడం- కోవడం- మళ్ళీ ప్రొద్దున్న లేవడం; ఇదీ వరస.

"వేయి పడగల పాము విప్పారుకొని కాటుందుకొన్నది కలలోన రాజును" అని ప్రారంభి ఈ వరసగా రోజుకి ముప్ఫై నలభై పేజీ వ్రాసుకుంటూ వెళ్ళే- దానికి చిత్తు ప్రతీ, వే ప్రతీ అని లేవు. మెయిన్‌ప్లాట్, అధ్యాయ విభా ముందుగా చేసుకున్నది లేదు. ఎక్కడ తొవి వందల తొంభై తొమ్మిదో పేజీ అయితే అక ఆపేయడమే. ఏ వాక్యం, ఏ అక్షరం ఎక్కడా కొ వేయలేదట, దిద్ద లేదట, తిరిగి వ్రాసింది లేద వెనక అధ్యాయంలో ఏం జరిగింది అని వెనక్కి తి చూసుకున్నది లేదట.

అయ్యో!! ఈ శ్రమ అంతా ఎందుకో తెలుసా??

"సరస్వత్యుపాసన తరువాత- ముందు కొ గడవాలి నాయనా! ఆ వెయ్యిన్నూట పదహా బహుమతి వస్తే- కొంప ఒక ఐదారు నెలలు సాఫీ గడుస్తుంది కదా!" అనిట!! మా నాయనగ చెప్పారు.

వేయి పడగలు వ్రాసే రోజుల్లోని ఆయన ఆర్థి దారిద్ర్యం వర్ణించడం నావల్ల కాదు.

(ఇంకా ఉం

- విశ్వనాథపావని శాస్త్రి

కార్లైలు, షేక్సుపియరు, మిల్టను లాయనకు కంఠపాఠము. ఇంగ్లీషు భాష అమోఘముగా వ్రాయును. విద్యార్థి దశలో రంగారావుగారి కందుచేతనే నాగేశ్వరరావుగారి మీద సదభిప్రాయ మేర్పడినది. అందులో స్వకులుడు. నాగేశ్వరరావు గారిని గురించి చాలమంది మిథ్యావాదము లాడెదరు. ఆయన తల్లిని ఎవరో వెలమదొర ఉంచుకొనె ననియు, ఈయన కలిగెననియు అనుకొందురు. విద్యాధిక్యముచే నాగేశ్వరరా వెట్టి లోపమునైన అణచివేయగలడు. అతడు చిన్నప్పటి నుండియు దయార్ద్రహృదయుడు కాని దయ అంతయు తనకు నచ్చిన వారియెడలనే చూపించును. అతని విశాలహృదయమున కది ఒక్కటియే లోపము. అతనిని చిన్నప్పటి నుండియు తాను పెద్దవాడైన తరువాత కాలేజి ఒకటి స్థాపించి, అది తాను నడుప వలయునని ఒక గొప్పవాంఛ. ఇంగ్లీషు భాషలో మహాకవులున్నారు. వారి సారస్వత మంతయు స్వతంత్రవాయు పరిపూరితము. తత్సారస్వత నిష్ణాతులకు స్వేచ్ఛా భావము లుగ్గుతో పెట్టిన పాలు, ఉన్న కళాశాలలో ఇంగ్లీషు పరీక్షల కొరకు, ఉద్యోగముల కొరకు చదువుచుండిరి. కాని తద్గతమహార్థము లలవరచు కొని అధీతి బోధాచరణ ప్రచారములచేత దామోదర్శక పురుషులై దేశమున సంస్కారముతెచ్చి ప్రాతపడి (తుప్పుపట్టి) పాక్షికములైన యీ హిందూమత సంప్రదాయములను నిర్మూలన చేసి దేశము నభివృద్ధికి తెచ్చు ఉద్దేశముతో చదువుట లేదు. తాను పెద్దవాడైన తరువాత అటు చేయవలయునని అనుకొనెను. సిద్ధ సంకల్పుడు కనుక అనుకొన్నట్లే కలసివచ్చెను. వచ్చినకొత్తలోనే యీ మార్గ మవలంబించిన బాగుండదు. జమీందారు సర్వథా తన మాట ఒద్దికలోనివాడు. విశాలమైన బుద్ధికలవాడు. ఏకజాతి ప్రవృద్ధి వాంఛించువాడుగాక, బహుజాతుల మధ్య సామరస్య ముండవలయునన్న ఊహ కలవాడు. దాని కుదాహరణగా శశినే పెండ్లాడెను. అట్టిరాజు తన కండగా ఉండగా తానిప్పుడు కళాశాల స్థాపించుట దుర్ఘటనమైన పనికాదు. సుబ్బన్న పేటలో పురపాలక సంఘ మేర్పడనే ఏర్పడినది. అందు కళాశాలను కూడ స్థాపించినచో నూరు సర్వవిధముల ఆంధ్రదేశమున ప్రధాన నగరములలో నొకటి అగును. కాని సుబ్బన్నపేటకు రైలు లేకపోయినచో విద్యార్థు లెక్కరు. ఆ ప్రయత్నముచేయుట కొంచెము కష్టమైన పని. ప్రయాణీకుల ఒత్తిడిగలిగి తగినంత లాభము వచ్చునని తెలిసినగాని కంపెనీవారు రైలు వేయరు. కాలేజి పెట్టినచో లాభమున కేమియు లోపముండదు. రైలు పడుటకును కాలేజీ పెట్టుటకును తగిన ఏర్పాటులన్నియు నాగేశ్వర రావుగారు చేసిరి. కాలేజీకి రంగారావుగారు లక్ష రూపాయలు విరాళ మొసగిరి. ప్రస్తుతప పురపాలకసంఘ సభ ఉన్న తమ సౌధము కళాశాల ఉంచుట కిచ్చివేసిరి. అధ్యక్షుని కొర తక్కిన ఉపన్యాసకుల కొరకు అర్జీ పెట్టుకొనుడని పత్రికలలో ప్రకటనలు చేసిరి.

క్రిస్మసు పండుగలు వచ్చెను. గ్రామములో క్రైస్తవులు, మిషనరీలు పెద్ద ఉత్సవము చేసిరి.

మార్గశీర్ష కృష్ణ ఏకాదశి వచ్చెను. పెత్తందారు ముగ్గురును, దివానుగారును, శశియును రంగారావుగారు అందరును సుబ్బన్నపేటలో ఉండిరి. ఉత్తరధ్రువ ప్రాంతమున ఉండునట్లు ఆకాశమునందమర్చిన అగోచరమైన ఒక కొళకు నుండి సన్నని నీటి తుంపురులు జలజల రాలినట్లు శరదాతపములకు శ్రమపడిన రోదొంతరాళమున పురుషుని శరీరమంతయు ముత్తెముల వంకి చెమటపోసినట్లు, చంద్ర మండలాంతర్గ సుధావలయికంబులలోని సుళ్ళు తిరిగి పురుగ దొలిచిన దూలముల నుండి పొడివలె, నిఖిలదేవత పరిభుక్త శేషామృతబిందు సంతానములు నెమ్మది నెమ్మదిగా జారినట్లు, మార్గశీర్షమాసాధి దేవత తెల్లని పట్టువలిపము మేలిముసుగు దాల్చినట్లు, శక్తి ఉడిగిన వర్షామేఘపటలి ధారా పాతముగా భూమిని తరుపగల సామర్థ్యము పోయి చిలుప చిలుపగా పుప్పొడివోని, గాలిదుమారము వోని అల్పరేణువులను వదిలినట్లు, సన్నని మంచు

సను. మంగ దొడ్డిలో గుమ్మడిపాదు పూచి, లోన గారు మలాము చేసిన భోజన పాత్రలవలె మ్మడిపూలు తాత్కాల శోభయంతయు తామే రించె ను. గుమ్మడిపూ దేనె కొసరి కొసరి మ్మదలు విజృంభించి మదుఝం కార పరితీయ వ ప్రాతర్మంధానిల తరంగమర్మరములై పరవళ్ళు క్కెను. గణాచారి అన్నగారి దొడ్డిలో పోక తిపూలు, ముద్దబంతిపూలు, రెక్కబంతిపూలు సలు వరుసలుగా పూచెను. ఆ వాసన ఘుమ్మని కొట్టి గూడెములలో పెండ్లిండ్లయి న్నండెను– రత్నగిరి దొడ్డిలో చంద్రకాంతములు రత్నములు చెలువు కలికెను. భగవంతుని డ్డి బృందావనాధిక మనోజ్ఞమై, నాసాగ్రము టపొడిచి ఘ్రాణేంద్రియ ప్రవృత్తి నెల్లనాచికొని మనోభి రామమ్ముగ తోచెను. గోపాలస్వామి విలో వేళపాళ ఎరుంగని సంపెంగపూవు పూచి పచాటున ఎచ్చటనో పూజార్థ మరిగిన అర్చకుని క్కిలి అలయించెను. మిక్కిలి మంచు పట్టిన ప నాము వేసి పోవునేమో అవి జనులు మపడిరి.


శశినికి మాత్ర మీ హేమంతఋతువు మనఃప్రతో పకారి అయ్యెను. గగనమున శశికి దేజ ప్రతారణ వి అయ్యెను. హరప్ప నాయనికి మార్గశీర్ష కృష్ణ ాదశి పరిదేవనకారి అయ్యెను. ఆనాడుదయమున రల బ్రాహ్మణులు వచ్చిరి. మరల మంత్రములు దువబడుచుండెను. అవి నాగేశ్వరరావుగారి క్షోగోచరములయ్యెను. అసంపిహితోర్ధ్వ యులు, అప్రవర్ధమాన కేశభారులు. వస్త్రాంతాపరిక్లప్త జంఘులు, అపాదూపాదులు, భూతిరేఖా విభూషిత వక్షోహస్తులు, కక్షగత-ర్భాంకురులు, శ్రవశ్శష్కులికాపరిలంబమాన ండలులు బ్రాహ్మణులు శశినికి అక్షిగోచరులైరి వానేమనుకొనెనో దొరసాని ఏమనుకొనెనో.

వేయి పడగలు


ఆ నాడు సాయంకాలమున హరప్ప ధర్మారావులు కలసి కోటవదలి పోవుచుండిరి. రాజు, దొరసాని, దివానులు పోవుచున్న ఆ యిద్దరివంక చూచు చుండిరి. దివాను నేత్రములయందు సునిశిత త్వము, ఆ యిద్దరిలో ఒకనియందు బరాఙ్ముఖ త్వము గోచరించెను. దొరసాని నేత్రముల యందు పరిహాసము, నిరాదరణ కనపడెను. రాజు నేత్రముల యందు శూన్యభావమే గోచరించెను. తచ్ఛూన్య తలో కొంచెము జాలి ఉన్నదేమో తెలియరాదు.

మరునాడు తెల్లవారినది; హిందువులు కల వీథులన్నియు సంక్రాంతి ముగ్గులతో నిండి పోయెను. పురపాలక సంఘము లేనప్పుడు, గ్రామ బహిఃప్రదేశ మంతయు మెరకయైనప్పుడు, సుబ్బన్నపేట వీథులన్నియు పరిశుభ్రంగా ఉండెడివి. మెట్టనేల అగుటచే నీ రెచ్చటిదచ్చట ఇంకిపోవు చుండెను. వర్షపు నీరంతయు పొలాల మీదికే పోవుచుండెను. వీథి అంతయు సమానమై నిమ్నోన్నతములు, లేక, నీరు వాకిళుల ముందు. నిలిచెడిది కాదు. పురపాలకులు ప్రతి వీథి వెంట కంకర పోయించిరి. వీథిమధ్య మెరకతేలెను. ఇండ్ల ముందరనుండి కాలువలు తీయించిరి. నీ రంతయు ఆ కాలువలో ననే మిగిలి ఉండెను. ఊరిలో అందందు కాఫీ హోటళ్ళు బయలుదేరెను. పూటకూళ్ళ బస లేర్పడెను. అచ్చటి దుర్వాసన చెప్పుటకు వీలులేదు. వాకిళులముందు ముగ్గులు సరిగా పెట్టుటకు లేకపోయినను, వధువు లట్లే ముగ్గులు తీర్చిరి. బాలికలట్లే గొబ్బిళులు పెట్టిరి. మంగ పొరుగింటి ఆడపిల్ల నొకదానిని పెంచు చుండెను. పసిరిక యింట ఉండును. ఉండదు. రామేశ్వర శాస్త్రిగారు చనిపోయిన తరువాత ఎనిమిదేండ్లు ఒంటరితన మనుభవించి ఏబదియవ పడిలో బడి, తోడులేక యింట బ్రతుకలే ననుకొన్నది. ఆ పిల్ల పేరు కాచి. కామాక్షి అన్న మాట కిది వికృతి. కాచి ఆ నాడు ప్రొద్దుననే లేచి, పొరిగింటి ఆవుపేడ తెచ్చి, గొబ్బిళ్ళు చేసి తల్లి గొబ్బెమ్మను నడుమనుంచి, పిల్ల గొబ్బెమ్మల చుట్టు నుంచి, అటు నిటు ముగ్గు చారలు వేసి, కుంకుమయు, పసుపు నద్ది, తల్లి గొబ్బెమ్మకు గుమ్మడి పూలు, పిల్ల గొబ్బెమ్మలకు సొరపూవులు అలంకరించి, అక్షతలు పూలు చేబూని, "సుబ్బి గొబ్బెమ్మా! చేమంతి పువ్వంటి చెల్లెల్నివ్వావే! తామర పువ్వంటి తమ్ముణ్ణివ్వావే" అని తిరుగు చుండెను. ధర్మారావునకు కాచి అన్నచో చాల ప్రేమ. అతనికి చెల్లెండ్రిద్దరు! దేవదాసియు, కాచియు. దేవదాసితో ధర్మారావు పరాచికములే ఆడడు. అందుచేత అతని చెల్లెలు ముద్దంతయు కాచి మీదకు వచ్చెను. ధర్మారావు వచ్చునంతనే "అబ్బాయి! నా గొబ్బిళ్ళు త్రొక్కకు" అని కాచి చేతులు అడ్డము పెట్టినది. ధర్మారావు "నా కదియే పనియా?" అని దూరముగా నిలుచుండెను. కాచి మరల "సుబ్బి గొబ్బెమ్మా" అని పాడుచు "మొగలి పువ్వంటి మొగుణ్ణివ్వావే" అన్నది. ధర్మారావు "ఒసేవు పిచ్చిదానా, మగడు మొగలిపువ్వువలె ఉన్నచో ముండ్లతో గీరును. అప్పుడు నీ సంసార మేడ్చినట్లె ఉండును" అనెను. కాచి "పో నీ కెందుకు?" అని, "మల్లె పువ్వంటి మరది నివ్వావే" అని పాడెను. ధర్మారావు "ఏమి పాట, నీ మొగము పాట! "ఛీ! ఛీ!" అనెను. కాచి ఏడ్చెను. మంగవచ్చి సముదా యించెను. ధర్మారావు తన దారిన తాను పోయెను. పొలములకు తోలుకొని పోబడుచున్న గొడ్లు వచ్చి గొబ్బిళ్ళన్నియు త్రొక్కి పోయెను. కాచి మిగిలిన గొబ్బిళ్ళే గోడకు కొట్టుకొనెను. ఎండలు కాచి, గాలి వీచి గొడ్లు తాచి వీథిలో ముగ్గులన్నియు చెరిగి పోయెను. ఆ సాయంకాల మున దేవదాసియు, ధర్మారావును కలిసికొని గోపాలస్వామి గుడిలోనికి పోయిరి. గుడిముందు స్వామి అబోతు పండుకొని ఉండెను. అది చిక్కి సగమై ఉండెను. "దేవ బ్రాహ్మణ క్షేత్రాన్ విహాయ యథేచ్ఛంవిహర" అని తనకు చెప్పిన బ్రాహ్మణహిత మా అబోతు దెస అహిత మయ్యెను. ఆయన తిరుగుటకు బ్రాగ్దక్షిణ పశ్చిమోత్తరములు వీలీయ లేదు. ఎచ్చటికి పోయినను కాపులు కఱ్ఱలతో తరిమి కొట్టిరి. మాగాణి దిక్కునకే పోరాకుండెను. మెట్ట వైపున కపుడపుడు పోయినను కాపులు కఱ్ఱలతో తరిమిరి. ఈ రీతిగా జిక్కియున్న ఆయన స్వామి కెదురుగా పరుండి తన దుఃఖమునే నెమరు వేయు చుండెను. • అన్నా చెల్లెండ్రిద్దరు దేవాలయము లోనికి పోయిరి. సాంవత్సరిక కళ్యాణములకు గాని, నిత్య భోగములకు గాని మొగము వాచిన సత్యభామా హృదయేశుడు, గోపికాధవుడు, పేద చీర తాల్చి ప్రక్కనున్న సత్యభామ వంక నాకేకరాగ్రము ప్రసారించ లేదు; ఎదురుగా నున్న గిరికమీద దయావృష్టి కురిపించ లేదు. స్వామి యీ దుస్థితి చూచి యిద్దరును కన్నీరు కార్చిరి.

(ఇంకా ఉంది)



మెప్పు మీకు...





... చాకిరి మాకు వదిలేయండి

ఆర్కే మసాలాలు వినియోగసిద్ధంగా లభ్యమవుతున్నాయి. వాటి పరిమళభరిత సౌలభ్యాన్ని ఒక్కసారి చవిచూడండి. ఆర్కే మసాలాలు అతి త్వరితం. అతి సులభం. ప్రయాసరహితం. ప్రతి చమ్చాదు మసాలాలోనూ కొట్టవచ్చినట్లు కనపడేది సాంప్రదాయసిద్ధంగా ఇంట్లో చేసుకున్నట్లుగా వుండే తాజాదనం.

ఆర్కే మసాలాలు ఆరోగ్యకుద్ధంగా తయారు చేయబడుతున్నాయి. మసాలాలలో వాడే దినుసులనుకూడ ప్రత్యేక శ్రద్ధతో ఏరి, తగు రీతిని వేయించడం జరుగుతుంది. కృత్రిమ సుగంధాలేవీ వాడబడలేదు.

మీ వంటకాలు ఏలా వుండాలని కోరుకుంటారో అంత రుచిగానూ తయారవుతాయి.

ఆర్కే - రుచికర సాంప్రదాయం

ఆర్కే
మసాలాలు

అభిమాన తారలపై అభిప్రాయం

నా అభిమాన నటుడు చిరంజీవి. ఆయన డైలాగ్ డెలివరీలోనూ, ఫైట్స్‌లోనూ, ఎటువంటి పాత్ర నైనా అవలీలగా పోషించటంలోనూ తన కంటూ ఒక ప్రత్యేక మైన స్థానాన్ని తెలుగు వారి గుండెల్లో పదిలపరుచుకున్న వ్యక్తి.

అతడు మహోన్నత శిఖరాలను చేరుకోవడానికి సహాయపడిన చిత్రాలు "ఖైదీ", "చట్టానికి కళ్ళులేవు" "ఇంట్లో రామయ్య వీధిలో క్రిష్ణయ్య", "శుభలేఖ", "గూండా", "రాక్షసుడు", "అభిలాష", "దొంగ మొగుడు", "ఛాలెంజ్" ఇంకా అనేకమైన చిత్రాలు గలవు. ఇంకా ఎన్నో చిత్రాలను ప్రేక్షకులకు అందించి




వారి గుండెల్లో చిరంజీవిగా వెలగాలని ఈ అభిమాని కోరిక.

—ఆడారి కేశవరావు, అనకాపల్లి

★ ★ ★

"నవతరం కోరే యువతరం రొమాంటిక్ హీరో" వెంకటేష్. అతను నటించిన మొదటి చిత్రం "కలియుగ పాండవులు"తోనే నేను అతని అభిమానిని అయ్యాను. యాక్షన్‌లో అఖిలాంధ్ర ప్రేక్షక హృదయాలను దోచుకున్నాడు. తనకు తానే సాటి అని నిరూపించుకున్నాడు. ఫైట్స్‌లో డాన్సులో



టాప్ హీరోల సరసన మొదటి చిత్రంలోనే అగ్రకథానాయకుల జాబితాలోనికి చేరిన ఏకైక హీరో వెంకటేష్.... అతను నటించిన "బ్రహ్మరుద్రులు", "అజేయుడు", "త్రిమూర్తులు", "విజేత విక్రం"లో తనకంటే ఇంకెవరు సాటి లేరు అని నిరూపించు కున్నారు. ఆయన నటించిన ప్రతిచిత్రం విజయ పతాకాన్ని ఎగుర వేసి సినీలోకంలో ఆయన ధ్రువతారగా వెలుగొందాలని, ఇక ముందు కూడా మంచి చిత్రాలలో నటించాలని, ప్రతి చిత్రానికి విజయం చేకూర్చాలని నా ఆకాంక్ష, నా కోరిక.

—డి. పద్మావతి, కర్నూలు

నా అభిమాన నటి అందాలతార గోల్డ్ స్టార్ విజయశాంతి. ప్రతిఘటన, ముక్కుపుడక, రేపటి పౌరులు చిత్రాలు చూచి ఆమె అభిమాని నయ్యాను.



ఆమె నా అభిమాన నటుడు చిరంజీవితో నటించాలని నా కోరిక. ఆమె పేరుకు ముందున్న విజయ అను పదము ఆమె కెంతో విజయాన్ని సాధించింది. ఆమె ఇంకా కథా బలం కల చిత్రాలలో నటిస్తూ, ఎన్నో అవార్డులను పొందుతూ ప్రజల మనసులలో చిరస్థాయిగా నిలచి పోవాలని నా ఆకాంక్ష.

—వి. మాధవి, పాల్వంచ

★ ★ ★

హీరోలందరిలో నాకు బాగా నచ్చిన హీరో సుమన్. అతడు నటించిన మొదటి చిత్రము తరంగిణి చూసినప్పటి నుండి నేను ఆయన అభిమానిని




అయ్యాను. నేటి భారతం చిత్రములో భార్య కోసం త్యాగం చేసే భర్తగా, దేశంలో దొంగలు పడ్డారు చిత్రములో నిరుద్యోగ యువకుడుగా, ధర్మపత్ని చిత్రములో పోలీసు ఆఫీసరుగా నటించడము విశేషం. ఎక్కువగా పోలీసు ఆఫీసరు పాత్రలు ధరించాలని సుమన్ అభిమానిగా నా కోరిక. ఆయన సుహాసినితో కూడా నటిస్తే చూడాలని వుంది.

—యమ్. వి. యస్. యస్. దేవి, నర్సీపట్నం

★ ★ ★

నా అభిమాన నటుడు డేరింగ్, డాషింగ్, డైనమిక్ యంగ్ హీరో చిరంజీవి. "పున్నమి నాగు" చిత్రంలో




ఇతని నటన చూసి ఇతని అభిమానిని అయ్యాను. ఈయన సినిమాలు మొదటి రోజునే చూస్తాను. "ఖైదీ" చిత్రంలో ఇతని నటన అద్భుతం. "కిరాతకుడు, వేట" వంటి చిత్రాల్లో నటించ వద్దని, "విజేత, చంటబ్బాయ్" లాంటి చిత్రాల్లో నటించాలని కోరుచున్నాను.

— సి. వేణుగోపాల్, రాజంపేట

★ ★ ★

సూపర్ స్టార్ "కృష్ణ" అభిమానులలో నేను ఒకడినని చెప్పుకొనుటకు గర్వపడుచున్నాను. నాటి "తేనెమనసులు" నుండి నేటి "శంఖారావం" వరకు ఎన్నో విభిన్నమైన పాత్రలు ధరించారు. తొలిసారి దర్శకత్వం వహించిన "సింహాసనం" నలభై ఒక్క కేంద్రాలలో శతదినోత్సవం జరుపుకుంది. ఇంతటి




ఘనవిజయం మా కృష్ణగారికే దక్కిందంటే నాకెంతో సంతోషంగా వుంది. ధైర్యసాహసాలలో, దానగుణంలో "కృష్ణ"గారికి సాటి లేరెవ్వరు. వీరి దర్శకత్వంలో సంవత్సరానికి ఒక చిత్రమయినా రావాలని కోరుకుంటున్నాను.

కూసంపూడి ప్రభాకరరావు, సత్తుపల్లి

★ ★ ★

నేను సుప్రీమ్ హీరో చిరంజీవి అభిమానిని. చక్కని నటనా, ముచ్చట గొలిపే రూపం ఫైట్లు చేయగల



సామర్థ్యం, అన్నిటినీ మించి స్టెప్స్‌లో వెరైటీ... ఆయనకు సాటి మరొకరు లేరు. విలన్ పాత్ర అయిన హీరో పాత్ర అయిన అద్భుతంగా నటించగలరు.

ఉదాహరణకు ఖైదీ, పులి, దొంగ, హీరో, విజేత, మగమహారాజు, చాణక్య శపథం, ఇంకా ఎన్నో చిత్రాలలో నటించి పేరు ప్రఖ్యాతులు గడించారు.

చిరంజీవి డాక్టరుగా నటిస్తే చూడాలని ఉంది.. అభిమానుల గుండెల్లో చిరస్థాయిగా మిగిలిపోవాలని ఆయన అభిమానిగా నేను కోరుకుంటున్నాను.

పి. రమేష్‌బాబు, గురజాడ □



శతచిత్ర నటి సుమలత సమాధానాలు!

డి. ఏసుదాసు, చీరాల

ప్ర : కొన్ని చిత్రాలలో పాత్రధారులు ఎవరో ఒకరు విధిగా చస్తుంటారు. అవసరమా?

జ : కథాగమనంలో ఒక పాత్ర అడ్డు తొలగించుకోడానికి ఇదో మార్గం.

ఆచంట జ్యోతి స్వరూప్, పెద్దాపురం

ప్ర : కాలు విరిగితే సరిచేసే సర్జన్‌లు ఉన్నారు. మరి మనసు విరిగితే ...?

జ : సరిచేసే సజ్జనులు లేకపోలేదు.

కె. బసవరాజు, అవనిగడ్డ

ప్ర : భగవంతుడు ఇంత రమణీయమైన ప్రకృతిని సృష్టించి, మనకు రెండు నేత్రములే ఎల ఇచ్చెనో విచిత్రము కదా?

జ : కాని, ఆ నేత్రాలిచ్చిన భగవంతుడే ఆ నేత్రాలకు కనిపించక పోవడం మరింత విచిత్రం కదా?

మర్ల శారద, సత్యవేడు

ప్ర : కన్యాదానం, గోదానం, భూదానం, శ్రమదానంలాంటి అన్ని దానాలలో ఏది గొప్పదండీ?

జ : అశ్రుదానం.

బి. సోమేశ్వర్, హిందూపూర్

ప్ర : జీవితం మీద విరక్తి కలిగితే, ఆత్మహత్య చేసుకోవడం పిరికితనమా?

జ : అసలు జీవితం మీద విరక్తి కలగడమే పిరికితనం.

మన్నెంభగవాన్లు, అద్దంకి

ప్ర : సినిమాలలో వివాహ సమయములలో పెళ్లి పీటల మీది వధూవరులు ఒకరినొకరు చూసుకొని నవ్వడం జరుగుతుంది. కాని, నిజ జీవితంలో అలా జరగదే!

జ : అప్పుడు ఎదురుగా మూవీ కెమెరా ఉండదు కనుక.

మువ్వల సుబ్బారావు, నందిగామ

ప్ర : సుమలతాజీ! మానవుడు ఆశించేది సంపదనా? ఆరోగ్యాన్నా?

జ : ఒకదాన్ని ఆశిస్తాడు. రెండోదాని కోసం తాపత్రయపడతాడు.

జి. వీర్రాజు, నల్గొండ

ప్ర : అమ్మా! కష్టాలన్నీ పేదల కోసమే ఎందుకు పుట్టాయి?

జ : పేదలు కష్టాల కోసమే పుట్టారు గనుక.

ఉత్తమ ప్రశ్న

బి. విజయకుమారి, నల్లపాడు

ప్ర : ఆడది బి. యె. చదివినా బియ్యం కడుగుట తప్పదంటారు కొందరు. మీరేమంటారు?

జ : అది తప్పంటారా?

వాసాల నాగవేణి, సూర్యాపేట

ప్ర : కుమారి సుమలతగారూ! అమావాస్య రోజున పుట్టినవారు నల్లగా ఉంటారట. నిజమేనా?

జ : ఇంగ్లాండ్, అమెరికా వంటి పాశ్చాత్య దేశాలలో అమావాస్య ఉండదేమిటి? వాళ్లంతా నల్లగా లేరే మరి?

కె. జానకిరాం, నెల్లూరు

ప్ర : సోదరీమణీ! ఈ ప్రపంచం ఎప్పుడు పుట్టింది? ఎప్పుడు అంతమొందుతుంది?

జ : మనం పుట్టడానికి ఎన్నో ఏళ్ల క్రితం పుట్టింది. మనం పోయాక ఎంతో కాలానికి పోతుంది. అంచేత, ఆ బెంగ మనకెందుకు? ఏమంటారు?

బి. రామశాస్త్రి, అంబాజీపేట

ప్ర : ఎవరైనా పెద్ద మనుషులు ఎక్కడికైనా వెళ్లేటప్పుడు 'ఎక్కడికి వెళుతున్నారండీ?' అనడగడం తప్పంటారు. నిజంగా తప్పేనా?

జ : అదే ప్రశ్న బస్ కండక్టర్ అడిగితే తప్పుకాదు వాళ్ల దృష్టిలో. కదండీ!

జోగి అప్పారావు, తాడేపల్లిగూడెం

జ : సుమలతగారూ! మీ పుట్టిన రోజున మంచి కార్యమేదైనా చేస్తారా?

జ : మంచి కార్యం చేయడానికి పుట్టిన రోజు పండుగ వరకు ఆగను.

వేముల మారుతీరావు, కొయ్యలగూడెం

ప్ర : మనం దేవుణ్ని బొమ్మగా చేసి ఆరాధించడమెందుకండీ?

జ : దేవుడు మనల్ని బొమ్మలుగా ఆడిస్తుంటాడు గనుకేమో?

వై. దీనదయాళు, విస్సన్నపేట

ప్ర : మిస్ సుమలతగారూ! 'రేపు' అంటే ఏమిటి?

జ : కాలాన్ని రెండుగా విభజిస్తే, అందులో ఆశాజనకమయ్యేది 'రేపు' అవుతుంది. □

కూపన్

ఆంధ్ర సచిత్ర వారపత్రిక
సుమలత సమాధానాలు

ప్రశ్న..

....


....

పంపినవారి పేరు..

పూర్తి చిరునామా..

సినిమా విశేషాలు

జి.వి.జి.



"మారణహోమం"లో ఖుష్బూ

"భలే మొగుడు"లో భలే కానుక

కృష్ణ (రాజేంద్రప్రసాద్ ఆనందంతో ఇంట్లోకి ప్రవేశించాడు. "సీతా! ఈ రోజు నీ పుట్టిన రోజని నా బోనస్ డబ్బులు, దాచుకొన్న డబ్బు అన్నీ కలిపి నీకో అద్భుతమైన బహుమతి తీసుకొచ్చాను. ఇదో – నీ కిష్టమైన రవ్వల నెక్లెస్," అన్నారు.

సీత (రజని) ఎగాదిగా చూసింది. "ఇది మీరు కొని తీసుకొచ్చారా? పరాయివాళ్ళ దగ్గర అడుక్కుని తెచ్చారనుకుంటున్నాను."

"సీతా! ఏమిటి నువ్వనేది?"

"అవును. మీ కష్టార్జితమైన సొమ్ముతో ఒక వంద రూపాయల చీర తెచ్చినా ఆనందించే దాన్ని. లేక – పావలా పెట్టి పూలు తెచ్చిచ్చినా సంతోషించేదాన్ని. అంతే గాని, సిగ్గు వదిలి ఎవరో కొన్న నగను మీరు తీసుకొచ్చి, అలవాటు ప్రకారం అబద్ధాలు చెప్తే నాకిద్దామనుకునే మిమ్మల్ని చూస్తే, ఒళ్ళు మండి పోతోంది... ప్రేమ అబద్ధం. పెళ్ళి అబద్ధం. కానుక అబద్ధం. ప్రతి దానికీ అబద్ధం. మీరు మారారనుకుని నేను మారటం నా బుద్ధి తక్కువ."

"బుద్ధి తక్కువ తనం నీది కాదు, నాది. నిజమైన ప్రేమనీ, నిజాయితీ అయిన మనసునీ అర్థం చేసుకోలేని నిన్ను నెత్తిన పెట్టి చూసుకోవటం నా బుద్ధి తక్కువ. అనుక్షణం నా మనసుని గాయపరుస్తున్నా ఓర్పుతో ఉంది. నీ ప్రేమ పొందాలనుకోవడం నా బుద్ధి తక్కువ. అసలు నీకు కానుక తీసుకురావాలనుకోవడం నాదీ బుద్ధి తక్కువ. మనస నే అందమైన అద్దాన్ని భద్రంగా చూసుకోవటం పోయి, దాన్ని బద్దలు కొట్టడమే ధ్యేయంగా పెట్టుకున్న నిన్ను ఆ భగవంతుడు కూడా క్షమించడు," ఆవేశంతో అంటూ కృష్ణ వెళ్ళిపోయాడు.

సెప్టెంబర్ 24 న విడుదలయ్యే మహేశ్వరీ మూవీస్ "భలే మొగుడు" చిత్రాన్ని రేలంగి నరసింహారావు దర్శకత్వంలో ఎస్. వి. వెంకన్నబాబు నిర్మించారు.

విజయనిర్మల దర్శకత్వంలో ఆమెతో పాటు నరేష్

"సెప్టెంబర్ 23 నుంచి ఒకే షెడ్యూల్లో అక్టోబర్ 23కి షూటింగ్ పూర్తవుతుంది. ఆరేళ్ళ తర్వాత నేను ఓ కలెక్టర్ పాత్రతో కెమెరా ముందుకు వస్తున్నాను," అన్నారు విజయ నిర్మల. ఈమె స్క్రీన్ప్లే, దర్శకత్వంలో కృష్ణ సమర్పించే విజయకృష్ణా మూవీస్ 14వ చిత్రంలో నరేష్, రమ్యకృష్ణ, అరుణ, గుమ్మడి, కోట శ్రీనివాసరావు, గిరిబాబు, సుధాకర్, వేలు, వీరభద్రరావు, వై. విజయ, జయవిజయ, రమాప్రభ, నిర్మల, అన్నపూర్ణ, బేబి మీనాతో పాటు సంభాషణలకర్త మహారథి కూడా నటవర్గంలో ఉన్నారు. గిరిజశ్రీ భగవాన్ కథ, రాజ్–కోటి సంగీతం, పుష్పాల గోపీకృష్ణ ఛాయ, సీను నృత్యాలు, సాహుల్ సాహసాలు, తోటయాదు శిల్పం, ఆదుర్తి హరనాథ్ కూర్పు, ఎస్. రవికుమార్ నిర్వహణతో ఎస్. రఘునాథ్ సహ నిర్మాత. ఎస్. రమానంద్ నిర్మాత.

"యముడికి మొగుడు"గా చిరంజీవి

"సెంటిమెంట్‌తో పాటు ఆద్యంతం వినోదాత్మకంగా సాగే సోషియో ఫైథాలజీ. యముడుగా సత్యనారాయణ, చిత్ర గుప్తుడుగా అల్లు రామలింగయ్య. విచిత్రగుప్తుడుగా వేలు నటిస్తున్నారు. సెప్టెంబర్ 1 నుంచి 10 వరకు మొదటి షెడ్యూల్ పూర్తి చేశాం. అక్టోబర్ 11–20, నవంబర్ 15–30 షెడ్యూల్స్‌తో షూటింగ్ పూర్తవుతుంది. మా మిత్రత్రయానికి సహాయం చేయడానికి కాల్‌షీట్లను సర్దుబాటు చేసిన మా ఆప్తమిత్రుడు చిరంజీవికి ఎంతైనా కృతజ్ఞులం," అన్నారు డైనమిక్ మూవీ మేకర్స్ బ్యానర్‌లో పై



సుహాసిని, కృష్ణ



"శారదాంబ"లో స్వాతి

చిత్రాన్ని నిర్మిస్తున్న నారాయణరావు, హరిప్రసాద్, సుధాకర్‌లు. ఇందులో విజయశాంతితో పాటు మరో నటి నాయిక. రావుగోపాలరావు, గొల్లపూడి మారుతీరావు, సుధాకర్, హరిప్రసాద్, ప్రసాద్‌బాబు, అన్నపూర్ణ, వై. విజయ తదితరులు నటవర్గం. మధు కథా సహకారం, సత్యానంద్ మాటలు, రాజ్‌కోటి సంగీతం, వేటూరి గీతాలు, కె. ఎస్. హరి ఛాయ, బి. నలం శిల్పం, తార నృత్యాలు, రాజు సాహసాలు, కేశవప్రసాద్ సహకార దర్శకత్వం. మోహన్ – రవి ప్రొడక్షన్. హరిప్రసాద్, నిర్మాణత, వెళ్ళిస్వామి కూర్పు. సుధాకర్ సమర్పణతో రవిరాజా పినిశెట్టి స్క్రీన్‌ప్లే, దర్శకత్వ బాధ్యతలు వహిస్తున్నారు.

అప్పుడప్పుడు మీరు మీ అబ్బాయి కళ్ళు మూస్తూ ఉండాలి, తెల్సిందా?





ప్రియా సిమెంట్ ఉత్సవంలో ఫియట్ కారు విజేతని నిర్ణయిస్తున్న కుమారి జయశ్రీ, సభాధ్యక్షులు, సంస్థ చైర్మన్ శ్రీ టి. సుబ్బరామిరెడ్డి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీ పి. ప్రతాపరెడ్డి గార్లని చిత్రంలో చూడవచ్చు.

కాకినాడ మహిళకు ప్రియా సిమెంట్ వారి ఫియట్ కారు!

ప్రియా సిమెంట్ వారు వినియోగదారులను ప్రోత్సహించే లక్ష్యంతో నిర్వహించిన బంపర్ బహుమతుల పథకంలో కాకినాడకు చెందిన శ్రీమతి సత్యవతి ప్రియదర్శిని ఫియట్ కారును గెలుచుకున్నారు.

హైదరాబాద్‌లోని హోటల్ బంజారాలో ఏర్పాటు చేసిన సభలో వర్ధమాన సినీ నటి కుమారి జయశ్రీ డ్రా తీసి ప్రథమ బహుమతి ప్రకటించారు.

సభకు ప్రియా సిమెంట్ సంస్థ అధ్యక్షులు, కేంద్ర ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు శ్రీ టి. సుబ్బరామిరెడ్డి అధ్యక్షత వహించారు.

రాష్ట్రంలోని రాయలసీమ, కోస్తా, ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలలో వేరు వేరుగా తాపీ మేస్త్రీలకు మూడు టి. వి. ఎస్. మోపెడ్ వాహనాలను బహుమతిగా ప్రకటించారు. ఈ మూడు బహుమతుల డ్రాలను వరుసగా యువనటుడు శ్రీ నరేష్, కుమారి జయశ్రీ, శ్రీ టి. సుబ్బరామిరెడ్డి తీసారు. ఇవి కాకుండా 950 ఇతర బహుమతులను కంప్యూటర్ సహాయంతో తీసి ప్రకటించారు.

ప్రియా సిమెంట్ వైస్ ప్రెసిడెంట్ శ్రీ వి. ఆర్. వాసుదేవన్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టరు శ్రీ ప్రతాపరెడ్డి, శ్రీ ఎస్. రాధాకృష్ణారెడ్డి, శ్రీ కృష్ణమోహన్‌రెడ్డి, శ్రీ ఎ. బుచ్చయ్య చౌదరి ప్రభృతులు వేదికను అలంకరించారు. ఎస్సార్ కిషన్ స్వాగతం చెప్పి విజేతల కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా ప్రియా సంస్థ అధ్యక్షులు శ్రీ టి. సుబ్బరామిరెడ్డి అత్యధిక కూపన్లు విక్రయం చేసి, ఎక్కువ బహుమతులు గెలుచుకోడానికి దోహదం చేసిన జిల్లాల డీలర్లను పుష్పమాలలతో సత్కరించారు.

ఫియట్ కారు శ్రీ బచ్చు రాజబాబు (కాకినాడ) అమ్మకంలోనే లభించింది.

బహుమతి ప్రదాతలుగా విచ్చేసిన కుమారి జయశ్రీ హీరో నరేష్‌కు మెమెంటోలను శ్రీ సుబ్బరామిరెడ్డి బహూకరించారు. ఈ బహుమతి ఉత్సవంలో ఎక్కువ బహుమతులు మహిళలకే లభించాయి. □

"ధర్మరక్షణ"

"పగ, సస్పెన్స్‌తో మిళితమైన కథ. ఆగస్ట్ 26 నుంచి సెప్టెంబర్ 5 వరకు తొలి షెడ్యూల్ ముగించాం. మలి షెడ్యూల్ అక్టోబర్ 1 నుంచి పూర్తయ్యే వరకు," అన్నారు అభిమన్యు. ఈయన దర్శకత్వంలో బెల్లంకొండ సత్యం, ఎ. జి. సరసప్ప నిర్మిస్తున్న ఆర్. కె. ఆర్ట్ ఫిలిమ్స్ వారి పై చిత్రంలో

సినిమా

కపిల్‌దేవ్, ముచ్చెర్ల అరుణ. గొల్లపూడి మారుతీరావు, నూతన్‌ప్రసాద్, గిరిబాబు, రావికొండలరావు, హేమసుందర్, ఏ. ఆర్. వరలక్ష్మి, నవ తారలు చంద్రకాంత్, వినోద్ మోలాని, రామకృష్ణారెడ్డి, సుబ్బయ్య, మాస్టర్ కృష్ణగాన్‌తో పాటు డైరెక్టర్ అభిమన్యు కూడా నటిస్తున్నారు.

సాగర్ రత్నం కథ, మాటలు రాశారు. చంద్రశేఖర్ సంగీతం, ఎం. ఎ. రత్నం ఛాయ, కృష్ణమోహన్ సంయుక్త దర్శకత్వం, గణప్రసాద్ ప్రొడక్షన్, టి. వి. చంద్రశేఖర్ నిర్వహణతో కృష్ణ ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్ ఎన్. రఘుపతి సమర్పణ.

దేవి ఫిలిమ్ ప్రొడక్షన్స్ "మంచి దొంగ" చివరి షెడ్యూల్

"ఖుద్రెముఖ్‌లో, సెప్టెంబర్ 21 నుంచి అక్టోబర్ 5 వరకు కీలకమైన సన్నివేశాలను చిత్రీకరించడంతో షూటింగ్ పూర్తవుతుంది." అన్నారు కె. దేవీవరప్రసాద్. ఈయన నిర్మిస్తున్న పై చిత్రంలో చిరంజీవి, విజయశాంతి, సుహాసిని, మోహన్‌బాబు, సత్యనారాయణ, జగ్గయ్య, రావుగోపాలరావు, రాళ్ళపల్లి, వేలు, దలపతిరావు, నూతన్ వెంకటేశ్వరరావు, చిట్టిబాబు, నిర్మల, సుధ, కుయిలీ, అన్నపూర్ణ వగైరా తారాగణం. ఎం. డి. ఎస్. హరనాథరావు కథ, మాటలు రాశారు. చక్రవర్తి సంగీతం, కె. ఎస్. ప్రసాద్ ఛాయ, భాస్కర్‌రాజు శిల్పం, జి. ఆనందకుమార్ సంయుక్త దర్శకత్వం, విజయన్ సాహసాలు, సత్యం ప్రొడక్షన్, సునీల్‌వర్మ సహకార దర్శకత్వం, రఘు నృత్యాలు, కోటగిరి వెంకటేశ్వరరావు కూర్పు, బాబ్జీ నిర్వహణతో కె. రాఘవేంద్రరావు దర్శకుడు.

నాగార్జునతో భార్గవ్ ఆర్ట్స్ ప్రొడక్షన్స్ 9 వ చిత్రం

"అక్టోబర్ 9 నుంచి 20, నవంబర్ 1 నుంచి 15, డిసెంబర్ 10 నుంచి 25 వరకు మూడు షెడ్యూల్స్‌తో షూటింగ్ పూర్తవుతుంది," అన్నారు ఎస్. గోపాలరెడ్డి, ఈయన తాజా చిత్రంలో నాగార్జున, రజని, గొల్లపూడి, వై. విజయ ఆదిగా గల వారు పాల్గొంటారు. గణేష్‌పాత్రో మాటలు, కె. వి. మహదేవన్ సంగీతంతో కోడి రామకృష్ణ దర్శకుడు. □

"సర్వం శక్తిమయం"లో సుజాత




COMING SSSOON
FIRST TIME KING COBRA ON INDIAN SCREEN
పద్మజా పిక్చర్స్



ఎన్. ఆర్. బి. హైదరాబాదు

★ కులాల పేరిట మారణ హోమం జరుగుతూంటే ప్రభుత్వం దానిని అరికట్ట లేక పోతూంది. దీన్ని అరికట్టేవారే లేరా?

● మనం అరికట్టుకోవాలి. ప్రభుత్వం కులాలనే పోషిస్తుంది– అవి వారి ఓట్లకు పెట్టని కోటలు. మారణహోమం జరిగినప్పుడు – ఓదార్పే నెపంతో – పార్టీలు తమ బలం పుంజుకుందు కదో అదనుగా వాడు కోవడం చూస్తూ కూడా ప్రభుత్వం అరికట్టు తుందని నమ్మడం మన అమాయకత్వం. మనం మనలోని విభేధాలు మరిచి కుల గోత్రాలు మరిచి మనిషికి మనిషిగా మానవత్వం ప్రాతిపదికగా సహకరించుకోవాలి. అప్పుడు రాజకీయ వాదులు కళ్లు తెరుస్తారేమో.

★ సుఖాన్ని పంచుకునే వారే ఎక్కువ. కష్టాలని పంచుకునే వారు వుండరు ఎందుచేత?

● కోరి కష్టాలని ఎవరు పంచుకుంటారు? అందుకే సుఖాన్ని పంచు. కష్టం దిగమింగు. అంటారు పెద్దలు.

ఎం. ఎమ్. తెనాలి

★ కేవలం ఆడదాని సంపాదనపై బ్రతికే వాడిని ఏమనాలి?

● భోగి.

వి. వి. హైదరాబాదు

★ మీరు అందరి సూచనలూ పాటిస్తారా?

● మీకు తెలుసో లేదో ఖాళీ బుర్రే అద్దమైన సూచనలూ స్వీకరిస్తుంది. వినలేదా చిన్న కొండే అన్ని శబ్దాలనీ – ప్రతిధ్వనిస్తుందని!....

కె. వి. వి. ఎస్. ఎమ్. భద్రాచలం

★ ఆరుద్ర ఎలాగూ సినిమా పాటలు రాయడం లేదు కదా మీరు మొదలు పెడితే బాగుండేదేమో?

● ఎలా. గట్టిగా 'వెధవాయి?' అనడమే పెద్ద తప్పు మాట అనుకునే నేను – బూతు లెలా నేర్వాలి?!

ఎన్. వి. ధేనువకొండ

★ రామలక్ష్మిగారు నేటి సమాజంలో ఎక్కువ మంది ఆదర్శ వివాహాలు చేసుకుని కుల మతాలు మంట కల్పుతున్నారు. ఇలా చేస్తే చట్టం దృష్టిలో నేరం కాదా?

● అసలు కులమతాలు నామరూపాలు లేకుండా మనిషి ప్రాతిదికగా సమాజం వుండాలని అందరూ కోరుతూంటే – మీరేమిటి? వెనక్కి చూస్తున్నారు. కులం పేరిట అన్యాయం వేయడం నేరం కాని కులాన్ని కూలదోయడం ఎప్పుడూ నేరం కాదు.

కె. ఎస్. హైదరాబాదు

★ ఆడదానికి పెళ్లి ఒక్కటే కాదు అది ఆమె జీవితంలో ఒక భాగం అంటారు మీరు? "నూరేళ్ల వెలుగు నుదిటి బొట్టు ఆది నోచిన నోముల పూచిన రోజున పెళ్లి బొట్టు" అని రాశారు ఆరుద్రగారు.

● సినిమా సిట్యుఏషన్ కోసం రాసిన పాటల్లో ఐడియాలజీ వెతికేటంత అమాయకులా మీరు? లేక సినిమాలే జీవితమూ మీకు?!

జి. వి. కె. ఆర్. కలకత్తా

★ చదువెందుకు – ఉద్యోగానికా? విజ్ఞానానికా?

● రెంటికీ కాదు స్వామి, చదువు విజ్ఞానాన్ని పెంపొందిస్తుంది గాని – సొప్పి చెయ్యి లేదు. అంచేత కొస్తేనా విద్య జ్ఞానోదయానికి దోహదకారి కావాలి. ఇక ఉద్యోగం అంటారా? అదీ దేశంలో లాటరీ. చదివినా, చదవకపోయినా వస్తే వస్తుంది లేకపోతే – లేదు!

ఎమ్. ఎస్. ఎన్. అన్నవరం

★ గాంధీ వంటి వారు ప్రజాసంక్షేమం కోసం పాటుపడితే నేటి నాయకులు స్వార్థంతో దోచుకు తింటున్నారు.

● అంతే కదా?! తెల్ల దొరలు పోయి నల్ల దొరల పాల పడ్డామని జనం బాధపడుతూ జీవితాలు నెట్టుకు వచ్చేస్తున్నారు కదా!

★ దేవుడు లేడని అడ్డంగా వాదించే వారికి మీరిచ్చే సమాధానం?

● సమాధానం యివ్వడం దండగ.

★ నేడు మగరచయితలతో పాటు రచయిత్రులు కూడా పోటీ పడి రచనలు చేస్తున్నారు. మీ అభిప్రాయం ఏమిటి?

● మంచిలో పోటీ పడాలి గాని దిగజారడంలో పోటీ పడడంలో అర్థం లేదని నా నమ్మకం.

ఎమ్. వి. ఎస్. నెల్లిపాక

★ స్త్రీ ప్రేమించిన మగవాడి చేత మోసగింపబడి ఆత్మహత్య చేసుకుంటుంది. లేదా పెళ్లి చేసుకున్న వాడి చేతిలో ఆరళ్ళు పడలేక ఆత్మహత్య చేసుకుంటుంది. ఈ రెంటికీ తేడా ఏమిటి?

● తేడా సంగతి దేవుడెరుగు– అసలు ఆత్మహత్య చేసుకొని చావడమెందుకో నాకర్థం కాదు.

ఎస్. వి. ఎస్. సికింద్రాబాదు

★ చెడ్డవారికే ఎందుకుంటుంది అంత ప్రచారం?

● ఆ ప్రచారం కూడా వారిలాగే చాలా ప్రమాదకర మైనది. దాన్ని చూసి మోసపోకూడదు.

★ మగవారు ఎందుకంతగా తాము నమ్మిన వాటి గురించి మథనపడిపోతారు?

● మగవారు – వారు నమ్మినవాటి గురించి కంటే వాటిపై తమకున్న "అభిప్రాయాల" గురించే ఎక్కువగా ఇదైపోతూ వుంటారనిపిస్తుంది నాకు!


సి. హెచ్. ఎన్. ఆర్. సత్తుపల్లి

★ సినిమారంగం వ్యాపారం. దాని అన్ని విభాగాలలోకి కొత్తవారు విరివిగా వస్తున్నారు. రచనా రంగంలో ఆ రద్దీ కనిపించదు. కారణం?

● దర్శకులు నిర్మాతలు రచయితలుగా మారడం ఒక కారణం. రిమేకు చిత్రాలు ఇంకో కారణం. ఏ కావలసిన వారికో తప్ప సాదా సీదా వారికి మొండి చెయ్యి చూపెట్టడం సినిమావారి సంప్రదాయం. అంచేత 'పేరున్న' వారికి రాసిపెట్టి బ్రతికేస్తున్న వారు కూడ లేకపోలేదు. ఇంతెందుకు? సినిమా ప్రారంభంలో రచయిత చుట్టూ తిరుగుతారు. తరవాత రచయిత వారి చుట్టూ తిరుగుతాడు! అయినా ఈ రోజుల్లో సినిమాలకి కథ కరివేపాకు లాంటిదే. వేస్తే రుచిగా వుంటుందే గాని తినడానికి పనికిరాదు. తీసి పారేస్తారు. అందుకనే.

★ కవిసామ్రాట్ వేయిపడగలు చదివారా?

● ఇదివరకు చదవడానికి ప్రయత్నించా. చదవలేక పోయాను. ఇప్పుడూ ప్రయత్నించా కాని లాభంలేదు. దిస్ ఈజ్ నాట్ మై కప్ ఆఫ్ టీ! □



పరువు

జొన్నలగడ్డ సుబ్రహ్మణ్యం

పంచ పాత్రలో రాగి ఉద్ధరణితో– విభూతి పండును– ఎడమ అరచేతిలోకి గీరుకుని– రెండు బొట్లు నీళ్ళు వేసి– రెండు అరచేతులతో రుద్ది– పట్టిడు ముఖానికి అద్దుకున్నాడు. అద్దంలో ముఖాన్ని చూసుకుంటూ – సింధూరాన్ని విభూతి రేఖల మధ్య గుండ్రంగా దిద్దుతూ– వాడు– వెళ్ళాడా– లేదా' అడిగేడు సో మయాజులుగారు.

'ప్రయాణం అవుతున్నాడు' అంది ముక్తసరిగా భ్రమరాంబగారు.

'ఇంత జరిగాక– ఇక వుంటాడా వాడు' అంది శ్యామల పూలపళ్లెం తండ్రి దగ్గర నావుంచీ.

"అయినామీరు అంత పట్టు పట్టడం బాగలేదు మామగారు. అతనసలే ముక్కోపి" అంది వరలక్ష్మి కాఫీగ్లాసు మామగారి ప్రక్కన వుంచి.

కోడలివంక తీక్షణంగా చూశాడాయన.

'నీచేత చెప్పించుకునే స్థితికి నేను దిగజారలేదు. ఐనా మంచేదో చెడేదో నాకు తెల్సు మీ అందరికీ నాదే తప్పులా వుంటుంది. వయస్సుకి పెద్దని కాబట్టి. అసలు మొదటి నుంచీ మీరంతానాకు ప్రత్యర్థులే" ఆవేశంగా అన్నాడాయన.

'ఆ మాట అని మనగలిగిన వాళ్లెవరూ' సన్నగా అంది శ్యామల.

"సరి సరి మళ్లీ అనవసరపు గోల ఎందుకు వూరుకోండి– వెళ్లి పని చూసుకోండి" మందలించింది ఇద్దరినీ భ్రమరాంబగారు.

వాళ్లిద్దరూ– వీళ్లిద్దరివంకా మార్చి మార్చి చూస్తూ వెళ్లిపోయారు అవతలకి.

సోమయాజులు ఆ వూళ్లో పెద్ద పురోహితుడు. నిత్యాగ్నిహోత్రుడు. నిష్ఠా అనుష్ఠాని.

తాపట్టిన కుందేటికి మూడేకాళ్ళు' అనే మనిషి ఆయన. రాజీ పడటం ఆయన మనస్తత్వానికి విరుద్ధం.

ఆ ఇంట్లో అందరూ ఆయన్ని గౌరవిస్తారు. భయమూ వుంది– కానీ కొన్ని కొన్ని విషయాల్లో ఆయన్ని నిరసిస్తారు.

అలా సాగుతున్న ఆ సంసారంలో పెద్ద ప్రశ్నగా మిగిలిపోయాడు రవి. మొదటి నుంచీ రవి– సోమయాజులుగారివి భిన్న ధృవాలు. ఇద్దరి మధ్య క్షణకాలం పడదు. ఇద్దరి పంథావేరు. ఆలోచనలు వేరు. దృక్పథాలువేరు,

"ఏనాటికైనా వాడివల్ల ఈ ఇంటి పరువు పోతుంది. మనందరినీ రోడ్డున వేస్తాడు వాడు–" అంటాడు సోమయాజులుగారు రవిని గురించి.

రవికి ఆయనంటే లెఖ్ఖలేదు!

అసలు భయంలేదు!!

ఈనాడు రవి చేస్తున్న పని... అలా అలా... వచ్చి సోమయాజులుగారి చెవిన దూరింది.

తన పరువు పోయినట్టుగా భావించేడు ఆయన.

ఆయన అహం దెబ్బతిన్నది.

రవి టౌన్ కెళ్ళాడు ఉద్యోగ ప్రయత్నం కోసం అలాగే అనుకున్నాడాయన. కానీ జరిగింది వేరు. అందుకే రవిని పిలిపించేడు అర్జంటుగా వెనక్కి.

'ఏవిటీ– టౌన్‌లో నువ్వు చేస్తున్న పని' తీక్షణంగా అడిగాడాయన.

రవి తడబడ్డాడు. అతను అనుకోలేదు. ఇలా సంజాయిషీ– ఇవ్వవలసి వచ్చిందని.

"మీ మాటలు నాకు అర్థంగావట్లేదు. అసలేం చేశాడు వాడు" భర్తని అడిగింది భ్రమరాంబగారు.

భార్యవేపు చీత్కారంగా చూశాడాయన.

అర్థంగాలేదు ఆడవాళ్ళు ముగ్గురికి. అయోమయంగా చూస్తుండిపోయారు రవివంకా– సోమయాజులువంక.

హడావిడిగా వచ్చేడు విశ్వం. "ఏవిటి వున్న పళంగా రమ్మని కబురు చేశారు" అంటూ.


రవిని చూస్తేనే అర్థమైంది అతనికి అసలు విషయం.

భార్యవంక– కూతురివంకా– కోడలివంకా– చూశాడు సోమయ్యాజులుగారు. కళ్ళతోనే సంజ్ఞ చేశాడు వినమన్నట్టుగా.

"నువ్వు చూసింది చూసినట్లు చెప్పు" గంభీరంగా అన్నాడాయన విశ్వంతో.

విశ్వం తూ.చ. తప్పకుండా చూసింది, చూసినట్టుగా చెప్పేడు.

రవి వంక కన్నార్పకుండా చూస్తూ వుండిపోయారు వాళ్ళు ముగ్గురు. విశ్వం నోటి వెంట విన్న ప్రతి అక్షరం వాళ్ళని భయభ్రాంతుల్ని చేసింది.



'వెళ్లొస్తానంది' విశ్వం వెళ్లిపోయాడు ఈ గొడవతో తనకెందుకన్నట్లుగా.

రవి చేసిన తప్పు అర్థమైంది ఆ ముగ్గురికి. రవి ఉద్యోగం చేయటంలేదు. రిక్షా త్రొక్కుతున్నాడు. అందునా గవర్నమెంటు హాస్పటల్ వద్ద శవాల బాడుగకి వేస్తున్నాడు.

'ఇదేం పనిరా' అంది భ్రమరాంబగారు.

"నీకేం అంత కర్మకాలిందయ్యా- రిక్షా త్రొక్కటానికి శవాలని బాడుగ వేయటానికి.

'ఇదేం జబ్బు నీకు- అసలు మనవంశమేమిటి' ప్రశ్నించింది శ్యామల.

'తప్పేమిటి అన్నాడు రవి.

"తప్పా- తప్పున్నరా... చేసింది చాలక నిర్వాకం ఇంకా మాట్లాడుతున్నావు. బ్రష్టు పట్టించావు గదరా" మందలించింది భ్రమరాంబగారు.

"నేను చేసిందాంట్లో నాకేం తప్పు అనిపించలా మగాడన్నాక కష్టపడాలి- రూపాయి సంపాదించాలి- నేనేం కాని పని చెయ్యటంలేదు కష్టపడుతున్నాను." రవి సమాధానం.

"చేసిన నిర్వాకం చాలుగాని- నాన్నగారికి తప్పయిందని క్షమార్పణలు చెప్పి- ఆ బట్టలు తడిపి స్నానం చేసి ఇంట్లోకి రా..." అంది శ్యామల.

'మాకు పంపిన డబ్బు అంతా అదేనా' అడిగారు సోమయాజులుగారు.

అవునన్నట్లుగా తలవూపాడు రవి.

"ఛీ... నా కడుపున చెడబుట్టేవుగదరా... దగుల్బాజీ, నిప్పులాంటి నా వంశానికి కళంకం తెచ్చావుగదరా... ఇంత చదువుకున్నావు తగలబెట్టనా... నా పరువు మంట గలిపేవుగదరా..." కస్సుమన్నాడు సోమయాజులుగారు.

"నాన్నా... కష్టపడటం పరువు పోవటమైతే- ఏ దన్నా ఉద్యోగం చేసినా అక్కడా కష్టపడాలి. అప్పుడూ అదీ పరువు పోవటమే అవుతుంది. అలాంటప్పుడు సోమరిలా తిని కూర్చుంటే సరిపోతుంది. ఎందుకీ చదువులు ఈ ఉద్యోగాలు- ప్రయత్నాలు.

"అతి తెలివి తేటలు చూపకయ్యా రవి- జరిగిందేదో జరిగింది. ఇక నువ్వు టౌన్‌కి వెళ్లకు. వచ్చే ఉద్యోగం ఇక్కడికే వస్తుంది-" వరలక్ష్మి మందలింపుగా అంది.

"ఇలాంటి పిచ్చి పిచ్చి పనులు కట్టి పెట్టి- కొంపపట్టున పడివుండు" హెచ్చరించేడు సోమయాజులుగారు.

"నావల్లగాదు- ఖాళీగా తిని తిరగలేను. ప్రతి పైసా కోసం మిమ్మల్ని దేబిరించలేను." అన్నాడు రవి.

"అంత ఖాళీగా తిరగలేకపోతే... ఇంకా పై చదువులు చదువుకో-

"ఇక నేను చదవలేను. ఎంత చదివినా ఈ రోజుల్లో ఉద్యోగాలు రావు. ఆ ప్రయత్నంలోనే వయస్సు దాటిపోతుంది. అప్పుడు కష్టపడలేను. కూర్చుని తినలేను. బ్రతుకు త్రిశంకుడి స్వర్గంలా మారుతుంది. ఈ చదువులకోసం ఖర్చు పెట్టడం శుద్ధ దండుగ. ఆ డబ్బుతో శ్యామల పెళ్లి చెయ్యవచ్చు.

"ఐతే అంత సంపాదించాలనే కోరికవుంటే- ఉద్యోగాల మీద నమ్మకం లేకపోతే- నువ్వు పురోహితం నేర్చుకో, పాడికుండ లాంటిది అది" కసువు వూడుస్తూ అంది భ్రమరాంబగారు.


"నేర్చుకోను- నా దృష్టిలో ఇవన్నీ మూఢాచారాలు. నాకు వాటిమీద నమ్మకంలేదు. నేను నేర్చుకోను. "రిక్షా త్రొక్కటం- శవాలు బాడుగ వేయటంకంటే తీసిపోయిందా ఇది హేళనగా అంది శ్యామల.


"ఆ అంతా మాయ... ఇన్ని మాటలు ఎందుకు నాకు కష్టపడటంలోనే ఆనందముంది." తెగేసి చెప్పాడు రవి.

"అయితే నీ పద్ధతి మార్చుకోనన్న మాట- మా మాట మీద లక్ష్యం లేదన్న మాట- ఈ కుటుంబం పరువు- మర్యాదలతో నీకు సంబంధం లేదన్న మాట" అడిగేడు సోమయాజులుగారు. రవి వితండవాదం ఆయనకి భరించలేనట్టుగా వుంది.

మౌనంగా వుండిపోయాడు. రవి.

"చెప్పు సమాధానం కావాలి. బెల్లం కొట్టిన రాయిలా నిలబడతావేం" గర్జించేడు ఆయన అసహనంగా భరించలేక.





"పరువు... పరువు... ఈ పరువు ఏ పాటి కూడు బెడుతుంది ఈ ఇంటిమీదవున్న అప్పు తీరుస్తుందా??? శ్యామల పెళ్ళి చేస్తుందా? ప్రతిదానికీ పరువు- మర్యాద- ప్రతిష్ఠ- నిప్పులాంటి వంశం అని గుంజాకుంటారు. ఇంత మంది దండయాత్ర చేశారు. నేనేం కాని పని చేశాను. రిక్షా త్రొక్కాను. అదేం తప్పుకాదే. రిక్షా అనేక మంది ఎక్కుతారు. రోగిష్టి వాళ్ళు మంచివాళ్ళు- మైలవాళ్ళు- అవన్నీ మనకి అంటుతాయా ఆలోచించండి. ఆవేశంగా అన్నాడు రవి.

"కానిపని ఏం చేశానని అడుగుతున్నావా! మమ్మల్ని ఎదురు ప్రశ్న వేస్తున్నావు. ఎంత ధైర్యంరా నీకు' రవి చెంప ఛెళ్ళు మనిపించేడు సోమయాజులుగారు.

అవమానంతో రవి ముఖం కందిపోయింది.

"చాల్లే వూరుకోండి . మీ తామసం మీరూనూ నెమ్మదిగా నచ్చ చెప్పటం పోయి" భ్రమరాంబ అడ్డంవచ్చింది.

"నీ అలుసు చూసుకునే వీడిట్లా తయారైనాడు. నేను ఏనాడో చెప్పాను. వీడొట్టి అప్రయోజకుడని పనికిరానివాడని విన్నావా?- ఏనాటికైనా మన పేరు నిలబెట్టేది- మన మోహన ఇంత కూడు పడేసేది వాడే అన్నావు. చూడు వాడినిర్వాకం"

"నాన్నా ఆగండి... నా మీద కసి అమె మీద చూపిస్తారేం? మొదటి నుంచీ మీకూ నాకు పడదు... ఇది మనిద్దరి మధ్య వ్యవహారం. ఇందులో అమ్మ ప్రమేయం ఏం వుంది. నామాట వినండి నాకు నచ్చిన మార్గంలోనే నేను పయనిస్తాను. ఎవరి మాట వినేదిలేదు. మీ ఎవరి ఇష్టా ఇష్టాలతో ప్రమేయంలేదు నాకు. అంతే ఇదీ నా కడపటి నిర్ణయం.

సోమయాజులుగారు అగ్నిలా మండి పడ్డాడు.

"సరైతే మా నిర్ణయం కూడా విను. మా మాట కాదన్నప్పుడు నా నిర్ణయం తెల్సుకుని వెళ్లటం మంచిది. ఈ రోజువరకూ నీకు అన్నీ సమకూర్చేను. చదువుకుని పైకి వస్తావని. నీ నెత్తిన పెద్దమ్మవారు కూర్చుందిలా వుంది. నీకు పెడబుద్ధులు పుట్టాయి. నా ఇంట్లో నీకు స్థానంలేదు. ఈ కుటుంబపు పరువు మర్యాదలతో ఇకనీకు సంబంధంలేనప్పుడు- ఈ ఇంట్లో వాళ్లతో నీకు ఏ అనుబంధం లేనప్పుడు- నీ నీడ ఈ ఇంటి మీద పడటానికి వీలులేదు. వెళ్ళు జీవితంలో నీ ముఖం నాకు చూపించకు...

"మంచిది. ఈ అర్థంలేని భేషజాలంటే నాకు గిట్టవు. ఇప్పటికే ఈ ఇంటిమీద తీర్చలేనంత అప్పు వుంది. ఇంకా శ్యామల పెళ్లి చెయ్యాలి. వాస్తవాన్ని మీరు గ్రహించటంలేదు. రూపాయి విలువ తెలుసుకోవటంలేదు. పరువు పోతుందన్న బాధ- అనుచిత కార్యం చేస్తున్నాననే ఆలోచన తప్ప- లోతుగా ఆలోచించటం మీకు తెలియదు. త్వరలోనే తెలుస్తుంది. అప్పుడు ఈ పరువు మిమ్మల్ని ఎలా ఆదుకుంటుందో చూడండి. అలాంటి పరిస్థితి వస్తే నేనున్నానని మరచిపోవద్దు. బైదీ బై. ఈ రాత్రి బస్సులులేవు. ఉదయాన్నే వెళ్ళిపోతాను. అందాకా మీ పంచలో ఎవరో బాటసారి ననుకుని కాస్త చోటివ్వండి.

* * * * * *

సోమయాజులు కాలుగాలిన పిల్లిలా తిరుగుతున్నాడు. పెళ్ళివారు విడిదిలో బసచేశారు. ఇంట్లో అందరూ హడావిడిగావున్నారు. ఇప్పటికి రెండు సార్లు కబురుచేశారు పెళ్ళివారు కట్నం డబ్బుకోసం. ఇస్తానన్న భూషయ్య పత్తాలేదు. టౌను నుండిరాలేదు. ఇప్పుడెలా చేయటం - ఏమీ బోధపడటంలేదు సోమయాజులుకి. తన పరువు నట్టేట కలవబోతున్నది. కాసేపాగితే పెళ్ళివారు అల్లరిచెయ్యకమానరు. పిల్ల పెళ్ళి ఆగిపోతుంది. ఇక జీవితంలో పిల్ల పెళ్ళికాదు.ఆ ఆలోచన అయన్ని నిలవనీయటంలేదు.

కృష్ణశాస్త్రిని పిలిచి భూషయ్య ఇంటికి వెళ్ళిరమ్మన్నాడు. అక్కడనుండి మామూలు సమాధానం వచ్చింది. భూషయ్య యింకా తిరిగిరాలేదు పట్నం నుంచి. పెళ్ళివారికి ఎదురుపడటానికి మొహంచెల్లటంలేదు సోమయాజులుకి. "పెళ్ళివారిని భోజనాలకి రమ్మనమని కృష్ణశాస్త్రి చేత కబురంపించేడు. ఇప్పుడు బయటపడతారు వాళ్ళు - ఏమంటారో... భయంభయంగా కృష్ణశాస్త్రి కిటికీలోంచి తండ్రిని చూస్తున్నాడు.

సోమయాజులుగారి ముఖం కళావిహీనంగా వుంది. పెళ్ళివారు భోజనాలకి వచ్చేరు. ఇదే అదును "బావగారు ఒక్కమాట రండి" పిల్చేడు వియ్యంకుడ్ని.

"ఇలా జరుగుతున్నందుకు మాకు బాధగావుంది. అన్యధా భావించకండి. త్వరలో సర్దుతాను. అందాక ఈ నోటు వుంచుకోండి".

వియ్యంకుడు జోరుగా నవ్వేడు. "బావగారూ ఎకసక్కాలు ఆడుకునే వయసువాళ్ళమా మనం. మీ అబ్బాయి యిందాక యిచ్చివెళ్ళాడు పైకం మొత్తం. 'బజారు నుంచి వస్తూ మీకిచ్చిరమ్మన్నారు నాన్నగారు. నేను వేరే పనిమీద వెడుతున్నాను - లెక్కపెట్టుకోండి అన్నాడండి మీ రవి".

సోమయాజులుకి నోట మాటరాలేదు.

ఆ తర్వాత వారంకి రవి నుంచి ఉత్తరం అందింది.

బ్ర. వే. నాన్నగార్కి - ఉభయకుశలోపరి - అమ్మని అడిగినట్లు చెప్పండి. శ్యామలకి నా ఆశీస్సులు. భూషయ్య ద్వారా టౌనులో తెలిసింది విషయమంతా, అందుకే వచ్చి కట్నం డబ్బులు సర్దివెళ్ళాను. ఈ రిక్షా త్రొక్కిన - శవాలు బాడుగ డబ్బులు ఒక కాపురం నిలబెట్టాయి. కొంతమంది పరువు నిలబెట్టింది. వాటికి సార్థకత చేకూరింది. డబ్బుకి వృత్తికి - అంటూ మైలా.....పరువు - మర్యాద లేవని నా అభిప్రాయం. ఇప్పటికైనా నా అభిప్రాయంతో ఏకీభవిస్తారనుకుంటా -

మీకు ఏమీగాని

మీ రవి.

ఆ రాత్రి భార్యతో అన్నాడు సోమయాజులుగారు – నాకు ఒక జీవిత సత్యం తెల్సింది" అని.

డబ్బుకి – వృత్తికి అంటూ – మైలా – పరువు – మర్యాదా – లాంటివి ఏమీలేవు అని. □

సీరియల్

డి.ఎస్.పి. విజయ్

ఆమూరి సావిత్రి



(గత సంచిక తరువాయి)

అమాయకంగా నిద్రిస్తూ... అప్పుడే కదిలి ఒక చెయ్యి తన పొట్టమీద వేసిన నానీని చూస్తుంటే వాత్సల్యం పొంగుకొచ్చిందతనిలో. వాడికి నిద్రాభంగం కలగనంత సుతిమెత్తగా తన దగ్గరకు జరుపుకుని, నుదుటి మీద పెదవులానించాడు విజయ్.

అస్పర్శ వైజయంతి గుర్తురాగానే అతని గుండెల్లో కెలికినట్లుగా అయ్యే గాయానికి చల్లని లేపనంలా పని చేస్తుంది.....

ఒక చెయ్యి నానీ బుజం మీద వేసి కళ్ళు మూసుకున్నాడు విజయ్....

విధి వికటాట్టహాసం చేసి తమని చెరో మూలకూ విసిరెయ్యకుండా ఉంటే.... ఈ పాటికి తనూ వైజయంతి పక్కపక్కన పడుకుని ఉండగా నానీ లాంటి బాబు తమ మధ్య చోటు చేసుకుని ఉండేవాడు....

తన జీవితంలో చిందిన విషాదం సామాన్యమైనది కాదు. ఇప్పటికైనా తనామెను రక్షించుకోగలడా!?

తమ మధ్య సంభవించిన ఈ ఎడబాటు ఆమె జీవితంలో కలిగించిన ఎన్ని చేదు మలుపులనైనా ఆమెతో సహ తను భరించ గలడు.

ఆమె తనది. తనకే కావాలి.

ఇలాంటి రంగారావులు వేల సంఖ్యలో ఎదురునిలిచినా ప్రాణాలొడ్డి పోరాడి తనామెను రక్షించు కుంటాడు. ఇప్పటి ఈ పోరాటంలో ఆమెను పోగొట్టుకుంటే... ఇహ ఈ విజయ్ కూడా ప్రాణాలతో ఉండదు.

డి. ఎస్. పి. విజయ్ మనసులో ఇలాంటి పిరికితనంతో కూడిన సెంటిమెంట్లా! సిల్లీ!

ఏంకాదు.

ఇది పిరికి తనంకాదు. తనకి మాత్రం సెంటిమెంట్లుండకుండవు?

తనూ మనిషే. మనుషుల్లో నుంచే వచ్చాడు. డి . ఎస్. పి. అనగానే ప్రత్యేకంగా ఎక్కడ నుంచీ ఊడిపడడు.

కాకపోతే.... అతనికి సామాన్య ప్రజల కుండని మానసిక శారీరకమైన క్రమశిక్షణ.... ఆలోచనల్లో కంట్రోలు, ధైర్యం... నిగ్రహం... ఇవన్నీ నేర్పిన గాంభీర్యం ఉండటం చేత అందరి కన్నా కాస్త ప్రత్యేకంగా కనిపిస్తాడంతే.

అతనికీ సుఖదుఃఖాలు... రాగద్వేషాలు ఉంటాయి. బాధకు స్పందించే హృదయం అతనికీ ఉంటుంది....

నానీ నిద్దట్లో కదిలి "అమ్మా." అన్నాడు.

"నానీ.... మంచినీళ్ళు తాగుతావామ్మా!?" ఆర్ద్రంగా అడిగాడు విజయ్.

"ఊఁ!"

మోచేతి మీద ఒత్తిగిలి గాజు కూజాలో నీళ్ళు గ్లాసులోకి ఒంపి నానీని లేపి తాగించి సరిగ్గా పడుకో బెట్టాడతను.

"జయా.... నీ కొడుకు నాదగ్గర క్షేమంగా ఉన్నాడు తెలుసా?

ఈ సంగతి దాచి పెట్టి వీడి ఉనికి నష్టం పెట్టుకుని రంగారావు నిన్నెంత హింసిస్తున్నాడో.

నానీ నా దగ్గరున్నాడని ఎవరు చెపుతారు నీకు?

ఎవరూ చెప్పరు.

కొన్నాళ్ళు మనిద్దరికీ ఈక్షోభ తప్పదు".

ఫోన్ మోగటంతో ఆలోచనల్లో నుంచి తాత్కాలికంగా బయటపడి యాంత్రికంగా అందుకుని చెవిదగ్గర పెట్టుకున్నాడు.

"నేనూ.... " అన్నదో స్త్రీ స్వరం.

"హాయ్ మిస్. ఎక్స్! ఏమిటి విశేషాలు?" అన్నాడు విజయ్ ఉత్సాహంగా.

"ఏం విశేషాలు కావాలి?"

"ఏం చెప్పగలరు?"

"మీకేం గావాలో నాకు తెలుసు."

"మీకు తెలుసని నాకూ తెలుసుగానీ.... మిస్! ఒక సహాయం చేసి పెడతారా?"

"డి. ఎస్. పి. విజయ్‌కి అల్ప్రాల్ నాలాంటి దాని సహాయమా!"

"సిల్లీగా మాట్లాడకండి. నేనేమయినా శాపవశాత్తూ భూలోకంలో ఉద్భవించిన గంధర్వ కుమారుణ్ణా?

మాయామాంత్రిక తాంత్రిక విద్యలు మహిమలు గల మళయాళ మాంత్రికుణ్ణా?

ఎడం చెయ్యి గాల్లోకి తిప్పగానే అన్నీ జరిగి పోతాయా నాకెవరి సహాయమూ లేకుండా?" నవ్వుతూ అన్నాడు విజయ్.

"మీకేం సహాయం కావాలో చెప్పండయితే." ఆమె గొంతులో కూడా నవ్వు ఛాయలు.

"ముందిది చెప్పండి. ఎక్కడినుంచి మాట్లాడుతున్నారు మీరు?"

"గిరిస్ట్రీట్‌లో... నాస్నేహితురాలి ఇంటి నుంచి...."

"డోర్ నంబర్...."

"ఎందుకు? ఇక్కడి కొస్తారా?"

"ఔను."

"నయం. అలాంటి పనెప్పుడూ చెయ్యకండి. మీరు పూర్తిగా విజేతలయింతరవాత మనం కలుసుకోవాలి గానీ.... ఈ లోపున కలుసుకుంటే... మరుక్షణమే నా ప్రాణాలు గాల్లో కలిసి పోతాయి."

"ఇప్పుడయినా ప్రమాదం కాదూ?"

"నామీద వాళ్ళకనుమానం లేదు. మనం కలుసుకుంటే మాత్రం తప్పకుండా వస్తుంది. మీకేం సహాయం కావాలో చెప్పండి ముందు." అంటూనే డోర్ నంబర్ చెప్పిందామె అతన్ని రావద్దని హెచ్చరిస్తూ.

నానీ నా దగ్గర క్షేమంగా ఉన్నాడని వైజయంతికి చెప్పండి. చాలు".

"అలాగే".

"చెపుతారా?!"

"చెపుతాను."

"ఆమె ఎక్కడుందో మీకు తెలుసా?" ఉద్వేగంగా అడిగాడు విజయ్.

"ఇప్పుడు తెలుసుకున్నాను.

జరిగిన కథ –9 : విజయ్ రహస్యంగా రంగారావు గదిలోకి వెళ్ళి భూగృహంలోంచి నానీని విడిపిస్తాడు. ఒక బిలం గుండా బైట పడి మురికి కాలువలో అతికష్టం మీద ఈది చెంచుల గూడెం చేరతాడు. విజయ్‌నానీలు మరణించారని రంగారావు అనుకుంటాడు. నానీతో విజయ్‌కి గాఢమైన అనుబంధం ఏర్పడుతుంది. ఇంద్రాపూర్ పరిసరాల్లో దొంగల బెడదను ప్రజా సమావేశంతో పరిష్కరిస్తాడు విజయ్.

వైజయంతి జో....." ఆమె మాట పూర్తి కాకుండానే ఆమె కఠం నుంచి ఆర్తనాదం వెలువడింది.

ఉలిక్కి పడ్డారు విజయ్: "హలో.... హలో." అన్నారు ఆదుర్దాగా.

ఫోన్ డిస్కనెక్టయింది.

బ్లాంకెట్ విసిరేసి షర్టు తొడుక్కుని, పిస్టల్ తీసుకుని జీప్‌లో శరవేగంతో గిరిస్ట్రీట్‌కు చేరుకున్నాడతను. నంబర్లు చూసుకుంటూ జీప్ ఓ ఇంటి ముందాపి చకచకా లోపలికి ప్రవేశించాడు....

తలుపులు తీసే ఉన్నాయి.....

ఫోన్ ఉన్నగదిలో పగిలిన గాజు పెంకులు తప్ప ఇంకేం ఆధారం కనబడలేదు. ఆ గాజు ముక్కల్ని తీసి భద్రపరిచి ఇల్లంతా గాలించాడు...

నోట్లో గుడ్డలతో స్తంభానికి కట్టివెయ్య బడ్డ పాతికేళ్ళ స్త్రీ కనపడింది. ఆమె కట్లు విప్పి నోట్లో గుడ్డలు లాగేసి "ఏం జరిగిందో చెప్పండి త్వరగా." అన్నాడు విజయ్.

"సరిత నా ఫ్రెండు. ఎప్పుడప్పుడు మా ఇంటికొస్తుంటుంది. ఈ రోజు కూడా అలాగే వ [illegible] ఫోన్ [illegible]. నేను టిఫిన్ చేస్తున్నాను. అలజడి కేకలు వినిపిస్తుంటే [illegible]కి పరుగెత్తు కొచ్చాను. ఇద్దరు ముసుగు మనుషులు దాన్ని గాయపరచి తీసుకెళ్ళి పోయారు. మరో ఇద్దరు నేను అరవకుండా గుడ్డలు నోట్లో కుక్కి, తాళ్ళతో కట్టేసి వెళ్ళి పోయారు...." అన్నదామె.

"సరిత ఎక్కడుంటుందో తెలుసా? ఉద్యోగం చేస్తోందా? వాళ్ళింట్లో ఎవరెవరుంటారు?" అన్నాడు విజయ్.

"ఈ వరసలోనే అయిదిళ్ళ తరవాత ఉన్నది సరిత ఉండే పోర్షన్. అప్‌స్టయిర్‌లో ఉంటుంది. మయూరా టెక్స్‌టైయిల్స్‌లో సేల్స్ గరల్‌గా పని చేస్తోంది."

"ఆ ముసుగు మనుష లెలా ఉన్నారు.... ఏం మాట్లాడుకున్నారో



డి. ఎస్. పి. విజయ్

చెప్పగలరా?"

"ఉహూ!! హఠాత్తుగా ఇలా జరగటంతో నేను దిమ్మెర పోయాను. సమయానికి మావారు కూడా ఊళ్ళోలేరు. అసలు.... సరిత ఈ రాత్రికి మా ఇంట్లో నాకు తోడుగా పడుకుంటానంది. దాన్ని వాళ్ళేం చేస్తారో, చంపేస్తారేమో!" ఏడుస్తూ అన్నదామె.

"చంపేస్తారని ఎందుకనుకుంటున్నారు?"

"ఊరికే ఎందుకెత్తుకెడతారు?"

"మీ కెవరి మీదన్నా అనుమానముందా? మీకు తెలిసినంతలో సరితకు శతృవు లెవరైనా ఉన్నారా?"

"లేరు. అది చాలా మంచి పిల్ల."

"ఎన్నేళ్ళుంటాయామెకు?"

"ఇరవై రెండు."

....

సరిత పోర్షన్ సోదా చేశాడు విజయ్. మామూలుగా ఆమె కట్టుకునే బట్టలు.... కాస్మాటిక్స్.... మయూరీ టెక్స్‌టయిల్స్‌కి సంబంధించిన ఏవో కొన్ని బిల్లులు తప్ప అనుమానాస్పదమైన వేం దొరకలేదు.

వాళ్ళు సరితను దేంట్లో ఎక్కించు కెళ్ళారో కూడా చెప్పలేక పోయిందా స్త్రీ. మెంటల్ బ్లాకయి పోయిందటామెకు.

ఆమె తనతో సన్నిహితంగా ఉండటాన్ని రంగారావు పసిగట్టి ఉంటాడు....

బహుశా... ఆమెనిహ ప్రాణాలతో ఉండనివ్వడు.

విజయ్ మనసు కలుక్కు మంటోంది. ఆమె పదే పదే గుర్తొస్తోంది.....


* * * * * * * * * *

విజయ్ నానీని తీసుకొచ్చి నప్పుడా వార్త అంత సంచలనాన్ని కలిగించలేదు గానీ.... అతను వాడిని విపరీతంగా అభిమానించటం చూశాక అది అనేక మందికి కాలక్షేపపు వార్తగా మారింది. విజయ్‌కీ నానీకి ఏదో సంబంధం ఉండే ఉంటుందనే ఊహాగానాలు మొదలయ్యాయి. నానీ సంగతి చంద్రరావు ద్వారా విన్న రాజ్యలక్ష్మి "సుధని విజయ్ తిరస్కరించటానికి గల కారణం ఇప్పుడర్థమయింది". అన్నది.

"ఏమిటా కారణం?" అన్నాడు చంద్రరావు.

"ఎవర్నో ప్రేమించటం కాదు పాడూ కాదు. అదెవత్తో వీడికో కొడుకును కూడా కన్నది. వీడెళ్ళి వాడిని తెచ్చుకున్నాడు. అదేమయిందో. ఇంకోడితో ఉడాయించిందేమో. వీడు మాత్రం ఆ కుర్రాణ్ని మీదేసుకుని దేవదాసులా కలవరిస్తూ పెళ్ళొద్దు అని మొత్తుకుంటున్నాడు."

"అయిందా నీ అక్కసు?"



"నా కెందుకూ అక్కసు? అతనేమన్నా నారక్త సంబంధీకుడా?"

"నిజంగా మీ ఆడవాళ్ళు ఎంతకైనా తగుదురు. ఇష్టమయితే తెగపూసుకు తిరుగుతారు. ఇంద్రుడు... చంద్రుడు.... ధీరోదాత్తుడు అంటూ ఎదటి వాడికి పిచ్చెక్కిందాకా పొగుడుతారు.

ఖర్మకాలి కాస్త బెడిసిందో అంత అభిమానం ఒక్కసారిగా తుడుచుకు పోతుంది. వాడు వీడు అంటూ ఎంత హీనంగా మాట్లాడ్డానికైనా వెరవరు. ఎంతెంత నిందలెయ్యటానికయినా వెనుతియ్యరు. ఏదొచ్చినా అంతే మీతో."

"సరే. అతను గొప్పవాడే. మరి ఆ నానీ ఎవడు?"

"అతనేదో కేసుడీల్ చేస్తున్నాడు. ఆ కుర్రాడికి దాంతో సంబంధ ముండటం వల్ల అతను రక్షణ ఇస్తున్నాడు."

"రక్షణ ఇస్తున్న అందరి విషయంలోనూ అలాగే ప్రవర్తిస్తున్నాడా? తన బెడ్ మీద పడుకో బెట్టుకుంటూ.... నెత్తిన పెట్టుకుని పూజిస్తూ..... ఆ రామూగాడినీ ఇలాగే పట్టుకొచ్చాడుగా? వాడినిలా చూడ్డేం?"

"వీడు చిన్న పిల్లడు. అదీకాక ఆ ఇద్దరి పరిస్థితులూ వేరు వేరుగా ఉండటం ఒక కారణం. నానీ రామూ ఒకటేనా?"

"ఎందుకు కాకూడదు?"

"అసలు నీ కెందుకీ దుగ్ధ? వాడెలా పోతే నీకేం?"

"మీరు చెప్పారు గనక నేను అలా అన్నాను. లేకుంటే...... ఎవరెలా పోతే నాకెందుకు." విసురుగా అన్నది రాజ్యలక్ష్మి.....

* * * * * * * * * *

"ఇరవై నాలుగ్గంటలూ ఇంట్లో ఉంటే ఆపసివాడి కేంతోస్తుంది? కాసేపు మా ఇంటికి పంపండి. సుధకు చిన్న పిల్లలంటే ఇష్టం. ఇద్దరూ సరదాగా క్యారమ్స్, రింగ్ ఆడుకుంటారు." అన్నాడు చంద్రరావు.

"సారీ అండీ. నానీని నాతో తప్ప.... అది కూడా అత్యవసరమనుకుంటేనే... బయటకు పంపను". అన్నాడు విజయ్.

"నా మీద నమ్మకం లేదా?"

"ఇక్కడ మీమీద నమ్మకం గురించిన ప్రసక్తి లేదు. వాడు చాలా అపాయకరమైన పరిస్థితిలో ఉన్నాడు. కొన్నాళ్ళ పాటు వాడు ఈ ఇంట్లోనే రామూ, బిర్జూ, ఇంకా కొందరు నామనుషుల రక్షణలో ఉండాలి.....

నాతో మాత్రమే బయటకు రావాలి."

"మా ఇంట్లో మీకన్నా జాగ్రత్తగా చూస్తాం. నేనుంటానుగా?"

"అయినాసరే. ఇంత ఖచ్చితంగా చెపుతున్నందుకు అపార్థం చేసుకోకండి". అన్నాడు విజయ్.....

"అంకుల్.... సర్కస్ కెడదాం... ప్లీజ్!" చంద్రరావు వెళ్ళిపోయాక వచ్చి ప్రాధేయ పూర్వకంగా విజయ్ నడిగాడు నానీ.

ఆ చిన్నారి మొహంలో సర్కస్ చూడాలనే కోరిక బలంగా కనిపిస్తోంది. విజయ్ ఒద్దంటాడేమో ననే భయం నిండిఉంది.

ప్రస్తుత పరిస్థితుల్లో నానీని ఒంటరిగా ఎక్కడికీ పంపటం మంచిదికాదు. వెంట తనూ, బిర్జూ ఉండాలి.

తను ఉండాలంటే.....

తల తిప్పి నానీ వేపు చూశాడతను.

ఆ కళ్ళలో చెప్పలేనంత ఆతృతతో పాటు ఒద్దంటాడేమో ననే భయం కూడా రెపరెపలాడు తోంది.

"ఆల్‌రైట్! వెడదాం." అన్నాడు విజయ్.

"థాంక్యూ అంకుల్! థాంక్యూ వెరీమచ్!" అతని చెయ్యి పట్టుకుని ఊపేసి "బిర్జూ మనం సర్కస్ కెడుతున్నాం." అంటూ అరిచాడు నానీ.

ఆ సంతోషం చూసి నవ్వుకున్నాడు విజయ్.....

నానీతో సహా.... తన కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక స్థలంలో కూర్చున్నాడు విజయ్. బిర్జూ కూడా వాళ్ళతో నే ఉంది....

నానీ ఆనందం పట్టశక్యం కాకుండా ఉంది.....

పెద్దపులి నోట్లో తల పెడుతున్న యువకుణ్ని ఎడ్మైరింగ్‌గా చూస్తూ గుండెల మీద చెయ్యేసుకుని "మైగాడ్!" అని ఆశ్చర్యపోతున్నాడు....

తీగల మీది బ్యాలన్స్ నిలుపుకుంటూ రకరకాల ఫీట్స్ చేస్తున్న

అమ్మాయిల్ని.... సింహంతో పోరాడుతున్న కుర్రాణ్ణి.... తమ యాక్షన్‌తో ప్రేక్షకుల్ని కడుపుబ్బ నవ్విస్తున్న కోతుల్ని..... రికార్డ్‌కు అనుగుణంగా చేతులు చాపి స్టెప్స్ వేస్తున్న ఎలుగు బంటినీ చూస్తూ ఉద్వేగాన్నాపు కోలేక విజయ్ చేతిని ఊపేస్తూ....

"అంకుల్! వాళ్ళకు భయమెయ్యదూ? ఆ సింహం వాళ్ళనేం అనదా? అనదు కదూ? ఎందుకంటే అవన్నీ డొమెస్టిక్ ఏనిమల్స్ గదా? నన్నయితే ఏమన్నా చేస్తాయా?

అమ్మో... పాముల్ని మెళ్ళో వేసుకున్నాడా చిన్న కుర్రాడు? ఎలా బుస కొడుతున్నాయో!

అవి చుట్టుకుంటే భయంగా... అసహ్యంగా ఉండదూ?" అంటూ రకరకాల ప్రశ్నలతో విజయ్‌ని ఊపిరితిప్పుకోనివ్వటం లేదు.

చిరునవ్వుతో నానీ ప్రశ్నలన్నిటికీ సమాధానాలిస్తున్నారు విజయ్. అతని మొహంలో వాడిపట్ల ఇష్టం స్పష్టంగా కనిపిస్తోంది. మధ్యమధ్యలో నానీని దగ్గరకు తీసుకుని ఏదో చెపుతున్నాడు. వాడి నవ్వుకు తన నవ్వును జతచేస్తున్నాడు....

"అక్కా! అదుగో విజయ్." అన్నది సుధ.

"ఎక్కడా?" అంటూ అటువేపు చూసి "ఓహో! పుత్రరత్నాన్ని కూడా వెంటేసుకొచ్చాడే! సిగ్గులేక పోతేసరి!" అసహనంగా అన్నది రాజ్యలక్ష్మి.

అక్కచెల్లెళ్ళిద్దరూ సర్కస్ చూడ్డం కన్నా విజయ్‌నీ నానీని చూడ్డానికే మొత్తం సమయమంతా వెచ్చించారు.

ఇదంతా విజయ్‌కి తెలీదు.

సర్కస్ అయిపోయాక అతను జీప్ దగ్గర కెళుతుంటే గబగబా అతన్ని కలుసుకుని "ఈ మధ్యన అటువేపు రావటంలేదేం? బావున్నారా?" అన్నది రాజ్యలక్ష్మి.

"ఎక్కడా.... తీరికే ఉండటం లేదు. రండి. డ్రాప్ చేస్తాను". అన్నాడు విజయ్.

"ఈ కుర్రాడెవరూ?"

ఆమె గొంతులోని వెటకారాన్ని గుర్తించి "ఇతని పేరు నానీ. ప్రస్తుతానికింతే." అన్నాడు విజయ్ తుంచినట్లుగా.

"అంటే? భవిష్యత్తులో ఇంకేమయినా ఉంటుందా?"

"ఉంటుందేమో. భవిష్యత్తు గురించి ఇప్పుడేం చెప్పగలం?"

"ఎందుకు చెప్పలేం లెండి. ప్రస్తుత సంఘటనల ఆధారంగా భవిష్యత్తును గురించి తేలిగ్గా చెప్పొచ్చు."

"ఐ. సీ! ఈ సంగతి నాకు తెలీదు. పిరొస్తున్నారా నాతో?"

"మా ఫ్రెండ్ కార్లో వచ్చాం. దాంట్లో వెడతాంలెండి."

"సరే అయితే. వస్తాం." అంటూ జీప్ ఎక్కిన విజయ్‌ని చూసి "అదేదో పెద్ద గొప్ప సంగతిలా ఆ కుర్ర వెధవతో సహా వచ్చేశాడు." కసిగా అన్నది రాజ్యలక్ష్మి.

"పోనిద్దూ. అలాంటి వాళ్ళకు దూరంగా ఉండటమే మంచిది". అన్నది సుధ.

అసూయ అనేది మనిషిలో ఉంటే కనీస జ్ఞానాన్ని కూడా ఎలా చంపెయ్యగలదో ఆ ఇద్దరాడవాళ్ళనీ చూస్తే అర్థమవుతుంది......

ఇంటికొచ్చి భోజనం చేసి పడుకున్నా నానీకి నిద్రరావటం లేదు.

సర్కస్‌లో ప్రతి సన్నివేశం వాడి కళ్ళముందు కదులుతోంది.

అందులో బఫూన్‌గాడు గుర్తొస్తే నవ్వొస్తోంది. ఉన్నట్లుండి ఓ ఆలోచనొచ్చి చటుక్కున లేచి కూర్చుని "అంకుల్?" అన్నాడు నానీ.

"ఏమిటి? నిద్రరావటం లేదా?" నవ్వుతూ అడిగాడు విజయ్.

"ఉహూఁ!"

"ఏం చేద్దామయితే?"

నానీకి ఇంకా కాసేపు సర్కస్ గురించే మాట్లాడాలనుంది....

అది కనిపెట్టి "ఊఁ! ఇంతకీ నీకు సర్కస్ చాలా బావుందంటావ్!" అన్నాడు విజయ్.

అంతే!

నిండా కీ ఇచ్చి వదిలేసిన బొమ్మలా రయ్యిన మొదలు పెట్టాడు నానీ....

సర్కస్‌లో ప్రతి అంశానికి తన అభిప్రాయాన్ని కూడా జోడిస్తూ మళ్ళీ

కొత్త శీర్షిక

నాకు నచ్చిన సన్నివేశం

ప్రముఖ రచయిత్రి శ్రీమతి ఆదూరి సావిత్రి రాసిన "డి. ఎస్. పి. విజయ్" సీరియల్‌ని ఆసక్తితో చదువుతున్న పాఠకులందరూ ఈ శీర్షికలో పాల్గొనవచ్చును. ఈ సీరియల్ నవలలో తమకి బాగా నచ్చిన సన్నివేశాన్ని గురించి వివరిస్తూ 250 అక్షరాలకి మించకుండా రాసి ఫొటోతో సహా పంపవచ్చును. వాటిలో ప్రచురణ యోగ్యంగా ఉన్న వాటిని వారం వారం ఈ సీరియల్ పేజీలలో వేస్తాము. ప్రచురణకి అర్హంగా లేని వాటిని తిప్పి పంపగోరేవారు తమ రచనలతో పాటు తగినన్ని తపాలా బిళ్ళలు అతికించిన స్వంత చిరునామా కల కవరు జతపరచి పంపాలి. వ్రాత ప్రతి మీద రాసిన వారి పేరు, పూర్తి చిరునామా ఉండాలి.

ఈ సీరియల్ ముగిసేలోగా ప్రచురింపబడిన రచనలలో ఉత్తమమైనవిగా తాము ఎంపిక చేసిన మూడింటిని ఫొటోలతో సహా ఈ సీరియల్ పుస్తక రూపంలో ముద్రించేటప్పుడు అందులో వేయటం జరుగుతుందని, ఆ ముగ్గురు పాఠకులకీ ఆ నవల ప్రతిని తమ అభినందనలతో అందజేయగలమని రచయిత్రి తెలియచేస్తున్నారు.

ఈ అవకాశాన్ని వినియోగించుకోదలచిన పాఠకులు తమ రచనలని 'నాకు నచ్చిన సన్నివేశం' శీర్షిక పేర సంపాదకుడు, ఆంధ్రసచిత్ర వారపత్రిక, గాంధీనగరం, విజయవాడ – 520003 అనే చిరునామాకి పంపవచ్చును. –సం.

సర్కస్ చూసినంత ఫీలింగ్ కలిగించాడు విజయ్‌కి....

"ఇహ పడుకోమ్మా! నిద్రొస్తోంది నాకు." అన్నాడు విజయ్.

నానీ మనసులో దిన్నన్ తగ్గిపోయింది.

"గుడ్‌నైట్ అంకుల్! థాంక్యూ!" అంటూ కళ్ళుమూసుకున్నాడు ప్రశాంతంగా.

* * * * * * * * *

శ్రీకాంత్ అండ్ శ్రీకాంత్ ఇండస్ట్రీస్ ముందు ఆగిన ఆటోలో నుంచి దిగి ఫేర్ చెల్లించి హడావుడిగా లోపలి కడుగు పెట్టి "థాంగ్గాడ్! బస్సు చెడిపోయినా కరెక్టు టైంకే వచ్చి పడ్డాను." అంటూ తన సీట్లో కూర్చుని కర్చీఫ్‌తో సుతారంగా మెడ, చెంపలు ఒత్తుకుంది సౌందర్య.....

"రాబోయే కొత్త ఎమ్. డి. చాలా స్ట్రిక్టట! ఆఫీస్ టైం దాటాక అరసెకను లేటుగా వచ్చినా ఒప్పుకోట్ట! ఛండశాసనుట్ట! ఆఫీస్‌లో నవ్వినా .... మాట్లాడినా... ఫైల్లో నుంచి తలెత్తినా అమాంతం ఆ ఉద్యోగుల మీద విరుచుకుపడి ముక్క చివాట్లు పెడతాట్ట....." అన్నాడు సూపర్‌వైజర్ సుబ్బారావు.

"అమతే తప్పకుండా ఆయన ఏ బట్టబుర్ర తాతగారో, అయి ఉంటాడు." అన్నది సౌందర్య.

"మరీ అలా కన్‌ఫ్యూజన్ కొచ్చెయ్యకండి. అసలు.... బట్టబుర్ర తాత గార్లకి సెన్సాఫ్ హ్యూమర్ ఓ పాలు ఎక్కువేనట!"

డి. ఎస్. పి. విజయ్

"తుమ్మల్లో పొద్దుగూకినట్లుండే ఆ మొహాన్ని ప్రతిరోజూ చూడలేక చావాలి కాబోలు."

"తుమ్మల్లో పొద్దు గూకటం అనే దృశ్యం ఎంత ఆహ్లాదంగా ఉంటుందో తెలుసా? ఎప్పుడైనా చూశారా?" అన్నాడు క్లర్కు సూర్యం.

"ఏమిటి? మీరంతా ఎమ్. డి. గారి తరుపున వకాల్తా పుచ్చుకున్నట్లు నా జోకులన్నీ తుస్సుమనిపిస్తున్నారు!?" నిష్ఠూరంగా అంటున్న సౌందర్యను చూసి నవ్వారంతా.

అది గతంలో సంభాషణ.

ప్రస్తుతం కొత్త ఎమ్. డి వచ్చేశాడు. ఆయన పేరు శ్రీధర్.

పేరును బట్టి ఆయన వయసును, అందాన్నీ అంచనా వెయ్యబోయిన తనను చూసి తనే నవ్వేసుకుంది సౌందర్య.

ఆమె వచ్చేసరికి ఆఫీసులో అంతా నిశ్శబ్దంగా ఎవరి పనుల్లో వాళ్ళు తల దూర్చటానికి సిద్ధపడుతున్నారు.

"ఎలా ఉన్నాడు ఎమ్. డి.?" నెమ్మదిగా అడిగింది సౌందర్య.

"తినబోతూ రుచి అడగ్గూడదు. మీకూ పిలుపొస్తుందుండండి."

అంత నెమ్మదిగానే అన్నాడు రాంబాబు.

"మిమ్మల్ని రమ్మంటున్నారు." అంటూ వచ్చాడు అటెండరు.

నెమ్మదిగా లేచి వెళ్ళి ఎమ్. డి. రూంలో అడుగు పెట్టిన సౌందర్యను తల ఎత్తి చూశాడు. అతని కళ్ళలో కించిత్ దిగ్భ్రమ! అంతలోనే మామూలుగా అయిపోతూ "కూచోండి." అన్నాడు శ్రీధర్.

ఆమెకూ ఆశ్చర్యంగా ఉంది.

కొత్త ఎమ్. డి. ఇంత యంగ్‌గా.... స్మార్ట్‌గా ఉంటాడనుకోలేదు!

సో! ఛండశాసనులందరి మొహాలూ మరీ తనూహించినంత ఛండాలంగా ఉండవన్న మాట!

అతని రూపాన్ని తను ఎన్నెన్ని రకాలుగా ఊహించుకుందో గుర్తొస్తే నవ్వొస్తోందామెకు.

"ఏమిటి.... మీలో మీరే నవ్వుకుంటున్నారు?" అన్నాడు శ్రీధర్.

"ఏం లేదుసర్.." వినయంగా అన్నది సౌందర్య.

"కారణం లేకుండా నవ్వే వాళ్ళనేమంటారో తెలుసా?"

తలఎత్తి అతని వేపు చూసిందామె. కళ్ళలో సీరియస్‌నెస్ లేదు. పైగా .... నవ్వు ఛాయలు కనిపిస్తున్నాయి.

ఆమెకు ధైర్యం వచ్చేసింది.

"తెలుసుసర్. పిచ్చివాళ్ళంటారు". అన్నదామె ఇంకా వినయాన్ని నటిస్తూ.

"మరి?"

"........."

"చెప్పండి." ప్రోత్సాహంగా అన్నాడతను.

"ఈసారెప్పుడైనా చెపుతానుసర్. ప్లీజ్!"

"ఓ. కే. పోనీ.... నేనోటి చెప్పనా?"

"చెప్పండి".

"ఇప్పటి వరకూ.... మనవాళ్ళకు పేర్లు పెట్టటం విషయంలో గల అభిరుచి మీద నాకు చాలా చెడ్డ అభిప్రాయముండేది. మిమ్మల్ని చూశాక తప్పని సరిగా దాన్ని మార్చుకోవాలిసొస్తోంది."

అతని భావం ఆమె కర్థమయింది.

ఒక ఎమ్. డి.... కనీసం తన పొజిషన్ గురించి కూడా ఆలోచించకుండా మామూలు టైపిస్ట్‌తో ఇలా మాట్లాడతాడా అనే విషయం కొరుకుడు పడటంలేదు సౌందర్యకి.

అతను చాలా స్ట్రిక్ట్ అన్నారు? ఇలాంటి విషయాల్లో అది వర్తించదా?

ఎమ్. డి. అలా మాట్లాడటం ప్రారంభించగానే ఆమె మనసులో అతని స్థాయి ఒక మెట్టు దిగజారినట్లనిపించింది.

అది క్షణం సేపే.

అందగాడు... యువకుడు.... పెద్ద పొజిషన్‌లో ఉన్నవాడు అయిన ఎమ్. డి. తన సౌందర్యాన్ని మెచ్చుకుంటున్నాడు అనే ఉత్సాహం ఆ భావనను తరిమేసింది.

"మన్మధుడు... చక్రవర్తి.... రాజా లాంటి పేర్లు పెట్టుకున్న వాళ్ళ రూపాలు చాలా చోట్ల పరమ వికారంగా ఉంటాయి.

అలాగే రాణి... సౌందర్య ... రత్నప్రభ ఇలాంటి పేర్లు గల అమ్మాయిలుకూడా....

మనిషి పుట్టాక.... కొన్ని రోజులు జరిగాకనే పేరు పెడతారు. అంటే... అందచందాలు ఊహించి కాకుండా ప్రత్యక్షంగా చూసే పేరు పెట్టటం జరుగుతుంది.


అలాంటప్పుడా మనిషికి తగిన పేరునే మనవాళ్ళెందుకు పెట్టరో నాకర్థం కాదు. ఆ పేర్లు గల వాళ్ళను చూస్తే నాకు నవ్వూ జాలీ ఒకేసారి కలిగేవి....


కానీ మీరలాకాదు.

మీ పేరు సౌందర్య. మీరు భూమ్మీదపడగానే అద్భుతమైన మీ సౌందర్యాన్ని చూసి తబ్బిబ్బు పడిన మీ తల్లిదండ్రులకేం తోచక మీకు అదే పేరును పెట్టేసి ఉంటారు.

'అద్భుత' అనే పేరు కూడా మీకు సూటయి ఉండేది...." కంటిన్యూ చేస్తున్నాడు శ్రీధర్.


సౌందర్యకి కూడా హుషారొచ్చేసింది....





ధర్మపథం

ఉత్తముడు–సామాన్యుడు



ఉత్తమునికీ, నీచునకూ ఎంతో తేడా ఉన్న సంగతి అందరికీ తెలుసును. నీచులు కాని వారిలో కూడా వ్యత్యాసాన్ని మనం తెలుసుకోవచ్చును.

మానవజన్మ ఎత్తిన ప్రతి వ్యక్తికీ సుఖాలతో పాటు కష్టాలు కూడా కలగడం సహజం. సుఖాలు కలిగినప్పుడు ఆనందించడం, కష్టాలు వచ్చినప్పుడు దుఃఖించడం కూడా సహజమే! రావాలని కోరితే సుఖం రాదు. వద్దంటే కష్టం పోదు. సుఖదుఃఖాలు రెండున్నూ బండి చక్రం రేకుల వలె ఒకదాని తర్వాత మరొకటి వస్తూ, పోతూ ఉంటాయి. వాటిని గురించి సంతోషించడం కాని, పరితపించడం కాని కూడదని హితులు ఉదార్పు మాటలు చెప్పారే కాని, ఆ విధంగా ఉండడం సామాన్యుడికి సాధ్యం కాదు. మరొక సంగతి. తాము సుఖాలు అనుభవిస్తూ నిర్విచారంగా ఉన్నప్పుడు ఇతరులు ఎవ్వరినీ లక్ష్యం చేయకుండా ప్రవర్తించడం, ఏవయినా కష్టం సంభవించినప్పుడు ధైర్యాన్ని విడిచి, దిగులు పొంది తమకెవ్వరూ సహాయపడే వారు లేరని పరితపించడం సామాన్యులలో తరచుగా కానవస్తుంది.

శుభాలు కలుగుతున్నప్పుడు సంతోషంతో నిండిన ఉత్తములు "నాకేమి కొరత" అని అనుకుంటూ విర్రవీగరు. ఇతరులను చులకనగా చూడరు. ఆ సంపదిలోనూ అందరినీ గౌరవంగా చూచి తగిన మర్యాద. లిస్తారు. కష్టాలు కలిగినప్పుడు "అయ్యో! ఇలా జరిగిందే!" అని అధైర్యంతో కుంగిపోరు. సహాయం కోసం యితరులను ప్రాధేయపడరు. విధి నిర్ణయాన్ని తప్పించుకోలేమనీ, ఉపాయంతో కష్టాల నుండి బైట పడాలనీ ధైర్యంతోనే వుంటారు. మనశ్చాంచల్యం కలగకుండా జాగ్రత్త పడడానికి యత్నిస్తారు. అట్టి వారిలో సుఖాల కంటె కష్టాలనే మేలయిన వానినిగా తలచే వారూ ఉంటారు – ఏమంటే – సుఖం అనుభవిస్తున్నప్పుడు భగవంతుడు స్మరణకు రాడు. చిక్కులలోనూ, కష్టాలలోనూ ఉన్నప్పుడే జనులు భగవంతుణ్ణి స్మరిస్తారు. మొక్కుబడులు చెల్లిస్తామని వాగ్దానాలు చేస్తారు. అంచేత కష్టాలను కోరుకోవడంలో అంత వింత కానరాదు.

ఉత్తములకూ, ఇతరులకూ గల వ్యత్యాసం చక్కని ఉదాహరణతో ఇలా చెప్పబడి ఉన్నది.

"ఉత్తమః క్లేశ సంక్షోభం
క్షయః సోఢుం నహీతరః
మణి రేవ మహాశాణ
ఘర్షణం నీతు మృత్కణః"

ఉత్తముడే ధైర్యంతో కష్టనష్టాలనూ, నలుగుడులనూ సహించగలడు. సామాన్యుడు సహించలేడు. విలువైన మణిని సానపడితే అది సహిస్తుంది. అందువల్ల దానికి కాంతి ఎక్కువౌతుంది. మట్టిగడ్డను సాన పడితే, అది శిథిలమై నుగ్గునుగ్గయిపోతుంది" అని దీని అభిప్రాయం. కష్టాలు కలిగినప్పుడు వాటిని ధైర్యంతో ఎదుర్కొనుటకే ప్రయత్నించాలి.

–ఖులుసు వేంకటరమణయ్య

ఈ ఆఫీస్‌లో ఉన్న వాళ్ళంతా గుంటనక్కలు, దగుల్బాజీలే. లేకిగుణాలు తప్ప... వయసుకు తగ్గ హుందాతనం ఒక్కడిలో కూడాలేదు.

వాళ్ళలో పిల్లల తండ్రులు.... పెళ్ళయి పిల్లల్ని కనలేనివాళ్ళు.... మనుమరాలికి సంబంధాలు వెతకాల్సిన వాళ్ళు కూడా ఉన్నారు. వాళ్ళందరికీ తను కావాలి. ఇందుకోసం ఒకళ్ళతో ఒకళ్ళు పోటీ పడి బఫూన్లలా యాక్షన్ చేస్తుంటారు.

విరగబడి నవ్వటం... క్లోజ్‌గా ఉన్నట్టు నటించటమే తప్ప తను వాళ్ళకి దొరకదు. తన నోటికి, ధైర్యసాహసాలకీ, జడిసి బహిరంగ ప్రకటనలు చెయ్యరు గానీ.... చాటుగా వాళ్ళు తన గురించి ఎంత నీచంగా మాట్లాడుకుంటారో తనకు తెలుసు.....

తమ సెక్షన్‌లో ఇద్దరు బ్రహ్మచారులున్నారు. వీళ్ళైనప్పుడల్లా.... తమకు మార్కెట్లో ఎంత రేటుందో... ఆడపిల్లల తండ్రులు తమకోసం ఎంత పొడుగున క్యూలు కట్టి నిలబడ్డారో హరి కథల్లా సాగదీసి చెప్పటమేగానీ ఒక్కడిలో కూడా తెలివి తేటలూ... హుందాతనం..... సెన్సాఫ్ హ్యూమర్ వెతికి చూస్తే మచ్చుకి కూడా కనపడదు....

ఇలా ఆలోచించే సౌందర్యకు ఎమ్. డి. హోదాలో ఉన్న శ్రీధర్.... అతని అందచందాలు చాలా నచ్చాయి. అతనేం మాట్లాడినా డిగ్నిఫైడ్‌గానే అనిపిస్తోంది.

మిగిలిన వాళ్ళలా 'లేకి'గా మాట్లాడక పోవటం ఆమెకు ఆకర్షణను కలిగిస్తోంది...

"మీరసలేం మాట్లాడ్డం లేదు. నా అభిప్రాయాల్ని అంగీకరించటమూ లేదు... ఖండించటమూ లేదు. బోర్‌గా ఉందా?" అన్నాడు శ్రీధర్.

"ఛా! అదేంలేదు. నేనూ మీలాగే ఆలోచిస్తున్నాను.... మీ పేరుని బట్టి మీరూపాన్ని ఊహించుకోటానికి వీల్లేకుండా మీ హోదా.... చండశాసనుడు అనే బిరుదూ అడ్డుపడేవి...."

అంటూ సౌందర్య చెప్పిన ఆమె ఊహలు విని సన్నగా నవ్వాడు శ్రీధర్.

అతను నవ్వేటప్పుడు కింది పెదవి ఎడమ వేపు చివరి భాగాన్ని పళ్ళతో కొద్దిగా నొక్కి పడుతున్నాడు....

ఇంకొకళ్ళెవరైనా అలా చేస్తే "ఏడిసినట్టుంది వెధవ ఫోజు. అందంగా కనపడుతోందనుకుంటున్నాడు కాబోలు. పిచ్చి సన్నాసి!" అని నవ్వుకునేదామె.

శ్రీధర్ విషయంలో మాత్రం ఆమెకాచర్య ఆకర్షణీయంగానే కనిపిస్తోంది....

(ఇంకా ఉంది)

పత్రికా లోకంలో విశిష్ట తారక ఆంధ్ర సచిత్ర వారపత్రిక

విద్యా ప్రపంచంలో విశేష దీపిక రవి కళాశాల వేదిక

సంయుక్త ఆధ్వర్యంలో

సరి కొత్త సైన్స్ క్విజ్!

తెలుగు పాఠక లోకానికి ఎనిమిది దశాబ్దాలుగా సేవ చేస్తూ ఒక ప్రత్యేక స్థానాన్ని పొందిన ఆంధ్ర సచిత్ర వారపత్రిక, విద్యార్థి లోకానికి మూడు దశాబ్దాలుగా వెలుగు చూపిస్తూ ఒక నిర్దిష్ట స్థానాన్ని పొందిన రవి కళాశాల, బ్రాడీపేట, గుంటూరు- కలిసి తెలుగువిద్యార్థి పాఠక ప్రపంచం కోసం ఒక సరి కొత్త సైన్స్ క్విజ్‌ను నిర్వహిస్తున్నాయి.

ప్రముఖ విద్యావేత్త, రవి కళాశాల డైరక్టర్ శ్రీ సి. వి. ఎన్. ధన్ ఈ క్విజ్‌కి సంబంధించిన ప్రశ్నలను ఇస్తారు. బహుమతులు కూడా వారే ఇస్తారు. సైన్స్ ప్రోగ్రామ్‌లు- క్విజ్‌లు, ఎగ్జిబిషన్‌లు, సెమినార్‌లు వంటివి- ఎన్నో నిర్వహించిన శ్రీ ధన్ ఈ క్విజ్ వేదిక "ఆలోచనాపరులకు ఏ పనినైనా దీక్షగా కొనసాగించే కార్యశీలురకు ఎంతయినా ఉపకరిస్తుం"దంటున్నారు. శక్తి సామర్థ్యాల పరిశీలనకి ఇదొక అవకాశం కాగలదు.

ఈ క్విజ్‌లో ఇరవై ఏళ్ళు నిండని స్త్రీ పురుషులు ఎవరైనా పాల్గొనవచ్చు. క్విజ్‌కి సంబంధించిన మొత్తం 25 ప్రశ్నలు ఒక్కొక్క వారం 5 ప్రశ్నలు చొప్పున వరుసగా 5 వారాలపాటు ఇవ్వబడుతాయి. ప్రతి వారం క్విజ్‌కి సంబంధించిన ఒక ప్రత్యేక కూపన్ ఉంటుంది.

అయిదు వారాలూ పూర్తయ్యాక పాఠకులు 25 ప్రశ్నలనూ వాటి సమాధానాలను సంపాదకుడు, ఆంధ్ర సచిత్ర వారపత్రిక, గాంధీనగరం, విజయవాడ-520003 అనే చిరునామాకు పంపాలి. ప్రతి 5 ప్రశ్నల సమాధానాలతో పాటు ఆ వారపు క్విజ్ ప్రత్యేక కూపన్ జతపరచి తీరాలి. అంటే మొత్తం 25 ప్రశ్నల సమాధానాలతో వాటికి సంబంధించిన 5 కూపన్‌లు విధిగా ఉండాలి. కూపన్‌లు జత చేయకుండా వచ్చిన సమాధానాలను ఎట్టి పరిస్థితులలోనూ పరిశీలించడం జరగదు. మొత్తం అన్నీ కలిపి ఒకే సారిగా గడువు తేదీలోగా పంపాలి.

గడువుతేదీ: 31 అక్టోబరు, 1987

పాఠకులు పంపిన సమాధానాలను నిష్ణాతులైన విద్యావేత్తలకు పంపి వారి అభిప్రాయాలకు అనుగుణంగా ఉత్తమమైన సమాధానాలను రాసిన వారికి ఈ కింది బహుమతులను ఇవ్వడం జరుగుతుంది:

మొదటి బహుమతి	రు. 750/-
రెండవ బహుమతి	రు. 500/-
మూడవ బహుమతి	రు. 300/-

రెండు నాలుగవబహుమతులు ఒక్కొక్కటి రు. 200/-

మూడు ఐదవబహుమతులు ఒక్కొక్కటి రు. 100/-

15 ప్రత్యేక బహుమతులు- పత్రిక ఇయర్‌బుక్‌లు 15

నిబంధనలు:

ఈ క్విజ్‌లో పాల్గొనే వారు ఈ కింది నిబంధనలను విధిగా పాటించాలి:

* క్విజ్‌లో పాల్గొనే వారి వయస్సు కచ్చితంగా 20సం. లోపే ఉండాలి. ఈ మేరకు ఒక ధ్రువ పత్రాన్ని విధిగా జతపరచాలి.
* క్విజ్‌లో గెలుపొందిన వారు ప్రచురణ నిమిత్తం తమ జీవిత విశేషాలను తెలుపుతూ తమ ఫొటోలను పంపడానికి సిద్ధపడి ఉండాలి.
* ప్రతి వారం ప్రచురించే 5 ప్రశ్నలకు సంబంధించిన కూపన్ మరచిపోకుండా జత చేయాలి. ఈ లెక్కన 5 వారాలకు 5 కూపన్‌లు ఉండాలి. ఏ ఒక్క కూపన్ లేకపోయినా వారి సమాధానాలను పరిశీలించడం జరగదు. అన్నీ కలిపి ఒకేసారి గడువు తేదీలోగా పంపాలి.
* క్విజ్‌కి సంబంధించిన సమాధాన పత్రాలు ఎటువంటి పరిస్థితులలోనూ తిప్పి పంపబడవు. కాబట్టి తగిన టపా ఉన్న తిరుగు కవర్లను జత చేయనక్కరలేదు.
* సమాధానాలు స్పష్టంగా పూర్తి తెలుగు లిపిలోనే ఉండాలి. కాగితానికి ఒకే వైపున రాయాలి. అర టావు సైజు కాగితాల మీద అయితే అనువుగా ఉంటుంది. వ్రాత ప్రతిపై పూర్తి చిరునామా రాయాలి. చిరునామా పూర్తిగా తెలుగు లిపిలోనే ఉండాలి.
* ఉత్తమ సమాధానాల ఎంపికలో, బహుమతుల నిర్ణయంలో సంపాదకునిదే తుది తీర్పు. ఈ విషయంలో ఉత్తర ప్రత్యుత్తరాలకు తావు లేదు.
* గడువు తేదీ దాటాక అందిన సమాధానాలను ఎట్టి పరిస్థితులలోనూ పరిశీలించడం జరగదు.
* క్విజ్ ఫలితాలను గడువు తేదీ తర్వాత సాధ్యమైనంత త్వరగా వీలును బట్టి ప్రచురించడం జరుగుతుంది. ఈ విషయంలో కూడా ఉత్తర ప్రత్యుత్తరాలకు అవకాశం లేదు.

—సం.

ఈ వారం ప్రశ్నలు

6. పాలు ద్రవ స్థితిలో మరగబెట్టి చల్లార్చి పెరుగు వేయగానే పెరుగు మీగడలుగా మారిపోతుంది. ఇంత వరకు జరిగిన ప్రతి భౌతిక రసాయనిక చర్యల ప్రాధాన్యత ఏమి? ఏయే చర్యకు ఎంత కాలం పడుతుంది.
7. ఆ పెరుగును చిలకరించి, వెన్న, మజ్జిగగా, విడగొట్టేసే వరకు జరిగే భౌతిక రసాయనిక చర్యలను వివరించండి?
8. మన శరీరము యొక్క సామాన్య ఉష్ణోగ్రత 98.4° దరిదాపులుగా నిర్ణయించారు. దేనిపై ఆధారపడి ఆ నిర్ణయం తీసుకుంటారు? శరీరం ఎంత అతి కనిష్ఠ ఉష్ణోగ్రతను తట్టుకోగలదు?
9. ఎక్కువ రకం పండ్లు ముఖ్యంగా రసాలనందించేవి గుండ్రంగా ఉంటాయి. అందులో ఇమిడి ఉన్న భౌతికశాస్త్ర రహస్యమేమిటి?
10. నిల్చున్న మనిషి కూర్చోవటం తేలిక. అదే మనిషి నిలబడటానికి కొంత కష్టం. ఇందులోని భౌతిక శాస్త్ర రహస్యమేమిటి?

కూపన్-2

ఆంధ్ర సచిత్ర వారపత్రిక - రవి కళాశాల

సరికొత్త సైన్స్ క్విజ్

పేరు..

వయస్సు..


చిరునామా..

....

....

సంతకం..

గడుసులోకం —బాబు




ఫాలాక్షుని డైరీ

ఆరోగ్యానికి నిమ్మరసం!

నిమ్మకాయ మనిషి ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుందనే విషయం సైన్సు ఎలుగెత్తి చెప్పడమే గాక, ఇంట్లో అమ్మమ్మలు కూడా అంటూనే ఉంటారు. నిమ్మరసంలో ఓ చెంచాడు తేనె కలిపి రోజూ త్రాగితే ఊపిరి తిత్తులకు సంబంధించిన వ్యాధులు మటుమాయం అవుతాయట. నిమ్మరసం వంటికి రాసుకుని స్నానం చేస్తే ఎటువంటి దురదలయినా పోవడమే గాక, చేతి, కాళ్ల వేళ్ల మధ్యలో ఉండే పుళ్లు, ఎలర్జీలు అన్నీ పోతాయట. నిమ్మరసం తేనె కలిపి త్రాగితే, అది రక్త నాళాలను శుభ్రపరుస్తుందట. టమేటో జ్యూస్‌లో నిమ్మరసం కలిపి త్రాగితే జీర్ణకోశానికి సంబంధించిన వ్యాధులు తగ్గడమే గాక, క్షయ వంటి రోగాలు రాకుండా చేస్తుందట. మూత్రంలోని చక్కెర శాతం తగ్గుతుందట. ఉసిరి కాయలను రుబ్బి, అందులో నిమ్మరసం కలిపి తలకు రాసుకుని, తరువాత తలంటుకుంటే వెంట్రుకలు బిరుసుతనం తగ్గి, అవి ఊడి పోకుండా నివారిస్తుందట.

జంతుజాలానికి జైలు శిక్ష!

అమెరికాలో 1941వ సంవత్సరంలో జిగ్గి అనే ఆరు టన్నుల బరువున్న ఏనుగు ఒకటి తన మావటీడును చంపబోయిందట. దాంతో కోపం వచ్చిన మావటీడు ఆ ఏనుగు మీద కేసు పెట్టగా దానికి న్యాయస్థానం 24 ఏళ్ల శిక్ష విధించిందట. 1971లో ఇండియాలోని ఆంధ్రప్రదేశ్‌లో ఓ గేదె ఒకతన్ని కుమ్మి చంపేసిందన్న నేరంతో దానికి ఆరేళ్ళ కారాగార శిక్ష విధించిందట న్యాయస్థానం. అలాగే మధ్యప్రదేశ్‌లోని ఓ న్యాయస్థానంలో



చొరబడిన పిల్లి అందరినీ చికాకు పరచిందనీ జడ్జిగారు అసలు కేసు ఆపి, ఆ పిల్లి కేసు చేబట్టి, దానిని వెంటనే అరెస్టు చేయమని ఆదేశమిచ్చారట. అమెరికాలో వుంటూ క్యూబా దేశపు యాసతో మాట్లాడిన నేరానికి అమెరికా చట్టం ఓ చిలుకను అరెస్టు చేసి, కారాగార శిక్ష విధించిందట.

మూర్ఛరోగి కాలువలో పడి మృతి!

మొవ్వకు చెందిన యద్దనపూడి గ్రామస్తుడు శిరివెళ్ల మహాలక్ష్మయ్య ఉయ్యూరు సబ్ సెంటర్‌లో హెల్త్ సూపర్‌వైజర్‌గా పనిచేస్తున్నారట. మొన్న పదవ తేదీ తన గ్రామం నుంచి మొవ్వ గ్రామానికి సైకిలు మీద వెళ్తుండగా వున్నట్టుండి ఆయనకు మూర్ఛ వచ్చిందట. దాంతో సైకిలు మీంచి పక్కనే వున్న డ్రయినేజి కాలువలో పడి, మూర్ఛలోనే చనిపోయారట. ఆయనకు మూర్ఛ రోగం ఉన్నదట పాపం!

ఏడాదిపాటు శవం ఊరేగింపు

1912లో చైనా అధిపతి యాసున్ అనే ఆయన ప్రియురాలు చనిపోతే ఆమెను శవవూరేగింపుగా తీసుకుని 1912 జూన్ ఒకటవ తేదీ బయలుదేరి 2300 మైళ్ళు ఆ వూరేగింపు జరిపి 1913 జూన్ ఒకటో తేదీకి సికియాంగ్ అనే చోటుకు తెచ్చి పాతి పెట్టారట. ఏడాది పాటు జరిగిన మరో శవ వూరేగింపు లేనే లేదట.

వ్యభిచారిణిగా మారిన నాట్యగత్తె!

మధ్యప్రదేశ్ దుర్గ్ జిల్లా రాయపూరు నుంచి, దుర్గ్ వరకూ భిలాయ్ స్టీల్ ప్లాంట్ వారు గృహాలను నిర్మించారట. ఆ ప్రాంతంలో వున్న జాముల్ అనే వో గ్రామంలో ఓ పండుగ చేసుకుని రాయపూరుకు చెందిన కుమారి అనే వో నాట్యకత్తె నాట్యం ఏర్పాటు చేశారట. ఆమె అందం చూసి ముగ్ధులై, పిచ్చి పట్టినట్టయి వెర్రెత్తిన ధనిక చూపరులు పథకం వేసి లైట్లార్పి, ఆమెను ఎత్తుకుపోయి, సాముహికంగా బలాత్కరించి, తమ కామదాహం తీర్చుకున్నారట. పర్యవసానంగా ఆమె వొళ్ళు అమ్ముకుని సాధారణ వ్యభిచారిణిగా శేష జీవితంలో స్థిరపడిపోయిందట.

అమెరికాలో అన్నీ స్పీడే!

అమెరికా వంటి దేశంలో అన్నీ స్పీడేనట. ప్రతి 20 నిమిషాలకు ఒక హత్య జరుగుతుందట. అనగా గంటకు మూడు హత్యలన్న మాట. ప్రతి 45 సెకనులకు ఏదో ఒక చోట లూటీయో, బందిపోటు దొంగతనాల వంటివో జరుగుతాయట. నిముషానికో దొంగతనం జరుగు తుంటూందటక్కడ.

భార్యను చంపిన భర్త!

ఖమ్మంలో శేషయ్య అనే ఆయన తన కూతురు ప్రభావతికి ఆమె మేనమామ కొడుకు రామారావుతో 1983లో వివాహం చేశారట. కట్నంగా వో 60 వేల రూపాయ లిచ్చారట. రెండేళ్ళ క్రితం రామారావు భార్యను చితక్కొట్టి పుట్టింటికి తరిమేశాడట. కానీ అయినవాళ్ళు వారిని మళ్ళీ కలిపారట. మొన్న 17వ తేదీన ఆ వూరి కోనేరులో ప్రభావతి శవం తేలుతూ కనుపించిందట. ఆమెను గుడికి అని తీసుకు వెళ్ళి ఒక్కడూ తిరిగొచ్చిన రామారావు ప్రభావతి కనబడ్డం లేదని ఇంట్లో చెప్పి రైల్వే స్టేషనుకు వెళ్ళిపోయాడట. అతను పారిపోయేలోగా పోలీసులు పట్టుకుని అరెస్టు చేశారట.

చేయి నరికిన భర్త

పోతులగుంటకు చెందిన భీమారెడ్డి అనే అతను తన భార్య రత్నమ్మను ఆమె పుట్టింటికి వెళ్ళి తండ్రినడిగి డబ్బు తెమ్మని తన్ని తగిలాడట. ఆమె వట్టి చేతులతో తిరిగి వచ్చేసరికి ఆ భీమారెడ్డికి కోపం వచ్చి ఆమె కుడి చేయి నరికి పారేసి, అనక ఆమెను తిరుపతి ఆసుపత్రిలో చేర్చి ఆమె రైలులోంచి జారపడి చెయ్యి విరుచుకుందని చెప్పాడట. ఇది ఆ బాపతు కాదనీ, అల్లుని ప్రతాపమేనని ఆ రత్నమ్మ తండ్రి పోలీసులకు మొర పెట్టుకున్నాడట.

గిన్నీస్ బుక్ అమ్మకం!

ప్రపంచంలో గొప్పల్నీ, వింతల్నీ, గొప్ప వింతలనూ, వింత గొప్పలనూ రికార్డు చేసే "గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్" పుస్తకం మొత్తం 23



భాషలలో వెలువడు తుందట. ఇందులో హిందీ ఒకటట. ఇన్ని భాషలూ కలిపిన దీని అమ్మకం 4.6 కోట్ల కాపీలట. ఇదీ ఓ రికార్డయితే ఆ పుస్తకంలోనే కదా ఎక్కాలి! □

బైద్యనాథ్ ఆరోగ్య దీపిక

పాఠకుల ప్రశ్నలకి బైద్యనాథ్ ఆయుర్వేద భవన్ వైద్య ప్రముఖుని సమాధానాలు

సుజాత, శ్రీరామసాగర్ప్రాజెక్ట్

ప్ర: 24 గంటలూ అరిపాదాలకు, అరిచేతులకు చెమటలు వస్తాయి. ఎండాకాలం తీవ్రంగా వుంటుంది.

జ: ఉదయం, సాయంత్రం బైద్యనాథ్ విటా – ఎక్స్ ఒక మాత్ర బైద్యనాథ్ సుందరీకల్ప పొర్టుతో సేవించాలి. ఉదయం, సాయంత్రం బైద్యనాథ్ మహాచందనాది తేల్ మర్దన చేయండి.

ఆర్. సుబ్బారావు, రామ్‌నగర్, హైదరాబాదు

ప్ర: మా బాబుకు 4 సంవత్సరములనుండి ఫిట్సు. జ్ఞాగ్రతలేదు.

జ: మీ బాబుకు 4 సంవత్సరాలేకదా. ఎక్కువగా చింతించవద్దు. బైద్యనాథ్ దిమాగ్ పౌష్టిక రసాయనం అర్ధ మాత్ర. బైద్యనాథ్ బ్రైన్ టాబిలిటు అర్ధమాత్ర రోజు రెండు సార్లు తేనెతో యివ్వండి.

కె. సన్యాసిరావు (35 సంవత్సరములు) పి. అండ్ టి. కాలనీ, రాజమండ్రి

ప్ర : అరిచేతులు, అరికాళ్ళు ముందుగా గడ్డలు కట్టి తరువాత పగుళ్ళు బాధ.

జ : బైద్యనాథ్ సురక్తా ప్రాంగ్ ఉదయం సాయంత్రం లోనికి సేవిస్తూ బైద్యనాథ్ మహాచందనాది తేల్ అరిచేతులకు, అరికాళ్ళకు మర్దన చేయండి. కారము, పులుపు, వేడి చేసే వస్తువులు తగ్గించండి. కాలికి కొంత కాలము పూర్తిగా బూటు ఉపయోగించండి.

వడిగల ప్రసాద్, నిజామాబాద్

ప్ర: హస్త ప్రయోగం వలన నరముల బలహీనత.

జ: బైద్యనాథ్ విటా – ఎక్స్ టాబిలెట్ 1 చొప్పున, బైద్యనాథ్ చ్యవనప్రాశ స్పెషల్ పాలతో ఉదయం సాయంత్రం సేవించండి. భోజనం తరువాత బైద్యనాథ్ అశ్వగంధారిష్ట రోజూ రెండు సార్లు వాడాలి. మిగిలిన విషయం వైద్యులను సంప్రదించండి.

నాగభూషణం (52 సం.లు) సికిందరాబాద్

ప్ర : ఇంద్రియ వృద్ధికి ఔషధము.

జ : బైద్యనాథ్ స్వర్ణమకర ధ్వజ మాత్రలు. బైద్యనాథ్ శుక్రవల్లభరస బైద్యనాథ్ విటా – ఎక్స్ టాబిలెటులు. బైద్యనాథ్ చ్యవన ప్రాశ స్పెషల్, బైద్యనాథ్ అశ్వ గంధారిష్ట. వాడుతూ మంచి ఆహారం తీసుకోవాలి.

పి. విజయలక్ష్మి, విస్సన్నపేట (కృష్ణా)

ప్ర : 3 సంవత్సరముల నుండి నోటిలో నంజు పొక్కులు.

జ : విరేచనము సాఫీగా ఉన్నదా? వేడి చేసే పదార్థములు తగ్గించండి. బైద్యనాథ్ లఘు సూత శేఖర రస 2 మాత్రలు. బైద్యనాథ్ సురక్తా ప్రాంగ్‌తో ఉదయం సాయంత్రం కొంత కాలం సేవించండి.

జె. రామకృష్ణరావు, రాయగడ్

ప్ర : మా అబ్బాయి 10 సం.లు రాత్రి పూట నిద్రలో నీరుడు పోస్తాడు.

జ : అది అలవాటు మీద ఆధారపడి ఉంటుంది. మామూలుగా పడుకోపోయేటప్పుడు నీరుడు పోయించి పడుకో పెట్టండి. రాత్రి పూట కూడ లేపి నీరుడు పోయించండి. బైద్యనాథ్ కుమారీ అసవ ఉదయం సాయంత్రం ఇవ్వండి.

యం. జగన్మోహనరెడ్డి, కోయిలకుంట

ప్ర : జ్ఞాపకశక్తికి ఔషధములు.

జ : బైద్యనాథ్ బ్రైన్ టాబిలెటులు, బైద్యనాథ్ బ్రాహ్మీబటి బుద్ధివర్ధన్, బైద్యనాథ్ శంఖపుష్పి సిరప్‌తో వాడండి.

యస్. వి.యస్. నారాయణ, భోపాల్

ప్ర : నోటిపూత, కడుపు ఉబ్బరము, పులి త్రేన్పులు, జిగట విరేచనములు.

జ : కారము, పులుపు, ఉప్పు, తీక్షణమయిన పదార్థములు తగ్గించాలి. ప్రతి రోజు ఫ్రీగా విరేచనము అయేటట్లు చూసుకోండి. బైద్యనాథ్ అభయబికా టాబిలెట్లు ఉదయం సాయంత్రం 2 మాత్రల చొప్పున వాడి చూడండి. □

కూపన్

ఆంధ్ర సచిత్ర వారపత్రిక

బైద్యనాథ్ ఆరోగ్య దీపిక

ప్రశ్న : ....

....

....

పంపినవారి పేరు :

పూర్తి చిరునామా :

క్షణంతా నీ కోసమే

రాధిక

డియర్ సుజాత.

నా బాధ ఎవరితో చెప్పుకోవాలో అర్థం కాక, నీకు ఈ ఉత్తరం వ్రాస్తున్నాను. నా పెర్సనల్ విషయాలు నీకు తప్ప, ఎవరికీ చెప్పనని నీకు తెలుసుకదా! పెదవి దాటితే పృథివి దాటుతుందన్న సామెత ఉంది. అది అక్షరాల నిజం. దయయుంచి నేను వ్రాసిన విషయం నీ మనసులోనే ఉంచుకో. ఎవరికీ చెప్పవద్దు. నాకాపురం, నలుగురి నోళ్ళలో నూ పడి, నానడం నాకిష్టం లేదు.

మావారు, మోహన్‌గారు, నీవు నేను అనుకున్నట్లు శ్రీరామచంద్రులుకారు. క్రిందటి సంవత్సరం నుండి మా మధ్య అన్నీ కలతలే. ఒకసారి కేంప్ నుండి వచ్చిన సూట్‌కేస్‌లో ఒక జాకెట్ దొరికిందినాకు. ఇంక నేను వివరంగా వ్రాయనవసరం లేదనుకుంటాను. మిగిలిన దంతా నీవే గ్రహించ గలవు. ఆరోజు నుండి, ఈ రోజు వరకూ నేను మనశ్శాంతిగా గడపిన క్షణం కాని, కడుపునిండాతిని, కంటినిండా నిద్ర పోయిన రోజుగాని లేదు. ఇంక ఆడదానికి జీవితంలో అంతకంటే పనిష్మెంట్ ఏమికావాలి. ఏది కాకూడదు అని భగవంతుణ్ణి నేను కోరుకున్నానో, అదే నాకు ప్రసాదించాడు. నాకు ప్రశాంతి అన్నది లేకుండా చేసాడు, దేవుడు.

ఆయన్ని అప్పుడే నిలదీసి అడిగాను. ఔననిగాని, కాదని గాని అనలేదు. ఆయన అబద్ధం ఆడరని తెలుసు. ఆ మౌనాన్ని అంగీకారంగా భావించుకున్నాను నేను. నా పై చూపే ప్రేమలో ఎటువంటి లోపమూ లేదు. కాని ఆమె సంగతి అడిగితే మాత్రం ఏ సమాధానం చెప్పరు. తరచుగా కాంప్‌ల కెళ్ళడం జరుగుతూనే ఉంది. అది కూడ ఆయన ఉద్యోగంలో తప్పనిసరి డ్యూటీ. ఆయన్ని కేంప్‌లకు వెళ్ళకుండా ఆపలేను. తను వెళ్ళిన తరువాత స్థిమితంగా బ్రతకలేను. నేను జీవితంలో అన్నిరకాల కష్టాలు అనుభవించి, ఇటీవలే ఏదో స్థిరపడ్డాను అని అనుకునే సరికి, దేవుడు నా జీవితంతో ఆటలాడుతున్నాడు. బహుశా యిక ముందు నేను బ్రతికే బ్రతుకు అంతాయిలా కుళ్ళి కుళ్ళి, కృశించి పోయి బ్రతకాలేమో.

నా మనస్సు ఎంత ప్రయత్నించినా దేనిమీద ఉండటం లేదు. అంతా మోహన్ గారి చుట్టూ, ఆయన నాకు చేసిన ద్రోహం చుట్టూ తిరుగుతూనే ఉంది. మనసుని కొంచెం కంట్రోల్ చేసి కోవాలని వంటమనిషిని, తోట మాలిని మాన్పించి వేసాను. పని చేస్తున్నంత సేపు పని మీదే దృష్టి. పనికాగానే తిరిగి నా ఆలోచనలలో నాకు పిచ్చిపట్టేస్తుందేమో నన్నంత బాధగా ఉంది. అలాపిచ్చి పట్టినా బావుండును, మనసుప్రశాంతంగా ఉండును. ఈ నరకం అనుభవించేకంటే, అమ్మా ఎందుకలా ఉన్నావు అని పిల్లలు అడుగుతారు. వాళ్ళకు ఏం సమాధానం చెప్పను. ఇప్పటికి నా భార్యస్థానం దిగజారింది. కొంత కాలం పోతే, ఆవిడకు పిల్లలుపుడితే నా పిల్లలకు, తండ్రి ప్రేమ కూడ తరిగిపోవచ్చు. సుజాతా! నన్నేం చేయమంటావు చెప్పు. చచ్చిపోవాలని అనిపిస్తుంది. అంత ప్రేమగా ప్రాణంలో ప్రాణంగా నన్ను చూసుకునే మోహన్‌గారు యిలా మారిపోయారంటే, అసలు నమ్మబుద్ధి కావడం లేదు. ఇది కలయితే ఎంత బావుణ్ణు అని పిస్తుంది. కాని యిది కలకాదు, వాస్తవం అని నేను వ్రాస్తున్న ఈ ఉత్తరమే సాక్ష్యం. త్వరలో ఉత్తరం వ్రాయి. నన్నేం చేయమంటావు? మోహన్‌గారితో విడిపోయి విడిగా బ్రతకలేను, కలసి ఉండి ఈ కష్టాన్ని భరించలేను. ఉంటానిక.

కన్నీళ్ళతో నీలత.

* * * * *

నా ప్రియమైన లతా!

ఈ ఉత్తరం చూసి, నీవు ఆశ్చర్యపోవచ్చు. నేను కాంప్‌కి వచ్చి పదిహేను రోజులయింది. మరో అయిదు రోజుల్లో పని పూర్తి చేసికొని, నీ పుట్టిన రోజు నాటికల్లా నీముందుంటాను. ఈ సారినీ కళ్ళలో కన్నీళ్ళకు బదులు, కాంతులే కనబడాలి, సుమా!

లతా! నీకు తెలుసు. నీవంటే నాకెంత ప్రేమో. నేను పరాయి స్త్రీల వైపు, కన్నెత్తి చూడనని కూడ తెలుసు. కాని, ఈ మధ్య నామనసెందుకు మారిందో, ఈ ఉత్తరం పూర్తిగా చదివితేనే అర్థం అవుతుంది. అప్పుడు నీ మొహంలో కనబడే, ఆనందాన్ని చూసి, నాకు పట్టుకోవాలనే ఉంది. కాని నీ దగ్గర నేనుండను, మరి. నీవు నిజంగా నా జీవిత భాగస్వామివి. నాకష్టాల్లో అన్నిటికంటే ఎక్కువగా, నీవే పాలు పంచుకున్నావు. ఆ రోజుల్లో నిన్ను సుఖపెట్ట లేక పోయానని, నా యింటి బాధ్యతలన్నీ నీ నెత్తి మీద వేసానని, నీవు ఏనాడు విసుక్కోలేదు. మన బాధ్యతలన్నీ తీరిపోయాయి నాకు మంచి ఉద్యోగం వచ్చింది. పిల్లలు కూడ పెద్ద వాళ్ళయ్యారు గత మూడు సంవత్సరాలుగా మనం చాల సంతోషంగానే ఉన్నాము.

నీకు అంతస్తుతో పాటు ఆడంబరాలు, ఆభరణాలు పెరిగాయి. ఈనాటికైనా నిన్ను సుఖ పెట్ట గలిగి నందుకు, నేను ఎంతగానో పొంగిపోయాను. కాని నా ఉత్సాహమంతా ఒక్క సంవత్సరంలోనే ధిగిపోయింది. కారణం, హోదాతో పాటు నీకు బద్ధకం, నన్ను పిల్లలను పని వాళ్ళమీద అప్పుడప్పుడు వదిలేయడం జరుగుతుండేది. అయినా నేను బాధపడలేదు. కాని పేరుకి తగినట్లు లతలా ఉండే నీవు, నీ పేరుకి అప్రతిష్ఠ తెచ్చావు. రోజు రోజుకి నా సంపాదనతో పాటు, నీ శరీరం కూడ పెరిగి పోసాగింది. నీవు నీసంతోషంతో నీ శరీరం గురించి పట్టించుకునే స్థితి ఎప్పుడో దాటిపోయావు. నిన్ను చూస్తుంటే నాకు చాల బెంగగా ఉండేది. నిన్ను లతలాగనే చూడడం నాకిష్టం. మరో రూపంలో నాకిష్టం లేదు. రాను రాను నా పక్కన నిన్ను చూసిన వాళ్ళు, నిన్ను నా అక్క అంటున్నారని తెలిసి చాల బాధపడి అప్పటి నుండి, డైటింగ్ అదీ మొదలు పెట్టావు గాని, ఏం ఫలితం లేక పోయింది. ఇలాగే మరో రెండేళ్ళు పోతే, నీవు నా భార్యవు కాదేమోనన్న అనుమానం నాకే కలిగేలాంటి పరిస్థితి రావచ్చు.


శరీరం పెరగడంతో పాటు, అందం తరుగుతుంది. అంతేకాదు, అనారోగ్యానికి అది మొదటి మెట్టు. లావయిన శరీరం అనాకారి తనానికి. అనారోగ్యానికి దగ్గర దారి అవుతుంది. నిన్ను పూర్వపు లతలా చేయడం, యిప్పట్లో అయ్యే పనిలా నాకనిపించడం లేదు. ఎందుకంటే మా అక్కయ్యలను, మా స్నేహితుల భార్యలను చూసిన నేను, సన్నగా ఉన్న వాళ్ళను లావుచేయవచ్చును గాని, లావుగా ఉన్న వాళ్ళను సన్నగా చేయడం చాల కష్టం అని ఎప్పుడో గ్రహించాను. నిన్ను నాకు నచ్చిన రీతిలో మలచుకోవాలంటే చిన్నప్పుడు నేను చదివిన కథ ఒకటి గుర్తుకి వచ్చింది, 'ఒక రాజుగారుంటారు. ఆయనకు సుఖ భోగాలతో, శరీరం విపరీతంగా పెరిగి పోతుంది. రాజుగారికి, తిరిగి సన్నబడాలని కోరిక కలుగుతుంది. కాని రాజ వైద్యులు ఎన్ని మందులు ఇచ్చినా ఫలితం కనిపించలేదు. ఆఖరికి తన శరీరం

తగ్గడానికి సరయిన మందు యిచ్చిన వారికి ఎన్నో మంచి, మంచి బహుమతులు యిస్తానని ప్రకటించారు. అయినా లాభం లేకపోయింది.

ఆఖరికి, ఆస్థాన జ్యోతిష విద్వాంసులలో ఒకాయన వచ్చి 'మహాప్రభూ, ఎందుకు. మీరింత ఆందోళన పడతారు, సన్నబడాలని, ఒక నెల రోజులలో మీరు చనిపోతారు' అని చెబుతాడు. అంతే రాజుగారికి షాక్ తగిలినట్లవుతుంది. 'నీ జ్యోతిషం ఫలించకపోతే నీ తల తీయించి వేస్తాను అని ఆపండితునితో రాజు అంటే, నా తల తీయించడానికి మీరు ఉండరు కదా అంటాడు ఆ పండితుడు. దానితో గాజుగారికి విపరీతమైన బెంగ పట్టుకొని నెల తిరిగే సరికి బక్క చిక్కి పోతాడు. కాని చనిపోడు. అర్థం అయిందికదూ! పండితుడు రాజు గారికి యిచ్చిన మందు. ఆమందే నీ మీద ప్రయోగించాను. మైడియర్, లతా! నిన్ను ఇన్ని రోజులు బాధపెట్టి నందుకు నన్ను మనస్ఫూర్తిగా మన్నిస్తావు కదూ! ఆ జాకెట్ ఎవరిదో అంత మాత్రం గ్రహించ లేక పోయావు. మూడేళ్ళ క్రితం నీవు కుట్టించుకొని, ఆతరువాత టైట్ అయితే బీరువాలో మూలన పడేసిందే. అది దొరికితే, నేను కేంప్‌కి వెళ్ళేటప్పుడే దాన్ని పట్టుకు పోయాను. నీ అనుమానంతో, అంత మాత్రం గ్రహించలేక పోయావు. ఇన్నాళ్ల నుండి నీవు పడుతున్న మనోవేదన చూస్తుంటే, మనస్సెంత కరిగి పోయేదో, నన్ను నేను ఎలా నిగ్రహించు కున్నానో, మాటలలో నీకు ఎలా చెప్పగలను. నా కోరిక తీరే వరకూ పట్టుదలగా ఉండడానికి చాల కష్టపడవలసి వచ్చింది.

లతా! నేను వచ్చే కేంప్‌లలో నీవు ఊహించినట్లు గానే ఆడవారికి ఏమీ లోటు ఉండదు. నేను ఊ అంటే చాలు ఎంతో మంది సుందరాంగులను, పట్టుకొని వస్తారు. కాని నేను కేంప్‌లో ఉన్నప్పుడు, నీకు నేను ఎంత దూరంలో ఉంటానో, నీవూ నాకు అంతే దూరంలో ఉంటావు. నాలాగే నీవూ నిగ్రహం కోల్పోతే, నేను సహించ గలనా? నేను సహించలేని అలాంటి పని చేస్తే నీవు సహించలేవని తెలిసి, తప్పటడుగు వెయ్యగలనా? నీతి అనేది ఆడదానికి ఎంత అవసరమో, మగవానికి కూడా అంతా అవసరం, అని నమ్మే వారిలో, నేనొకడిని. ఎప్పటికీ నేను, నీ శ్రీరామ చంద్రుడినే. ఇప్పటి కయినా అంతా, అర్థం అయిందా. ఈ ఉత్తరం చదివిన తరువాత నీ కళ్ళల్లో కనబడే మెరుపు చూడాలని చాల ఆరాటంగా ఉంది. నేను వచ్చే సరికి కాస్త దాస్తావు కదూ! ఉంటానిక.

నీ ప్రియాతి ప్రియమైన
మోహన్. □



ప్రేమసాగరమథనం

డాక్టర్ కొత్త రవీంద్రబాబు



సీరియల్

(గతసంచిక తరువాయి)

"రాణీ! ఎందుకలా గడగడ వణికి పోతున్నావు? దీప్ అందగా నీకేం ఆపదరాదు!!"

"విలూ అక్కా!! ఎంత పిచ్చిదానవే! గొర్రె కసాయిని నమ్ముతుందన్నట్టు నువ్వు దీప్‌ను నమ్ముతున్నావు!!"

"రాణీ" కోపంగా అరిచింది విలూ.

"అక్కా!! దీప్ ఎవరో తెలిస్తే నువ్విలా మాట్లాడవు"

"అవు రాణీ నీ ప్రేలాపన! నేను పరాచికానికి చలమయ్యతో దీప్ నా మేనమామ కొడుకని చెప్పాను. అదే ప్రచారంలోకి వచ్చింది! అంతే!!"

"అక్కా! దీప్ నీకు స్వయాన మేనమామ కొడుకే!!"

"రాణీ!' పెద్దగా అరచింది విలూ! విలూ కుడిచేయి బలంగా వెళ్ళి రాణి చెంపను చెళ్ళుమనిపించింది!! రాణి బుగ్గమీద విలూ చేతి వేళ్ళ గుర్తుగా ఎర్ర చారలు తేలాయి.

"అక్కా! నీ కన్నతల్లి ప్రాణాలు తీసిన నీ మేనమామ నారాయణరావు కొడుకు దీప్! నా మాట నిజం అక్కా! కావాలంటే దీప్‌ను నిలదీసి అడుగు."

"ఆ!??"

"అవును! నాన్నతో కింగ్‌కాంగ్ యీ విషయాలు చెబుతుంటే స్వయంగా విన్నాను. నీ మీద వొట్టు!!"

"రాణీ నువ్వు చెప్పినది అబద్ధం అని చెప్పు రాణీ!!" ముఖం రెండు చేతులలో కప్పుకుని భోరున ఏడ్చింది విలూ!

"అక్కా మెరిసేదంతా మేలిమిగాదు! దీప్ నీ మీద చూపించే ప్రేమ అంతా నిజం కాదు! క్లబ్ వుండే స్థలం మన మేడవున్న స్థలం వీటి విలువలో సగం న్యాయంగా నీకు వస్తుంది! ఇప్పటి విలువ ప్రకారం అవి కొన్ని కోట్ల విలువ చేస్తాయి!! నీ తాతగారి ఆస్తి అది!! సగం నీకు సగం దీప్‌కు చెరి సమానంగా చెందుతుంది!" అందుకోసం అతడు ఇన్నేళ్ళ తర్వాత యింత దూరం వచ్చాడు!"

"రాణీ! చెప్పకు రాణీ!! ఇక వినలేను!!"

"అక్కా నువ్వు దీప్‌ను ప్రేమిస్తున్నావ్‌కదూ!!"

"రాణీ! నీకు దణ్ణం పెడతాను! మాట్లాడకే!"

> జరిగిన కథ –17 : విలూ, దీప్‌ల ఆచూకీ తెలుసుకుని వచ్చిన నాగరాజు, కోటి స్నేక్ పార్క్‌లో హతమై పోతారు. విలూ, దీప్‌లు కంచి చేరతారు. అక్కడ వాళ్ళకు డివైన్ గ్రూప్‌తో రాణీ కనబడుతుంది. టైగర్ కంచికి చేరి దీప్ చేతిలో చనిపోతాడు. రాణిని డివైన్ గ్రూప్ వాళ్ళు బలవంతంగా అనుభవించి బంధిస్తారు. విజయరాఘవన్ కూడ కంచికి చేరుతాడు. రాఘవరావు వెళ్ళి నాగరాజు శవాన్ని తీసుకుంటాడు. రాణి కోసం వెతకమని కింగ్‌కాంగ్‌కు పురమాయిస్తాడు. రాణి డివైన్ గ్రూపును తప్పించుకుని విలూ, దీప్‌లను చేరుతుంది.

"అక్కా! ఇప్పుడిలానే అంటావు! దీప్ రాగానే అతని మాటలకు కరగిపోతావు! నేను దీప్ రూపం చూసి భ్రమించే యీ గతి తెచ్చుకున్నాను!"

"రాణీ! ఏమిటే నువ్వనేది??"

"అవునక్కా!! దీప్‌ను నీ నుండి కాజేయటానికి జెలసీతో చెబుతున్న మాటలనుకుంటున్నావుకదూ??

నిజానికి నాకు దీప్ నచ్చాడు కూడాను!! ఎంచక్కా హనీమూన్ సినిమాలో హీరోలా వుంటాడు. కాని అతడు నీ మేనమామ కొడుకని గుర్తురాగానే వళ్ళు గగుర్పొడుస్తుంది నేను దీప్‌ను లవ్ చేస్తున్నానని అనుమానంతో డివైన్ గ్రూప్ వాళ్ళు నన్ను చిత్ర హింసల పాలు చేసారు!"

విలూ వళ్ళు ఆవేశంతో వూగిపోసాగింది. అమె హృదయంలో ప్రచండ బడబాలనం ప్రజ్వరిల్లసాగింది. రగులుకున్న చింత నిప్పులలా ఆమె కళ్ళు మెరవసాగా యి!

"రాణీ! పదవెళ్దాం!"

"ఎక్కడికక్కా!"

"ఎక్కడికైనా సరే! ఈ విశాల ప్రపంచంలో ఎక్కడికైనా వెళదాం?!!"

"డివైన్ గ్రూప్ వాళ్ళకు చిక్కితే చిత్ర హింస పెడతారేమో?!!"

"రాణీ ఎవరైనా శరీరాన్ని బాధిస్తారు కాని దీప్ పక్కన వుంటే దహించుకుపోతున్న గుండెకోతను భరించలేను పద వెళ్దాం.

ఇక్కడ దీప్ వచ్చేదాకా వుండి అతను చెప్పే కల్లబొల్లి మాటలు విని నన్ను నేను మోసగించుకుంటూ బతికేకన్నా చిత్ర హింసలపాలయి మరణించడమే మేలు!!"

"అక్కా దీప్ సిల్వెస్టర్ స్టాలోన్‌లా వుంటాడే! ఒక్కసారి...."

"రాణీ!! నీకు అక్క మీద ఏ మాత్రం గౌరవమున్నా వెంటనే లేచిరా?" అంటూ బయల్దేరింది విలూ. అమె వెనుక రాణి అయిష్టంగా నడువసాగింది

అంత బాధలో వుండి దీప్‌ను చూడగానే రాణి మనసు వాంఛా లాలసత్వంతో నిండిపోయింది. దీప్ మేనమామ కొడుకన్న విషయం చెబితే అక్క మనసు విరిగిపోతుందనీ. అమె ఫీల్డ్‌లో నుండి తప్పుకున్నాక తనూ దీప్ ఎంచక్కా హనీమూన్ సినిమాలో హీరో హీరోయిన్లలా చెట్టాపట్టా వేసుకుని ఎంజాయ్ చేద్దామనుకుంది!!"

కాని వ్యవహారం బెడిసికొట్టి అక్క అర్థాంతరంగా యిలా పారిపోదామంటుంటే అయిష్టంగా అమె వెంట నడువక తప్పలేదామెకు!!

అతి తెలివి– వెర్రిబాగులతనం, అంతులేని స్వార్థం అక్క అంటే కొంచెం మమకారం, విపరీతమైన వాంఛా లోలుపత్వం– కొత్త రుచులు చవిచూడాలని కుతూహలం, మకురుతనం, అహంకారం అన్నీ వున్న కాంప్లెక్సు పర్సనాలిటీ రాణిది!

కాని అమె ఒకటి కోరుకుంటే అందుకు విరుద్ధంగా మరొకటి జరిగింది!!

* * * * * * * * *

"ఏలూ! ఏలూ!" ఎలుగెత్తి పిలుస్తూ నాలుగు వైపులా పరికించి చూసాడు దీప్.

కుడిపక్కన చప్పుడైనట్టుంటే అటు తిరిగి చూసాడు దీప్.

తలమీద పడ్డ బలమైన దెబ్బకు మెదడు నరాలదిరి కుప్పగూలిపోయాడు తను!

దీప్‌కు మెలకువ వచ్చేసరికి చీకటిపడిపోయింది! వళ్ళంతా బరువుగా వున్నట్టు తల భారంగా ఉన్నట్టు అనిపించింది. మెడ పై భాగంలోను తల వెనుకపక్క సుత్తితో బాదుతున్నట్టు విపరీతమైన బాధ పుట్టింది. కడుపులో వుండతిప్పినట్టయి భొళ్ళున వాంతి చేసుకున్నాడు.

చుట్టూతా కూర్చున్న డివైన్ గ్రూప్ సభ్యులు పరుగెత్తుకు వచ్చారు.

తన చేతులు వీపు వెనుక భాగంలో కట్టివేయబడి వున్నాయని కాళ్ళు రెండూ గిలకలపై భాగంలో బిగించి కట్టారని తెలిసింది దీప్‌కు.

సాంబశివ వచ్చి బూటుకాలితో దీప్ డొక్కలో తన్నుతూ "రాణి ఏది" అని గర్జించాడు.

"నాకు తెలియదు!!" అన్నాడు దీప్ హీన స్వరంతో.

"రాస్కెల్! నిజం చెప్పు! బేబీ నీకోసం మా గ్రూప్ నుండి పారిపోయి వచ్చింది! ఎక్కడ దాచావో చెప్పు!"

తెలియదు అన్నట్టు తల అడ్డంగా తిప్పాడు దీప్.

కొరడాతో అతని వళ్ళంతా హూనమయ్యేట్టు బాదాడు సాంబశివ.

"పోనీ నీతో కంచిలో కనబడ్డ నీ కజిన్ ఎక్కడ? చెప్పు?" అరిచాడతను.

"తెలియదు" మాటలు పూర్తయ్యేలోపునే దీప్‌ను బూటుకాలితో ఎడాపెడా తన్నాడు.

అదృష్టవశాత్తు దీప్‌కు మళ్ళీ స్పృహ తప్పిపోయింది.

దీప్‌ను తన్ని నొప్పెడుతున్న కాలిని సవరించుకుంటూ వెళ్ళి కూర్చున్నాడు సాంబశివ.

* * * * * *

ఏలూ, రాణి సరివితోటలో గబగబా నడుచుకుంటూ వెళ్ళిపోయారు!! పోగా పోగా వారికి సముద్రపు అలల హోరు వినపడ్డది. సరివితోట దాటి వందగజాలు దాటగానే సముద్రం కనబడింది. దూరంగా మినుకు మినుకుమని లైట్లు కనపడసాగాయి!

"ఆ లైట్లు మహాబలిపురంలోవి! మనం రెండో వైపు వెళదాం!!" అంటూ రెండో వైపు దారి తీసింది ఏలూ!!

"అక్కా!!" పెద్దగా అరిచింది రాణి.

"ఏమిటి రాణీ?" అంటూ వెనుదిరిగి చూసింది ఏలూ! బురఖాలు



ప్రేమసాగర మథనం

తగిలించుకున్న ముస్లిం స్త్రీలు చుట్టూరా కనపడ్డారు.

అందరి చేతుల్లోనూ పిస్టళ్ళున్నాయి. వలయాకారంగా విలూ రాణిల చుట్టూ కమ్ముకు రాసాగారు వాళ్ళు. భయంతో బిగుసుక పోయారు రాణి విలూ!

మద్రాసు నుండి ఆరుముగం పంపిన రాణి ఫోటో జేబులోంచి తీసి చూసాడు విజయరాఘవన్. (అతను పాంటు షర్టు మీద బురఖా తగిలించుకున్నాడు)

ఎదురుగా వున్నమ్మాయి ఫోటో లో వున్నమ్మాయి వొకరే అని పోల్చుకోగానే చప్పున ముందుకు దూకి ఆమె చెయ్యి చ్చుకున్నాడు.

"అక్కా!!" అంటూ అరిచింది రాణి.

"అక్కా అంటున్నావు!! యీమె ఎవరు??" అని అడిగాడు విజయరాఘవన్.

"మా విలూ అక్క!!" అంది రాణి!!

"సందీప్ కజిన్ యీ అమ్మాయివేనా??"

అవునన్నట్టు తలూపింది" రాణి. ఆనందంతో విజయరాఘవన్ కళ్ళు మెరిసాయి. జేబులోని యీ ఫోటో తీసి చూసుకున్నాడు. రెండు నిముషాలలో రాణి విలూ స్పృహతప్పి కింద పడిపోయారు. చప్పున చేతిలోని ఎనస్థటిక్ స్ప్రే ఆపాడు విజయరాఘవన్.

మహాబలిపురానికి రెండు మైళ్ళ దూరంలో సముద్ర తీరాన వున్న పాడుపడ్డ దేవాలయంలోకి జేర్చారు రాణి విలూలను!!

* * * *

"అమ్మాయి లిద్దరూ దొరికారు!" ఆరుముగం పంపిన మనిషి వచ్చి కింగ్‌కాంగ్‌తో చెప్పగానే అంత లావు మనిషి సంతోషంతో వూగిపోయాడు. వెంటనే కారులో మహాబలిపురం బయల్దేరి వచ్చాడు కింగ్‌కాంగ్ వంటరిగా!!

"రాఘవరావుగారి అమ్మాయి లిద్దరూ దొరికారు!" కింగ్‌కాంగ్‌తో అన్నాడు విజయరాఘవన్.

"అలాగా! సంతోషం! మరి సందీప్!!"

"ఇంకా కొంతకాలం వాడికి భూమి మీద నూకలున్నాయ్!"

"వాడు పెద్దమ్మాయిని లేవదీసుకువచ్చాడు గదా!! పెద్దమ్మాయి ఒక్కతీ ఎలా దొరికింది!"

"అమ్మాయిలిద్దరూ సరివి తోటలో నుండి వస్తుంటే తీసుకొచ్చాను!! ఎంత అడిగినా సందీప్ జాడ చెప్పడంలేదు పెద్దమ్మాయి. మీరు అడిగి చూడండి!!"

"అలాగే!!" అంటూ దేవాలయంలోకి వచ్చాడు కింగ్‌కాంగ్.

"అమ్మాయి రాణీ! అమ్మా విలూ! అలా కటిక నేలమీద కూర్చున్నారేమమ్మా!! రండి వెళదాం!"

విలూ తల వంచుకుంది. రాణి కోపంగా "నేను రాను పో! ఈ బురఖా బీగంలు నీ మనుషులే!! వాళ్ళను పంపి అక్కనూ నన్నూ యిక్కడ బంధించింది చాలక మళ్ళీ యింటికి రమ్మంటావా?"

"ఏం చేయనమ్మా! ముల్లును ముల్లుతోనే తీయాలని- వజ్రాన్ని వజ్రంతోనే కోయాలని అంటారు ఆ సందీప్ మోసం చేసి పెద్దమ్మాయిని యిక్కడకు తీసుకువచ్చాడు. అమ్మా విలూ!! ఆ సందీప్ ఎవరో తెలుసా"

"ఆ తెలుసు!! నేనే చెప్పాను అతను ఎవరయిందీ అందుకే మంచి నీళ్ల కోసం వెళ్ళిన దీప్‌ను వదలివేసి సరివితోట నుండి పారిపోయి వచ్చాం!

కాని దీప్ ఎంత హాండ్సమ్‌గా వుంటాడో సిల్వెస్టర్ స్టాలోన్‌లా వుంటాడు!!"

రాణి మాటలకు అనపకాయంత కింగ్‌కాంగ్ ముఖం గుమ్మడికాయంత అయింది.

"పెద్దమ్మలూ- చిన్నమ్మలూ- మీ రిద్దరూ యిక్కడే వుండండి! యిప్పుడే వస్తాం!!" అంటూ బయటకు నడిచాడు కింగ్‌కాంగ్.

గుడి బయటకొచ్చాక విజయరాఘవన్‌తో "అమ్మాయి లిద్దరూ కనపడ్డ చోటుకు దగ్గర్లోనే సందీప్ దొరకవచ్చు!!" అన్నాడు కింగ్‌కాంగ్.

"ఆకారం పెద్దదైనప్పుడు మెదడు చిన్నదిగా వుంటుందంటారు!! కాని నీ విషయంలో అది నిజంకాదు" అన్నాడు విజయరాఘవన్.

"పొగడ్తలకు వుబ్బిపోతే పనిదండగవుతుంది ముందు ఆ సందీప్‌గాడ్ని పట్టుకుని హతమార్చి ఆ తర్వాత సరదాగా మాట్లాడుకుందాం యామంటావు!!"

"అలాగే పద! అగ్నికి వాయువు తోడైనట్టు మాకు తోడుగా నీవొచ్చావు!!! ఇక అడ్డేముంది! పద!" కింగ్‌కాంగ్, విజయరాఘవన్ అతని అనుచరులు సరివి తోట వైపుగా చకచక నడుచుకుంటూ వెళ్ళారు.

గుడి బయటకు రాబోయింది రాణి! వాకిట్లో వున్న బురఖా మనిషి వాకిలికడ్డంగా నిలబడి "బయటకు వెళ్ళగూడదు!" అన్నాడు.


"నా యిష్టం!! నువ్వెవరివి నన్నాపడానికి అయినా కింగ్‌కాంగ్, ఈ బురఖా మనుష్యులు సిల్వెస్టర్ స్టాలోన్‌ను మర్డర్ చేయటానికి వెళుతుంటే చూస్తూ ఊరుకుంటానా.

పరిగెత్తుకుని వాళ్ళకంటే ముందు వెళ్ళి దీప్‌కు యీ విషయం చెప్పానంటే వీళ్ళందర్నీ సఫా చేస్తాడు. ఇంతకు ముందు, నాగరాజు, కోటి, టైగర్ దీప్ చేతిలో చచ్చారు!! తెలుసా!" కోపంగా అంది రాణి.

బుస్‌మన్న శబ్దం కొద్ది క్షణాలు వినవచ్చింది!! అంతలోనే స్పృహతప్పిన రాణి దబీమని నేలకూలింది! ఎనస్థటిక్ స్ప్రే బాటిల్ మూతవేసి జేబులో వుంచుకున్నాడు బురఖా వేసుకున్న విజయరాఘవన్ అనుచరుడు.

* * * * * * * * *

కింగ్‌కాంగ్ విలూ రాణి కనపడిన స్థలానికి తీసుకువెళ్ళాడు విజయరాఘవన్.



రచయిత



జవాబులు

టి. వి. హరిభానుప్రసాద్, తెనాలి

ప్ర : మీ సీరియల్స్ సమాజానికి ఎంత వరకు వుపయోగపడతాయి.?

జ : నా మొదటి నవల జలకన్య 'మతం కంటే మానవత్వం మిన్న అని చెబుతుంది. 'చిరు సిగ్గే సింగారం' పల్లెలకు తిరిగి వెళ్ళమంటుంది. 'దేశమును ప్రేమించుమన్నా' దేశభక్తిని గుర్తు చేస్తుంది. వృత్తికి అంకితమైన డాక్టరు హీరో 'సుశ్రుత నర్సింగ్ హోం'లో. కులమత భాషా ప్రాంత విభేదాల చెరుపు 'అమృత కలశం' తెలుపుతుంది. ఇలా రాసుకుంటూ వెడితే చోటు చాలదు! అయినా నా రచనల స్వభావం గూర్చి మీ వంటి పాఠకులే రాయాలి.

వి. సురేష్‌కుమార్, హైద్రాబాద్

ప్ర : ప్రేమసాగర మథనం ఈ వారం మరో కొత్త మలుపుతో ఆనందంగా ఆసక్తికరంగా ఆహ్లాదంగా సాగుతున్నది. సమాజంలోని దోపిడిదార్లను రౌడీలను కొన్ని పాత్రల ద్వారా చక్కగా చూపుతున్నారు.

మనిషి కోపాన్ని జయించలేకపోతున్నాడెందుకు?

జ : రాగద్వేషాల కతీతంగా వుండగలవారు బహు కొద్ది మంది మాత్రమే!

వై. భాస్కరరావు, గవరపాలెం, అనకాపల్లి

ప్ర : క్షుద్ర సాహిత్యం వల్ల సమాజానికి వుపయోగం వుందా?

జ : క్షుద్ర సాహిత్యం అన్న మాట ఏ అర్థంలో వాడారు? – సాహిత్యంలో క్షుద్రమైనదనా లేక క్షుద్రులు చదివేదనా?

మహమ్మద్ రఫీ, కాశీబుగ్గ

ప్ర : రచయితకు కావలసిన అర్హత ఏమిటి?

జ : పాఠకులచే చదివింపగల శక్తి గల రచనలు చేయటం!

ఉత్తమ ప్రశ్న

హెచ్. ఆర్. వి. రాజకుమార్, బళ్ళారి

ప్ర : రచయితలు పూర్తిగా ఆదర్శభావాలు గల రచనలు చేస్తే సమాజం మారుతుందా?

జ : నీతి బోధక రచనలను చదివే పాఠకులు తక్కువ. కథను నడిపిస్తూ అంతర్గత సందేశం అందజేసే రచనలు ఎక్కువ ప్రయోజనకరం అని నా ఉద్దేశం.

ఎ. సుబ్బారావు, కొత్తపేట

ప్ర : ప్రేమసాగర మథనం ఉత్సుకతను కల్గిస్తూ ఆసక్తి రేకెత్తిస్తూ చాలా బాగుంది. విజయరాఘవన్ అడగగానే అయ్యర్ టాక్సీ నంబరు ఎం. ఎస్. ఎక్స్ 1111 అని ఎలా చెప్పాడు?

జ : నంబరు 1111 రెండు రోజుల పాటు గుర్తుంచుకోటం అసాధ్యం కాదు (ఆ నంబరు త్వరగా మర్చిపోలేరు కూడా) షాపు స్టేషన్ దగ్గర గనుక కొంత మంది డ్రైవర్లు అయ్యరుకు గుర్తుండే అవకాశం వుంది.

జి. రవీంద్రకుమార్, చార్వాకానిపల్లె (చిత్తూరు)

ప్ర : హాస్యరస ప్రధానమైన నవల రాయండి.

జ : ప్రయత్నిస్తాను.

కొండముది శ్యామ, గుత్తెనదీవి

ప్ర : మీ తరువాయి రచనలో ఉదాత్తమైన లేడీ డాక్టరును చూడాలని వుంది. దయచేసి మా మనవి మన్నించండి.

జ : లేడీ డాక్టరు నవల వేరెవరో రాస్తున్నారు.

ఎగినాటి రవీందర్, అమ్మాపాలెం

ప్ర : మీ రచనలు ఎంత వరకు సమాజానికి ఉపయోగపడుతున్నాయి? జ : ఈ ప్రశ్నకు యిది వరలో సమాధానం చెప్పాను.

హెచ్. ఆర్. వి. రాజ్‌కుమార్, బళ్ళారి

ప్ర : నాటి రచయితలకీ నేటి రచయితలకీ తేడా ఏమిటి?

జ : సమాజంలో మార్పులు వస్తున్నట్లే రచనలలోనూ మార్పు లు వస్తున్నాయి. సాహిత్య చరిత్ర పరిశీలిస్తే (తెలుగు సాహిత్యంలో) 14, 15 శతాబ్దాలు స్వర్ణయుగం 17, 18 శతాబ్దాలు క్షీణయుగం అని అనిపిస్తుంది. అందుకు దేశ కాల, సామాజిక పరిస్థితులు కారణం అయి వుండవచ్చు.

పోతే సమాజ గమనాన్ని నిర్దేశించగల రచయితలు అన్ని కాలాలలోను వున్నారు.

ప్రస్తుతం నవలలో స్పీడు, టెంపో సస్పెన్స్, మెలోడ్రామా, క్రైం ఎక్కువగా వుంటున్నాయి. ఒక సమస్యను తీసుకుని కూలంకషంగా చర్చించే పద్ధతి అమలులోకి వస్తున్నది. □

"ఇదిగో!! ఇక్కడ వాళ్ళు కనబడింది!!" అన్నాడు విజయరాఘవన్.

"సందీప్ యీ కనపడే సరుగుడు తోటలోనే ఎక్కడో దాక్కుని వుంటాడు" అన్నాడు కింగ్‌కాంగ్.

"వంటింట్లో చిక్కిన కుందేలెక్కడకు వెళుతుంది!" అంటూ నవ్వాడు విజయరాఘవన్.

"తమ్ముడూ! శత్రువు నెప్పుడూ తక్కువ అంచనా వేసుకోగూడదు! సందీప్ చేతిలో యిప్పటికి ముగ్గురు పేరు మోసిన రౌడీలు మట్టి గరిచాడు! గుర్తుంచుకో." కింగ్‌కాంగ్ మాటలకు వులికిపడ్డాడు విజయరాఘవన్.

ఒక మూల నుండి సిస్టమాటిక్‌గా సరివి తోటను వెదకసాగారు వాళ్ళు!! 'వెదికిన ప్రదేశం మళ్ళా వెతకకుండాను, వెదికిన ప్రదేశంలోకి వెదకని ప్రదేశం నుండి ఎవరయినా వస్తున్నారేమోనని గమనిస్తూ ముందుకు సాగిపోయారు వాళ్ళు!!

* * * * * * *

సందీప్‌కు మెలకువ వచ్చిన దగ్గర్నుండి తల వెనక భాగంలో విపరీతమైన నొప్పి పుట్టసాగింది!! యమ కింకరుల లాంటి డివైన్ గ్రూపు సభ్యులను చూడగానే అతని మనసులో ఒక ఆలోచన కల్గింది!

రావు పంపిన రౌడీలకు దొరకి ఉంటుం దనుకున్నాడు తను. రాణి వాళ్ళకు దొరకక పోతే. రాఘవ అందుకే సాంబశివ వచ్చి "రాణిని ఎక్కడదాచావో చెప్పు" అని అరువగానే చప్పున "చెబుతా కాని ముందు కట్లు విప్పండి!" అన్నాడు.

"క్షణం సందేహించి వినాయక్‌కు సైగ చేసాడు సాంబశివ.

దీప్ కాళ్ళకు చేతులకు కట్టిన కట్లు విప్ప దీశాడు వినాయక్. షణ్ముఖం చేతిలో పాయిజన్ డార్ట్ గన్ దీప్ వైపుగా గురిచేసి నుల్చున్నాడు. అతను పారిపోవటానికి వీలులేకుండా.

"రాణి ఎక్కడుందో చెబుతాను!! కాని అందుకు బదులుగా మీరు నాకో ప్రామిస్ యివ్వాలి"

"ఏమిటది?"

"విలాసిన్నిక్షేమంగా నాకప్పజెప్పాలి."

క్షణం ఆలోచించాడు సాంశివ. "ముందు రాణి దొరికితే ఆ తర్వాత సందీప్ కిచ్చిన మాట సంగతి ఆలోచించుకోవచ్చు! నేనేమీ సత్యసంధుడను కాదుగా!" అని మనసులో అనుకుని "సరే!! రాణి ఎక్కడుందో చెప్పు!!" అన్నాడు అతను దీప్‌తో.

"రాణి తండ్రి రాఘవరావు పంపిన రౌడీలు ఆమెను విలాసను పట్టుకెళ్ళారు!!" అన్నాడు దీప్.

సాలోచనగా "ఒక్కటి మాత్రం నిజం ఆ అమ్మాయి మహాబలిపురం వదలి వెళ్ళలేదు!! రోడ్ల మీద మా మనుష్యులు నిఘావున్నారు" అన్నాడు సాంబశివ.

"అయితే విలాసిని రాణి మహాబలిపురంలోనే ఎక్కడో వున్నారు" అన్నాడు దీప్ సంతోషంగా.


(ఇంకా ఉంది)

మహిళా పాఠకుల శీర్షిక!

ఈకాలం పెళ్లిళ్లు

బాల్య వివాహాల వల్ల, చిన్నపిల్లగా వున్నప్పటి నుంచి వధువు బాధ్యత అత్తింటి వారు భరించవలసి రావటం. ఇంకా మన సమాజ సాంప్రదాయం ప్రకారం తల్లితండ్రులు తమ కుమార్తెను యోగ్యుడైన వరుని చేతిలో పెట్టాలనే భావిస్తారు. తమ బిడ్డకు పెండ్లి సమయమునందు ఆభరణాలు మొదలగునవి ఇచ్చి ముద్దు ముచ్చటలు తీర్చుచుందురు. కాల క్రమేణా ఈ బహుమానములే వరకట్నంగా రూపొందాయి. నేడు ఈ వరశుల్కం లేనిదే కన్యకు వివాహమగుట అసంభవమైంది.

పవిత్రమైన వివాహ బంధమునందు ధనము ప్రముఖ స్థానమాక్రమించు కొన్నది. విద్య లేని కన్యకు విద్యావతియైన కన్యకు వరశుల్క విషయంలో అంతరం కానరాదు. అంద చందములకు, గుణశీలములకు, యోగ్యతలకు విలువ లేకుండా నున్నది. నేటి ప్రపంచములో ప్రతి దేశములోను స్త్రీ అనేక సమస్యల నెదుర్కొను చున్నది. వారి స్థితిగతులను మెరుగు చేసి జాతికి జీవము పోయుటకు రాజా రామమోహన్‌రాయ్, కందుకూరి వీరేశలింగం పంతులు, మహాత్మాగాంధీ వంటి మహనీయులు తమ జీవితములను అంకితము చేసిరి. స్త్రీ జీవితము బాగు పడుటకు మొట్ట మొదట విద్య అవసరము. ఇందుకై ఎందరో శ్రమించి స్త్రీ విద్యను విస్తరింప చేసిరి. నేడు గృహ విజ్ఞాన శాస్త్రము నుంచి సాంకేతిక విద్య వరకు స్త్రీలు వారి వారి అభిరుచులను బట్టి చదువుకొనే అవకాశములున్నాయి. స్త్రీలు ఉద్యోగము చేసి కుటుంబ పోషణ చేయుచున్నది. బాల్య వివాహములు రూపుమాసినవి.



యువకులు ధన కాంక్ష వదలాలి!

వితంతువులకు పునర్వివాహములు విరివిగా జరుగుచున్నవి. కాని స్త్రీ తన్ను వివాహమాడు వరునకు పెద్ద మొత్తమును కట్నముగా సమర్పించుకొనవలసి వచ్చుచున్నది. ఇది నేడొక శాపముగా నున్నది. సృష్టికి కారణ భూతులైన స్త్రీ పురుషులలో పురుషులు అధికులనీ స్త్రీలు అల్పులని భావించి వరశుల్కం సమర్పించుకోవడం అసంగతమైన విషయం.

వరుని విద్యను, సంపాదనను, ఆస్థిని బట్టి వధువు సమర్పించుకోవలసి వచ్చే వరకట్నం, ఏ స్థాయిలో ఉండవలెనో నిర్ణయింపబడుచున్నది. తల్లి తండ్రులు తమ కుమారులను సంతలో అమ్మినట్లు, వేలం పాటకు నిలబెట్టి నట్లు బేరమాడడం జరుగుచున్నది.

ఆడపిల్లల తల్లితండ్రులు వరకట్నం ఇవ్వలేని కారణంగా తమ పిల్లలకు వివాహము చేయలేక పోవుచున్నారు. మగపిల్లల తల్లితండ్రులు తమ పిల్లల జీవితాలతో చెలగాట మాడుచున్నారు. తల్లితండ్రుల మాటటుంచి విద్యను, వ్యక్తిత్వాన్ని గడించిన కొందరు యువకులు కూడా కట్నకానుకలు ఆశించడం అమానుషం. తన జీవితంలో భాగస్వామి కాబోయే యువతి అర్హతను, ఆమె తనతో తీసుకొని వచ్చే సంపద మీదనే ఆధారపడి నిర్ణయించుకుంటున్నారు. వీరు ఈ విధంగా తమ వ్యక్తిత్వాన్ని, ఆత్మాభిమానాన్ని కోల్పోతున్నారు.

అడిగిన కట్నమంతయు పెండ్లి వేళ ఇవ్వలేదను సాకుతో ఆగిన పెండ్లిండ్లెన్నియో ఉన్నవి. ఇచ్చినది చాలలేదను నెపముతో భగ్నమైన దాంపత్యములను, అత్తమామల ఆడబిడ్డల, భర్తల ఈసడింపులకు తట్టుకొనలేక వారిచే నిరాదరింపబడి ఆత్మహత్యలకు పాల్పడిన యువతు



లెందరో గదా!

ఈ నాడు సంఘంలో స్త్రీ పాత్ర చాలా విలక్షణమైంది, విశాలమైనది. ఈ నాడు ఆమె పరిధి వంటింటికే పరిమితం కాదు. శారీరక బలంతో సాధించవలసిన పనులను మినహాయిస్తే మేధాశక్తితో చేయగల పనులకు ఆమె తనకు తానే సాటి అని అనిపించుకోగలుగుచున్నది. ఉదాహరణకు ఈ నాడు రాజకీయ, ఆర్థిక, సాంస్కృతిక, విద్యా, వైద్య, క్రీడా రంగాలలో ఒకటేమిటి అన్ని రంగాలలోను ప్రగతి సాధించిన, సాధించుచున్న స్త్రీలే నిదర్శనము. అందరికీ అందుబాటులో లేకపోయి నప్పటికీ స్త్రీ శారీరకముగా బలవంతురాలు కావడానికి అవకాశాలున్నాయి.

ఆర్థికమైన అవసరాలకో, వ్యక్తిగత స్వేచ్ఛ కొరకో ప్రతి స్త్రీ తన గృహ పరిధిని దాటవలసి వస్తున్నది. జననము నిచ్చు జననిగా, గృహ నిర్వహణను గావించు గృహిణిగా బిడ్డలను ప్రేమతో సాకి పెంచు ప్రేమమయిగా, త్యాగమూర్తిగా, ధర్మములలో భాగస్వామి యగు సహధర్మచారిణిగా విశిష్ట స్థానమును పొందియున్నది. ఇన్ని బాధ్యతలను నిర్వర్తించుటలో ఆమె ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొనవలసి వస్తున్నది. ఏ రంగంలోను పురుషుని కేమాత్రం తీసిపోని నేటి స్త్రీ ఈ వరకట్న రక్కసి చేతిలో బలి కావడం అత్యంత విషాదకరమైన విషయము.

జాగ్రత్తగా పరిశీలించినచో ఇందు అనేక సమస్యలు ఇమిడి యున్నవి. దీనిని సమూలంగా నిర్మూలింపవలెనన్న తల్లితండ్రులు తమ బిడ్డలను ఉన్నత, ఉత్తమ విద్యావంతులుగా, పౌరులుగా తీర్చిదిద్దాలి. పుత్రులతో పాటు పుత్రికలకు ఆస్తి యందు వాటా ఈయవలెను. యువతులు ఆర్జనా శక్తిని సంపాదింపవలయును. వరకట్న మీయమని, దానిని కోరిన వారిని వివాహ మాడమని నిలబడవలెను. వరకట్న దురాచారమునకు బలి యగు సాటి కన్యలను పెద్దలు, సంస్కర్తలు మహిళా సంఘములు ఆదుకొనవలెను. దీనికి ప్రభుత్వ సహాయ సహకారము లుండవలయును. ప్రభుత్వము ఎన్ని శాసనాలు చేసినప్పటికి అసలైన యువకులలో మార్పు రాకపోయి నట్లయితే ఫలితము శూన్యం. యువకులు ధన కాంక్ష వదలి, త్యాగమునకు ఆదర్శమునకు ప్రతీకలై నిలచిన నాడు ఈ దురాచారము తరగి పోగలదు.

—ఎ. పద్మ, తోటపల్లి, గూడూరు.

★ ★ ★

నేటి స్త్రీలు వివాహాలు ఉద్యోగాలు

"ఆడపిల్లగా పుట్టే బదులు అడవిలో మానుగా పుట్టడం మేలు" అన్న సామెత ఎందుకు, ఎలా వచ్చిందో గాని అది అక్షరాల నిజం అన్పించే రోజులివి. ఆడపిల్ల పుట్టింది అనగానే 'అమ్మో' అని గుండెల మీద చేతులు వేసుకుంటున్నారు తల్లిదండ్రులు. అమ్మాయిలను పెంచి పెద్ద జేసి, విద్యా

బుద్ధులు నేర్పించడం మొత్తం ఒక ఎత్తైతే, వివాహం చేసి అత్తవారింటికి పంపడం మరో ఎత్తు. మనదేశంలో వివాహానికి అనాది నుండే అత్యంత పవిత్రత, ప్రాముఖ్యతలు వున్నాయి. రెండు నిండు జీవితాలను మమతాను రాగాలతో ముడి వేసి, వారిని జీవితాంతం ఒక్కటిగా వుంచగల్గేదే పెండ్లి. ప్రతి వ్యక్తి జీవితంలో వివాహం అతిముఖ్యమైన, మరపురాని మధుర మైన ఘట్టం. కాని ప్రస్తుత సమాజంలో జరుగుతున్న వివాహాలు 'మూడు నాళ్ళ ముచ్చట'లుగా మారిపోతుండడం గమనించవచ్చు. అర్థంలేని అపోహలతో, ఒకరి నొకరు అవగాహన చేసుకోవడంలో లోపాలు, క్షణికోద్రేకాలు – కోపాలు మున్నగు కారణాల మూలంగా ఎందరో తమ జీవితాలను బుగ్గిపాలు చేసుకోవడం వింటూనే వుంటాము. కట్నమనే క్రూర రక్కసి కోరలలో చిక్కి ఎందరో అబలల జీవితాలు కన్నీటి కడలిలో మునిగి పోతుండడం మనకు తెలిసిందే!

తమ పిల్లలు సుఖంగా వుండాలని కోరుకోవడం తప్పుకాదు. తమ పిల్లల సుఖం కోరి తమకు శక్తి లేకున్నా సరే, అడిగినంత కట్నం ఇవ్వడానికి సిద్ధపడే తల్లిదండ్రులు కూడా వరకట్న దురాచారానికి కారణమౌతున్నారు. కాని కట్నం ఇవ్వకపోతే పెండ్లి కావడం కష్టం. ఎవరో ఆదర్శ పురుషుడు 'నేను కట్నం తీసుకోను' అని తెర వెడలేసరికి ప్రొద్దు గుంకుతుందేమో, అని తల్లిదండ్రులు బాధ! అదృష్టవశాత్తు అలాంటి యువకుడెవరన్నా ముందుకొచ్చినా అతనిలోని మంచితనాన్ని మెచ్చుకోవడం అలా వుంచి, లేని లోపాలను ఎత్తి చూపే సమాజంలో వున్నాం మనం. అవివాహిత స్త్రీ స్వేచ్ఛగా తిరిగితే చూసి ఓర్చుకోలేక, ఆమె మహాపాపి అన్నట్లుగా భూతద్దంలో ఆమెలో లేని దోషాలు చూడడానికి ఉత్సాహం చూపించే సంస్కారవంతమైన సభ్య సమాజం మనది. అలాంటి పరిస్థితులలో ఎలాగైనా సరే, తమ కుమార్తె వివాహం చేయాలని తల్లిదండ్రులు ఆరాట పడడంలో తప్పు లేదు. ఈ ఆరాటాల ఫలితంగానే మార్కెట్లో వరుల రేట్లు, వారి గొంతెమ్మ కోరికల జాబితాలు పెరిగిపోతున్నాయి. ఎలాగోలా పెండ్లి అయిందనిపించి అత్తగారింటికి పంపిన అమ్మాయికి అక్కడి అరళ్ళు, సాధింపులూ మామూలే. అత్తగార్లు, ఆడ పడుచులు (కోడళ్ళు కూడా) ఒకరినొకరు అర్థం చేసుకొని మసలుకొనే సహృదయతనూ, సామరస్య ధోరణిని పెంచుకోవడానికి ప్రయత్నిస్తే ఆ సంసారం ఆనంద సాగరమే మరి!

ఉద్యోగం చేసే ఆడవాళ్ళు కాలక్షేపానికి ఆఫీసులకు వెళతారని రోజు కో రకం చీరకట్టి, వగలు పోతూ టెక్కు పడుతుంటారని అపోహ పడే వాళ్ళు మనకు తారసపడుతుంటారు. ధరలు ఆకాశాన్నంటుతున్న ఈ రోజుల్లో ఉద్యోగం చేయడం తప్పనిసరనీ, పది మందిలోకి వెళ్ళేటప్పుడు శుభ్రంగా ఉండక తప్పదనీ, అందరితో తీరికగా మాట్లాడి తమకు టెక్కు లేదని నిరూపించుకునే సమయమూ, ఓపిక వాళ్ళకుందని ఎంత మంది అర్థం చేసుకోగల్గుతున్నారు! ఇంత కష్టపడి ఇంట – బయటా డబల్ డ్యూటీలు చేసినా భర్త అనుమతి లేకుండా పైసా కూడా తీసుకోలేని ఆర్థిక స్వాతంత్ర్యం వున్న మహిళలు చాలా మందే వున్నారు. బాల్యంలో తండ్రి, యౌవనంలో భర్త, వృద్ధాప్యంలో కొడుకుల చాటున బ్రతకమని నాటి స్త్రీని శాసించారు. కాని పెద్ద చదువులు చదివి అన్నిరంగాలలో పురుషునితో దీటుగా వుంటున్న నేటి మహిళకు కూడా అదే పరిస్థితి ఎదురవడం విచారకరమే మరి!

పెండ్లి అనేది వ్యక్తి జీవితంలో ఒక భాగమే కాని, జీవితమే వివాహం కాకూడదు. ప్రతివ్యక్తి తాము కోరుకున్న గుణ శీలాదులున్న వ్యక్తి తారసపడే దాక వివాహాన్ని వాయిదా వేసుకోగల్గాలి. తమ జీవిత భాగస్వామిని ఎన్నుకోవడంలో తొందరపాటుకు చోటిచ్చి, తరువాత బాధ పడడం తెలివి




తక్కువ. కనుక ముందుగా ఆలోచించి, ఒకరినొకరు అవగాహన చేసుకున్న తరువాతే పెండ్లికి సిద్ధపడడం మంచిది. వేదిక లెక్కి వరకట్నం దురాచారమనీ, కులాంతర, మతాంతర వివాహాలు తప్పుకాదని శుష్క ప్రసంగాలు చేయడం మాని చేతలలో చూపాలి. కేవలం కట్నం, లాంఛనాలు మాత్రమే ఆశించే అత్తమామలు, ఆడపడుచులు గొంతెమ్మ కోరికల పెండ్లి కొడుకుల ఆలోచనలలో మార్పు రావాలి. ఎదుటి వారి స్థితిలో మనముంటే ఎలా ప్రవర్తిస్తామో అని ఎవరికి వారు ఆత్మ పరిశీలన చేసుకోవాలి. ముఖ్యంగా, ముందుగా స్త్రీలలోనే ఈ మార్పు రావాలి. క్రమేణా అది సమాజాన్ని కూడా ప్రభావితం చేయగలదు. అప్పుడు మళ్ళీ మన 'వివాహాలు' అత్యంత పవిత్రతకు నిలయాలుగా, జీవితాంతం మరపురాని మధుర సన్నివేశాలై అలరారుతాయి.

ఇలపావులూరి శారదా
ప్రియదర్శిని, ఇలపావులూరు
(ప్రకాశం) □

కూపన్
ఆంధ్ర సచిత్ర వారపత్రిక
ఈ కాలం పెళ్ళిళ్ళు

పంపిన వారి పేరు ....
పూర్తి చిరునామా ....
....
....
పిన్ కోడ్: ....



ఎర

ఎమ్. సోమశేఖరాచార్యులు

"ఏంవోయ్ రామం, ఎన్నాళ్ళు ఇలా ఏ పనీ లేకుండా తిరుగుతావు? నువ్వు డిగ్రీ పూర్తి చేసావుకదా! ట్యూషన్స్ చెప్పుకోరాదూ?" అన్నారు పరంధామయ్య మేష్టారు ఓసారి మార్కెట్‌లో నాకు కనబడి.

"మేష్టారూ, నాకు కూడా ట్యూషన్ చెప్పాలనే వుంది. కానీ నా దగ్గరకు ఎవ్వరూ రావటంలేదు. ఏం చేయమంటారు?"

"ఎక్కడైనా పిల్లలు నీ దగ్గరకు వస్తారటయ్యా? నువ్వే వాళ్ళిళ్ళకు వెళ్ళి చెబుతుండాలి."

"ఎవరింటికి వెళ్ళి చెప్పమంటారండీ? ముందు పిల్లలు కుదరాలిగా" అసహనంగా అన్నాను.

"మా వీధిలో ఎలిమెంటరీ స్కూల్ పిల్లలు చాలా మంది వున్నారు. రేపు మా యింటికి రా. నీకు పిల్లలను అప్పచెబుతాను" అని వెళ్ళిపోయారు మేష్టారు.

మర్నాడు సాయంత్రం నేను మేష్టారింటికి వెళ్ళాను. నేను వెళ్ళేసరికి మేష్టారు కొంతమంది పిల్లలను అరుగుమీద కూర్చోబెట్టి ట్యూషన్ చెబుతున్నారు.

మేష్టారు నన్ను చూసి "రామం, రా కూర్చో" తన ప్రక్కనున్న మరో కుర్చీ చూపించారు.

నేను మరేమీ మాట్లాడకుండా కుర్చీలో కూర్చున్నాను.

మేష్టారు పిల్లలతో "ఈరోజు నుండి ఈ రామం మేష్టారే మీకు ప్రైవేట్ చెబుతారు" అని నావైపు తిరిగి "ఇక ఈ పిల్లలకు ప్రైవేట్ చెప్పే బాధ్యత నీదే" అంటూ లేచి లోనికి వెళ్ళిపోయారు.

నేను గంటసేపు పిల్లలకు ప్రైవేట్ చెప్పి పంపించేసాను.

మేష్టారు నా దగ్గరకొచ్చి "నేను నీ కిచ్చిన మాట నిలబెట్టుకున్నాను" అన్నారు.

"మేష్టారూ, ఇన్నాళ్ళుగా మీరు ఈ పిల్లలకు చెబుతున్నారు. నేను వీళ్ళకు ట్యూషన్స్ చెబితే మీ రాబడి తగ్గిపోతుందికదా?" సందేహాన్ని వెలిబుచ్చాను.

మేష్టారు నవ్వి "నా కొచ్చే జీతం నా ఇంటి అవసరాలకు సరిపోతుంది. నిజం చెప్పాలంటే నాకు ప్రైవేట్లు చెప్పాల్సిన అవసరం లేదు. ఈ పిల్లల తల్లిదండ్రులు తమ పిల్లలకు ప్రైవేట్ చెప్పమని పోరు పెట్టేయడంతో ఇన్నాళ్ళూ చెప్పక తప్పలేదు. నువ్వు బాగా చెప్పిననాడు ఈ పిల్లలు మరో మేష్టరు దగ్గరకు వెళ్ళరు. అంతా నీ చేతుల్లోనే వుంది" అన్నారు.

నాకు టీచింగ్ కెపాసిటీ వుండటంవల్ల స్టూడెంట్స్‌ని ఎట్రాక్ట్ చేసుకోగలిగాను. మరికొంతమంది విద్యార్థులు చేరారు. నెలకు మూడు వందల రూపాయిలు సంపాదిస్తున్నానంటే అది అంతా మేష్టారి చేతి చలవేనని ఘంటాపథంగా చెప్తాను.

నేను ప్రైవేట్లు చెబుతున్నట్లుగా ప్రకాశానికి తెలిసింది. అతను ఓరోజు మార్కెట్‌లో కనబడి "రామం, నువ్వు ప్రైవేట్లు చెబుతున్నావటకదా? మా అబ్బాయి ఇంగ్లీషులోనూ, లెక్కల్లోనూ వెరీ పూర్. వాడికి కాస్త ప్రైవేట్ చెబుదూ, ఫీజు విషయమంటావా అందరూ ఎంతిస్తున్నారో నేను కూడా అంతే ఇస్తాను" అన్నాడు.

"అబ్బే! ఫీజు విషయానికేముంది లెండి. రేపట్నుంచి వస్తాను."

నా మాటలకు ప్రకాశం ఎంతగానో సంతోషించి "మా ఇల్లు నీకు తెలియదుగా, అందుకే నువ్వు రేపు సాయంత్రం ఆఫీసుకివస్తే నిన్ను మా ఇంటికి తీసుకు వెళ్తాను" అన్నాడు.

"సర్లెండి, రేపు సాయంత్రం మీ ఆఫీసుకి వస్తాను."

"రావటం మర్చిపోకుసుమా" అని వెళ్ళిపోయాడు.

మర్నాడు సాయంత్రం తాలూకా ఆఫీసుకి బయలుదేరాను ఇక్కడ మీకు ప్రకాశం గురించి చెప్పాల్సివుంది. నా ఫ్రెండ్ తాలూకా ఆఫీసులో క్లర్క్‌గా పని చేసేవాడు. ప్రకాశం కూడా ఆ ఆఫీసులోనే పని చేస్తున్నాడు. మా వాడి సీటు ప్రక్కనే ప్రకాశం సీటు! నేనొకసారి నా ఫ్రెండ్ దగ్గరకు వెళ్తే వాడు నాకు ప్రకాశాన్ని పరిచయం చేసాడు. అప్పట్నుంచి నేను ఎక్కడైనా కనబడితే పలుకరిస్తుంటాడు. నా ఫ్రెండ్‌కి శ్రీకాకుళం ట్రాన్స్‌ఫర్ కావటంతో నాకు తాలూకా ఆఫీసుకి వెళ్ళే పని లేకపోయింది. మళ్ళీ ఇప్పుడే తాలూకా ఆఫీసుకి వెళ్ళటం.

నేను వెళ్ళేసరికి ప్రకాశం ఏవో ఫైల్స్ చూస్తున్నాడు.

నన్ను చూసి "వచ్చేవా? అలా కూర్చో" ఎదురుగా వున్న కుర్చీ చూపించి ఫైల్ పూర్తి చేసి మూసేసి "పద వెళ్దాం" అంటూ బయటకు నడిచాడు.

నేను ప్రకాశంని అనుసరించాను.

ప్రకాశం ఇంటికి చేరేసరికి ఏడయ్యింది.

ప్రకాశం వాళ్ళబ్బాయిని నాకు పరిచయం చేసాడు. రేపట్నుంచి వస్తాను అని చెప్పి వచ్చేశాను.

ప్రకాశం చెప్పినట్లుగానే రమేష్ పదవతరగతి లోనికి వచ్చినాసరే ఇంగ్లీషులోనూ, లెక్కల్లోనూ వెరీ పూర్. తెలిసినవాళ్ళు కానీయండి, తెలియనివాళ్ళు

కానీయండి ఎవరినైనా ముందుగా ఎడ్వాన్స్ అడగటం నాకు అలవాటు.

ప్రకాశాన్ని కూడా ఎడ్వాన్స్ అడిగాను. ప్రకాశం రేపిస్తాను ఎల్లుండిస్తాను అంటూ దాటవేస్తుంతటంతో ఓరోజు గట్టిగా అడిగేసరికి ఎడ్వాన్స్ డబ్బు ఇచ్చాడు.

రమేష్‌కి ప్రైవేట్ చెబుతుండి రెండు నెలలైంది.

ఓరోజున ప్రకాశం "రామం, మా ఆఫీసులో అటెండర్ పోస్టు ఖాళీగా వుంది. నా పలుకుబడితో ఆ పోస్టు నీకు వచ్చేట్టు చేస్తాను. కాని నీకు ఆ పోస్టు చేయటానికి ఇష్టముందా? అదీగాక నువ్వు డిగ్రీ పూర్తి చేసావుకదా?" అన్నాడు.

"నేను గ్రాడ్యుయేట్‌నని మీరు సందేహిస్తున్నట్టుంది. అటెండర్‌గా పని చేయడానికి నాకేమీ అభ్యంతరం లేదు."

"అటెండర్ పోస్టు నీకు రావాలంటే కనీసం మూడు వేలన్నా ఖర్చవుతుంది. కానీ నేను ఒక్క పైసా కూడా నీ దగ్గరనుండి తీసుకోను. ఆ పోస్టు నీకు రావటానికి నా శాయశక్తులా ప్రయత్నిస్తాను" అన్నాడు.

ప్రకాశం మాటలకు నేనెంతగానో సంతోషించాను.

అప్పట్నుంచి ట్యూషన్ ఫీజు ఇచ్చినా వద్దని వారించి రమేష్‌కి ఫ్రీగా చెప్పుండేవాడ్ని. ఎప్పుడు నా ఉద్యోగం గురించి అడిగినా ప్రకాశం 'ట్రై చేస్తున్నానుకదా' అనేవాడు.



ఇటీవల ఢిల్లీ విజ్ఞాన భవన్‌లో ఆంధ్రకేసరి టి. ప్రకాశం అభివృద్ధి అధ్యయన సంస్థ (హైదరాబాద్) ఆధ్వర్యంలో ఏర్పాటైన టంగుటూరి ప్రకాశం గారి 116 వ జన్మదినోత్సవాన్ని ప్రారంభిస్తున్న ప్రధానమంత్రి శ్రీ రాజీవ్‌గాంధీ

చివరిగా ఓసారి రామం "నేను ఎంతగానో ప్రయత్నించాను. కానీ లాభం లేకపోయింది. అటెండర్ పోస్టు నీ కిప్పించలేకపోయాను" చావు కబురు చల్లగా చెప్పాడు.

"నా రాత అలా వుంది. మీ ప్రయత్నాలు మీరు చేసారుకదా" అన్నానే కానీ నా మనసు బాగోక రమేష్‌కి ప్రైవేట్ చెప్పకుండా తిరిగొచ్చేశాను.

ఆ విషయం అంతటితో మర్చిపోయి ఎప్పటిలా రమేష్‌కి ప్రైవేట్ చెబుతూనే వున్నాను.

పూర్ అనుకున్న రమేష్ టెన్త్ క్లాస్ ఫస్ట్ క్లాస్‌లో ప్యాసయ్యాడు.

అభినందించటానికి వాళ్ళింటికి వెళ్ళిన నాకు లోపలి మాటలు వినిపించడంతో గుమ్మం బయటే ఆగి ఆ మాటలు ఆలకించాను.

ప్రకాశం "రమేష్! ఆ రామంగాడికి ఉద్యోగం అనే ఎర చూపించి ఫ్రీగా నీకు ట్యూషన్ చెప్పించాను. దేనికైనా తెలివుండాలిరా, మొత్తానికి నువ్వు టెన్త్ ఫస్ట్ క్లాస్‌లో ప్యాసయ్యావు. అంతేచాలు" అంటున్నాడు.

ఓ నిరుద్యోగికి ఉద్యోగం ఆశ చూపించి పనులు చేసుకునే ప్రకాశంలాంటి నికృష్టులు కూడా వుంటారని నాకు అప్పుడే తెలిసింది.

పరంధామయ్యగారివంటి మంచి వ్యక్తులు నూటికి ఒక్కరుంటే, ప్రకాశంవంటి వ్యక్తులే ప్రస్తుత సమాజంలో అధిక సంఖ్యలో వున్నారు అనుకుని రివ్వున వెనుదిరిగాను. □

శుభోదయాన లేచి, అద్దంలో చూసుకుని, తల దువ్వుకుని, టెలిఫోన్ ఎత్తి, ఒక శతఘ్ని కావాలని కోరలేరు. ఆ శతఘ్నులను సరఫరా చేసే వ్యక్తి మీ కుటుంబ మిత్రుడైనందు వల్లనో, మీ బావమరది ఆయన వ్యాపార భాగస్వామిఅయి, ఆయనకు ఆయుధాలు సరఫరా చేస్తున్నందు వల్లనో, ఆ దేశపు ప్రధానమంత్రిని చాలా సులభమైన ఇందిరాగాంధీ ప్రైజ్ ఇస్తామనే ఆశతో బుట్టలో పడేయగలిగినందువల్లనో మీరిట్లా చేయడం సాధ్యం కాదు. ఏమి చెప్పినా, భారతదేశం ముగాబే గారి జింబాబ్వే లాగా బనానా రిపబ్లిక్ కాదు. మీరు చివరికి ఒక సూది కొనదలచుకున్నా పద్ధతి ప్రకారం పోవలసిందే. ఒక బోఫోర్స్ శతఘ్ని అంటే సూదికంటే చాలా ఎక్కువ. సరే, అని అనడం కంటే ముందు మీరు మీ కాగితాలన్నీ సిద్ధం చేసుకోవాలి.

ఈ పద్ధతి మొదలైన 1981 కి, ఒప్పందం కుదిరిన 1986కు మధ్య సైనికాధికారులు మొత్తంగా స్వీడిష్ శతఘ్నిని వ్యతిరేకించారు. స్టేట్స్‌మన్ పత్రిక వారి ఇన్‌సైట్ బృందం ప్రకారం నిజానికి 1986 ఫిబ్రవరి దాకా, అంటే ఒప్పందం కుదరడానికి ఒక నెల ముందు దాకా ఈ వ్యతిరేకత కొనసాగిందట. ఈ మధ్యకాలంలో అభిప్రాయాలు అటూ ఇటూ మారి ఉండవచ్చుగాని, బోఫోర్స్ శతఘ్ని ఆమోదాన్ని పొందలేదనేది మాత్రం వాస్తవం. జనరల్ వైద్య నుంచి అప్పుడు ఉప ప్రధాన సైనికాధికారిగా ఉన్న జనరల్ సుందర్‌జీ వరకూ దానితో సంబంధం ఉన్న ప్రతి ఒక్కరూ ఆ శతఘ్నిని తిరస్కరించారు. ఒకదాని తర్వాత ఒకటిగా ఎన్నో కమిటీలు నియామక

న్యూఢిల్లీ లేఖ

(4 వ పేజీ తరువాయి)

మయ్యాయి. అర్హత కలిగినటువంటి కంపెనీల జాబితాలు ఒకసారికీ మరొక సారికీ మారిపోయాయి. కాని ఒక్కసారి కూడా బోఫోర్స్ పేరు ఆ జాబితాలలో మొదటిదిగా లేదు. 1985 సెప్టెంబర్ 13న రక్షణ మంత్రిత్వ శాఖను నిర్వహిస్తున్న రాజీవ్‌గాంధీ అప్పటి ప్రధాన సైనికాధికారి జనరల్ వైద్యకు ఒక లేఖ వ్రాస్తూ, బ్రిటిష్ శతఘ్నికీ, జాబితాలో ఉన్న ఫ్రెంచి, స్వీడిష్ శతఘ్నులకు గల తారతమ్య విశ్లేషణను అందజేయమని కోరారు. మరుసటి రోజు, అంటే ఇరవై నాలుగు గంటల లోపే ఫ్రెంచి, స్వీడిష్ శతఘ్నులను ఎందువల్ల జాబితాలో ఉంచారో, బ్రిటిష్ శతఘ్నిని ఎందువల్ల తొలగించారో వివరిస్తూ జనరల్ వైద్య సమాధానం వ్రాశారు. ఈ లేఖలోనే బోఫోర్స్ శతఘ్ని కన్నా ఫ్రెంచి శతఘ్ని శ్రేష్ఠమైనదని జనరల్ వైద్య వ్రాశారు.

1985 సెప్టెంబర్ తర్వాత దాదాపు ఐదు నెలల పాటు చెప్పుకోదగిన మౌనం కొనసాగిందని స్టేట్స్‌మన్ బృందం చెపుతున్నది. ఫిబ్రవరి 1న జనరల్ సుందర్‌జీ ప్రధాన సైనికాధికారిగా నియమితులయ్యారు. పదహారు రోజుల తర్వాత, అంటే 1986 ఫిబ్రవరి 17న, ప్రయోగాల ద్వారానో, అంచనాల ద్వారానో కొత్త వాస్తవాలేవీ సమకూరకుండానే, ఉపప్రధాన సైనికాధికారి అయిన లెఫ్టినెంట్ జనరల్ సోమన్న రక్షణ శాఖ కార్యదర్శికి ఒక లేఖ వ్రాస్తూ, బోఫోర్స్ శతఘ్ని దాని 'కాల్పుల విస్ఫోటక శక్తి' వల్ల ఫ్రెంచి శతఘ్ని కన్నా ఉత్తమమైనదని అన్నారు. 1986 మార్చి 24న, అంటే సోమన్న ఉత్తరం అందిన తర్వాత ఐదు వారాలకు ఈ శతఘ్నులను కొనేందుకు దాదాపు 1700 కోట్ల రూపాయల ఒప్పందంపై బోఫోర్స్‌తో కలిసి భారత ప్రభుత్వం సంతకం చేసింది.

ఈ వ్యవహారంలో ఎన్నో ప్రశ్నలున్నాయి. వాటిలో ఏ ఒక్కటి కూడా ఢిల్లీలోని బిగ్‌బాస్‌కు గాని, మరెక్కడయినా ఉన్నటువంటి సంబంధిత చిన్న బాసులకు గాని సహించదగిన ప్రశ్నలు కావు. 1985 సెప్టెంబరకు, 1986 ఫిబ్రవరికి మధ్య ఏ కొత్త ప్రయోగాలు గాని జరిగినట్టు ఫైళ్ళలో దాఖలాలేని స్థితిలో, ఫ్రెంచి శతఘ్ని కన్నా బోఫోర్స్ శతఘ్ని మంచిదని ప్రధాన సైనికాధికారి పదవి స్వీకరించిన రెండు వారాల లోపే జనరల్ సుందర్‌జీ హఠాత్తుగా నిర్ణయం ఎందుకు తీసుకున్నారు? ఆసమయంలో బోఫోర్స్‌కు చెందినటువంటి వ్యక్తులు ఇక్కడికి వచ్చారా? వస్తే వారు ఎవరిని కలుసుకున్నారు? బోఫోర్స్ శతఘ్నిని ఆమోదించడానికి జనరల్ సుందర్‌జీపై వత్తిడి వచ్చిందా? అయితే, ఆయన ఏ వత్తిడికి లొంగిపోయారు? ఏదో ప్రతిఫలం అందుతున్నదని జనరల్ సుందర్‌జీ ఒక తక్కువ నాణ్యమైన శతఘ్నిని ఆమోదించారా? జనరల్ సుందర్‌జీ గౌరవనీయమైన వ్యక్తి. కాని ఈ ప్రత్యేక ఉదంతంలో, బిగ్‌బాస్ లాగనే ఆయన కూడా తన స్వచ్ఛతను రుజువు చేసుకోవలసి ఉన్నది. తన చరిత్రకు మచ్చ తెచ్చుకునే పనేదీ ఆయన చెయ్యలేదని మనను ఒప్పించవలసి ఉన్నది. □

పాఠకుల శీర్షిక

చిన్నారి బాలల దీన గాథలు

వాళ్ళు మన బిడ్డల్లాంటి వారు కారా?

నేటి బాలలే రేపటి పౌరులు. ఒక్కొక్క భావి పౌరుడు శుభకరమైన భావి భారత జాతికి విలువైన సొత్తు. ఏ జాతియైనా బాలలను పరమాత్మ రూపులుగా భావించి వారి మంచి భవిష్యత్తుకు చేయూతనీయవలయును.

కానీ నేటి మన దేశంలో పుట్టిన కోట్లాది పసికందులెందరో గొడ్డ కాపరులు. వ్యవసాయ కూలీలు, పాచీ పని చేసే వారు, బట్టలుతికే వారు, చెప్పులు కుట్టే వారు, మోటారు షెడ్డులలో పని చేసే వారు, హొటల్ క్లీనర్లు, బిచ్చమెత్తుకునే వారు,



ఫోటో : మాస్టర్ రమణ

ఆఖరికి దొంగతనానికలవాటు పడ్డ వారూ వున్నారు. చాలీ చాలని తిండి, అతి స్వల్పమైన కూలి, విశ్రాంతి లేని బ్రతుకు, దుర్భరమైన భవిష్యత్తు, నిరాశ, నిస్సత్తువ- కారణాలగుటచే పసి తనంలో నే తప్పుడు తనమునకు లొంగి జీవిత కాలమంతా భ్రష్టులై జాతి గౌరవ పతనానికి కారకులుగా తయారౌతున్నారు.

కారణం- పేదరికం, దారిద్ర్యం, నిరక్షరాస్యత, మూఢ నమ్మకాలు, జనాభా సమస్య.

అసలీ అట్టడుగునున్న జనంలో నిర్బంధ కుటుంబ నియంత్రణ అవసరం ఎంతైనా వున్నది. ఆ తర్వాత వివాహ వ్యవస్థలో మార్పు రావాలి. ప్రతి వివాహం చట్టబద్ధమై రిజిస్టరు కావాలి. ప్రతీ వైవాహిక జంట, ప్రభుత్వ పరిశీలనకు అనుకూలంగా వారి సంబంధిత రికార్డులలో నమోదు కావాలి. ఈ విధంగా జరిగితే వివాహానికి వయో పరిమితిని అందరూ పాటించ గలుగుతారు. ఇప్పటిలాగా వయో పరిమితిని పాటించకుండా (రిజిస్టరు) కాపురం మొదలెట్టిన వైవాహిక జంటలకు మైనారిటీ తీరక ముందే అరడజను మంది పిల్లలు పుట్టే ప్రమాదాన్ని అరికట్టవచ్చు.

బాల బాలికలకు నిర్బంధ విద్యనమలు పరచాలి. దీనిలో, అక్షరాభ్యాసం పూర్తయ్యాక చదవడం వ్రాయడం నేర్చుకున్న తర్వాత బాల్య దశలో నే వృత్తి విద్యలకు ప్రాముఖ్యత-నిచ్చి పిల్లలు, వారి కనువైన నచ్చిన వృత్తినభ్యసించి, తర్ఫీదు పొంది వారి భవిష్యత్తుకు వారే ఆధారం కల్పించు కునే అవకాశము ఇవ్వాలి.

ప్రచార సాధనాలైన రేడియో, టి.వి.లలో బాలల మనో వికాస సంక్షేమ కార్యక్రమాలను ప్రసరింపజేసి వారిలో చైతన్యం రేకెత్తించి, ఆత్మ స్థయిర్యానికి పునాదులు వెయ్యాలి.

హింసాద్వేషములు, కామములు, నేరములు నిండిన సినిమాల ప్రభావం



వారిపై పడకుండా అట్టి చలన చిత్రములను చూసే బాలబాలికలకు అనుమతి నివ్వకుండా చట్టము చేయాలి.

జన్మనిచ్చిన తల్లిదండ్రులకే కాదు, ప్రాథమిక పాఠశాలోపాధ్యాయులకు, పాలకులకు, యౌవన, కౌమార, వార్థక్య, వృద్ధాప్యములలోనున్న ప్రతీ పౌరునికీ బాలబాలికలు సత్ప్రవర్తనతో ఎదిగే విధంగా చూసే నైతిక బాధ్యత హృదయంలో నుండి పుట్టుకురావాలి.

నినాదాలు, నీతులు విని బాలలు మంచి పౌరులుగా ఎదగలేరు. మంచి పద్ధతులు, నీతి నియమాలు, క్రమశిక్షణ, ఆత్మీయత ఇవన్నీ పంచుకుని మనిషన్న ప్రతీ ఒక్కరూ మనగలిగితే, చెప్పే మాటలకు, చేస్తున్న పనులకూ పొంతనవుంటే, అటువంటి వాతావరణంలో మనపిల్లలు పెరిగితే వారి భవిష్యత్తంతా బంగారు బాటే. అప్పుడు యావద్భారత జాతి, ప్రపంచానికే జ్యోతిగా వెలుగొందు తుంది.

—హైమవతీ సుందర్‌బాబు,
హైదరాబాద్ □

కూపన్

ఆంధ్ర సచిత్ర వారపత్రిక

చిన్నారి బాలల దీన గాథలు

రచన పంపిన వారి పేరు : ....

పూర్తి చిరునామా : ....

పిన్ కోడ్ :

'రిలయన్స్ కప్' ప్రపంచ క్రికెట్ పోటీల కార్యక్రమం


"రిలయన్స్ కప్" ప్రపంచ క్రికెట్ పోటీలు సమీపిస్తున్న కొద్దీ క్రికెట్ అభిమానులలో ఆసక్తి పెరుగుతూ ఉంటే, నిర్వాహకులలో ఆతృత ఎక్కువగా కనిపిస్తూ ఉన్నది. ఇందుకు కారణం యింత భారీ ఎత్తున పోటీలు భారత దేశంలో 13 కేంద్రాలలో, పాకిస్తాన్‌లో 7 కేంద్రాలలో జరప బడటమే.

1975లో ప్రారంభము కాబడిన ప్రపంచ క్రికెట్ పోటీలు మూడుసార్లు (1975, '79, '83) కూడా ఇంగ్లాండులో జరిగినవి. "లిమిటెడ్ ఓవర్లు" ప్రుడెన్షియల్ కప్ పోటీలు ఇంతవరకు తెల్లవారు గెలుపొంద లేదు. రెండుసార్లు క్లైవు లాయిడ్ ఈ కప్‌ను సాధించగా ఒకసారి భారత్ కైవసం చేసుకొన్నది. గత పన్నెండు ఏళ్ళుగా యీ పోటీలలో పాల్గొన్న వారు ఏడుగురు యీ సారి పోటీలో ఆడుతున్నారు. వివ్ రిచర్డ్స్, గోర్డన్ (వెస్టిండీస్) ఇమ్రాన్, జవేద్ మియిందాద్ (పాకిస్తాన్), దిలీప్ మెండీస్ (శ్రీలంక), సునీల్ గవాస్కర్ (భారత్), రిచర్డ్ హేడ్లీ (న్యూజిలాండ్) 1975 నుండి యీ పోటీలలో ఆడుచున్నారు. ఈసారి పాల్గొనుచున్న ఎనిమిది జట్ల సారధులలో ఏడుగురు వరల్డ్ కప్ జట్టు సారధ్య అవకాశాము లభించ లేదు. శ్రీలంక సారధి దిలీప్ మెండీస్‌కు యిది నాల్గవ సారిగా కెప్టెన్‌గా వ్యవహరించు అవకాశము దక్కినది.

ప్రపంచ కప్ పోటీలలో పాల్గొను ఎనిమిది దేశ జట్లకు రెండు "పూల్స్"గా విభజించి "లీగ్" పద్ధతిలో పోటీలు జరుపు తారు.

పూల్ "ఏ":- ఇండియా, ఆస్ట్రేలియా, జింబాబ్వే, న్యూజిలాండ్.

పూల్ "బి":- వెస్టిండీస్, ఇంగ్లాండు, శ్రీలంక, పాకిస్తాన్.



కపిల్‌దేవ్ (ఇండియా)

మొట్ట మొదటి పోటి పాకిస్తాన్‌లో గల హైదరాబాద్‌లో అక్టోబరు 8న పాకిస్తాన్, శ్రీలంక మధ్య జరుగుతుంది.

భారత దేశంలో మొదటి పోటి మద్రాసులో అక్టోబరు 9న ఆస్ట్రేలియా, భారత్‌ల మధ్య జరుగుతుంది.

ఫైనల్సు నవంబరు 8న కలకత్తా సాల్ట్‌లేక్ క్రీడాంగణములో జరుగును. నవంబరు 9, 10న ప్రదర్శన పోటీ ఆడబడుతుంది.

ఇండియా- పాకిస్తాన్ జట్లు సెప్టెంబరు 26న, మిగిలిన జట్లు సెప్టెంబరు 27, 28న ఢిల్లీ వస్తాయి. సెప్టెంబరు 29న అధికార విందు ఉంటుంది. ఇండియా, పాకిస్తాన్ జట్లు మధ్య అంగీకారము కుదిరితే ఒక ప్రదర్శన పోటీ సెప్టెంబరు 30, 31 లలో ఢిల్లీ జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో జరుగుతుంది. ఎయిర్ ఇండియా, ఇండియన్ ఎయిర్‌లైన్సులు క్రీడాకారుల ప్రయాణ సౌకర్యము చూస్తాయి. ఈసారి పోటీ నిర్వాహకులు అన్ని జట్లు ప్రయాణ, వసతి భోజన యితర సదుపాయముల ఖర్చు భరిస్తారు. పోటీలు జరుపు కేంద్రాలు ఆటస్థలములో అతిథి మర్యాదల ఖర్చు భరించాలి. మన దేశములో జరుగు పోటీల ప్రసారమునకు దూరదర్శన్ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది.

ఈ పోటీలలో పాల్గొనే భారత క్రికెట్ క్రీడాకారుల పరిచయం

నిఖంజ్ కపిల్‌దేవ్

కెప్టెన్ 6-1-59 చండీఘర్‌లో జననం. రైట్‌హాండ్ బ్యాట్స్‌మన్, మీడియం, ఫాస్ట్ బౌలర్. 1978 నుండి 'టెస్టు' పోటీలలో పాల్గొంటున్నాడు. 106 టెస్టులలో 2110 పరుగులు, 130 వికెట్లు, 36 క్యాచెస్ సాధించాడు.

దిలీప్ బల్వంత్ వెంగ్‌సర్కార్

వైస్ కెప్టెన్ 6-4-1956 రాజాపూర్‌లో జననం రైట్‌హాండడ్ బ్యాట్స్‌మెన్. 1975 నుండి టెస్టు పోటీల అనుభవము కలదు. 92 టెస్టు పోటీలలో 2635 పరుగులు, 28 క్యాచెస్ సాధించాడు. వికెట్లు పడగొట్టలేదు.

సునీల్ మనోహర్ గవాస్కర్

10-7-49 బొంబాయిలో జననం. రైట్‌హాండడ్ బ్యాట్స్‌మన్ అప్పుడప్పుడు రైట్ ఆరమ్ మీడియం ఫాస్ట్‌బౌలర్. 1974 నుండి 125 టెస్టులలో ఆడి 10,122 పరుగులు సాధించాడు. 34 క్యాచెస్ కలవు. ప్రపంచ రికార్డులలో అగ్రగామి. 34 సెంచరీలు చేసాడు.

శ్రీకాంత్ కృష్ణమాచారి

21-12-59 మద్రాసులో జననం. రైట్‌హాండడ్ బ్యాట్స్‌మెన్, రైట్ ఆరమ్ మీడియం పేసర్. 1981-82

రిలయన్స్ ప్రపంచ కప్ క్రికెట్ పోటీల కార్యక్రమము

గ్రూపు- "ఏ"			గ్రూపు- "బి"		
1987 అక్టోబరు 9, 10	భారతదేశం- ఆస్ట్రేలియా	మద్రాసు	1987 అక్టోబరు 8, 9	పాకిస్తాన్- శ్రీలంక	హైదరాబాద్ (పాకిస్తాన్)
10, 11	న్యూజిలాండ్- జింబాబ్వే	హైదరాబాద్ (ఇం)	9, 10	వెస్టిండీస్- ఇంగ్లాండు	గురన్‌వాలా (పా)
13, 14	ఆస్ట్రేలియా- జింబాబ్వే	మద్రాసు	12, 13	పాకిస్తాన్- ఇంగ్లాండు	రావలపిండి (పా)
14, 15	భారతదేశం- న్యూజిలాండ్	బెంగళూరు	13, 14	శ్రీలంక- వెస్టిండీస్	కరాచీ (పా)
17, 18	భారతదేశం- జింబాబ్వే	బొంబాయి	16, 17	పాకిస్తాన్- వెస్టిండీస్	లాహోర్ (పా)
18, 19	ఆస్ట్రేలియా- న్యూజిలాండ్	ఇండోర్	17, 18	ఇంగ్లాండు- శ్రీలంక	పెషావర్ (పా)
22, 23	భారతదేశం- ఆస్ట్రేలియా	న్యూఢిల్లీ	20, 21	పాకిస్తాన్- ఇంగ్లాండు	కరాచీ (పా)
23, 24	న్యూజిలాండ్- జింబాబ్వే	కలకత్తా	21, 22	వెస్టిండీస్- శ్రీలంక	కాన్పూరు
26, 27	భారతదేశం- జింబాబ్వే	అహమదాబాద్	25, 26	పాకిస్తాన్- శ్రీలంక	ఫైజలాబాద్ (పా)
27, 28	ఆస్ట్రేలియా- న్యూజిలాండ్	చండీఘర్	26, 27	ఇంగ్లాండ్- వెస్టిండీస్	జైపూర్
30, 31	ఆస్ట్రేలియా- జింబాబ్వే	కటక్	30, 31	శ్రీలంక- ఇంగ్లాండ్	పూనే
నవంబరు 1, 2	భారతదేశం- న్యూజిలాండ్	నాగపూర్	30, 31	పాకిస్తాన్- వెస్టిండీస్	కరాచీ (పా)

సెమీ- ఫైనల్సు నవంబరు 4, 5 తేదీలలో బొంబాయిలో జరుగుతాయి. ఫైనల్స్ నవంబరు 8న కలకత్తాలో జరుగుతాయి.

ప్రదర్శన పోటీ నవంబరు 9, 10 తేదీలలో వరల్డ్ కప్ విజేతలు- మిగిలిన జట్లుల నుండి ఎంపిక కాబడిన ఆటగాళ్ళ మధ్య కలకత్తాలో జరుగుతుంది.

నుండి 78 పోటీలలో ఆడి 2210 పరుగులు, రెండు సెంచరీలు చేసాడు.

గోపాల్ శర్మ

3-8-60లో కాన్పూరులో పుట్టాడు. రైట్‌హాండడ్ బ్యాట్స్‌మెన్ రైట్ ఆరమ్ మీడియం ఫాస్ట్ బౌలర్. 1985 నుండి 11 పోటీలలో ఆడి 11 పరుగులు చేసాడు.

రాగర్ మైకేల్ హంఫ్రీ బిన్నీ

19-7-1955 బెంగుళూరులో పుట్టాడు. 1980 నుండి 71 పోటీలలో ఆడి 629 పరుగులు, 76



ఇమ్రాన్ (పాకిస్తాన్)

వికెట్లు, 12 క్యాచెస్ సాధించాడు.

రవి శంకర్‌శాస్త్రి

27-5-1962 బొంబాయిలో జననం. రైట్‌హాండడ్ బ్యాట్స్‌మెన్, స్లో లెఫ్ట్ ఆరమ్ స్పిన్నర్. 1981-82 నుండి 84 పోటీలలో పాల్గొని 1690 పరుగులు, 82 వికెట్లు, 16 క్యాచెస్ కైవసం చేసుకున్నాడు.

లక్ష్మణ్ శివరామకృష్ణన్

31-12-65న మద్రాసులో పుట్టాడు. రైట్‌హాండడ్ బ్యాట్స్‌మన్ లెగ్‌బ్రేక్ గుగ్లీ బౌలర్. 1984-85 నుండి 12 పోటీలలో పాల్గొని 4 పరుగులు, 13 వికెట్లు, ఒక క్యాచ్ సాధించాడు.



మెండిస్ (శ్రీలంక)

కిరణ్ శంకర్ మోర్

4-9-62న బరోడాలో జననం. రైట్‌హాండడ్ బ్యాట్స్‌మన్. వికెట్‌కీపర్. 1984-85 నుండి 11 పోటీలలో ఆడి 7 పరుగులు ఒక స్టంపింగ్ సాధించాడు.

చేతన్ జగత్‌రామ్‌శర్మ

3-1-66లో లూథియానాలో జననం రైట్‌హాండడ్ బ్యాట్స్‌మన్. రైట్ ఆరమ్ ఫాస్ట్ మీడియం బౌలర్. 1983-84 నుండి 37 పోటీలలో ఆడి 230 పరుగులు చేసాడు.



ట్రైకాస్ (జింబాబ్వే)

మహమ్మద్ అజారుద్దీన్


8-2-63న హైదరాబాద్‌లో పుట్టాడు. రైట్‌హాండడ్ బ్యాట్స్‌మన్. రైట్ ఆరమ్ మీడియం పేసర్. 1984-85 నుండి 54 పోటీలలో పాల్గొని 1316 పరుగులు ఆరు వికెట్లు, 26 క్యాచెస్ సాధించాడు.

సదానంద విశ్వనాథ్

29-11-62న బెంగుళూరులో పుట్టాడు. రైట్‌హాండడ్ బ్యాట్స్‌మన్ వికెట్‌కీపర్. 1984-85 నుండి 20 పోటీలలో ఆడి 64 పరుగులు, 16 క్యాచెస్, 6 స్టంపింగ్స్ సాధించాడు.

సంజేయ్ విజయ్ మంజ్రేకర్

12-7-65న మంగళూరులో పుట్టాడు. రైట్‌హాండడ్



రిచ్చర్డ్స్ (వెస్టిండీస్)

బ్యాట్స్‌మన్. ఆఫ్‌బ్రేక్ బౌలర్. ప్రథమశ్రేణి పోటీలలో యింతవరకు ఆడలేదు.

అజయ్‌శర్మ

రైట్‌హాండడ్ బ్యాట్స్‌మన్, స్లో లెఫ్ట్ ఆరమ్ స్పిన్నర్. ప్రథమశ్రేణి పోటీలలో అనుభవము లేదు.


భాస్కర పిళ్ళై

27-2-63 ఢిల్లీలో జననం. రైట్ హాండడ్ బ్యాట్స్‌మన్. ప్రథమశ్రేణి పోటీలలో ఆడలేదు.

మణీందర్‌సింగ్

13-6-65న పూనాలో పుట్టాడు. రైట్‌హాండడ్ బ్యాట్స్‌మన్. స్లో లెఫ్ట్ ఆరమ్ స్పిన్నర్. 1982-83

అల్లన్ బార్డర్ (ఆస్ట్రేలియా)




నుండి 32 పోటీలలో ఆడి 25 పరుగులు, 30 వికెట్లు 13 క్యాచెస్ సాధించాడు.

నంద్లాల్ శివలాల్ యాదవ్

21-1-57 హైదరాబాద్‌లో పుట్టాడు. రైట్‌హాండడ్ బ్యాట్స్‌మన్ ఆఫ్‌బ్రేక్ బౌలర్. 1985–86 నుండి 7పోటీలలో ఆడి 8 వికెట్లు కైవసం చేసుకున్నాడు.

రాజేష్ యాదవ్

20-2-65న హైదరాబాద్‌లో పుట్టారు. రైట్‌హాండడ్ బ్యాట్స్‌మన్. రైట్‌ఆరమ్ మీడియం పేసర్.



గ్యాటింగ్ (ఇంగ్లాండ్)

ప్రథమశ్రేణి పోటీలలో ఆడలేదు.

చంద్రకాంత్ సీతారాం పండిట్

30-9-61న బొంబాయిలో జననం. రైట్‌హాండడ్ బ్యాట్స్‌మన్. 1985–86 నుండి 21 పోటీలలో ఆడి 166 పరుగులు, 9 క్యాచెస్, 8 స్టంపింగ్స్ సాధించాడు.

మనోజ్ ప్రభాకర్

15-4-63లో గజియాబాద్‌లో జననం– రైట్‌హాండడ్ బ్యాట్స్‌మన్. రైట్ ఆరమ్ మీడియం పేసర్. 1984 నుండి 13 పోటీలలో ఆడి 173 పరుగులు 5 వికెట్లు సాధించాడు.



జెఫ్రీక్రో (న్యూజిలాండ్)

అరుణ్‌లాల్

1-8-55న మొరాదాబాద్‌లో జననం. రైట్‌హాండడ్ బ్యాట్స్‌మన్. 1981-82 నుండి 5 పోటీలలో ఆడి 31 పరుగులు చేసాడు.

రాజీవ్ రమేష్ కులకర్ణి

25-9-62లో బొంబాయిలో జననం. రైట్‌హాండడ్ బ్యాట్స్‌మన్ రైట్ ఆరమ్ ఫాస్ట్ మీడియం బౌలర్. 1983-84 నుండి 8 పోటీలలో ఆడి 32 పరుగులు, 10 వికెట్లు సాధించాడు.

–ముకరమ్

వారఫలం

25-9-1987 శుక్రవారం మొదలు 1-10-1987 గురువారం వరకు

★ **మేషం** : అనవసరం శ్రమించే వారు. ఏ పని చేసినా మీరు స్థిత ప్రజ్ఞతో చేస్తారు. వ్యాపారమయితే మీ శ్రమకు తగిన ఫలం లభిస్తుంది. పత్రికా వ్యాపారమయినా, తెల్లని వస్తు విక్రయమయినా, వారం లాభిస్తుంది. స్త్రీలకు : మాట నేర్పరితనంతో వ్యవహార విజయం.

★ **వృషభం** : ఎవరేమనుకొంటే నాకేం, నా వ్యవహారం నాదే, నా పద్ధతి నాదే, అనుకోరాదు. కృషి చేయండి. విజయం సంభవించే వారం. ధనాదాయ మున్నది. రాజకీయంగా శ్రమించే వారికి మేలే. స్త్రీలకు : ఆదాయం, కార్యానుకూలం, ఉద్యోగ రీత్యా మేలు.

★ **మిధునం** : ఆరోగ్యం హాయిగా ఉండక పోవచ్చు. ఇది అందర విషయమా? కాదు, దీర్ఘరోగులకు సంబంధించినది. కీర్తిప్రతిష్ఠలకు అవకాశమున్నది. తలవని తలంపుగా బంధు మిత్రులు రానున్నారు. కారణమా? శుభ చర్చలకు, స్త్రీలకు : మిత్ర సందర్శన, వ్యవహారానుకూలం.

★ **కర్కాటకం** : చాల లాభదాయకమైన కాలం. గ్రహానుకాలం, అనుగుణ్యత గల వారం. ఎవరో, ఏదో చేస్తారని ఆశించి లభించకపోవటంతో బెంగ పడుతారు. ఎంతో అవసరంగా ఉంటే గాని ప్రయాణించుట తగదు. ఇదీ అనుసరించాలా? అని అనుకోరాదు. స్త్రీలకు : గృహానందం, శుభప్రస్తావనలు.

★ **సింహం** : వారం వారం యింతేనా, అని అనుకోవద్దు. ఈ వారం సకల విధాలా మేలు. కుటుంబ బంధువులు రానున్నారు. శ్రమకరమైన వారమే. వ్యాపార సంబంధంగా అకస్మాత్తు లాభమున్నది. స్త్రీలకు : నాట్య నాటకావకాశాలు, స్వల్పద్రవ్యాదాయం, ఆరోగ్య లాభం.

★ **కన్య** : మీరు, మీ ఉద్యోగ రీత్యా చేసే యత్నాలు సానుకూలమవుతాయి. మీ సహాయం కాంక్షించి బంధువులు యింటికి వస్తారు. మాసాంతం సర్వవిధాలా లాభదాయకం. కుటుంబానందానికి అవకాశం. స్త్రీలకు : ధనలబ్ధి, బంధు ప్రీతి, ప్రయాణానుకూలం, ఒకవేళ రాజకీయంగా శ్రమించే లాగైతే మేలే.

★ **తుల** : గ్రహానుకూలతకు అస్కారమున్నందున సకల విషయాలలో లాభమున్నది. నూతన వ్యక్తులు చేరుతారు. 'జాయింటు' వ్యాపారమయితే లాభమే. సంతాన రీత్యా చేసే ఉద్యోగాలు సమకూరుతాయి. రాజకీయంగా మేలుగాదు. స్త్రీలకు : వాహనం కోరి యత్నించే వారికి లాభం, యత్నించండి.

★ **వృశ్చికం** : ఇప్పుడిప్పుడే 'శని' గ్రహానుకూలతకు అవకాశమున్నది. ఎవరికో యిచ్చిన సైకం ఈ వారమయినా చేతికందుట ఆనందదాయకం. ధనలబ్ధికి సంబంధించిన సదవకాశాలుంటాయి. పత్రికారంగాన చిక్కిన అవకాశాలు లాభిస్తాయి. స్త్రీలకు : బంధుమిత్ర సమాగమం, వృత్తి యందు అనుకూలం.

★ **ధనుస్సు** : జరుగునా? జరుగదా! అనుకోరాదు. మీరు వ్యాపారం చేసే లాగైతే అనుకూలం. అనుకూల మిత్రులు చేరుతారు. కృషి లోపం లేకుంటే అంతా అనుకూలం. దూరానికి పోవాలని ఆకాంక్షకు అవకాశ వారం. స్త్రీలకు : బంధు గృహాలకు పోవటం, నూతన మిత్ర సహాయం, రాజకీయంగా అనుకూలం.

★ **మకరం** : అవునా, కాదా? నెరవేరునా? నెరవేరదా! అనే సంశయం. అనవసరం. గ్రహానుకూలమున్నది. అంతా ఆనందంగా జరుగుతుంది. వ్యవహారానుకూలం. విద్యా విషయంగా అనుకూలం. ధనానుకూలం. స్త్రీలకు : కుటుంబానందం, ఆరోగ్యానుకూలం, రాజకీయాదులందు పరిచయం ఉంటే మేలు.

★ **కుంభం** : ఎలాంటి సందేహం అనవసరం, విశ్వాసంతో వారం వారం చదువుకోండి. వేదాంగ భాగం గ్రహానుకూలమున్నది. ధనాదాయమున్నది. బంధుమిత్రుల సహాయమున్నది. ఇంకేం కావాలి. స్త్రీలకు : సుఖానుభూతి, విద్యా విషయంగా మేలు, కొందరకు 'ప్రమోషన్' రావచ్చు.

★ **మీనం** : దూరభారాలకు పోరాదు. అలాగని మరీ ముఖ్యమైన వ్యవహారాలుంటే, ప్రయాణం సాగింపక తప్పదు. వ్యవహార రీత్యా అనుకూలం. ధనధాన్యావకాశాలు ఉంటాయి. స్త్రీలకు : బంధు ప్రీతి, వ్యాపారం చేసే లాగైతే మేలు, కొందరకు వాహన అనుకూలం.

–విద్వాన్ కోట సత్యరంగయ్య శాస్త్రి



జీవం ఉట్టిపడేలా చేసే లిరిల్ తాజాదనం.



లిరిల్

తాజాదనపు సబ్బు

పళ్లు పులకరింపజేసే నిమ్మకాయల తాజాదనంతో.



దూరదర్శనం

లత

ప్రధాని ఆంధ్ర దేశ పర్యటన

ఓంప్రథ మగా ప్రతిభాభారతి వేసిన పూలదండ సోనియా గాంధి తిరస్కరించింది. పోలీసులు ప్రజల్లో భయాన్నీ అసహ్యాన్నీ కలిగించ కూడదని పోలీసు ఎకాడెమిలో ప్రసంగిస్తూ ప్రధానమంత్రి హెచ్చరించారు. సోనియాగాంధీ దీక్షాంత..... ఏదో రిబ్బను కత్తిరించింది- నీరు కొంద పాపం అన్యాయంగా తగల బెట్టినట్లే ఉంది - స్త్రీ ఒకామె తన కష్టాలు చెపుతుంటే రామారావు రెండు మూడు తడవలు కల్పించుకుంటే రాజీవ్ గాంధీ రామారావుజీ చెప్ప నివ్వండి. అన్నారు- ఒక స్త్రీ రక్షణ కావాలి అన్నది- చాలామటుకు శ్రీ రామారావు అన్నవీ- అవీ తీసేయటం జరిగింది. మొన్న బట్టలు లాగారని చెప్పిన విషయం ఎడిట్ చేశారు. అయితే మొన్న అది అతిస్పష్టంగా ప్రసారం అయింది- ఏదయినా అన్నగారి గ్లామరు పోయింది పాపం. రాజీవ్ గాంధీ పక్కన కోపంతో ఉన్న అన్నగారి ముఖం మరింత సౌందర్య హీనంగా కనబడింది. ఏది రామ వేషధారి? ఏది ఆ క్రిష్ణ వేషధారి. ఎక్కడ ఆ రాజరాజు? ఎక్కడ ఆ నాగరాజు? ఏది నిరుడు కురిసిన నటనవర్షం ఎక్కడన్నా? ఎక్కడదీ వికార రూపం? అది వార్ధక్య లక్షణం కాదు. ఏదో దుష్టాత్వం ఆవహించింది. అందగాడైన అన్నగారు ఇంత ఘోరాకారులెట్లా అయినారు? సమాధానం లేని ఈ ప్రశ్నకు బుద్ధిః రూపాను సారిణీ కాదుగద?

చహరే

ప్రేమ్‌చేర్ గోలక్ కథ ఆధారంగా ఇదో ప్రేమకథ.

కథ మామూలు ప్రేమకథ. రాధ ఒక స్కూలు మాస్టరుని ప్రేమిస్తుంది. అతని పేరు ప్రకాష్- తండ్రి ఒప్పుకోడు. రాధ పెళ్ళి ఇంకోళ్ళతో జరగటానికి ఒప్పుకోందు. తల్లి తండ్రులు పోయారు. జీవితపు చివర మేనకోడలుకి తన ప్రేమకథ చెపుతుంది. ఆ పిల్ల ప్రకాష్‌ని తెస్తుంది- ఆ ఇద్దరూ కౌగలించుకున్నారు. కాని బ్రతికున్నారో చనిపోయారో తెలియదు. దేవదాసులో పార్వతి మరణం లాగా అదో మిస్టరీ. ఈ పాతాతి పాత, కథకి నటులు ప్రాణం పోశారు. పాతాతి పాత కథ ప్రయోగంలో తప్పుందా? అయితే ఈ కథాతప్పే.

తెనాలి రామకృష్ణ

ఒక చిత్రకారుడిని మెచ్చి సంస్థానాధిపతిని చేస్తాడు రాయలు. అతనికి ప్రజల కష్ట సుఖాలు పట్టవు. కళాకారుడు గదా అన్నగారి అంశలో వాడు. అప్పుడు రాయలకి ఒక దిక్కుమాలిన వంటకం పెడతాడు. అది వడ్రంగి చేసింది. రాయలు వడ్రంగికి వంటేమిటి? అంటాడు. -కళాకారుడికి రాజ్యం రాగా లేనిది వడ్రంగికి వంట వస్తుంది అంటాడు రామకృష్ణుడు.

అఖిల భారత సంగీత కార్యక్రమం

వేణువాద్యం ఆంధ్రులైన డాక్టర్ ప్రపంచం సీతారాం గారిదనటం. ఇన్నాళ్ళకి వారికా అవకాశం ...



డాక్టర్ ప్రపంచం సీతారామ్

(అదీ ఇతర దేశాలు గుర్తించిన తరువాత) రావడం నాబోటి సంగీత ప్రియులకేకాక సంగీత ప్రపంచానికీ, ఆంధ్ర గాయక లోకానికీ గర్వ కారణం- శ్రీ సీతారాం విజయవాడలో ఎన్నికై రేడియోలో చేరి చాలా రోజులు ఢిల్లీలో ఉన్నారు. అప్పుడు ఉత్తరాది సహోదరులు ఈ అబ్బాయిదేముంది అనుకున్నారేమో. తీరా ఆయన అన్నిదేశాలూ తిరిగి తన సంగీతాన్నీ ఆంధ్రత్వాన్నీ నిరూపించుకొని విజయవాడకు అసిస్టెంట్ డైరెక్టరుగా వచ్చాక ఇక తప్పదని ఇచ్చినట్లున్నారు. ఎలా ఇచ్చినా చాలా రోజులకు నేను రేడియో లోంచి విరమించిన తరువాత శ్రీ సీతారాం వేణువాద్యం వినగలిగాను.

చాలా సంతోషం గతంలో అయినా మేము ఒకేకులం వారం- అదే రేడియోకులం- కులభేదం. లేని - సరస్వతీ క్షీర నీరాలం- సరస్వతి నది కూడా.

దటీజ్.కుటుంబరావు

నాటిక. రచన కె. హరగోపాల్ - ఒక మందమతి కుటుంబరావు. అతనికి భార్యపేరు కూడా గుర్తుండదు. కూతురికి సంబంధం చూడమంటే పదేళ్ళ కొడుక్కి చూస్తాడు సంబంధాన్ని. ఆ రాత్రి పరిస్థితి వల్ల దొంగతనానికి వచ్చిన నిరుద్యోగికి పిల్లనిస్తానని- మళ్ళీ అతనెవరో మర్చిపోతాడు. దటీజ్ కుటుంబరావు అంటాడు కొడుకు.

ఈనాటిక ఏమాత్రం బాగా లేదని చెప్పటానికి విచారంగా ఉంది- లత ప్రతి నాటికా బాగా లేదని అంటుందేమా? అనుకుంటున్నారా? కాదు రామకృష్ణ బాగుంది. కుటుంబరావు స్కూలు మాస్టరు పని చేస్తున్నాడు. దొంగతనానికి వచ్చిన వాడిని దొంగ కాదని గ్రహించ గలిగిన మేధావి. ఈ రెండిటికీ అతకటం లేదు. టి. వి. మరీ బాధ్యతా రహితంగా స్క్రిప్టులు ఎన్నుకుంటున్నది అని చెప్పటానికి బాధగా ఉంది. మొదటి భాగం అనుకుంటాను. లేదా విడినాటికా ఈ విషయం ఎనౌన్సరు చెప్పలేదు.

ప్రదోష్

రచన సత్యజిత్‌రాయ్ - నేను బంధు ఇంకా ఉందనుకున్నాను- అది సైంటిఫిక్ కాదు గొట్టాం లోంచి చూస్తే ప్రపంచం అంతా కనపడటం పెద్ద నాన్సెన్స్.

ఇక ఈ భాగంలో ప్రమోద్ గుప్తా అనే అతను సైంటిస్టు కాబోలు చనిపోతాడు. అతని భార్య తనూజ- ఓంపురి ప్రమోద్ కాగితాలు వెతుకుతుండగా ఒకడైరీ దొరకుతుంది. అందులో దీర్ఘాయుర్దాయానికి కొన్ని విషయాలు అని ఉంటుంది. ఓంపురి దాన్ని తీసుకొచ్చి. ఆ దీర్ఘాయుర్దాయానికి ఉన్న నోట్సు తనవిగా వ్రాసుకుంటాడు. తనూజ ఓంపురి బాగా నటించారు. ఇది మొదటి దానిలాగా ఉండదని ఆశిద్దాం.

జానపద నృత్యం

జ్వాలాముఖి చేసిన జానపద నృత్యం ఇంతకు ముందే పద్మావతి చేసిన డాన్సు చూపించారు. అదీ జానపదమే- జ్వాలాముఖి అంటే అగ్ని పర్వతం. అది పేలినట్లే ఉంది . నృత్యం పైగా ఈ నెలలో ఇది రెండో సారో మూడో సారో. ఈవిడకీ జడకుప్పెలు చెవుల దగ్గరే ఉన్నాయి- కిందటి తడవ దీన్ని కోయనృత్యం అన్నారు. పాట లాహిరే లాయిరే లల్లాహిరే అన్న అర్థం కాని దిక్కుమాలిన భాష సవరీలు అనే ఒరిస్సా కోయలు మాట్లాడేవారేమో? మరి. □

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao, at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada - 520 003. Acting Editor : M. Madhava Rao, Chief Editor : S. Radhakrishna.
Phones : Business : 61247, 61248, 75569 Editorial : 75667

హైదరాబాద్ నోట్‌బుక్

సోవియట్ యూనియన్‌లో శ్రీ ఈలపాట శివప్రసాద్ :–

జులై నెలలో సోవియట్ యూనియన్‌లో జరిగిన భారతీయోత్సవంలో పాల్గొని సన్మానాలతో తిరిగి వచ్చిన ఈలపాట కళాకారులు శ్రీ కె. శివప్రసాద్‌ను ఇటీవల కలుసుకొని ఆయన అనుభవాలు అడిగాను. (శ్రీ శివప్రసాద్‌ను ఇదివరకే హైదరాబాద్ నోటుబుక్ పాఠకులకు పరిచయం చేసింది) ఆయన ఆంధ్రపత్రిక రష్యాలో తమ అనుభవాలను తెలియజేసే అవకాశం కల్పించినందుకు సంపాదకులకు కృతజ్ఞత తెలుపుతూ ఇలా అన్నారు :– మా యువకళాకారుల బృందంలో మొత్తం 184 మంది ఢిల్లీ నుంచి జూన్ 30 న బయలుదేరి మాస్కో చేరాము. . నాతో కచ్చేరీలో శ్రీ పేరి శ్రీరామమూర్తి వయలిన్ మీద, శ్రీ డి.వి.ఎస్. సాయిరామన్ మృదంగం మీద సహకరించారు. మాస్కోలో జులై 3 వ తేదీ భారత ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ భారతీయోత్సవాన్ని లాంఛనంగా ప్రారంభించారు. జులై 4 న కేంద్ర ప్రభుత్వం యువజన క్రీడా మంత్రి శ్రీమతి మార్గరెట్ ఆల్వా యువజనోత్సవాన్ని మాస్కోలోని గోర్కీ పార్కులో ఏర్పాటు చేసిన రంగ స్థలంలో ప్రారంభించారు. జులై 4 న మేమక్కడ 30 నిమిషాలు కచ్చేరీ జరిపాము. భారతీయ కార్యక్రమాలతో పాటు అక్కడి వారి సంగీత నృత్యాలు కూడ ప్రదర్శించబడ్డాయి. జులై 5 వ తేదీ మా యువ కళాకారుల బృందం మూడు వర్గాలుగా విడిపోయింది. ఒక్కొక్క వర్గానికి రెండు మూడు రిపబ్లిక్కులు పర్యటించే అవకాశం కల్పించారు. మా వర్గంలో 30 మంది ఉన్నారు. వారిలో కవులు, కళాకారులు, పత్రికా విలేకరులు ఉన్నారు. నా వర్గంలో సాంస్కృతిక కార్యక్రమాలు మూడు – 1. గోవా లంబాడా నృత్యం, 2. నా ఈలపాట కచ్చేరీ 3. సిమ్లా నుంచి వచ్చిన కుమారి ఇందిర యోగాసన ప్రాణాయామ ప్రదర్శనం. గోర్కీ పార్కులో జరిగిన మా తొలి ప్రదర్శనాన్ని 20 వేల మంది ప్రేక్షకులు మూడు గంటల పాటు నిలుచుని తిలకించారు. తర్వాత మా వర్గం జార్జియన్ రిపబ్లిక్, అర్మేనియా రిపబ్లిక్ అనే రెండు రాష్ట్రాలు పూర్తిగా పర్యటించి మొత్తం ఎనిమిది కార్యక్రమాలు నిర్వహించింది. మా పర్యటనలో మాకు నిరంతరం గుర్తుండేవి రెండు సంఘటనలు : మొదటిది భారతీయులంటే వారికున్న గౌరవం. మన మీద వారు చూపే ప్రేమాభిమానాలు మాటల్లో చెప్పలేం. రెండవది సోవియట్ యూనియన్‌లో నికోలాయ్‌త్రయోగా పేరు పొందిన ముగ్గురు కళాకారులతో మాకు పరిచయం. వీరు అద్భుతమైన వేణు వాదన నిపుణులు. మొదటి రోజున ఉభయ దేశాల కళాకారులు కలిసి కార్యక్రమం నిర్వహించాము. మొట్టమొదట నికోలాయ్‌త్రయో సంగీత కార్యక్రమం ప్రారంభించారు. వారి కార్యక్రమం మమ్మల్ని బాగా ఆకట్టుకుంది. వేణువాద నిపుణుడైన నికోలాయ్ వినిపించిన జార్జియన్ రాగాలు మా మనస్సులో మారుమ్రోగుతూనే ఉంటాయి. అతడు ఎంత గొప్ప కళాకారుడో అంత గొప్ప మనస్వి. అతడు వేణువు వాయిస్తే తక్కిన ఇద్దరు సోదరులు మాండలిన్‌తో అతనిని అనుసరిస్తారు. పిదప నా ఈలపాట ప్రదర్శనం 20 నిమిషాల పాటు జరిగింది. పేరి శ్రీరామమూర్తి వయొలిన్‌తోను, శ్రీ సాయిరామన్ మృదంగంతోను అనుసరించారు. వారు భారతీయ వాద్య గాత్ర సంగీతం విన్నారు గాని ఈలపాట భారతీయ శాస్త్రీయ సంగీతంలో వినలేదు. నికోలాయ్ అగ్రసోదరుడు మేమెక్కడికి వెళ్ళినా మాతోనే వుంటూ, భారతీయ సంగీత సంప్రదాయం మీద చర్చలు జరిపేవాడు. మేము టిబ్లిస్ అనే పట్టణం నుంచి మరొక పట్టణానికి ప్రత్యేక రైలులో పయనించాము. ఆ రైలు విశిష్టత ఏమిటంటే, రైలులోని మొత్తం ఎనిమిది పెట్టెలలో నాలుగు కళాకారులకు, ఒకటి సినిమాకు, రెండవది ఇండో సోవియట్ స్నేహ సమావేశాలకు, మూడవది భోజనశాల, నాల్గవది సాంస్కృతిక కార్యక్రమాల కోసం. విమాన ప్రయాణం కన్నా అక్కడి రైలు ప్రయాణమే చాల హాయిగా వుంది. నికోలాయ్ సోదరులు మాతోనే వున్నారు. మేము వారి నుంచి రెండు మూడు జార్జియన్ రాగాలు నేర్చుకున్నాము. పెద్ద నికోలాయ్ రాగాలను నోటితో అంటూ వుంటే భాష తెలియకపోయినా, ఆలపించే స్వరాన్ని బట్టి శ్రీ శ్రీరామమూర్తి వయొలిన్ మీద, శ్రీ సాయిరామన్ మృదంగం మీద వాయించినప్పుడు వారు ఆశ్చర్యపడ్డారు. నేను అతడు ఆలపించిన రాగాలకు కొటేషన్లు వ్రాసుకొని ఈలపాటలో ఆలపించగా, ఆయన కొంత సరిదిద్దాడు. మరునటి రోజు జరిగిన సాంస్కృతిక కార్యక్రమంలో ఈలపాటలో వాటిని వినిపించగా, హాల్లోని జనం అంతా లేచి ఆ పాటకు అనుగుణంగా నృత్యం చేశారు భారతీయులు ఆ రాగాలను ఆలపించారన్న సంతోషంతో. దీనివల్ల మేము జార్జియన్ రిపబ్లిక్ ప్రజలకు మరీ సన్నిహితులమయ్యాము. నికోలాయ్ నిగర్వి. నిరాడంబరుడు. తన ప్రత్యేక బాణీతో ప్రజలలో బహుళ ప్రచారం పొందారు. అర్మేనియా రిపబ్లిక్‌లోని బాతుంగి అనే పట్టణానికి వెళ్ళాము. అక్కడ మరొక ఆశ్చర్యకరమైన కార్యక్రమం చూచాము. అదేమిటంటే, మూడేళ్ల పసిపాప చక్కగా పాడి అందరినీ ఆశ్చర్యపరచడం. ఆ పసిపాప పాడుతుంటే, పదమూడు పదునాలుగేళ్ల బాలికలు దాదాపు 16 మంది అతికష్టమైన ఎలక్ట్రానిక్స్ వాద్యాలు అవలీలగా వాయిస్తూ సహకరించడం చూచి క్షణం పాటు నాకేమైనా వచ్చా అని అనిపించింది. వారిలో నాకు' మన మాండలిన్ శ్రీనివాస్, నంబూద్రీ శంకరన్ కనిపించారు. ఆ చిన్నారులు వివిధ వాద్యాలు వాయిస్తుండగా నేను ఆ రాగాలు ఈలపాటలో ఆలపించి అక్కడి వారితో పాటు మన వారి ప్రశంసలూ పొందాను. అది నా జీవితంలో ఎన్నటికీ మరువలేని దినం. ఈ విధంగా మేము ఎనిమిది కార్యక్రమాలు నిర్వహించి జులై 16 న ఢిల్లీ చేరాము. ఢిల్లీలో ఆంధ్రప్రదేశ్ కమిషన్ శ్రీ వైద్యనాథ అయ్యర్ జులై 18న మా కచ్చేరీ ఏర్పాటు చేసి ఘనంగా సన్మానించారు. అంతర్జాతీయంగా ప్రతిష్ఠాకరమైన భారతీయోత్సవంలో పాల్గొనే అవకాశం కల్పించి, నాకు భగవంతుడిచ్చిన, ఈ విద్యను (ఈలపాటను) ప్రదర్శించడానికి వీలు కల్పించిన భారత ప్రభుత్వానికి ఆంధ్రపత్రిక ద్వారా నా కృతజ్ఞతలు తెలుపుకొంటున్నాను- అని శ్రీ శివప్రసాద్ అన్నారు. ఈ సారి మీరు అమెరికాకు వెళ్ళి వచ్చినప్పుడు కలుసుకుందాం – అంటూ నవ్వుతో సెలవు తీసుకొన్నాను.

ఉపశ్రుతి :–

ప్రపంచంలో మంచితనమే మరుగైపోతున్నదండీ! – అన్నారు నాతో ఒక సంఘ సేవాసక్తుడు. ఇంతకూ మంచి వాళ్లంటే ఎవరు? – అనడిగాను. బాబూ మంచివాడంటే మరెవరో కాదండి. ఎన్నో పరాజయాలు, కష్టాలు పొంది వివేకం ఉదయించిన వారని విల్లియం సరోయన్ అన్నాడండీ! – అన్నారు మా పక్కన వున్న ఒక ఆంగ్ల సాహిత్య వేత్త.

– తిరుమల రామచంద్ర

మాస్కోలో ఈలపాట కచ్చేరీ చేస్తున్న శ్రీ కె. శివప్రసాద్



సోవియట్ యూనియన్‌లోని జార్జియన్ రిపబ్లిక్‌లో పేరు పొందిన వేణు వాదన నిపుణుడు శ్రీ నికోలాయ్‌తో శ్రీ కె. శివప్రసాద్



కోహినూర్



రుల్లు మనే చల్లగాలులు విసిరి వీచే వేళ
జగమంతా ప్రకృతి ఒడిలో నిదురించే వేళ
వెచ్చని సుతిమెత్తని నీ వలపు వెలుగు
అలముకుంటుంది నా హృదయాన్ని చలి తెలియకుండా
అనురాగం చిందే నీ హృదయం నాకు వేయి విధాల విదితం

KOHINOOR®

గులాబీరంగు
సుఖదాయకమైన ల్యూబ్రికేటెడ్
కండోమ్. ఎలెక్ట్రానిక్
ఉపకరణలతో పరీక్ష
చేయబడినది.



ఇప్పుడు
ఖర్చు ఆదా చేసే
విధంగా ఒకే
ప్యాక్‌లో పది.

TTK తయారి

MAA (S) LRC